అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

శుక్రవారం 10-05-2024

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 సంచిక : 130 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 16 పేజీలు వెల: 6.50



రాష్ట్రపతి నుంచి పద్మవిభూషణ్ అందుకుంటున్న చిరంజీవి



వచ్చేది కాంగ్రెస్ సర్కారే...

రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ కుట్ర



పేదల జీవితాల్లో వెలుగులు నింపుతాం

- ప్రతి పేద మహిళ ఖాతాలో ఏడాదికి రూ.లక్ష జమ
- రైతు రుణమాఫీ
- అన్ని పంటలకూ ఎమ్ఎస్‌పీ
- 'అగ్నివీర్'కు కొత్త విధానం
- నిరుద్యోగులకు ప్రత్యేక శిక్షణ ద్వారా ఉపాధి కల్పన : సరూర్‌నగర్ జనజాతర సభలో రాహుల్‌గాంధీ హామీ
- రాష్ట్రం నుంచి ఇండియాకు భారీ బహుమతి ఇవ్వాలని పిలుపు
- రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకు బీజేపీ కుట్ర పన్నుతోందని హెచ్చరిక

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

దేశంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ధీమా వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి రాగానే పేదల జీవితాల్లో వెలుగులు నింపుతామని చెప్పారు. ప్రతీ పేద మహిళ బ్యాంక్ అకౌంట్లో ఏడాదికి రూ.లక్ష జమ చేస్తామని వాగ్దానం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన జనజాతర సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సభలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్, కాంగ్రెస్ అభ్యర్థులు పట్నం సునీతా మహేందర్‌రెడ్డి, రంజిత్ రెడ్డి...7లో

అదానీ, అంబానీలకు మోడీ ఊడిగం

- జూన్ 7న ఇండియా బ్లాక్ ప్రభుత్వ ఏర్పాటు ఖాయం : మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం నర్సాపూర్ సభలో రాహుల్ గాంధీ 3లో..



రివర్స్ గేమ్

కాంగ్రెస్‌పై మోడీ అభాండాలు

అదానీ, అంబానీలతో ఒప్పందం కుదుర్చుకున్నదంటూ ఆరోపణలు

- వారిద్దరి సంపద పెంచింది కాషాయ ప్రభుత్వమే
- అవకతవకలు జరిగినా చర్యలు తీసుకోలేదు


రాజన్న సాక్షిగా ప్రధాని అబద్ధాలు

న్యూఢిల్లీ : తెలంగాణలోని కరీంనగర్‌లో జరిగిన బీజేపీ ఎన్నికల ప్రచారసభలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగిస్తూ ఓ కొత్త అస్త్రాన్ని బయటికి తీశారు. గుజరాత్‌కు చెందిన వ్యాపారవేత్తలు గౌతమ్ అదానీ, ముకేష్ అంబానీలతో కాంగ్రెస్ ఒప్పందం కుదుర్చుకున్నదని ఆరోపించారు. మోడీ ప్రభుత్వం ఈ ఇద్దరు వ్యాపార దిగ్గజాలకూ అనుకూలంగా వ్యవహరిస్తోందంటూ ప్రతిపక్షాలు ఎప్పటి నుండో విమర్శలు చేస్తున్న విషయం తెలిసిందే. ప్రధాని మోడీ వీరిద్దరికీ దేశాన్ని అమ్మేశారని అవి మండిపడుతున్నాయి. కానీ మోడీ మాత్రం రివర్స్‌గేర్‌లో ప్రతిపక్షాలనే నిందించడం ప్రారంభించారు. అదానీ, అంబానీల నుండి ఎంత సొమ్ము తీసుకున్నారో, వారి నుండి ఎంత బ్లాక్‌మనీ పొందారో చెప్పాలంటూ మోడీ ఆ సభలో రాహుల్‌ను ప్రశ్నించారు. ఎన్నికల ప్రకటన వెలువడే వరకూ అదానీ, అంబానీ నామస్మరణ చేసిన రాహుల్, కాంగ్రెస్ పార్టీ ఆ తర్వాత వారి ఊసే ఎత్తడం లేదని చెప్పారు. అయితే ఇందులో ఎంతమాత్రం వాస్తవం లేదు. 'ఇప్పుడు దేశంలో ఏం జరుగుతోందంటే ఇద్దరు అమ్మకందారులు, ఇద్దరు కొనుగోలుదారులు ఉన్నారు. అమ్మకందారులేమో మోడీ, అమిత్ షా. కొనుగోలుదారులు అదానీ, అంబానీ' అని గత 24న కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే వ్యాఖ్యానించారు. గత నెల 12న కోయంబత్తూరులో జరిగిన ఎన్నికల ర్యాలీలో రాహుల్ ప్రసంగిస్తూ 'నరేంద్ర మోడీ, అదానీ విధానాలు రెండు భారతదేశాలను సృష్టించాయి. ఒకటేమో బిలియనీర్ల ...6లో

మోడీ కుర్చీ కదులుతున్నది

అందుకే ఆయన 'మిత్రుల' పేర్లు తీస్తున్నారు

అదానీ, అంబానీల మీద ప్రధాని ఆరోపణలపై కాంగ్రెస్



న్యూఢిల్లీ : లోకసభ ఎన్నికల్లో తన ఓటమిని పసిగట్టి పారిశ్రామికవేత్తలు ముఖేష్ అంబానీ, గౌతమ్ అదానీలను ఉద్దేశించి ప్రధాని మోడీ 'తన స్నేహితులపై' దాడి చేస్తున్నారని కాంగ్రెస్ ఆరోపించింది. తెలంగాణలో జరిగిన ర్యాలీలో.. అంబానీ, అదానీలను కాంగ్రెస్ రాత్రికి రాత్రే విమర్శించటం మానేసిందనీ, దానికి ప్రతిఫలంగా పార్టీకి వారి నుంచి "నల్లధనం" వచ్చిందా? అని ...6లో



ఇండియా జీతేగా..

కేంద్రంలో ప్రత్యామ్నాయ లౌకిక ప్రభుత్వం ఏర్పాటు

ఎన్నికల తరువాత దేశంలో పెనుమార్పులు

మోడీకి ఓటమి కనిపిస్తోంది : సీతారాం ఏచూరి

అమరావతి : దేశంలో ఇండియా వేదిక పార్టీలదే గెలుపని, కేంద్రంలో ప్రత్యామ్నాయ లౌకికవాద ప్రభుత్వం ఏర్పాటవుతుందని సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి తెలిపారు. గురువారం ఉదయం విజయవాడ బాలోత్సవ భవన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పార్టీ ఏపీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావుతో కలిసి ఆయన మాట్లాడారు. ఈ ఎన్నికల తరువాత దేశంలో పెనుమార్పులు జరుగుతాయని అన్నారు. వికసిత్ భారత్, వికసిత్ ఆంధ్రప్రదేశ్ అంటున్నా ప్రజలు మాత్రం పేదరికంలో ఉన్నారని వివరించారు. ద్రవ్యోల్బణం, ఉపాధిలేమి పెరుగుతున్నాయని, అదే సమయంలో ఒకశాతం వ్యాపారవేత్తల చేతుల్లో పోగుపడిన సొమ్ము 70 శాతం మంది ప్రజల ఆదాయాలతో సమానమని తెలిపారు. బీజేపీ మరోసారి అధికారంలోకొస్తే దేశంలో రాజ్యాంగాన్ని ప్రస్తుతం ఉన్న చట్టాలను సమూలంగా...7లో

దలాల్ స్ట్రీట్‌లో ఎన్డీఏపై భయాలు

మెజారిటీపై అనుమానాలు..

ఇన్వెస్టర్లలో ఆందోళన


బేర్ పంజాతో సెన్సెక్స్ 1060 పాయింట్ల పతనం

రూ.7.3 లక్షల కోట్ల సంపద ఆవిరి 7లో..

తెలంగాణలో 10 మావే

ఈ ఎన్నికలు రాహుల్ వర్సెస్ మోడీ మధ్యే..

భువనగిరి సభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా



నవతెలంగాణ-భువనగిరి రూరల్

తెలంగాణలో 10 ఎంపీ స్థానాల్లో పాగా వేయబోతున్నామని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అన్నారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం రాయగిరిలో బీజేపీ ఎన్నికల ప్రచార సభలో అమిత్‌షా మాట్లాడారు. 2024 ఎన్నికలు రాహుల్ వర్సెస్ మోడీ మధ్య.. కుటుంబ అభివృద్ధి, దేశాభివృద్ధి మధ్య నడుస్తున్న ఎన్నికలని అన్నారు. ఈ ఎన్నికలు రాహుల్ పిల్ల చేష్టల్లాంటి గ్యారంటీలు, మోడీ కచ్చితమైన గ్యారంటీల మధ్య జరుగుతున్నాయన్నారు. ఇప్పటికే జరిగిన మూడు విడతల లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 200 స్థానాలకు మించి గెలుస్తుందని జోస్యం చెప్పారు. మొత్తం 400 సీట్లు పక్కా వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. భువనగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. తెలంగాణలో డబుల్ డిజిట్ స్థానాల్లో గెలిస్తే దేశంలో 400 స్థానాల్లో గెలిచినట్టేనన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ చెప్పిన హామీలు అమలు కాలేదన్నారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, వరి, గోధుమలకు రూ.500 బోనస్ అమలు చేయలేదని విమర్శించారు. కాలేజీలకు వెళ్లే అమ్మాయిలకు స్కూటీలు ...7లో

20 కోట్ల ఉద్యోగాలు ఎక్కడ ?



రైతులను కాల్చి చంపిన వాళ్లు ఓట్లు ఎలా అడుగుతున్నారు?

- ప్రజల మధ్య చిచ్చు పెడుతున్న బీజేపీని ఓడించాలి
- మోడీ మళ్లీ గెలిస్తే ఎన్నికలనేవే ఉండవు
- భువనగిరిలో సీపీఐ(ఎం)ను గెలిపించాలి : పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం
- జనగామలో అభ్యర్థి జహంగీర్‌తో కలిసి రోడ్ షో



నవతెలంగాణ జనగామ

మతోన్మాద, కార్పొరేట్ విధానాలతో ప్రజల మధ్య చిచ్చు పెడుతున్న బీజేపీని చిత్తుగా ఓడించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం జనగామ జిల్లా పట్టణంలో భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్‌తో కలిసి.. తమ్మినేని రోడ్డు షో నిర్వహించారు. అంబేద్కర్ నగర్‌లోని గురుద్వార్ వద్ద ప్రారంభమైన రోడ్డు షో.. ఇండస్ట్రియల్ ఏరియా, మైనార్టీ కాలనీ, సంజయ్ నగర్, అమాలిగడ్డ చమన్ (పెద్దనల్ల), ధర్మకంచ, వెంకన్నకుంట, జూబ్లీగార్డెన్, బస్టాండ్ మెయిన్ రోడ్, బాలాజీ ...7లో



వికసిత్ భారత్ లేదు.. అచ్ఛేదిన్ రాలేదు..

బీజేపీ ఎజెండాలో ఎమోషనల్ బ్లాక్‌మెయిల్స్, అబద్ధాలే

- రూపాయి పని చేయని బండి సంజయ్ మాట్లాడే భాషేందో తెల్వదు.. 6లో..
- ఇప్పటికే తేలిపోయిన 420 హామీలిచ్చిన కాంగ్రెస్ పని: కరీంనగర్ రోడ్‌షోలో మాజీ సీఎం కేసీఆర్

కేటీఆర్ స్టేజిపైకి ఉల్లిగడ్డలు, టమాటాలు

జై శ్రీరామ్ అంటూ నినాదాలు.. శ్రీరాముని జోలికొస్తే ఖబర్దార్ అంటూ ఓ వర్గం దాడి

బైంసాలో ఉద్రిక్త పరిస్థితుల మధ్య కొనసాగిన కేటీఆర్ ప్రసంగం





నవతెలంగాణ- భైంసా

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా బైంసాలో గురువారం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రచార కార్యక్రమంలో ఓ వర్గానికి చెందిన వారు దాడి చేశారు. కేటీఆర్ రోడ్ షో స్థలానికి చేరుకోకముందే స్టేజి వద్దకు పెద్ద మొత్తంలో వారు చేరుకున్నారు. కేటీఆర్ రాగానే ఫ్లెక్సీలు ప్రదర్శించి జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు. శ్రీరాముని జోలికొస్తే ఊరుకునేది లేదు.. ఖబర్దార్ అంటూ నినదించారు. పోలీసులు వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించినప్పటికీ కేటీఆర్ ప్రసంగిస్తుండగానే ఉల్లిగడ్డలు, టమాటాలు విసిరారు. ఒక దశలో ఇరు వర్గాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అలాగే కేటీఆర్ ప్రసంగాన్ని కొనసాగించారు. కేటీఆర్ పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై దాడికి పాల్పడుతుంటే పోలీసులు అసలు ఉన్నారా ప్రశ్నించారు.

రేపు సాయంత్రం నుంచి మద్యం దుకాణాలు బంద్

48 గంటలపాటు మూసివేత

- జూన్ 4న కూడా అమ్మకాలు నిలిపివేత
- ప్రభుత్వానికి ఎన్నికల సంఘం ఆదేశం
- తగిన చర్యలు చేపట్టిన ఆబ్కారీశాఖ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

లోకసభ ఎన్నికల నేపథ్యంలో మూడ్రోజుల పాటు రాష్ట్రంలో మద్యం అమ్మకాలు నిలిపేయాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. అందుకనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలని ఆబ్కారీ శాఖ ముఖ్యకార్యదర్శి, కమిషనర్‌ను ఆదేశిస్తూ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ గురువారం సర్క్యులర్ జారీ చేశారు. మే 13న పోలింగ్ సందర్భంగా రెండు రోజులు, జూన్ 4న కౌంటింగ్ పూర్తయ్యే వరకు లిక్కర్ షాపులు మూసేయాలని ఉత్తర్వుల్లో ...7లో

దేశాన్ని వీడుతున్న సంపన్నులు

భారీగా పెరుగుతున్న వలసలు | 2017-22 మధ్య ఇతరదేశాలకు..

భారీ మొత్తంలో తరలి వెళ్తున్న దేశ సంపద

ఉత్పత్తి, సంపద సృష్టి, ఉపాధిపై ప్రభావం : ఆర్థిక నిపుణులు



న్యూఢిల్లీ : కేంద్రంలోని మోడీ పాలనలో గుప్పెడు మంది సంపన్నులు తీవ్రంగా లాభపడ్డారు. వారి ఆస్తులు భారీగా పెరిగాయి. దేశ సంపదలో అధిక భాగం వారి చేతిలోనే ఉన్నది. పలు జాతీయ, అంతర్జాతీయ నివేదికలు కూడా ఇదే విషయాన్ని చెప్తున్నాయి. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేటు అనుకూల విధానాలతో సంపన్నులు ఇంకా అభివృద్ధి చెందుతున్నారని మేధావులు అంటున్నారు. దీంతో దేశంలో సంపన్నుల సంఖ్య పెరుగుతున్నదని చెప్తున్నారు. అంతేకాక, గత కొంత కాలంగా భారత్ నుంచి పెద్ద సంఖ్యలో సుసంపన్న భారతీయులు దేశాన్ని విడిచిపెట్టి వెళ్తున్నారని అంటున్నారు. ఒక మిలియన్ డాలర్, అంతకంటే ఎక్కువ నికర ఆస్తులను కలిగి ఉన్నవారిని అధిక నికర విలువ కలిగిన వ్యక్తులు (హెచ్ఎన్ఐ)గా పిలుస్తారు. 2017-2022 మధ్య హెచ్ఎన్ఐలు 30,000 నుంచి 35,000 మంది దేశాన్ని విడిచి వెళ్లారు. ఒక్క 2022లోనే 8,000 హెచ్ఎన్ఐలు దేశాన్ని వీడారు. 2023లో ఈ సంఖ్య 6,500 మందిగా ఉన్నది. హెచ్ఎన్ఐలు మాత్రమే భారత్‌ను విడిచిపెట్టారు. ఇటీవల సంవత్సరాలలో ఇంత పెద్ద సంఖ్యలో హెచ్ఎన్ఐలు దేశం విడిచి వేరే చోట పౌరసత్వం తీసుకోవడం దురదృష్టకరమని మేధావులు అంటున్నారు. ఈ పరిస్థితి ఇలా ఉన్నప్పటికీ.. భారత్‌లో హెచ్ఎన్ఐల సంఖ్య నిరంతరం పెరుగుతున్నదని గుర్తు చేస్తున్నారు. ముఖ్యంగా, ...7లో

"రైతుభరోసా"ను వేసినట్టు ఎందుకీ అబద్ధాలు..?

- ట్విట్టర్‌లో రాహుల్‌పై కేటీఆర్ ఆగ్రహం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలోని రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులను వేసినట్టు రాహుల్‌గాంధీ ఎందుకు అబద్ధాలు చెబుతున్నారని ట్విట్టర్ వేదికగా మాజీ మంత్రి కేటీఆర్ నిలదీశారు. ఆయన .. భ్రమలో ఉన్నారా...? తెలంగాణ ప్రజలతో.. డ్రామా ఆడుతున్నారా..? అని అడిగారు. ఎంతకాలం ఈ అసత్యాలు..?? అని నిలదీశారు. ఎకరానికి రూ.7,500 ఒక్క రైతుకైనా వచ్చిందా? అని ప్రశ్నించారు. నాట్ల నాడు.. ఇయ్యాల్సిన పెట్టుబడి సాయాన్ని పార్లమెంట్ ఓట్ల దాకా.. డైలీ సీరియల్ లా సాగదీశారని పేర్కొన్నారు. చివరికి పాత "రైతుబంధు" కూడా పూర్తిగా అందలేదని గుర్తు చేశారు.

"రైతు భరోసా 'కైతే అసలు అడ్రస్సే లేదని తెలిపారు. నాడు.. రూ.15 లక్షలు వేస్తానన్న బడాభాయ్ వేయలేదనీ, నేడు.. రూ.15 వేలు ఇస్తానన్న ఛోటాబాయ్ ఇయ్యలేదని గుర్తు చేశారు. మరి రైతు భరోసా వేసినట్టు ఎందుకీ ఫోజులు ? అసత్యాలపై కాంగ్రెస్ స్వారీ.. ఇంకెన్ని రోజులు ?? అని విమర్శించారు. డిసెంబర్ 9న చేస్తానన్న రెండు లక్షల రుణమాఫీ జాడేది ? అని నిలదీశారు. కౌలు రైతులకు, కూలీలకు చేస్తామన్న సాయం సంగతేదని ? ప్రశ్నించారు. ఇదేనా మీరు చెప్పిన ప్రజాపాలన.., నమ్మి ఓటేసిన పాపానికి ఏంటి ఈ నయవంచన అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ప్రజాపాలన కాదు.., ముమ్మాటికీ ఇది ప్రజా వ్యతిరేక పాలన పేర్కొన్నారు. 420 మోసపూరిత వాగ్దానాలతో..,నాలుగుకోట్ల ప్రజలను వంచించిన పాలన ఇదని తెలిపారు. ఒక్క మాట మాత్రం నిజం.., గాలిమాటల గ్యారెంటీలను నమ్మి..,అసెంబ్లీ ఎన్నికల్లో ఆగమైంది తెలంగాణ..అనీ, కానీ.. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజాచైతన్యం వెల్లివిరుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణకున్న ఏకైక గొంతుక బీఆర్ఎస్ వైపే ప్రజాతీర్పు ప్రతిధ్వనిస్తుందని తెలిపారు.

ఎప్‌సెట్ ఇంజినీరింగ్ విభాగం పరీక్షలు ప్రారంభం

- మొదటిరోజు ఉదయం 94.3 శాతం, మధ్యాహ్నం 94.4 శాతం హాజరు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎప్‌సెట్ (ఎంసెట్) రాతపరీక్షలు ఆన్‌లైన్‌లో ఈనెల ఏడో తేదీ నుంచి ప్రారంభమయ్యాయి. గురువారం నుంచి ఇంజినీరింగ్ విభాగం రాతపరీక్షలు జరుగుతున్నాయి. ఈ మేరకు ఎప్‌సెట్ కన్వీనర్ బి డీన్‌కుమార్, కోకన్వీనర్ కె విజయ్‌కుమార్‌రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. గురువారం మూడోరోజు ఉదయం విడతకు 50,978 మంది దరఖాస్తు చేయగా, 48,076 (94.3 శాతం) మంది అభ్యర్థులు హాజరయ్యారని తెలిపారు. 2,902 (5.7 శాతం) మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారని వివరించారు. మధ్యాహ్నం విడతకు 50,983 మంది దరఖాస్తు చేస్తే, 48,152 (94.4 శాతం) మంది అభ్యర్థులు పరీక్ష రాశారని పేర్కొన్నారు.

2,831 (5.6 శాతం) మంది గైర్హాజరయ్యారని తెలిపారు. గురువారం ఎప్‌సెట్ ఇంజినీరింగ్ విభాగం రాతపరీక్షలను ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్, జేఎన్టీయూ హైదరాబాద్ వీసీ కట్టా నర్సింహారెడ్డి, రిజిస్ట్రార్ కె వెంకటేశ్వరరావు పర్యవేక్షించారని పేర్కొన్నారు. మూడోరోజు ఎప్‌సెట్ రాతపరీక్షలు ప్రశాంతంగా జరిగాయని వెల్లడించారు.

వర్షాలు రాకమునుపే మరమ్మతులు చేయగలుగుతారా ?

- సాగునీటి శాఖ అధికారులతో సమీక్షలో జస్టిస్ ఘోష్
- బాధ్యుల జాబితా తయారుచేయాలని ఆదేశం : త్వరలో అన్నారం, సుందిళ్లలోనూ పర్యటన
- కొత్తగా నలుగురితో ఇంటర్నల్ టెక్నికల్ కమిటీ ఏర్పాటు


(ఫైల్)

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

మేడిగడ్డ బ్యారేజీకి వర్షాలు రాకముందే మరమ్మతులు చేయగలుగుతారా అని కాళేశ్వరం న్యాయ విచారణ కమిషన్ చైర్మెన్ జస్టిస్ పినాకిని చంద్రఘోష్ రాష్ట్ర సాగునీటిపారుదల శాఖ అధికారులను ప్రశ్నించారు. ఇందుకు దీనికి రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని బట్టి ఉంటుందని సంబంధిత అధికారులు జస్టిస్ ఘోష్‌కు వివరించారు. గురువారం హైదరాబాద్‌లోని బీఆర్ఆర్‌కే భవన్‌లోని కాళేశ్వరం న్యాయకమిషన్ కార్యాలయంలో సమావేశం జరిగింది. దీనికి జస్టిస్ పీసీ ఘోష్‌తోపాటు సాగునీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్‌జీవన్ పాటిల్, ఈఎన్సీ జనరల్ బి అనిల్‌కుమార్, మరో ఈఎన్సీ నాగేందర్‌రావు, సీఈలు విజయ్‌కుమార్, శ్రీనివాస్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఇటీవలి జస్టిస్ ఘోష్ మేడిగడ్డ బ్యారేజీని ప్రత్యక్షంగా చూసిన సంగతి తెలిసిందే. నిర్మాణం, సాంకేతిక అంశాలపై అధికారులతో చర్చించారు. పర్యటనకు సంబంధించి పూర్తి వివరాలతో కూడిన మినిట్స్ తయారు చేసి తనకు సమర్పించాలని జస్టిస్ ఘోష్ అధికారులను ఆదేశించారు. బ్యారేజీకి సంబంధించి మరమ్మతులపై ఎక్కువసేపు చర్చ జరిగినట్టు తెలిసింది. ప్రాజెక్టుపై ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులకు విషయమై కూడా చర్చించారు. బహిరంగ ప్రకటన ద్వారా ఈనెలాఖరు వరకు మేడిగడ్డ బ్యారేజీకి సంబంధించిన సమాచారం గానీ, ఇతర అంశాల విషయాల విషయంలో అభ్యంతరాలు, ఫిర్యాదులు, వినతులు ఉంటే ఈనెల 31లోపు పంపాలని కోరిన విషయం విదితమే. దీనికి అఫిడవిట్లు సైతం జతచేయాలని కమిషన్ ప్రజలకు సూచించిన సంగతి తెలిసిందే. అన్నీ ఒకేసారి తెరిచి పరిశీలించనున్నారు. ఈలోపు ప్రాజెక్టు నిర్మాణానికి కారణమైన వారందరి జాబితా తయారుచేయాలని అధికారులకు జస్టిస్ ఘోష్ సూచించారు. అనంతరం వీరందరికి నోటీసులు ఇచ్చి సమాచారం సేకరించేలా కమిషన్ కార్యాచరణ ఉండనుందని తెలిసింది. అలాగే మేడిగడ్డ తరహాలోనే అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను సందర్శించే అవకాశం ఉందని తెలిసింది. మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సందేహాలను వెలుబుచ్చారు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై కూడా అవసరమైన సమాచారాన్ని ఉన్నతాధికారుల నుంచి రాబట్టారు. వినతుల రూపంలో వచ్చే అఫిడవిట్ల ఆధారంగా కూడా విచారణ చేయనున్నట్టు తెలిసింది. శుక్రవారం సైతం మరోసారి అధికారులతో జస్టిస్ ఘోష్ సమావేశం కానున్నారు. ఇదిలావుండగా నలుగురు సీనియర్ ఇంజినీర్లతో ఇంటర్ టెక్నికల్ కమిటీని వేయనున్నారు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన సిబ్బందిని త్వరలో విధుల్లోకి తీసుకోనున్నారు. వీరంతా జస్టిస్ ఘోష్ పర్యవేక్షణలో పనిచేస్తారు. దాదాపు 100 మందిని ప్రభుత్వం కేటాయించినట్టు సమాచారం. వాస్తవానికి నాలుగురోజుల పర్యటన అనంతరం గురువారం ఆయన కోల్‌కతా వెళ్లిపోవాల్సి ఉంది. కానీ, జస్టిస్ ఘోష్ తన పర్యటనను వాయిదా వేసుకున్నట్టు సమాచారం.

దళిత గుర్తింపును చెరిపేయటానికే..

- రాధిక వేములను పరామర్శించిన జాతీయ స్త్రీవాద వేదిక


నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

దేశంలో దళిత గుర్తింపును చెరిపేయటానికి కుట్ర జరుగుతున్నదని జాతీయ స్త్రీ వాద వేదిక (ఏఎల్ఐఎఫ్ఏ) ఆరోపించింది. దీన్ని సవాలు చేస్తూ మరో పోరాటాన్ని చేపట్టిన రోహిత్ వేముల తల్లి రాధికకు మద్దతునిస్తున్నామని తెలిపింది. ఈ మేరకు గురువారం ఆమెను వేదిక నేతలు పరామర్శించారు. తెలంగాణ పోలీసులు ఫైల్ చేసిన 'క్లోజర్ రిపోర్ట్' తిరోగమన రిపోర్ట్ అని ఈ సందర్భంగా వారు విమర్శించారు. ఆ రిపోర్టు దళితుల అణచివేతకు మరోక వ్యక్తీకరణని పేర్కొన్నారు. హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయ మాజీ వైస్ ఛాన్సలర్, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంలో ఉన్నత పదవుల్లో ఉన్నవారితో సహా రోహిత్ 'మరణానికి' బాధ్యులైన వారిని కోర్టు ముందుకు ఈడ్చి, శిక్షించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ వాగ్దానం చేసినట్టు దళిత, ఆదివాసీ, ఓబీసీ, ఇతర మైనారిటీలు, జెండర్ మైనారిటీలకు చెందిన విద్యార్థులు, వివక్ష లేకుండా, స్వాభిమానంతో చదువుకోవటానికి రక్షణ కల్పించే రోహిత్ వేముల చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు.

రిజర్వేషన్ల పేరుతో తప్పుదోవ పట్టించే యత్నం : రాణి రుద్రమ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రిజర్వేషన్ల పేరుతో ప్రజల్ని తప్పుదోవ పట్టించి రాజకీయ లబ్ధి పొందాలనే ఆలోచనలో కాంగ్రెస్ పార్టీ ఉందని బీజేపీ అధికార ప్రతినిధి రాణి రుద్రమ విమర్శించారు. గురువారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. రిజర్వేషన్లపై మాట్లాడే అర్హత కాంగ్రెస్ పార్టీకి లేదన్నారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లుకు చట్టరూపం కల్పించింది మోడీ సర్కారే అని గుర్తు చేశారు. మోడీ సర్కారు రాజకీయంగా మహిళలకు అధిక ప్రాధానత్య ఇస్తున్నదని చెప్పారు. మోడీ క్యాబినెట్ 12 మంది మహిళలున్నారనీ, ఆర్థిక శాఖ మంత్రి మహిళే అని గుర్తు చేశారు. బీజేపీ జాతీయ, రాష్ట్ర, జిల్లా కమిటీల్లోనూ మహిళలకు ప్రాధాన్యం ఇస్తున్నామనీ, కాంగ్రెస్ పార్టీలో అలా ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. తమ పార్టీ నలుగురు మహిళలను సీఎం చేసిందని చెప్పారు. మహిళల కోసం బడ్జెట్‌లో ప్రత్యేకంగా 25 వేల కోట్ల రూపాయలు కేటాయించామన్నారు. ఆర్థిక స్వావలంబన కోసం స్టార్టప్‌లను తీసుకొచ్చామనీ, ముద్ర లోన్లలో ప్రాధాన్యం ఇచ్చామని చెప్పారు. మోడీ ప్రధాని అయ్యాక దేశంలో భ్రూణ హత్యలు తగ్గాయనీ, స్త్రీ, పురుషుల నిష్పత్తిలో అంతరాలు బాగా తగ్గాయని వివరించారు.



ముస్లింల కోటాపై మోడీ వాదనలు నిరాధారం

వెనుకబాటుతనం ఆధారంగానే రిజర్వేషన్లు

- పలు కమిటీలు, కమిషన్లు ప్రతిపాదనలూ చేశాయి
- ముస్లింలకు రిజర్వేషన్ల అంశంపై చంద్రబాబు, దేవెగౌడ చర్యల మీద స్పందించరా?
- మోడీని ప్రశ్నిస్తున్న మేధావులు, విశ్లేషకులు

న్యూఢిల్లీ : ముస్లింలకు రిజర్వేషన్ల అంశంపై ప్రతి ఎన్నికల ప్రచారాల్లో ప్రధాని మోడీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. పార్టీ అధ్యక్షుడు జేపీ. నడ్డా, కేంద్ర హోం మంత్రి అమిత్ షా మొదలుకొని కింది స్థాయి నాయకులు, కార్యకర్తల వరకు దీనిపై పెద్ద దుష్ప్రచారం చేస్తూ విషం కక్కుతున్నారు. మతం ఆధారంగా రిజర్వేషన్లను ఒప్పుకునేది లేదనీ, ముస్లింలకు కోటాను కల్పించేది లేదనీ తెగేసి చెప్తున్నది బీజేపీ పరివారం. అయితే, బీజేపీ చెప్తున్నట్టుగా ముస్లింలకు కల్పించిన రిజర్వేషన్ అనేది ఆ వర్గంలోని వెనకబడినవారికేననీ, వెనకబాటుతనం ఆధారంగానే రిజర్వేషన్లు కల్పించబడ్డాయని నిపుణులు, విశ్లేషకులు అంటున్నారు.

కర్నాటకలో ముస్లింలను ఓబీసీలో చేర్చటంపై బీజేపీ తీవ్ర వ్యతిరేకతను తెలియజేస్తున్నది. అయితే, బీజేపీ ప్రస్తుత మిత్ర పక్షం జేడీ(ఎస్)1994లోనే ముస్లిలంకు రిజర్వేషన్లు కల్పించిన విషయాన్ని విశ్లేషకులు గుర్తు చేస్తున్నారు. ఆ సమయంలో కర్నాటక సీఎంగా ఉన్న దేవెగౌడ ఈ రిజర్వేషన్లను తీసుకొచ్చారు. అంతేకాదు, తెలుగు రాష్ట్రం ఏపీలోని బీజేపీ మిత్రపక్షం టీడీపీ కూడా ముస్లింలకు రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్తున్నది. ఇతరులపై వేలెత్తి చూపే ముందు ఒక విషయంలో ఉన్న హేతుబద్ధత గురించి ఆలోచించాలనీ, ఎన్నికల కోసం రాజకీయాలు చేస్తే.. దేశంలోని ఒక వర్గాన్ని విస్మరించినట్టవుతుందనీ, ఇది ప్రజాస్వామ్య దేశానికి ఏ మాత్రమూ శ్రేయస్కరం కాదని మేధావులు చెప్తున్నారు.

కొన్ని రోజుల క్రితం రాజస్థాన్‌లోని బన్‌స్వారాలో మోడీ కాంగ్రెస్‌పై దాడి చేస్తూ ఒక వర్గం భారతీయులు ఎక్కువ మంది పిల్లలు

> ముస్లింలకు రిజర్వేషన్ అంశంపై చంద్రబాబు మాట్లాడితే.. దానికి మిత్రపక్షంగా ఉన్న బీజేపీ లాలూను వ్యతిరేకించిన విధంగా ఎందుకు చేయలేదనీ, ఇది కాషాయపార్టీ రెండు నాల్కల ధోరణికి నిదర్శనమని విమర్శకులు అంటున్నారు. ఏపీలో ఎన్డీయే కూటమి అధికారంలోకి వస్తే ముస్లింలకు నాలుగు శాతం కోటా ఇస్తామని చంద్రబాబు ఇప్పటికే హామీ ఇచ్చిన విషయం తెలిసిందే.

ఉన్నవారంటూ సంభోదించారు. మరొక సమావేశంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ హిందువుల సంపదను వేరే వర్గం వారికి పంచిపెడుతుందని ఆరోపించారు. ఆ తర్వాత ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లను తీసేసి దానిని వేరే వర్గం వారికి కేటాయిస్తున్నారని ప్రజల్లో విభజన తీసుకొచ్చి విష బీజాలు నాటే ప్రయత్నం చేశారని మేధావులు చెప్తున్నారు. చాలా ఎన్నికలలో ఏదో ఒక అంశంపై ఆ ఒక్క వర్గాన్నే టార్గెట్ చేసుకోవటం, ఇతర వర్గాల్లో ఆందోళనను రేకెత్తించి గంపగుత్తగా ఓట్లు పొందటమే బీజేపీ, ప్రధాని ఉద్దేశమని విమర్శకులు ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్‌ను టార్గెట్ చేస్తూనే ఒక వర్గంపై బీజేపీ తీవ్ర దుష్ప్రచారాన్ని చేసిందని అంటున్నారు.

లాలూకు వ్యతిరేకం.. చంద్రబాబుపై మౌనం

ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించాలంటూ బీహార్‌లోని విపక్ష రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్జేడీ) అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ చేసిన ప్రకటనపై బీజేపీ ఆగ్రహం వ్యక్తం చేసింది. బీజేపీ అనుకూల మీడియా కూడా ఎప్పటిలాగే బీజేపీకి ప్రచారం కల్పిస్తూ ముస్లింలకు రిజర్వేషన్ల అంశంపై విషాన్ని కక్కింది. అయితే, ఇదే విధంగా స్పందించిన బీజేపీ మిత్రపక్షం విషయంలో మాత్రం బీజేపీ, మోడీలు మౌనం వహించారు. మీడియా కూడా ఈ విషయంపై పెద్దగా ఆసక్తి చూపలేదని విశ్లేషకులు గుర్తు చేస్తున్నారు.

> కర్నాటక, ఏపీ, తమిళనాడు వంటి దక్షిణాది రాష్ట్రాలలో 1990వ దశకంలో వరుస కమిటీలు, సామాజిక న్యాయ కమిషన్‌లు వారి కోసం నిశ్చయాత్మక చర్యలను సిఫారసు చేసిన తర్వాత కొన్ని ముస్లిం సమూహాలకు ఓబీసీలలో రిజర్వేషన్‌లో చిన్న వాటా దక్కిందని మేధావులు గుర్తు చేస్తున్నారు. ముస్లిం రిజర్వేషన్లు అమలు చేయాలన్న తన మిత్ర పక్షాలైన చంద్రబాబు నాయుడు, దేవెగౌడ డిమాండ్లపై ఇప్పుడు ప్రధాని స్పందించాల్సిన అవసరం ఉన్నదని వారు అంటున్నారు.

ముస్లింలలో వెనుకబాటుతనం

2006 సచార్ కమిటీ నివేదిక ముస్లిం భారతీయులలో బహుళస్థాయి వెనుకబాటుతనాన్ని లేవనెత్తింది. ముస్లింలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా హిందువుల కంటే వెనుకబడి ఉన్నారనీ, సామాజికంగా అణగదొక్కబడ్డారనీ, పాఠశాలలు, ఆరోగ్య సంరక్షణ, చారిత్రకంగా భూమి యాజమాన్యంలో అసమానతలు వంటి కారణాలతో వెనకబాటుతనాన్ని ఎదుర్కొంటున్నారన్న నివేదిక సమాచారాన్ని మేధావులు గుర్తు చేశారు. వీరి బాగు కోసం కీలక హామీలను చేస్తే.. బీజేపీ వంటి హిందూత్వ పార్టీలు, సంస్థలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయనీ, దీంతో ముస్లింల జీవితాలు ఇప్పటికీ బాగుపడటం లేదని అంటున్నారు.

మళ్లీ తప్పుడు సమాచారం

- ఈసీఐ నుంచి నోటీసు
- సోషల్ మీడియా పోస్ట్‌ను తొలగించిన కర్నాటక బీజేపీ



న్యూఢిల్లీ : తప్పుడు వార్తలు, కథనాలు, సమాచారంతో ప్రజలను వర్గాలుగా విభజించి రాజకీయాలు చేయటం ఈ ఎన్నికల్లో బీజేపీ చేస్తున్న పని. ఒక అజెండా అంటూ లేకుండా కేవలం విషం చిమ్మే ప్రచారాన్ని మాత్రమే ఆ పార్టీ నమ్ముకున్నది. ముఖ్యంగా, ఒక వర్గం వారిని లక్ష్యంగా చేసుకుంటూ.. ప్రజలను తప్పుదారి పట్టించే వివాదాస్పద వీడియోలను తయారు చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు చేస్తున్నది. ఇప్పటికే ఇలాంటి వీడియోలు, ఫోటోలు, కథనాలను ఆ పార్టీ తన సోషల్ మీడియా ఖాతాల్లో షేర్ చేసి విమర్శల పాలైంది. అయినప్పటికీ.. ఆ పార్టీ తీరులో మాత్రం ఎలాంటి మార్పు కనిపించటం లేదు. ఒక మైనారిటీ వర్గాన్ని టార్గెట్ చేసుకుంటూ తప్పుదారి పట్టించే, వివాదాస్పద పోస్ట్‌పై ఎన్నికల సంఘం (ఈసీఐ) నుంచి నోటీసులు రావటంతో.. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలోని దాని అధికారిక ఖాతాల నుంచి బీజేపీ కర్నాటక యూనిట్ ఒక వీడియోను తొలగించాల్సి వచ్చింది.

కర్నాటకలో సిద్ధరామయ్య నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆలయ కమిటీకి సభ్యుల నియామకంపై బీజేపీ చేసిన తప్పుడు సమాచారాన్ని లేవనెత్తిన తర్వాత బీజేపీ సోషల్ మీడియా ఖాతాల నుంచి పోస్ట్ తొలగించబడటం గమనార్హం. హెూసాకోట్‌లోని అవిముక్తేశ్వర స్వామి దేవాలయంలోని బ్రహ్మరథోత్సవ (రథోత్సవం) కమిటీలో ముస్లిం వర్గానికి చెందిన సభ్యుడిని నియమించటాన్ని అభ్యంతరం వ్యక్తం చేసిన కర్నాటక బీజేపీ.. రాష్ట్రంలోని సిద్ధరామయ్య నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం హిందువులను దోచుకుని తమ ఆధీనంలోకి తెచ్చుకునేందుకు ప్రయత్నిస్తున్నదని ఆరోపించింది.

దీనిపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, మంత్రి రామలింగారెడ్డి కర్నాటక బీజేపీని నిలదీశారు. రథోత్సవ కమిటీలో ముస్లిం వర్గానికి చెందిన సభ్యుడిని నియమించటం కొన్నేండ్లుగా అనుసరిస్తున్న ఆచారమనీ, రాష్ట్రంలో బీజేపీ హయాంలోనూ అమలు చేశారని వారు గుర్తు చేశారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలో ఉన్నప్పుడు 2020, 2021లో కూడా హిందూయేతరుడిని ప్యానెల్‌లో నియమించారని మంత్రి వివరించారు. అప్పటి మంత్రి ఎం.టి.బి నాగరాజ్ సూచన మేరకే నియామకాలు జరిగాయని తెలిపారు. "హెూసాకోట్‌లోని శ్రీ అవిముక్తేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మెూత్సవం కార్యక్రమాన్ని పర్యవేక్షించ డానికి కాంగ్రెస్ 'నవాజ్'ని నియమిం చింది. మన దేవాలయాలను దోచుకోవ టానికి ప్రయత్నించిన తర్వాత, హిందు వులను ద్వేషించే సీఎం సిద్ధ రామయ్య ఇప్పుడు హిందువేతరులను నియమిం చడం ద్వారా దేవాలయాలను, వాటి వనరులను నియంత్రించాలని చూస్తు న్నారు" అని బీజేపీ కర్నాటక యూనిట్ తన సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నది.

కర్నాటక బీజేపీ తన అధికారిక హ్యాండిల్‌లో ఈ తప్పుదోవ పట్టించే పోస్ట్‌ను పెట్టిన తర్వాత, మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సి.టి రవితో సహా పలువురు బీజేపీ నాయకులు తమ అధికారిక ఖాతాలలో పోస్ట్‌లను పంచు కున్నారు. కాగా, ఈ తప్పుడు సమాచారంపై ఈసీఐ నోటీసు అందించిన తర్వాత.. కర్నాటక బీజేపీ తన అన్ని అధికారిక సోషల్ మీడియా హ్యాండిల్స్ నుంచి ముస్లింలను లక్ష్యంగా చేసుకున్న పోస్ట్‌ను తీసివేసింది.

కళ్లుండీ చూడలేదు... చెవులుండీ వినలేదు

- కోడ్ ఉల్లంఘనలపై గప్‌చుప్
- పాలకపక్షంపై ఈగ వాలనివ్వదు
- ఈసీ పనితీరుపై ప్రజల్లో సడలుతున్న విశ్వాసం
- యాప్ పనిచేయదు... చేసినా సమాధానం రాదు
- ఈ-మెయిల్‌కూ స్పందనుండదు
- ఎన్‌జీఆర్‌ఎస్ పనితీరూ డిటో డిటో

న్యూఢిల్లీ : ఎన్నికల కమిషన్ విశ్వసనీయత ప్రశ్నార్థకంగా మారుతోంది. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలకు సంబంధించి పాలక పక్షానికి వ్యతిరేకంగా ఎన్ని ఫిర్యాదులు అందుతున్నా నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరిస్తోంది. కళ్లుండీ చూడనట్లు, చెవులుండీ విననట్లు ప్రవర్తిస్తోంది. ఈసీ అట్టహాసంగా ప్రారంభించిన సీవిజిల్ యాప్ పనితీరు దారుణంగా ఉంది. అందులో ఫిర్యాదులే నమోదు కావడం లేదు. ఒకవేళ అదృష్టం బాగుండి నమోదైనా సమాధానం రాదు. ఫిర్యాదుల నమోదు కోసం ఉద్దేశించిన ఎన్‌జీఆర్‌ఎస్ పనితీరు కూడా సేమ్ టు సేమ్. పోనీ ఈ-మెయిల్ ద్వారా ఫిర్యాదు చేద్దామంటే దానికీ జవాబు ఇవ్వరు. మరి కోడ్ ఉల్లంఘనల గురించి ఎవరికి చెప్పుకోవాలి?

కాంగ్రెస్ పార్టీపై ఆరోపణలు చేస్తూ, ముస్లిం మైనారిటీలను కించపరుస్తూ ప్రధాని నరేంద్ర మోడీ గత నెల 21న రాజస్థాన్‌లోని బన్స్‌వారాలో చేసిన ఎన్నికల ప్రసంగానికి సంబంధించిన వీడియోను పూనేకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అంకిత్ శుక్లా చూశారు. ఆయన గతంలో ఎన్నడూ ఎన్నికల కమిషన్‌కు లేఖలు రాయలేదు. కానీ మోడీ ప్రసంగాన్ని విన్న రోజు రాత్రే ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్‌కు ఆయన ఈ-మెయిల్ పంపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిన మోడీపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. 'భారతీయులకు వ్యతిరేకంగా విద్వేషం, మతోన్మాదం అనే విషంతో మనసును నింపుకున్న వ్యక్తిని ఎన్నికల్లో పాలుపంచుకునేందుకు అనుమతించకూడదు' అని అందులో సూచించారు. అయితే శుక్లాకు ఇప్పటి వరకూ ఈసీ నుండి సమాధానమే రాలేదు.

హద్దులు దాటినా చర్యలు లేవు

ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోడీ అన్ని హద్దులూ దాటి ప్రతిపక్షాలపై నిందారోపణలు చేస్తున్నారు. ముస్లిం మైనారిటీలపై విషం చిమ్ముతున్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లను రద్దు చేసి వాటిని ముస్లింలకు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చిందంటూ పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. మరోవైపు ముస్లింలను కించపరిచే వీడియోలను సామాజిక మాధ్యమాలలో బీజేపీ ప్రచారంలో పెడుతోంది. ఇంత జరుగుతున్నా ఎన్నికల కమిషన్ కంటికి ఇవేమీ కన్పించడం లేదు. విద్వేష ప్రసంగాలు చెవులకు విన్పించడం లేదు. హిందూత్వ పార్టీ బాహాటంగా కోడ్ ఉల్లంఘనలకు పాల్పడుతున్నా మౌనం వహిస్తోంది.

స్పందన లేదు

విద్వేష ప్రసంగాలు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలతో విసిగి వేసారిపోయిన సాధారణ పౌరులు తగిన చర్యలు తీసుకోవాలని ఈసీని వేడుకుంటూనే ఉన్నారు. ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనపై సీ విజిల్ యాప్, నేషనల్ గ్రీవెన్స్ రెడ్‌రెసల్ సిస్టమ్ (ఎన్‌జీఆర్‌ఎస్) ద్వారా ఫిర్యాదు చేయవచ్చునని ఈసీ పత్రికల్లో పెద్ద ఎత్తున ప్రకటనలు ఇస్తోంది. కానీ ఈ రెండూ పని చేస్తున్న దాఖలాలు లేవని 'స్క్రోల్' పోర్టల్ తేల్చింది. ఒకవేళ ఫిర్యాదును స్వీకరించినా స్పందన పేలవంగా ఉంటోందని తెలిపింది.

పనిచేయని సీ విజిల్

సీవిజిల్ యాప్‌ను ఎన్నికల కమిషన్ 2018లో ప్రారంభించింది. ఎన్నికల సమయంలో ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలకు సంబంధించి పౌరులు అందులో ఫిర్యాదు



> **పుణ్యకాలం గడిచిన తర్వాత...**
>
> బన్‌స్వారాలో మోడీ చేసిన ప్రసంగంపై బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డాకు ఎన్నికల కమిషన్ నోటీసు పంపింది. అందులో ఎక్కడా మోడీ పేరు లేదు. ముస్లింలను పరాన్నజీవి అయిన కోడిగా చూపుతూ కర్నాటక రాష్ట్ర బీజేపీ హ్యాండిల్ ఈ నెల 3న ఒక కారికేచర్ వీడియోను పోస్ట్ చేసింది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నుండి 'నిధుల' దాణా అందుకున్న తర్వాత ఆ కోడి ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ పిల్లలను గూడు నుండి బయటకు తరిమేసినట్టు అందులో చిత్రించారు. ఈ కారికేచర్‌పై ఎన్ని ఫిర్యాదులు వచ్చినప్పటికీ ఈసీ పట్టించుకోలేదు. కర్నాటకలో పోలింగ్ పూర్తయ్యే వరకూ వేచి ఉండి, ఆ తర్వాత వీడియోను తొలగించాలని ట్విటర్‌కు ఆదేశాలు జారీ చేసింది. అంతే తప్ప బీజేపీపై ఎలాంటి చర్యలు లేవు.

చేయవచ్చునని తెలిపింది. ఈ యాప్‌లో పౌరులు చిత్రాలు, ఆడియోలు, వీడియోల ద్వారా ఫిర్యాదును నమోదు చేయవచ్చు. అయితే ఈ యాప్ ఆండ్రాయిడ్ లేదా ఐఓఎస్ ఫోన్లలో పనిచేయడం లేదు. ఆండ్రాయిడ్‌లో అయితే స్క్రీన్ ఓపెన్ చేసినప్పుడే సమస్య ఎదురవుతోంది. లాగిన్ పేజీలో ఫిర్యాదును నమోదు చేయడం సాధ్యం కావడం లేదు. బన్స్‌వారాలో మోడీ ప్రసంగం విన్న తర్వాత సీవిజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేసేందుకు ప్రయత్నించానని ప్రముఖ బిజినెస్ జర్నలిజం వెబ్‌సైట్ సంపాదకుడు ఉజ్వల్ నానావతి తెలిపారు. అయితే అది పనిచేయడం లేదని, స్క్రీన్ ఓపెన్ చేయగానే హ్యాంగ్ అయిందని చెప్పారు.

యాపిల్ యాప్ స్టోర్ వెబ్‌సైట్‌లో సీ విజిల్ యాప్‌కు 1.9/5 రేటింగ్ వచ్చింది. 140 మంది యూజర్లు తమ అభిప్రాయాలు తెలియజేశారు. దాని పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ యాప్ హఠాత్తుగా షట్‌డౌన్ అవుతోందని ఓ యూజర్ చెప్పారు. మూడు దశల పోలింగ్ పూర్తయిన తర్వాత కూడా సమస్యలు అపరిష్కృతంగానే ఉన్నాయని 'స్క్రోల్' తెలిపింది. ఒకవేళ ఫిర్యాదును యాప్‌లో నమోదు చేసినా సమాధానం వస్తుందన్న నమ్మకం లేదు. దీంతో కొందరు అసలు ఆ యాప్ వైపు చూడడమే మానేశారు.

ఏప్రిల్ 21న మోడీ ప్రసంగం తర్వాత చాలా మంది ట్విటర్, ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్స్ ద్వారా ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు ఈ-మెయిల్స్ పంపారు. అయితే వేటికీ జవాబు రాలేదు.

ఈ-మెయిల్‌కూ సమాధానం రాదు

కోడ్ ఉల్లంఘనలపై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడం వల్లనే ఈసీ దృష్టికి తేవాల్సి వస్తోందని అసోసియేషన్ ఆఫ్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ వ్యవస్థాపక సభ్యుడు జగదీప్ చోకర్ చెప్పారు. అయితే దాని స్పందన కూడా అంతంత మాత్రంగానే ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ-మెయిల్స్ ద్వారా ఫిర్యాదు చేస్తుంటే పట్టించుకున్న పాపాన పోవడం లేదని, దీంతో కొందరు పట్టువదలని విక్రమార్కుల్లా సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేస్తున్నారని తెలిపారు. అయితే ఈ ప్రక్రియ నెల రోజుల సమయం తీసుకుంటుందని, ఫలితంగా ఎన్నికలపై ప్రభావం ఏమీ కన్పించదని అన్నారు. 2022లో జరిగిన గుజరాత్ శాసనసభ ఎన్నికల సందర్భంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై చోకర్, మరికొందరు ఈసీకి ఫిర్యాదు చేశారు. కానీ ఫలితం శూన్యం. ఎన్నికలు ముగిసిన నెల రోజుల తర్వాత ఈసీ నుండి వారికి సమాధానం వచ్చింది. అమిత్ ఎన్నికల కోడ్ ఉల్లంఘించలేదని దాని సారాంశం.

ఎన్‌జీఆర్‌ఎస్ తీరూ అంతే...

సీ విజిల్ యాప్ పని చేయకపోవడంతో చాలా మంది ఎన్‌జీఆర్‌ఎస్‌ను ఆశ్రయించారు. అయితే అందులో ఫిర్యాదుతో పాటు ఫోన్ నెంబర్, జిల్లా, రాష్ట్రం, అసెంబ్లీ నియోజకవర్గం వంటి వివరాలు కూడా ఇవ్వాల్సి ఉంటుంది. దీని పని తీరును తెలుసుకోవడానికి 'స్క్రోల్' పోర్టల్ రిపోర్టర్ ఓ ఫిర్యాదు నమోదు చేశారు. ఇన్‌స్టాగ్రామ్‌లో కర్నాటక బీజేపీ షేర్ చేసిన ఓ వీడియోపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. ఫిర్యాదును పరిష్కరించామంటూ ఆ మరునాడే సమాధానం వచ్చింది. తీరా దానిని పరిశీలిస్తే కర్నాటక రాష్ట్ర వెబ్‌సైటులో ఫిర్యాదు నమోదు చేయాలని సలహా ఇచ్చారు. కర్నాటక రాష్ట్ర ఎన్నికల కమిషన్ వెబ్‌సైటులో ఫిర్యాదుల నమోదుకు ఓ ఆప్షన్ ఉంది. అయితే అందులో నమోదైన ఫిర్యాదులను అది నేషనల్ గ్రీవెన్స్ సర్వీస్ పోర్టల్‌కే పంపుతుంది.

ఏదేమైనా ఎన్నికల కమిషన్‌పై ప్రజల్లో నమ్మకం క్రమేపీ సడలిపోతోంది. గత ఐదు సంవత్సరాల్లో ఎన్నికల కమిషన్‌పై ప్రజలకు ఉన్న విశ్వాసం 51 శాతం నుండి 28 శాతానికి పడిపోయిందని సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ డెవలపింగ్ సొసైటీస్ గత నెలలో విడుదల చేసిన ప్రీ-పోల్ సర్వేలో తేలింది.

కాంగ్రెస్‌లో చేరిన శ్రీకాంతచారి తల్లి శంకరమ్మ

తగిన ప్రాధాన్యత ఇస్తామన్న మంత్రి ఉత్తమ్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

తెలంగాణ ఉద్యమ అమరుడు శ్రీకాంతచారి తల్లి శంకరమ్మ కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, మంత్రి ఉత్తమ్‌కుమార్ సమక్షంలో ఆమె హస్తం గూటికి చేరారు. వారు శంకరమ్మకు కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ శంకరమ్మకు పార్టీలో తగిన ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఆమె కుటుంబం రాష్ట్రానికి చేసిన త్యాగాన్ని పార్టీ మరవబోదని తెలిపారు. నల్లగొండ జిల్లాకు చెందిన వందలాది మంది బీఆర్‌ఎస్ ముఖ్య నేతలు పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారన్నారు. ఉత్సాహవంతులైన నేతలను పార్టీలో చేర్చుకోవాలని ఏఐసీసీ నుంచి స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయని వివరించారు. హుజుర్‌నగర్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీలోకి పెద్ద ఎత్తున చేరికలు జరిగాయన్నారు. బీజేపీ, బీఆర్‌ఎస్‌లు అబద్ధాల ప్రచారంతో విజయం సాధించాలని చూస్తున్నాయన్నారు. ప్రధాని మోడీ దిగజారి మాట్లాడుతున్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రానికి ఆయన చేసిన అభివృద్ధి శూన్యమని విమర్శించారు. అదానీ కాంగ్రెస్ మనిషి అన్నట్టు మోడీ మాట్లాడడం సిగ్గుచేటన్నారు. ఇండియా కూటమి కేంద్రంలో అధికారంలోకి వస్తుందన్న సమాచారంతో ఆయన భయంతో ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ పదేండ్లలో రాష్ట్రాన్ని నాశనం చేశారని విమర్శించారు. తడిసిన ధాన్యాన్ని ఎంఎస్‌పీ ధరకు ప్రభుత్వమే కొంటుందని స్పష్టం చేశారు. ఎన్నికలు పూర్తవగానే కొత్త రేషన్ కార్డులు ఇస్తామని ఆయన ప్రకటించారు.

నేటితో ముగియనున్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ నేటితో ముగియనుంది. మొత్తం 2,64,043 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకోగా ఇప్పటి వరకు 2,29,072 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే15,970 మంది సర్వీస్ ఓటర్లు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటును వినియోగించుకున్నారు. డిసెంబర్ ఒకటి నుంచి ఇప్పటి వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళిలో భాగంగా ఫ్లయింగ్ స్క్వాడ్ ద్వారా రూ.301.03 కోట్ల విలువ చేసే నగదు, బంగారం, ఆభరణాలు, డ్రగ్స్, నార్కొటిక్స్, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకుని, 8,481 మందిపై కేసులు నమోదు చేసినట్టు అధికారులు తెలిపారు.

అదానీ, అంబానీలకు మోడీ ఊడిగం

- అధికారమిస్తే రాజ్యాంగ పరిరక్షకులుగా ఉంటాం
- రైతుల రుణాలు మాఫీచేస్తాం..
- కుటుంబంలో మహిళ పేర అకౌంట్‌లో రూ.లక్ష డిపాజిట్
- జూన్ 7న ఇండియా బ్లాక్ ప్రభుత్వ ఏర్పాటు ఖాయం : మెదక్ పార్లమెంట్ నియోజక వర్గం నర్సాపూర్ సభలో.. కాంగ్రెస్ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ
- దేశ చరిత్రలో మెదక్ జిల్లాకు ఎంతో ప్రాముఖ్యత
- గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టుల పేరుతో.. పేదల భూములు గుంజుకుంది
- లక్ష మెజారిటీతో నీలం మధును గెలిపించాలి : సీఎం రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ-నర్సాపూర్

బీజేపీ అగ్ర నేతలు రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్నారని కాంగ్రెస్ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ అన్నారు. నరేంద్ర మోడీ దేశ సంపదను అదానీ, అంబానీలకు కట్టబెట్టారే తప్ప దేశ ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. దేశంలో కోట్లాది మంది యువకులను నిరుద్యోగులుగా మార్చిన ఘనత ప్రధానమంత్రికే దక్కిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం మెదక్ జిల్లా నర్సాపూర్‌లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. నరేంద్ర మోడీకి దేశంలో 25 మంది మాత్రమే ముఖ్యమని, దేశ ప్రజలు ముఖ్యం కాదన్నారు. దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరించాలని బీజేపీ ప్రభుత్వం కుట్ర పన్నుతోందన్నారు. బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ కలిసి రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్నాయని ఆరోపించారు. తాము అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని స్పష్టం చేశారు. పెద్దల అప్పులను మాఫీ చేసిన మోడీ.. రైతుల అప్పులు మాత్రం మాఫీ చేయలేదన్నారు. తాము అధికారంలోకి రాగానే మొదట రైతులకు రుణమాఫీ చేస్తామని తెలిపారు. వ్యవసాయ ఉత్పత్తులకు చట్టబద్ధమైన మద్దతు ధరను అందిస్తామన్నారు. ఆశ, అంగన్వాడీలకు వేతనాలు రెట్టింపు చేస్తామని తెలిపారు. ఆగస్టు 15 తర్వాత రాష్ట్రంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని తెలిపారు. ప్రపంచంలో ఏ ప్రభుత్వమూ చేయని పనిని తాము చేయబోతున్నామని, ప్రతి కుటుంబం నుంచి ఒక మహిళను ఎంపిక చేసుకొని ఆ కుటుంబంలో విద్యా వైద్యానికి ఆటంకం కలగకుండా వారి అకౌంట్‌లో లక్ష రూపాయలు డిపాజిట్ చేస్తామని తెలిపారు. దేశంలో పేదరికం అనేదే ఉండకుండా తమ ప్రభుత్వం పనిచేయబోతుందని గుర్తు చేశారు. జూన్ 7వ తేదీన ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఢిల్లీలో మీ కోసం సైనికుడిగా పహారా కాస్తానని రాహుల్ గాంధీ ప్రజలకు హామీ ఇచ్చారు.





దేశ చరిత్రలో మెదక్ జిల్లాకు ప్రాముఖ్యత : సీఎం రేవంత్‌రెడ్డి

దేశ చరిత్రలో మెదక్ జిల్లాకు ఎంతో ప్రాముఖ్యత ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మెదక్ పార్లమెంటు స్థానం నుంచి 1980లో మొట్ట మొదటిసారిగా ఇందిరాగాంధీ ఎంపీగా ఎన్నికై ప్రధానమంత్రి అయ్యారని గుర్తు చేశారు. మెదక్ జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేసిన ఘనత ఇందిరాగాంధీకే దక్కిందన్నారు. బీజేపీ, బీఆర్‌ఎస్ ప్రభుత్వాల పదేండ్ల పాలనలో దేశం, రాష్ట్రం అన్ని రంగాల్లో వెనకబడిందన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ప్రాజెక్టుల పేరుతో పేద ప్రజల భూములను గుంజుకుందని తెలిపారు. బీఆర్‌ఎస్ పార్టీకి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు మెదక్ జిల్లాలో మొనగాడు దొరకలేదా అని ప్రశ్నించారు. బీజేపీ ప్రభుత్వం రాముని పేరు మీద రాజకీయం చేస్తుందని దేవుడు గుడిలో ఉండాలని, భక్తి గుండెల్లో ఉండాలంటూ బీజేపీ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్, హరీశ్‌రావుకు దిమ్మతిరిగేలా కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధును లక్ష మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపా దాస్ మున్షీ, ఏఐసీసీ నాయకులు కుసుంకుమార్, మంత్రులు దామోదర్ రాజనర్సింహ, కొండా సురేఖ, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, ఎంపీ అభ్యర్థి నీలం మధు, మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హనుమంతరావు, చిలుముల మదన్‌రెడ్డి, జగ్గారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ సత్యనారాయణ, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నిర్మలా జగ్గారెడ్డి, నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంపాదకీయం

ఇజ్రాయిల్, అమెరికా రెండూ దోషులే!




ఆవతలివైపు ఈజిప్టు, ఇవతల వైపు పాలస్తీనా సరిహద్దులో రాఫా వద్ద ఉన్న నడవాను స్వాధీనం చేసుకున్న ఇజ్రాయిల్ మిలిటరీ పాలస్తీనా వైపు ప్రాంతాన్ని ఒక అమెరికా కిరాయి సాయుధ సంస్థకు అప్పగించింది. వారికి అవసరమైనపుడు సాయం చేసేందుకు ఇజ్రాయిల్-అమెరికా-ఈజిప్టు మధ్య ఒక ఒప్పందం కుదిరింది. ఈ చర్య తమ భూభాగాన్ని దురాక్రమణ చేయటమేనని, అందువలన దురాక్రమణదారులను ఎదుర్కొనేందుకు సాయుధ దాడులతో సహా తమకు అన్ని హక్కులూ ఉన్నాయని పాలస్తీనా విముక్తికోసం పోరాడుతున్న పలు సంస్థలు బుధవారం నాడు స్పష్టం చేశాయి. మూడు దేశాల ఒప్పందం ఏ విధంగా చూసినా అంతర్జాతీయ చట్టాలు, ఒప్పందాల ఉల్లంఘన తప్ప మరొకటి కాదు. ఒక వైపు కాల్పుల విరమణ గురించి కైరోలో చర్చలకు సిద్ధమంటూనే గాజా పౌరులపై మారణకాండను మరింత తీవ్రం గావించేందుకు, ఆకలి, రోగాలతో మాడ్చి చంపేందుకు పూనుకున్న ఇజ్రాయిల్‌కు అమెరికా, ఇతర పశ్చిమదేశాలు పూర్తి మద్దతు ఇస్తున్నాయి. మధ్యవర్తిగా ఉన్న ఈజిప్టు కూడా పరోక్షంగా వంతపాడుతున్నది. ఇదంతా కొరకరాని కొయ్యగా ఉన్న హమాస్‌ను లొంగదీసుకొనేందుకు తప్ప మరొకటి కాదు.

> మరోవైపు మానవత్వం, మానవహక్కుల గురించి ప్రపంచానికి సుద్దులు చెప్పే అమెరికా, పశ్చిమ దేశాలకు గాజాలో అల్లాడుతున్న జనం కనిపించటం లేదు. ఇజ్రాయిల్‌కు బాంబులు, ఇతర మారణాయుధాలను పంపటం తక్షణావసరంగా చెబుతున్నాయి. తమ చర్యలను సమర్థించుకొనేందుకు ఆడుతున్న నాటకాలెన్నో. రాఫాపై దాడులకు తాము వ్యతిరేకమంటూ అమెరికా ఉత్తుత్తి ప్రకటనలు చేసింది. తమ మాట వినలేదు గనుక పంపదలచిన బాంబుల అందచేత నిలిపివేసినట్లు మరోడ్రామాకు తెరతీసింది.


గాజా సరిహద్దులో ఉన్న ఇజ్రాయిల్ ప్రాంతంపై హమాస్ జరిపిన దాడిని సాకుగా చేసుకొని గతేడాది అక్టోబరు ఏడు నుంచి సాగిస్తున్న మారణకాండ నివారణలో ఐరాస ఘోరంగా విఫలమైంది. అమెరికా ఒత్తిడి కారణంగా ప్రపంచ న్యాయస్థానం కూడా చేతులెత్తేసింది. దక్షిణాఫ్రికా, నికరాగువా దాఖలు చేసిన కేసుల విచారణను సాగదీస్తున్నది. ఈ పూర్వరంగంలో తమనెవరూ అడ్డుకోలేరన్న తెగింపుతో దారుణాలను కానసాగించేందుకు పూనుకున్నారు. ఇది ఏ పరిణామాలు, పర్యవసానాలకు దారితీస్తుందో అనూహ్యం. అనేక దేశాల మీద దురాక్రమణ, దాడులకు పూనుకున్నపుడు అమెరికన్ సైనికులు మరణిస్తే తలెత్తుతున్న స్వజన ఆగ్రహాన్ని తట్టుకోలేని అమెరికా పాలకులు ప్రపంచమంతటా అమెరికా మాజీ సైనికులు, ఇతరులతో కూడిన కిరాయి మూకలను రంగంలోకి దించుతున్నది. తమ చేతులకు మట్టి అంటకుండా అలాంటి కిరాయి సంస్థనే రాఫా క్రాస్‌లో కూడా నియమించి ఇజ్రాయిల్, అమెరికా ఇప్పుడు అదే చేస్తున్నాయి. రాఫా క్రాస్‌ను ఆక్రమించుకొనేందుకు, నగరంపై దాడి చేసేందుకు అవసరమైన ఏర్పాట్లన్నీ చేసుకుంటూనే కైరో చర్చలను సాగదీశాయని స్పష్టమైంది. కాల్పుల విరమణ ప్రతిపాదన లకు అంగీకరిం చదనే అమెరికా అంచనాలను వమ్ము చేస్తూ హమాస్ అంగీకారం తెలిపింది. దాంతో ప్లేటు మార్చి దానిలో ఉన్న అంశాలు తామనుకున్నట్లుగా లేవని ఇజ్రాయిల్ పరక్షోంగా తిరస్కరించింది. కాల్పుల విరమణకు హమసే ఆటంకంగా ఉందని అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోని బ్లింకెన్ ముందుగానే ఆరోపించాడు. ఇజ్రాయిల్ దాడుల ప్రారంభం నుంచి నెపాన్ని హమాస్ మీద నెట్టేందుకే చూస్తున్నది. ఇజ్రాయిల్‌ను దోషిగా చూపుతూ ఐరాసలో ప్రవేశ పెడుతున్న తీర్మానాలన్నిం టినీ అమెరికా వ్యతిరేకిస్తున్నది, భద్రతామండలిలో వీటో చేస్తున్నది.

మరోవైపు మానవత్వం, మానవహక్కుల గురించి ప్రపంచానికి సుద్దులు చెప్పే అమెరికా, పశ్చిమ దేశాలకు గాజాలో అల్లాడుతున్న జనం కనిపించటం లేదు. ఇజ్రాయిల్‌కు బాంబులు, ఇతర మారణాయుధాలను పంపటం తక్షణావసరంగా చెబుతున్నాయి. తమ చర్యలను సమర్థించుకొనేందుకు ఆడుతున్న నాటకాలెన్నో. రాఫాపై దాడులకు తాము వ్యతిరేకమంటూ అమెరికా ఉత్తుత్తి ప్రకటనలు చేసింది. తమ మాట వినలేదు గనుక పంపదలచిన బాంబుల అందచేత నిలిపివేసినట్లు మరోడ్రామాకు తెరతీసింది. ఇదంతా ప్రపంచాన్ని తప్పుదారి పట్టించేందుకే అన్నది స్పష్టం. వాటిని దొడ్డిదారిన పంపదని కూడా చెప్పలేము. ఆ బాంబులు ఎంత పెద్దవంటే ఒక్కొక్కటి 900 కిలోలున్నవి 1,800లు, 225 కిలోల బరువున్నవి 1,700లు పంపాలని నిర్ణయించింది. వాటిని ప్రయోగించిన చోట భవనాలు నేలమట్టం, జనాల ప్రాణాలు గాలిలో కలసిపోతాయి. ఇప్పటికే అమెరికా నుంచి వచ్చిన బాంబులు యూదు దుర హంకారుల దగ్గర గుట్టలుగా పడి ఉన్నాయి. గాజాను సర్వనాశనం చేశాయి. నిజానికి కొత్త వాటి అవసరం లేదు. రాఫా నగరం, పరిసరాలపై దాడి జరిగితే అక్కడున్న ఆరులక్షల మంది పిల్లలతో సహా పన్నెండు లక్షల మంది నిస్సహాయ పౌరుల భవిష్యత్‌కు ముప్పు అని ఐరాస ప్రధాన కార్యదర్శితో సహా ఎందరు చెప్పినా వినకుండా ముందుకు పోతున్న దుష్టశక్తులు, వాటికి మద్దతు ఇస్తున్న సామ్రాజ్యవాదులను శాంతిశక్తులే అడ్డుకో గలవు, ఇప్పటికే అమెరికాలో విద్యార్థులు ఆ ప్రక్రియలో ముందున్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రపంచమంతా కదలాలి, మారణకాండను ఆపేందుకు పూనుకోవాలి.

మోడీ ఆశలు అడియాశలవుతున్న వేళ...



జూలకంటి రంగారెడ్డి
9490098349



> ఇప్పటివరకు మూడు విడతలుగా జరిగిన పోలింగ్‌లో బీజేపీ ఆశించిన విధంగా తమ పార్టీకి ప్రజలు ఓట్లు వేయలేదనే అనుమానంతో మోడీ, అమిత్‌షా, నడ్డా బరితెగించి మరింత రెచ్చగొట్టే ప్రసంగాలను మొదలు పెట్టారు. అధికారంపై ఆశలు పెట్టుకున్న బీజేపీ ఆశలు, అడియాశలవుతున్న సంద ర్భంగా ఎంతకైనా తెగించి మాట్లాడుతున్నారు. మే చివరి వరకు వివిధ దశలలో జరిగే ఎన్నికలలో ప్రజలు అప్రమత్తంగా ఉండవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. ఎటువంటి మత విద్వేషాలకు లోను కాకుండా ప్రజల సమైక్యతను, రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన అవసరం 140 కోట్ల ప్రజానీకంపై ఉన్నది. అందుకు మెలకువతో మన రాజ్యాంగాన్ని హక్కులను కాపాడుకోటానికి ప్రజలందరూ చైతన్య యుతంగా ఆలోచించాల్సిన తరుణమిది.

ఇపుడు జరుగుతున్న పద్దెనిమిదవ లోక్‌సభ ఎన్నికలు భారతదేశ ప్రజాస్వామ్య చరిత్రలో కీలక మైనవి. రాజ్యాంగ వ్యవస్థకు ప్రమాద ఘంటికలు మోగిస్తున్నవి. భారతీయ వ్యవస్థ విభిన్న మతాలు, కులాలతో పరిఢవిల్లుతున్నది. బీజేపీ నేడు మతం పేరుతో ప్రజలను వేరుచేసి చూస్తున్నది. ఈ దేశం లోని మైనారిటీలను దేశ ప్రజలుగానే భావించడం లేదని ప్రధాని వ్యాఖ్యలలో ప్రస్ఫుటమవుతున్నది. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నాటి బ్రిటీష్ వారి విభజించు, పాలించు విధానాన్ని కొనసాగిస్తున్నది. ఇపుడు జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రధాని మోడీ గత పదేండ్లలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేక, చెప్పుకోదగ్గ అభివృద్ధి కార్యక్రమాలు ఏమీలేక, మత విద్వేషాలను రెచ్చగొట్టే ప్రసం గాల్ని మొదలుపెట్టారు. ఇండియా కూటమిని గెలిపిస్తే కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా హిందువుల ఆస్తులను, స్త్రీలపై ఉన్న పుస్తెలతో సహా ముస్లింలకు కట్టబెడతారని ఒక గోబెల్స్ ప్రచారం చేస్తున్నారు. ఇది ఎంతవరకు నిజమో ప్రజలే జాగ్రత్తగా ఆలోచించాలి. అంతేకాకుండా కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోపై దాడిచేస్తూ, రెచ్చగొట్టే ప్రసంగాలు చేయడం భారతదేశ ప్రధానమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తికి ఏమాత్రం తగనిది. దీనిని మెజార్టీ ప్రజానీకం హర్షించదు.

అధికారమే పరమావధిగా...

అధికారమే పరమావధిగా బీజేపీ పరివారం ప్రయత్నిస్తున్న సంగతి దేశ ప్రజలకు అర్థమ వుతున్నది. గత రెండు దఫాలుగా జరిగిన ఎన్నికలలో ఈ దేశానికి ఛాయ్‌వాలా వస్తే దేశంలో కోట్లాది మంది పేద ప్రజల పేదరికం రూపుమాపి పోతుందని, అందరూ లక్షాధికారులు కావచ్చని చెప్పిన కాకమ్మ కథలు నమ్మి మోసపోయినట్టు ప్రజలు గ్రహిస్తున్నారు. మొదటిసారి జరిగిన ఎన్నిక సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలు మోడీ తుంగలో తొక్కారు. అధికారంలోకి వచ్చిన వందరోజులలో నల్లధనాన్ని బయటకుతీసి ప్రతీ కుటుంబానికి రూ.15 లక్షలు వారి ఖాతాలలో జమచేస్తామని ఇప్పటికీ ఒక్క రూపాయి కూడా జమ చేయలేదు. ప్రతి యేటా రెండు కోట్ల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పి కల్పించకపోగా ఉన్న ఉద్యోగాలు పోయే విధానాలు చేపట్టారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిస్తూ వారికి అనుకూలమైన విధానాలు చేపడతామని ఏకపక్షంగా రైతు వ్యతిరేక నల్లచట్టాలు తీసుకొచ్చారు. వీటిని వెనక్కి తీసుకోవాలని జరిగిన పోరాటంలో సుమారు ఎనిమిది వందల మంది రైతులు బలైపోయారు. నేటికీ మద్దతు ధర కోసం ఢిల్లీ సరిహద్దుల్లో రైతు ఉద్యమం కొనసాగుతున్నది.

నిత్యం అంబానీ,అదానీ సేవలోనే

పొద్దున్న లేస్తే హిందువుల పక్షపాతి అని మాట్లాడే మోడీ, నూటికి 80శాతం పైగా దేశంలో ఉన్న హిందువులకు గత పదేండ్ల తన పాలనలో ఏ విధమైన సదుపాయాలు, సౌకర్యాలు కల్పించపోగా, వారి సంపదను కొల్లగొట్టి అంబానీ, ఆదానీల వంటి బడా కార్పొరేట్ శక్తులకు దేశప్రజలదరిపై మోయలేని భారం వేశారు. నిత్యావసర ధరలు తగ్గిస్తామని చెప్పి తగ్గించకపోగా అడ్డూఅదుపూ లేని ధరలతో ప్రజలు అల్లాడుతున్నారు. పెద్దనోట్ల రద్దు, జీఎస్టీ, పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలతో సామా న్యుల్ని మరింత ఆర్థిక ఇబ్బందుల్లో నెట్టేసింది. కార్మికులకు మేలు చేస్తామంటూ కార్పొరేట్లకు మేలు చేసే చట్టాలు తెచ్చారు. 2019లో రెండవ దఫా జరిగిన ఎన్నికలలో పుల్వామా దాడిని చూపించి, హిందూ ముస్లింల భావోద్వేగాలను రెచ్చగొట్టారు. పాకిస్థాన్ మన దేశంపైకి దండెత్తి వస్తున్నదని, కాశ్మీర్‌ను, కైవసం చేసుకుంటుందని దేశాన్ని రక్షించుకోవలసిన అవసరం ఉందని, సైనికులకు అండగా నిలవాలని పెద్దఎత్తున ప్రచారం చేశారు. ఆనాడు పుల్వామా ఘటనలతో ప్రజల్లో ఒక్కసారిగా భావోద్వేగాలను రెచ్చగొట్టి 300కు పైగా సీట్లను గెలుచుకొని అధికారాన్ని రెండవ దఫా చేజిక్కించు కున్నారు. పార్లమెంట్‌లో మందబలంతో అనేక ప్రజా వ్యతిరేక చట్టాలను ఆమోదించుకున్నారు. ఇప్పుడు మూడో సారి ఎలాగైనా అధికారంలోకి రావడం కోసం ఎత్తులకుపై ఎత్తులు వేస్తున్నారు.

అప్రకటిత ఎమర్జెన్సీ

ఎలాగైనా మరోసారి గద్దెనెక్కాలని దేశ ప్రజలను, సమైక్యతను, లౌకికవాదాన్ని సౌభ్రాతృత్వాన్ని విధ్వంసం చేసే పథకాన్ని రచిస్తున్నారు. అందులో భాగంగానే అయోధ్యలోని బాలరాముడి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం హడావుడిగా చేపట్టారు. దేశసమైక్యతకు, సమగ్రతకు భంగం కలిగించే విధానాల అమ లుకు పూనుకున్నారు. తమ మనువాద సిద్ధాంతాలను ప్రజల్లో తీసుకెళ్లి సమైక్యంగా జీవిస్తున్న ప్రజల మధ్య హిందూ, ముస్లిం మతచిచ్చును రగిలిస్తున్నారు. అంతేకాదు, కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న అన్ని నిఘావ్యవస్థలను తమ చెప్పుచేతుల్లోకి తీసుకొని వాటిని దుర్వినియోగపరుస్తున్నారు. బీజేపీకి వ్యతి రేకంగా ఉన్న ప్రతిపక్షాలపె, వారిని విభేదించే వారిపై తప్పుడు కేసులు పెట్టి వేధిస్తూ, భయభ్రా ంతులకు గురిచేస్తున్నారు. ప్రజాపౌర హక్కులను ప్రశ్నించే గొంతులను నొక్కేస్తున్నారు. ఎన్నికల ముందు అవినీతికి పాల్పడ్డారనే నెపంతో ఇద్దరు ముఖ్యమంత్రులపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపారు. వారినే కాకుండా ఇంకా అనేక మంది ప్రతిపక్ష నాయకులపై, పాత్రికేయులపై, ప్రజాస్వామ్యవాదులపై తప్పుడు కేసులు పెట్టి జైలులో నిర్బంధించారు. దేశంలో నేడు గమనిస్తే దేశవ్యాప్తంగా అప్రకటిత ఎమ ర్జెన్సీ కొనసాగుతున్నది. 1975 నాటి అత్యవసర పరిస్థితిని మించి తలపిస్తున్నది.

> ఎలాగైనా మరోసారి గద్దెనెక్కాలని దేశ ప్రజలను, సమైక్యతను, లౌకికవాదాన్ని సౌభ్రాతృత్వాన్ని విధ్వంసం చేసే పథకాన్ని రచిస్తున్నారు. అందులో భాగంగానే అయోధ్యలోని బాలరాముడి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం హడావుడిగా చేపట్టారు. దేశసమైక్యతకు, సమగ్రతకు భంగం కలిగించే విధానాల అమ లుకు పూనుకున్నారు. తమ మనువాద సిద్ధాంతాలను ప్రజల్లో తీసుకెళ్లి సమైక్యంగా జీవిస్తున్న ప్రజల మధ్య హిందూ, ముస్లిం మతచిచ్చును రగిలిస్తున్నారు. అంతేకాదు, కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న అన్ని నిఘావ్యవస్థలను తమ చెప్పుచేతుల్లోకి తీసుకొని వాటిని దుర్వినియోగపరుస్తున్నారు.

రాజ్యాంగాన్ని రక్షించుకుంటేనే రక్షణ

రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా దేశ మంతా ఒకే నినాదం, ఒకే గొంతుక వినిపించింది. రాజ్యాంగాన్ని పరిరక్షించుకుంటాం! హక్కులను కాపాడుకుంటాం! అంబేద్కర్ ఆశయాల పట్ల పునరంకితులమవుతాం. మహాత్మా జ్యోతిరావుపూలే స్ఫూర్తిని కొనసాగిస్తాం! అనే నినాదాలు దిక్కులు పిక్కటిల్లే విధంగా మారుమోగాయి. గతంలో ఏనాడు రాజ్యాంగాన్ని పరిరక్షించు కుంటామనే నినాదం ఇంతగా ముందుకు రాలేదు. దానికి కారణం బీజేపీ పాలనలో రాజ్యాంగం ధ్వంసమవ్వడం. అందుకే ప్రస్తుత వర్తమాన కాలంలో రాజ్యాం గాన్ని రక్షించుకోవాలనే ఈ నినాదం బలంగా ముందుకు వస్తున్నది. పార్లమెంటుకు ముసాయిదాను అందించే ముందు భవిష్యత్‌ను దర్శనం చేస్తూ ఆనాడు అంబేద్కర్ ఒకమాట అన్నారు. రాజకీయ సమానత్వం హక్కును రాజ్యాంగపరంగా ఓటుహక్కు ద్వారా కల్పించిన ఇది రాజకీయ సమానత్వాన్ని అందిస్తున్నది తప్ప సమాజంలో ఆర్థిక, సామాజిక, అసమానతలను తక్షణం నిర్మూలించే మంత్ర దండం కాదన్నారు. రాజ్యాంగం ద్వారా అధికారంలోకి వచ్చే పాలకులు అనుసరించే విధానాలను బట్టి ప్రజల మధ్య ఉన్న అసమానతలు దూరమవుతాయన్నారు. అంబేద్కర్ ఇలాంటి ప్రమాదాన్ని ఊహించి ఒక మాట అంటారు. "నాశరీరం మరణించినా భారత రాజ్యాంగం రూపంలో నేను సజీవంగానే ఉంటాను. రాజ్యాంగాన్ని సమూలంగా హత్య చేసిన రోజు నేను మరణిస్తారు". అంటాడు. ఆయన ఏ సందర్భంలో అన్నాడో గానీ ఇప్పుడది చర్చగా మారింది. మరో సందర్భంలో ఆయన మరోమాట అన్నారు. 'ఆ దేశంలో నోరులేని మేకల్ని బలిస్తారు. కానీ పులులను బలివ్వరు! కాబట్టి పులిలా బతకండి' అని ఒక సందేశ మిచ్చారు. ఇప్పు డు పులిలా బతకాల్సిన సమయం ఆసన్నమైంది.

'ఇండియా'కూటమినే మార్గం

రాజ్యాంగం ద్వారానే భావ ప్రకటన స్వేచ్ఛ, జీవించే హక్కులు కల్పించబడ్డాయి. రాజ్యాంగమే సమూలంగా మార్పుచెందిన నాడు, మౌలిక స్వరూపం మారిన నాడు ఈ హక్కులన్నీ హరించుకుపోతే పోరాడేశక్తి కూడా ఉండదన్న సత్యాన్ని ప్రజలు గ్రహించాలి. 400 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని సమూలంగా మారుస్తామంటున్నది బీజేపీ. రాజ్యాంగంలోని హక్కులకే కాదు బడుగు, బలహీన వర్గాలకు ప్రయోజన కరమైన రిజర్వేషన్ల రద్దునకు కుట్రలు చేస్తున్నది. భారత రాజ్యాంగాన్ని మార్చడం ద్వారా మనువాద రాజ్యాంగాన్ని తీసుకురావాలని ఆర్ఎస్ఎస్ సిద్ధాంతకర్తలు గోల్వార్ మొదలుకొని అనేకమంది స్వయంసేవకుల ఆలోచనలను అమలుపరిచే క్రమంలో నేడు బీజేపీ పరివారం ఉవ్విళ్లూరుతున్నది. పాలకుల విధానాలను కుల పరంగాను, మతపరంగాను ఎదుర్కోవడం కాదు సమిష్టిగా వర్గపరంగా ఎదుర్కోవాల్సినటు వంటి పరిస్థితి నేడు కనిపిస్తున్నది.

ఇప్పటివరకు మూడు విడతలుగా జరిగిన పోలింగ్‌లో బీజేపీ ఆశించిన విధంగా తమ పార్టీకి ప్రజలు ఓట్లు వేయలేదనే అనుమా నంతో మోడీ, అమిత్‌షా, నడ్డా బరితెగించి మరింత రెచ్చ గొట్టే ప్రసంగాలను మొదలుపెట్టారు. అధికారంపై ఆశలు పెట్టుకున్న బీజేపీ ఆశలు, అడియాశలవుతున్న సంద ర్భంగా ఎంతకైనా తెగించి మాట్లాడుతున్నారు. మే చివరి వరకు వివిధ దశలలో జరిగే ఎన్నికలలో ప్రజలు అప్రమత్తంగా ఉండవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. ఎటువంటి మత విద్వేషాలకు లోను కాకుండా ప్రజల సమైక్యతను, రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన అవసరం 140 కోట్ల ప్రజానీకంపై ఉన్నది. అందుకు మెలకువతో మన రాజ్యాంగాన్ని హక్కులను కాపాడుకోటానికి ప్రజలందరూ చైతన్య యుతంగా ఆలోచించాల్సిన తరుణమిది. బీజేపీ, మోడీ మరోసారి అధికారంలోకి రాకుండా అడ్డుకోవడానికి 'ఇండియా' కూటమికి అన్ని విధాలుగా మద్దతివ్వాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ■

ఎలక్షన్ రిపోర్ట్!

రాజకీయ పొగమంచులో
అంతా అస్పష్టంగా ఉంది.
రాజ్యం, మతం భుజాల మీద తుపాకి పెట్టి,
సామాన్యుల్ని కాల్చేస్తూఉంది!.
సామాన్యులు మరో స్వాతంత్ర్య
సమరంలోకి దూకారు-
యువత రాజ్యాంగాన్ని
తమ గుండెల్లో దాచుకుని,
నిరసనే-నిజమైన దేశభక్తని చాటుతోంది
కళ్లూ, ముక్కూ, చెవులు ఉన్నవారెవరూ
దేశం స్థితిగతుల్ని తెలుసుకోకుండా ఉండరు-
పాలకుల అబద్ధాల తూటాలకు జనం
సుడులు తిరిగి పడిపోతున్నారు - అయినా,
లేచి, ఊపిర్లను నినాదాలుగా చేస్తున్నారు
ఈ ప్రభుత్వం కోతలదే తప్ప,
చేతలది కాదని తీర్మానించారు.
సమైక్యత కోసం విద్యార్థుల శాంతి ప్రదర్శనలు
ప్రశాంతమైన సముద్రాల్ని తలపిస్తున్నాయి
ప్రతీకార నిరంకుశ చర్యల్ని సైతం,
తమలో ఇముడ్చుకుని గంభీరమౌతున్నాయి-
జనం ఎండలకు కాదు,
పౌరసత్వ చట్టానికి రగిలిపోతున్నారు
అవివేకపు చట్టాలు కాలిపోతున్నట్టు,
దేశమంతా మండిపోతోంది.
అణిచివేసే అధికార బలమెపుడూ
ప్రజాబలం ముందు దిగదుడుపే-
చరిత్రలో ఫెయిల్
అయిన వారు గ్రహించుకోలేరు-
ఈ దేశ పౌరులకు పౌరసత్వమే
లేకపోతే - వీరు పాలకులెలా అయ్యేవారూ?
జ్ఞానమనేది తర్వాత, ముందు కాస్త
ఇంగిత మనేది ఉండాలి కదా?
పాలకులే ముందు తమ పౌరసత్వం
నిరూపించుకోవాలి!
పాలకులే ముందు తమ డిగ్రీలు
చూపించుకోవాలి!!
చదువుకున్న వారెవరూ విశ్వవిద్యాలయాల్ని
ధ్వంసం చేయరు?
నా దేశంలో మనుషులంతా బతికే ఉన్నారు-
మూఢత్వాన్ని ఛేదించుకుని,
మనుషులంతా ఒక్కటేనంటున్నారు!
దేశంలో విభజనల్ని,
పాలకుల కుట్రల్ని దుయ్యబడుతున్నారు!!
సర్వ మానవ సౌభ్రాతృత్వాన్ని ఆకాంక్షిస్తున్నారు.
కాలాన్ని పదేండ్లు వెనక్కి నెట్టి-మళ్ళీ...
కొత్త ఊపిర్లు పీల్చుకుందామంటున్నారు.

- డాక్టర్ దేవరాజు మహారాజు

హిందూ మతమనేదే లేదు, ఉన్నది బ్రాహ్మణవాదమే!

> ఆలోచన, ముఖ్యంగా స్వంత ఆలోచన ఒక విప్లవాత్మకమైన గుణం. అంతేకాదు, తప్పనిసరిగా ఉండాల్సిన గుణం నేను ఒక మానవుణ్ణి మానవుడే కేంద్రంగా మానవత్వం కోసమే పని చేస్తాను.
>
> -షహీద్ భగత్‌సింగ్



డాక్టర్ దేవరాజు మహారాజు



ఒక దర్జీ చొక్కా కుట్టడానికి ఒక కొత్త కత్తెర తెచ్చుకున్నాడు. కొత్త గుడ్డను కావల్సిన రీతిలో ముక్కలు కత్తిరించాడు. కత్తెరను కాళ్ళ దగ్గర పెట్టుకుని, సూదితో గుడ్డ ముక్కల్ని కలిపి కుట్టడం ప్రారంభించాడు టైలర్.

కూతురు వచ్చి అడిగింది- "నాన్నా కత్తెర కొత్తది కదా! దాన్ని అలా కాళ్ళ దగ్గర పడేశావు విలువ లేని ఆ పాత సూదిని మాత్రం తల మీద తలపాగాకు గుచ్చుకున్నావు"- అని అడిగింది. దర్జీ లోలోన నవ్వుకున్నాడు-

"నిజమేనమ్మా! కత్తెర కొత్తదే కానీ అది గుడ్డను ముక్కలు చేసింది. ఆ గుడ్డ ముక్కలకు విలువ లేదు. పాతదైనా సరే, ఖరీదైంది కాకపోయినా సరే-సూది ఏం చేసింది. ఆ గుడ్డ ముక్కల్ని కలిపి కుట్టి ఒక మంచి చొక్కా తయారు చేసింది. అప్పుడే కదా చొక్కాకు విలువ పెరిగేదీ? చొక్కా కుట్టకముందు గుడ్డ ముక్కలకు విలువలేదు. వస్తువు కొత్తదా? పాతదా? అని కాదు.-అది చేసే పనిని బట్టి మనం దాన్ని ఉపయోగించు కోవాలి! కత్తెర ఎక్కడ వేసినా ఉంటుంది. గుడ్డ ముక్కల్ని కలిపికుట్టే సూదిని ఎక్కడ బడితే అక్కడ పడేయలేం-దాని విలువ ఎక్కువ. అది సున్నితం, అపురూపం. జాగ్రత్తగా చూసుకోవాలి కదమ్మా- అందుకే దాన్ని నా తలమీద జాగ్రత్తగా తలపాగాకు గుచ్చుకుని భద్రపరుచుకుంటాను. అయినా- ఇది చెప్పు? పరపరమని కోసి విడదీసేది గొప్పదా? లేక విడిపోయిన గుడ్డ ముక్కల్ని కలిపి కుట్టేది గొప్పదా?" అని ప్రశ్నిస్తూ ప్రేమగా కూతురు కండ్లలోకి చూశాడు-దర్జీ.

"కలిసి కుట్టేదే నాన్నా" - అంది కూతురు మెరిసే కండ్లతో-

"సమాజంలో కూడా కొందరు-మనుషుల్ని విభజించి పైశాచికానందం పొందుతుంటారు. ఈ దేశ పౌరులమైన మనం చాలా చిన్న వాళ్ళమే కావొచ్చు-అయినా కూడా మనుషుల మధ్య సౌహార్ద్రాన్ని పెంపొందించి కలుపుకు పోవాల్సిన వాళ్ళం. అందరం సమైక్యంగా ఉంటేనే దేశం విలువ పెరిగేది" అన్నాడు తండ్రి, సూదిని తలపాగకు గుచ్చుకుంటూ.

"మనం చిన్నవాళ్ళమే గుడ్డ ముక్కల్ని కలిపి కుట్టే సూదీ చిన్నదే-అయితే మాత్రమేం? చేస్తున్నది గొప్పపని కదా నాన్నా!"

"అవున్రా తల్లీ బాగా చెప్పావ్! భారత్ జోడో అంటూ ఆ సేతు హిమాచలం కాలినడకన వెళు తూ జనాన్ని కలుపుకు పోయేవారా-న్యాయయాత్ర పేరుతో అణగారిన వర్గాలకు న్యాయం కావాలని కోరుకునే వారు కావాలా? లేక మతం గుళ్లు, విగ్రహాలు, ప్రాణప్రతిష్ఠ అంటూ పరిపాలనను గాలికి వదిలేసేవారు కావాలా?"

"ఓ నాన్నా! నాకు దేశ రాజకీయాలన్నీ సులభంగా అర్థమవు తున్నాయి. రామాలయ నిర్మాణం పేరుతో అయోధ్యలో వేలవేల ఇండ్లూ, దుకాణాలు. పురాతన కట్టడాలు అన్నింటికి అన్నీ ధ్వంసం చేశారు. దౌర్జన్యంగా జనాన్ని నిరాశ్రయుల్ని చేశారు. వారిని ఆదుకోకుండా గాలికి వదిలేస్తే ఎలా? పాపం!"

"దేశ ప్రధాని తాను హిందూ దేశానికి రాజు నయ్యాననీ, తనకిక తిరుగు లేదనీ భావిస్తున్నాడు"

"ఆ... - జనం తలుచుకుంటే క్షణం పట్టదు-మట్టి కరిపించడానికి! జనమంటే తనలాగా చదువు లేని వారు, వివేకం లేని వారు అని అనుకుంటున్నాడేమో-"అంది కూతురు సీరియస్‌గా.

"అయ్య బాబోయ్ - ఏమో అనుకున్న నీకు చాలా విషయాలు తెలుసే తల్లీ".

"తెలుసు నాన్నా! పుస్తకాలు చదివి చాలా విసయాలు తెలుసుకుంటున్నా- హిందూ హిందూ అని చచ్చే ఈ కాషాయ మూకలు విషయాలు తెలుసుకోరు. 12వ శతాబ్దం దాకా దేశంలో మన వారికి 'హిందూ' అనే మాటే తెలియదట నాన్నా-ఎక్కడో చదివాను పర్షియా వాళ్లు మన దేశానికి సింధూ నది దాటి వచ్చారట. వారు సింధూ అని పలక లేక హిందూనది దాటి వచ్చాం అని చెప్పుకున్నారు. హిందూ నదికి ఆవల ఉన్న వాళ్లు హిందువులు అని అన్నారు. అప్పుడు అది మతానికి సంబంధించిన పదమే కాదు".

"అవునమ్మా నిజమే నాకు ఓ మాస్టారు గారు చెప్పారు. దేవుణ్ణి మతాన్నీ కలిసి రాజకీయం చేస్తున్న వారిని వదిలి పెట్టగూడదు. బుద్ధి చెప్పాల్సిందే. పౌరులుగా రాజ్యాంగబద్ధంగా మనం చేయాల్సింది మనం చేస్తూ ఉండాల్సిందే-"

"కత్తెర్లు ముక్కలు చేస్తుంటే మనం కలిసి కుట్టుకుంటూ ఉండాల్సిందే-అంతేకదు నాన్నా"- అంటూ పెద్దగా నవ్వింది కూతురు. ఆమె నవ్వులో నవ్వు కలిపాడు తండ్రి సూదీ దారం పైకెత్తి - ఆ తండ్రి కూతుర్ల సంభాషణని అలా ఉండనిచ్చి. మనం మరో ముఖ్యమైన విషయంలోకి వెళదాం!

సైన్సును నమ్మడం కూడా ఒక మతమే! హేతువాదం కూడా ఒక మాతమే అని అనే వారున్నారు. అలాంటి వారిని ఒప్పించాలని ప్రయత్నించడం కూడా వృథా! కాస్త ఇంగిత జ్ఞానం ఉన్న వాడికి ఇంకొన్ని విషయాలు అర్థం చేయించి ఆలోచించమని చెప్పొచ్చు. అసలు మొత్తానికి మొత్తంగా మెదడే మూసుకున్న వారిని ఏం చేయగలం? మానసిక వికలాంగులుగా పరిగణించాలి. కారణం ఏమంటే, హేతువాదానికీ, సైన్సుకు మతగ్రంథాలు లేవు. లేని ఆ పవిత్ర గ్రంథాల్లోంచి విషయాలు తీసి, ప్రవచించే వారు లేరు. తమకు తామే ఏదో ఓ మతానికి పేటెంట్ హక్కులు సాధించినట్టు -పిచ్చి వాగుడు వాగే బాబాలు, స్వాములు, ప్రవచనకారులు, లేదా ఆరెస్సెస్ వంటి సంస్థలకు పుట్టిన రాజకీయ నాయకులు ఎవరూ లేరు. మత బుల్‌డోజర్లు వేసుకుని తిరిగే యోగుల, బైరాగుల భరతం పట్టడమే సైన్సు కార్యకర్తలు, హేతువాతులు ప్రశ్నను బతికించుకుంటున్న రచయితలూ చేస్తుంటారు. మరి వీరిది కూడా ఓ మతమే - అని అనే వారికి బుద్ధీ జ్ఞానం లేదని అనుకోవాలి!

సృష్టి ఆదిలో భగవంతుడే వచ్చి హేతువాదులకు, శాస్త్రవేత్తలకు ఏవైనా గ్రంథాలు ఇచ్చి వెళ్ళాడా?- అంటే లేదు కదా? పూజలు, హారతులు, భజనలు, ప్రేయర్లు, నమాజులు, ఉపవాసాలు, ముడుపులు, మొక్కులు, ఏవంటే ఏవీలేవు కదా? ఊరికే అవీ మతాలే అని నోరు పారేసుకుంటే అయిపోతుందా? ఎలా మతాలయ్యాయో చెప్పాలి కదా? హేతువాదులైనా, వైజ్ఞానికులైనా విశ్వాసం లోంచే ముందుకు పోతారు. ఆ విశ్వాసం రుజువులతో పెరిగే ఆత్మవిశ్వాసం! ఒక అవివేకి సంప్రదాయ వాదిగా మనగలుగుతాడేమో గాని వివేకవంతుడు మనలేడు. పైగా అతను వైజ్ఞానికుడో, హేతువాదో తప్పక అవుతాడు. జవాబులు బట్టీయం వేసి పరీక్షలో మార్కులు సంపాదించిన వాడు జ్ఞానవంతుడు అవుతాడన్న నమ్మకం లేదు. విషయం అర్థం చేసుకుని, కొత్త ప్రశ్నలు లేవనెత్తే వాడే జ్ఞాని! అందువల్ల పరిజ్ఞానం వేరు వివేకం వేరు.ఏదో కొద్ది పాటి పరిజ్ఞానం సంపాదించి, దానితో మనుగడ సాగించే వాడికన్నా నిరంతర అధ్యయనంలో వివేచనతో కొత్తగా ఆలోచిస్తూ, కొత్తగా ప్రశ్నించే వాడే మనకు అవసరం! సమాజానికి అవసరం. ప్రపంచానికి అవసరం. ప్రపంచం 21వ శతాబ్దంలోకి వచ్చింది. ఇలాంటివారితోనే-తెల్లవారు జామునే లేచి, వేదాలు, ఉపనిషత్తులు, ఖురాను, బైబిల్ వల్లె వేసిన వారితో సమాజం ఇక్కడి దాకా రాలేదు- ఈ ఒక్క విషయం గమనిస్తే చాలు!

దేశ కాల పరిస్థితుల్ని గమనించి బాలివుడ్ గీత రచయిత హేతువాది జావేద్ అఖ్తర్ అంటారు. "ఏక్ హమారీ, ఔర్ ఏక్ ఉస్ కీ / ముల్క్ మేహై ఆవాజ్ దో (ఒకటి మాది మరొకటి వారిది/ దేశంలో గొంతులు రెండు) హం కహతే హై ఇన్సానోమే ఇన్సానోస ప్యార్ రహే/ ఓ కహతే హై హాతోమె త్రిశూల్ రహే తల్వార్ రహే (మేమంటాం మనుషుల్లో మనుషుల్లాంటి ప్రేముండాలని!/ వారంటారు చేతుల్లో త్రిశూలమో, ఖడ్గమో ఉండాలని) హం కహతేహై బేఘర్ బేదర్ లోగోంకో ఆబాదీ కరో/ ఓ కహతే హై భూలే బిస్రే మందిర్ మజ్జిద్, రామ్ సేతూకోయాద్ కరో (మేమంటాం ఇల్లూ వాకిలీ లేని దీనుల్ని ఆదుకోండని/ వారంటారు మరిచిపోయిన మందిర్ మసీదు రామసేతులను గుర్తు చేసుకోండని) కేవలం నాలుగు కవితా పంక్తుల్లో జావేద్ అఖ్తర్ దేశం ఎంత ప్రమాదకర పరిస్థితుల్లో ఉందో వివరించారు. ఇక మన సనాతన మనువాదులు చెప్పే విషయాలు ఎలా ఉంటాయో చూడండి. "భూమి శేషనాగుపై ఉంది. శేషనాగు సముద్రంలో ఉన్నాడు. సముద్రం భూమిపై ఉంది." ఇలాంటి తలతిక్క రాతలు చదివితే మనకు ఏ మనిపిస్తుందీ? 'ఎవడ్రా ఈ స్క్రిప్టు రాసిందీ? ఏం రాస్తున్నామన్నది చూసుకో పని లేదా? అని ఒళ్లు మండుతుందా మండదా? మతం మత్తు మందు లాంటిదని అన్నది అందుకేనేమో - మత్తెక్కితే ఏం ఉందీ? ఒళ్ళు తెలియకుండా ప్రవర్తిస్తారు కదా?

మహాభారతం గొప్ప కావ్యం కదా? అందులో జరిగింది ధర్మయుద్ధమా? కృష్ణుడు ఏం చేశాడో ఆలోచించండి! తన సైన్యాన్ని మొత్తం ధుర్యోధనుడికి ఇచ్చి, తను ఒంటరిగా అర్జునడికి రథసారధి అయ్యాడు. అంటే ఏమిటీ? అర్జునుడితో తన సైన్యాన్ని తనే దగ్గరుండి చంపించాడన్నమాట! ఇలాంటి తలతిక్క నిర్ణయాలే తర్వాత తరాల మీద ప్రభావం చూపాయి. ఇలాంటి విషయాల్ని ఆదర్శంగా తీసుకోవడం వల్లే. దేశం బానిసత్వంలోకి పోయింది. మొఘలులు గత జన్మలో బ్రాహ్మణులని అబద్ధపు రాతలు రాసి ప్రచారం చేశారు కదా? అన్యాయంగా దేశప్రజల్ని విడదీయడం కోసం. వారి మనోధైర్యాన్ని దెబ్బతీయడం కోసం ఎన్ని తప్పుడు రాతలైనా రాస్తూపోయారు. ఈ దేశ ప్రజల్ని సంఘటిత పరుస్తూ సమైక్యంగా ఉంచే మాటలు, రాతలు ఏ మతగ్రంథంలోనైనా ఉన్నాయా? లేవన్నది గ్రహించాలి! మరి ఆ పని వేటివల్ల జరుగుతోంది? సైన్సువల్ల జరుగుతోంది. మానవ జాతి అంతా ఒకటే అని నిరూపించిన జన్యు శాస్త్రంవల్ల జరుగుతోంది. ప్రతిదాన్నీ తర్కబద్ధంగా ఆలోచించమని చెపుతున్న హేతువాదం వల్ల జరుగుతోంది. ఈ దేశ ప్రజలు-పూజారులను కాకుండా పరిపాలన మీద ధ్యాస పెట్టే విద్యావంతులైన దేశ నాయకుల్ని నిజాయితీపరుల్ని ఎన్నుకుంటే బాగుపడతారు.

> దేశ కాల పరిస్థితుల్ని గమనించి బాలివుడ్ గీత రచయిత హేతువాది జావేద్ అఖ్తర్ అంటారు. "ఏక్ హమారీ, ఔర్ ఏక్ ఉస్ కీ / ముల్క్ మేహై ఆవాజ్ దో (ఒకటి మాది మరొకటి వారిది/ దేశంలో గొంతులు రెండు) హం కహతే హై ఇన్సానోమే ఇన్సానోస ప్యార్ రహే/ ఓ కహతే హై హాతోమె త్రిశూల్ రహే తల్వార్ రహే (మేమంటాం మనుషుల్లో మనుషుల్లాంటి ప్రేముండాలని!/ వారంటారు చేతుల్లో త్రిశూలమో, ఖడ్గమో ఉండాలని) హం కహతేహై బేఘర్ బేదర్ లోగోంకో ఆబాదీ కరో/ ఓ కహతే హై భూలే బిస్రే మందిర్ మజ్జిద్, రామ్ సేతూకోయాద్ కరో (మేమంటాం ఇల్లూ వాకిలీ లేని దీనుల్ని ఆదుకోండని/ వారంటారు మరిచిపోయిన మందిర్ మసీదు రామసేతులను గుర్తు చేసుకోండని) కేవలం నాలుగు కవితా పంక్తుల్లో జావేద్ అఖ్తర్ దేశం ఎంత ప్రమాదకర పరిస్థితుల్లో ఉందో వివరించారు.

-సుప్రసిద్ధ సాహితీ వేత్త,
జీవశాస్త్రవేత్త (మెల్బోర్న్ నుంచి) ■

బిజినెస్

అదరగొట్టిన ఎస్‌బీఐ

- మార్చి త్రైమాసికంలో రూ.20,698 కోట్ల లాభాలు
- తగ్గిన మొండి బాకీలు



న్యూఢిల్లీ : దిగ్గజ ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు ఎస్‌బీఐ, పీఎన్‌బీలు బంఫర్ ఫలితాలను ప్రకటించాయి. గడిచిన ఆర్థిక సంవత్సరం (2023-24) మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) 24 శాతం వృద్ధితో రూ.20,698.35 కోట్ల నికర లాభాలు సాధించింది. అధిక నికర వడ్డీ ఆదాయం, మొండి బాకీలు తగ్గడంతో మెరుగైన ఫలితాలు నమోదు చేసింది. 2022-23 ఇదే క్యూ4లో రూ.16,694.5 కోట్ల లాభాలు ఆర్జించింది. 2023 డిసెంబర్ త్రైమాసికంలోని రూ.9,163.93కోట్ల లాభాలతో పోల్చితే గడిచిన క్యూ4లో 125 శాతం వృద్ధిని కనబర్చింది. 2023-24 మొత్తం ఆర్థిక సంవత్సరంలో ఎస్‌బీఐ నికర లాభాలు 21.59 శాతం పెరిగి రూ.61,077 కోట్లుగా నమోదయ్యాయి. గడిచిన క్యూ4లో బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం 3 శాతం పెరిగి రూ.41,656 కోట్లుగా ప్రకటించింది.

డివిడెండ్..

2024 మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి గాను ప్రతీ ఈక్వీటీ షేర్‌పై రూ.13.70 డివిడెండ్‌ను అందించడానికి ఎస్‌బిఐ బోర్డు ఆమోదం తెలిపింది. మే 22 వరకు స్టాక్స్ కలిగి న వాటాదారులకు జూన్ 5న చెల్లింపులు చేయనుంది. గడిచిన మార్చి త్రైమాసికంలో మొండి బాకీల కోసం రూ.1,609.78 కోట్ల కేటాయింపులు చేసింది. ఏడాది క్రితం ఇదే త్రైమాసికంలో రూ.3,315.7 కోట్ల కేటాయింపులు జరిపింది. క్రితం క్యూ4 ముగింపు నాటికి బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు (జిఎన్‌పిఎ)లు రూ.2.24 శాతానికి తగ్గాయి. గతేడాది మార్చి ముగింపు నాటికి 2.78శాతంగా జిఎన్‌పిఎ నమోదయ్యింది. నికర నిరర్థక ఆస్తులు 0.67 శాతం నుంచి 0.57 శాతానికి పరిమితమయ్యాయి.

పెరిగిన రుణ, డిపాజిట్లు..

ఏడాదికేడాదితో పోల్చితే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రుణాల జారీ 15.24 శాతం పెరిగి రూ.37.67 లక్షల కోట్లకు చేరాయి. దేశీయ అడ్వాన్స్‌ల్లో 16.26 శాతం వృద్ధి చోటు చేసుకుంది. రిటైల్ పర్సనల్ అడ్వాన్స్‌లు, కార్పొరేట్ రుణాల్లో వరుసగా 14.68 శాతం, 16.17 శాతం పెరుగుదల నమోదయ్యింది. మొత్తం డిపాజిట్లు 11.13 శాతం వృద్ధితో రూ.49.16 లక్షల కోట్లకు చేరాయి. గురువారం బీఎస్‌ఈలో ఎస్‌బీఐ షేర్ 1.14 శాతం పెరిగి రూ.819.65 వద్ద ముగిసింది.

పీఎన్‌బీ లాభాలు మూడింతలు

- క్యూ4లో రూ.3,010 కోట్ల ఆర్జన



న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగంలోని పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. గడిచిన ఆర్థిక సంవత్సరం (2023-24) మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో రూ.3.010 కోట్ల నికర లాభాలు సాధించింది. 2022-23 ఇదే క్యూ4లో రూ.1,159 కోట్ల లాభాలు నమోదు చేసింది. గడిచిన త్రైమాసికంలో బ్యాంక్ కీలక ఆదాయం పెరగడం, మొండి బాకీలు తగ్గడం లాభాల్లో భారీ పెరుగుదలకు దోహదం చేశాయి.

క్రితం క్యూ4లో పిఎన్‌బి మొత్తం ఆదాయం రూ.32,361 కోట్లకు చేరింది. ఇంతక్రితం ఏడాది ఇదే సమయంలో రూ.27,269 కోట్ల ఆదాయం ఆర్జించింది. 2024 మార్చి 31 నాటికి బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు 5.73 శాతానికి తగ్గాయి. 2023 మార్చి ముగింపు నాటికి ఏకంగా 8.74 శాతం జిఎన్‌పిఎలతో ఒత్తిడిలో ఉంది. కాగా.. నికర నిరర్థక ఆస్తులు 2.72 శాతం నుంచి 0.73 శాతానికి పరిమితమయ్యాయి. 2023-24లో బ్యాంక్ మొత్తం నికర లాభాలు మూడు రెట్లు పెరిగి రూ.8,245 కోట్లుగా నమోదయ్యాయి. ఇంతక్రితం 2022-23లో రూ.2,507 కోట్ల లాభాలు గడించింది.


కొనసాగిన ఎయిరిండియా ఉద్యోగుల ఆందోళన

న్యూఢిల్లీ : ఎయిరిండియా ఉద్యోగుల అనుహ్య సమ్మెతో ఆ సంస్థ విమానాల రద్దు కొనసాగుతోంది. ఉద్యోగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సంస్థకు చెందిన సిబ్బంది మూకుమ్మడిగా అనారోగ్య సెలవు తీసుకున్న విషయం తెలిసిందే. గురువారం కూడా 85 విమాన సేవలను రద్దు చేశామని ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ తెలిపింది. ప్రయాణికులకు సాధ్యమైనంత వరకు అసౌకర్యాన్ని తగ్గించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపింది. కొన్ని రూట్లలో 283 విమానాలను నడిపించామన్నారు. కాగా.. ప్రయాణికులు విమానాశ్రయానికి బయలుదేరే ముందు ఒకసారి విమానాలు అందుబాటులో ఉన్నాయో.. లేదో తెలుసుకుని బయలుదేరాలని సూచించింది. పలువురు సిబ్బందిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటున్నట్లు ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ పేర్కొంది.

సర్వేశ్వర్ ఫుడ్స్ ఉచితంగా సోనా మసూరి విత్తనాల పంపిణీ

హైదరాబాద్ : జమ్మూ అండ్ కాశ్మీర్ యూనియన్ టెరిటరీలోని రైతులకు అధిక నాణ్యత, దిగుబడి సామర్థ్యం కలిగిన సోనా మసూరి వరి విత్తనాలను ఉచితంగా పంపిణీ చేసినట్లు సర్వేశ్వర్ ఫుడ్స్ లిమిటెడ్ తెలిపింది. ఎగుమతి ఆధారిత వరి రకాల విత్తనాలను అందించడం ద్వారా రైతాంగానికి సాధికారత కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొంది. జమ్మూ అండ్ కాశ్మీర్‌లో రైతులు ఎదుర్కొంటున్న ఆర్థిక సవాళ్లను దష్టిలో ఉంచుకుని సర్వేశ్వర్ ఫుడ్స్ లిమిటెడ్ ఛైర్మన్ రోహిత్ గుప్తా చొరవ తీసుకున్నారని ఆ సంస్థ పేర్కొంది.

క్రెడాయ్ కార్మిక వారోత్సవాలు



హైదరాబాద్ : దేశంలోని ప్రయివేటు రియల్ ఎస్టేట్ డెవలపర్ల సంస్థ అయిన క్రెడాయ్ హైదరాబాద్ 'కార్మిక వారోత్స వాలు' జరుపుకుం టున్నట్లు ప్రకటించింది. క్రెడాయ్ కేర్స్ కార్యక్రమంలో భాగంగా వారు నగరంలోని మెంబర్ డెవలపర్ సైట్‌లో కార్మికుల పిల్లల కోసం 'క్రెచ్' విరాళం ఇచ్చారు. అలాగే, సైట్‌లోని కార్మికుల ఆరోగ్యం ను పరీక్షించటానికి అనంత రిహాబ్‌తో కలిసి హెల్త్ చెకప్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్రెడాయ్ హైదరాబాద్ ప్రెసిడెంట్ వి రాజశేఖర్ రెడ్డి, ప్రెసిడెంట్ ఎలెక్ట్ జైదీప్ రెడ్డి, జనరల్ సెక్రటరీ బి జగన్నాథరావుతో పాటుగా మేనేజింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. తల్లిదండ్రులు సైట్‌లో పని చేస్తున్నప్పుడు వారి పిల్లల భద్రతను నిర్ధారించడానికి తాము క్రెడాయ్ క్రెచ్‌ని స్పాన్సర్ చేస్తున్నామని రాజశేఖర్ రెడ్డి తెలిపారు.

బజాజ్ అలియంజ్ మంచిర్యాల్‌కు విస్తరణ

BAJAJ Allianz
Bajaj Allianz General Insurance

హైదరాబాద్ : ప్రయివేటు రంగంలోని బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ తన సేవలను మంచిర్యాల్‌కు విస్తరించినట్లు ప్రకటించింది. ఇందుకోసం తన కొత్త కార్యాలయాన్ని ఇక్కడ ప్రారంభించామని బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్, జియో నేషనల్ హెడ్ అమితేష్ ఆనంద్ తెలిపారు. దేశంలోని టైర్ 2, టైర్ 3 నగరాల్లో ఇన్సూరెన్స్‌ను విస్తరించడం, ఆర్థిక స్థిరత్వాన్ని అందించడమే లక్ష్యంగా నిర్దేశించుకున్నామన్నారు. బజాజ్ అలియంజ్ తన నైపుణ్యంతో వినూత్న ప్రోడక్టులు పరిష్కారాలను మరింత చేరువ చేయాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. తమ ఉనికిని మరింత బలోపేతం చేయడానికి నూతన కార్యాలయం మద్దతును ఇవ్వనుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

నేడు కేజ్రీవాల్‌కు బెయిల్‌పై సుప్రీం ఆదేశాలు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్‌పై నేడు సుప్రీంకోర్టు ఆదేశాలు ఇవ్వనుంది. అయితే మద్యం కుంభకోణంకు సంబంధించి.. మనీ ల్యాండరింగ్ కేసులో అరెస్టైన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్‌ను ఈడీ వ్యతిరేకించింది. ఆయన ఎన్నికల ప్రచారం చేసే హక్కు.. ప్రాథమికమైనది కాదని స్పష్టం చేసింది. అలాగే రాజ్యాంగం కల్పించిన హక్కు కాదు.. న్యాయపరమైన హక్కు కూడా కాదని ఈడీ పేర్కొంది. గురువారం సుప్రీంకోర్టులో అఫిడవిట్‌ను ఈడీ దాఖలు చేసింది. ఎన్నికల ప్రచారంలో పాల్గొనడానికి ఏ రాజకీయ నాయకుడికి మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన దాఖలాలైతే లేవని తన అఫిడవిట్‌లో పేర్కొంది. అదీకాక ఆయన ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థి కూడా కాదని వివరించింది. గతంలో ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సమన్లు తప్పించుకొనేందుకు అరవింద్ కేజ్రీవాల్... ఈ తరహా పద్ధతిని అనుసరించారని తన అఫిడవిట్‌లో ఈడీ గుర్తు చేసింది.

ఎన్నికల ప్రచారం కోసం జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న ఏ రాజకీయ నాయకుడు మధ్యంతర బెయిల్ ఇచ్చిన ఘటనలైతే లేవని తెలిపింది. గత మూడేండ్లలో చాలా ఎన్నికలు జరిగాయని.. అయితే అరెస్ట్ అయిన ఏ రాజకీయ నాయకుడికి మధ్యంతర బెయిల్ ఇవ్వలేదని అఫిడవిట్‌లో సోదాహరణగా వివరించింది. ఓ వేళ ఎన్నికల ప్రచారం కోసం కేజ్రీవాల్‌కు ప్రత్యేక రాయితీతో మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తే.. అది చట్టం పరిధి దాటినట్లు అవుతుందంది. అనైతిక రాజకీయ నాయకులు ఎన్నికల ముసుగులో దర్యాప్తు నుంచి తప్పించుకొనేందుకు మధ్యంతర బెయిల్ పేరిట ప్రయత్నిస్తారని తన అఫిడవిట్‌లో ఈడీ ఆరోపించింది. ఓ వేళ జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న వ్యక్తులు ఎన్నికల బరిలో నిలిచినా.. వారికి మధ్యంతర బెయిల్ ఇవ్వలేదని ఈడీ తన అఫిడవిట్‌లో గుర్తు చేసింది. సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో తనకు బెయిల్ మంజూరు చేయాలని సుప్రీం కోర్టులో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ పిటిషన్ దాఖలు చేశారు. ఆ క్రమంలో ఈడీ, కేజ్రీవాల్ తరఫు న్యాయవాదుల వాదనలను జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతత్వంలోని ధర్మాసనం విని.. తీర్పును శుక్రవారానికి రిజర్వ్ చేసింది. ఆ క్రమంలో అరవింద్ కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ ఇవ్వొద్దంటూ.. సుప్రీంకోర్టులో ఈడీ అఫిడవిట్ దాఖలు చేసింది. ఓ వేళ.. అరవింద్ కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తే.. అధికారిక విధుల్లో పాల్గొనడం కానీ.. ఫైళ్లపై సంతకాలు కానీ చేయకూడదంటూ సుప్రీంకోర్టు స్పష్టం చేసిన సంగతి తెలిసిందే.




నేడు హైకోర్టు ముందుకు కవిత బెయిల్ పిటిషన్...

- 1149 పేజీలతో బెయిల్ అప్లికేషన్ దాఖలు



ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టై తీహార్ జైల్లో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. ఈ స్కాంలో దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) అరెస్ట్‌ను సవాల్ చేస్తూ... బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు గురువారం కవిత తరపు అడ్వకేట్ మోహిత్ రావు మొత్తం 1149 పేజీలతో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను శుక్రవారం జస్టిస్ స్వర్ణకాంత శర్మ ఏకసభ్య ధర్మాసనం విచారణ చేపట్టనుంది. కాగా, ఢిల్లీ లిక్కర్ స్కాం మనీలాండరింగ్ కేసులో కవితను ఈడీ మార్చి 15న, సీబీఐ ఏప్రిల్ 11న అరెస్ట్ చేసింది. ఈడీ, సీబీఐ కేసుల్లో బెయిల్ మంజూరు చేయాలని కవిత పిటిషన్ దాఖలు చేయగా... ఇందుకు రౌస్ అవెన్యూ కోర్టు(ట్రయల్ కోర్టు) నిరాకరించింది. ఆమె బెయిల్ పిటిషన్లను తిరస్కరిస్తూ... ఈడీ కేసులో 45 పేజీల ఉత్తర్వులు వెలువరించింది. అంతకుముందు మైనర్ కొడుకు పరీక్షల నేపథ్యంలో కవిత మధ్యంతర బెయిల్ పిటిషన్ కోరారు. ఈ అప్లికేషన్‌ను సైతం స్పెషల్ జడ్జ్ కావేరి బవేజా తిరస్కరించారు.

మధ్యంతర ఉత్తర్వులు ఉండగా పిటిషన్ ఎందుకు?



నవతెలంగాణ -హైదరాబాద్

కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఫేక్ వీడియో కేసులో అరెస్టు సహా ఎలాంటి కఠిన చర్యలు చేపట్టవద్దంటూ ఢిల్లీ పోలీసులకు ఇప్పటికే మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన తర్వాత కూడా ఇదే వ్యవహారంపై పిటిషన్ ఎలా దాఖలు చేస్తారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్ గౌడ్‌ను రాష్ట్ర హైకోర్టు ప్రశ్నించింది. పిటిషన్‌పై విచారణను ముగించేస్తామని గురువారం జస్టిస్ భాస్కర్‌రెడ్డి వెల్లడించారు. దీనిపై పిటిషనర్ తరుపు అడ్వొకేట్ కల్పించుకుని వేసవి సెలవుల తర్వాత కేసు విచారణను చేపట్టాలని కోరడంతో అందుకు ఆయన అనుమతిచ్చారు. ఢిల్లీ పోలీసులు తమ పార్టీ సోషల్ మీడియా కార్యదర్శులపై అరెస్టు సహా ఎలాంటి కఠిన చర్యలు చేపట్టకుండా ఆదేశాలు జారీ చేయాలని గౌడ్ పిటిషన్ వేశారు. ఇప్పటికే ఇదే తరహా కేసులో టీపీసీసీ సోషల్ మీడియా ఇన్‌చార్జి మన్నె సతీష్ ఇతరులు కఠిన చర్యలు తీసుకోకుండా ఢిల్లీ పోలీసులను ఆదేశించేలా ఉత్తర్వులు పొందారు. పిటిషనర్ తరుపు న్యాయవాది విజ్ఞప్తితో విచారణ వాయిదా పడింది.

ఢిల్లీ పోలీసులకు నిరాశ

అమిత్‌షా ఫేక్ వీడియో కేసులో మన్నే సతీష్, ఇతరులు పలు వాస్తవాలు దాచి హైకోర్టు నుంచి మధ్యంతర ఉత్తర్వులు పొందారనీ, వాటిని సవరించాలని ఢిల్లీ పోలీసులు దాఖలు చేసిన లంచ్‌మోషన్ పిటిషన్‌లో ఉత్తర్వుల జారీకి గురువారం హైకోర్టు నిరాకరించింది. ఇది తెలంగాణకే పరిమితమైన కేసు కాదనీ, పలు రాష్ట్రాలతో ముడిపడిన కేసని ఢిల్లీ పోలీసుల తరుపు లాయర్ వాదించారు. తెలంగాణలోని కేసును కూడా ఢిల్లీకి బదిలీ చేయాలని కోరారు. ఈలోగా గత మధ్యంతర ఉత్తర్వులను సవరిస్తే కేసు దర్యాప్తునకు మార్గం సులభమవుతుందని తెలిపారు. యూపీ, రాజస్థాన్, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లోని వాళ్లకు నోటీసులు జారీ చేశామనీ, తెలంగాణకు చెందిన ఒక వ్యక్తిని అరెస్టు చేస్తే పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయని చెప్పారు. వాదనల తర్వాత గత మధ్యంతర ఉత్తర్వుల సవరణకు న్యాయమూర్తి జస్టిస్ భాస్కర్‌రెడ్డి నిరాకరించారు. విచారణను జూన్ రెండో వారానికి వాయిదా వేశారు.

లోకాయుక్తకు అధికారం లేదు :

నిర్మాణం కూల్చివేత ఉత్తర్వుల్ని రద్దు చేసిన హైకోర్టు

ప్రయివేట్ నిర్మాణాలను తొలగించాలంటూ లోకాయుక్త జారీ చేసిన ఉత్తర్వులను హైకోర్టు రద్దు చేసింది. సివిల్ వివాదాలపై విచారణ చేసి ఉత్తర్వులు జారీ చేసే అధికారం లోకాయుక్తలకు లేదని స్పష్టం చేసింది. ఈ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ అనిల్ కుమార్లతో కూడిన ధర్మాసనం ఇటీవల ఆదేశాలను జారీ చేసింది. హైదరాబాద్‌లోని చాంద్రాయణ గుట్టలో చేపట్టిన నిర్మాణాలను తొలగించాలని 2015లో లోకాయుక్త జారీ చేసిన ఉత్తర్వులను సీహెచ్ హనుమంతరావు హైకోర్టులో సవాలు చేశారు. పిటిషనర్‌కు చెందిన 194 చదరపు గజాల స్థలంలోని 33.33 గజాలను రోడ్డు విస్తరణ పేరుతో జీహెచ్ఎంసీ తీసుకుని పరిహారం కూడా చెల్లించలేదని న్యాయవాది చెప్పారు. మిగిలిన స్థలంలో పిటిషనర్ ఇంటిని నిర్మిస్తోంటే అంజమ్మ అనే మహిళ ఫిర్యాదు చేసిందనీ, ఈ క్రమంలో తన పరిధిలోకి రాని అంశంపై లోకాయుక్త విచారించి నిర్మాణాన్ని తొలగించాలంటూ జీహెచ్ఎంసీకి ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. వాదనల తర్వాత హైకోర్టు, సివిల్ వివాదాలపై లోకాయక్తకు విచారణ చేసే అధికారం లేదని తేల్చి చెప్పింది. లోకాయుక్త జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేసింది.

వేధింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న బెంగాల్ గవర్నర్

- 100 మందికి సీసీటీవీ ఫుటేజ్ చూపేందుకు సిద్ధం
- మమతకు, పోలీసులకు నో ఎంట్రీ





కోల్‌కతా : పశ్చిమ బెంగాల్ గవర్నర్ డాక్టర్ సి.వి. ఆనంద్‌బోస్ తనపై లైంగిక వేధింపుల ఆరోపణలకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజీని గురువారం ఉదయం 11.30 గంటలకు కోల్‌కతా రాజ్‌భవన్‌లో 100 మందికి చూపుతామని ప్రకటించారు. 'సచ్ కే సామ్నే' పేరుతో ప్రారంభించిన కార్యక్రమంలో భాగంగా సామాన్యులు సైన్ అప్ చేసి, రాజ్‌భవన్‌లోని సీసీటీవీ ఫుటేజీని చూడటానికి ఈమెయిల్ ఐడీలతో పాటు సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్‌లను అందుబాటులో ఉంచింది. ఈ ఫుటేజీని మమతా బెనర్జీ, ఆమె పోలీసులు తప్ప మిగిలిన పౌరులెవరైనా చూడవచ్చని గవర్నర్ నిర్ణయించారు. అయితే మొదటి 100 మంది మాత్రమే రాజ్‌భవన్‌లోని ఫుటేజీని చూస్తారని అధికారిక ప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవల రాజ్‌భవన్‌కు చెందిన ఒక మహిళా ఉద్యోగి ఏప్రిల్ 24, మే 2 తేదీల్లో గవర్నర్ తనతో అనుచితంగా ప్రవర్తించడమే కాక బలవంతంగా హత్తుకునేందుకు ప్రయత్నించడంతో పాటు, ఈ విషయం ఎక్కడా చెప్పవద్దనీ కోరినట్టూ ఆమె ఆరోపించిన విషయం విదితమే. ఆ మహిళ ఆరోపణలపై స్పందిస్తూ, బోస్ సోషల్ మీడియాలో "ఎవరైనా నన్ను కించపరచడం ద్వారా ఎన్నికల ప్రయోజనాలను కోరుకుంటే, దేవుడు వారిని ఆశీర్వదిస్తాడు. కానీ బెంగాల్‌లో అవినీతి, హింసపై నా పోరాటాన్ని వారు ఆపలేరు." అని అన్నారు. ఈ ఫుటేజీ ప్రసారంపై గవర్నర్ ప్రకటన తర్వాత ఫిర్యాదుదారు ది ప్రింట్‌తో మాట్లాడుతూ, "తప్పు చేయకుంటే, పోలీసులు కోరిన మొదటి రోజునే సీసీఫుటేజీని షేర్ చేసి ఉండాల్సింది. రాజ్ భవన్ సిబ్బందిని పోలీసులు కలవడానికి అనుమతించే వాడు" అని అన్నారు.

అయితే రాజ్‌భవన్ సీసీఫుటేజీని ప్రసారం చేయాలనే నిర్ణయం తీసుకుంటే, ముందే అందించకుండా, ఇలా అనౌన్స్ చేయడంలో ఏదో కల్పితం ఉన్నట్టు కోల్‌కతా పోలీసులు అభిప్రాయపడుతున్నారు. అయితే. గవర్నర్ దీనిని కొట్టిపారేశారు. తణమూల్ కాంగ్రెస్ నేత, పశ్చిమ బెంగాల్ మంత్రి చంద్రిమా భట్టాచార్య ది ప్రింట్‌తో మాట్లాడుతూ, దాచిపెట్టేందుకు ఏమీ లేనపుడు సీసీఫుటేజీని బహిరంగపరచాలన్నారు. 11 కోట్ల మంది పౌరులున్న రాష్ట్రంలో 100 మందికి మాత్రమే చూపుతానని ఎందుకు అంటున్నారని నిలదీశారు. మేఘాలయ మాజీ గవర్నర్ తథాగత రాయ్ మాట్లాడుతూ సీసీఫుటేజీని మొదటగా కోరేందుకు పోలీసులకు చట్టపరమైన అధికారం లేదు. గవర్నర్‌కు చట్టపరమైన మినహాయింపు ఉందనేది వాస్తవం అని అన్నారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో పశ్చిమ బెంగాల్‌లోని రాజ్‌భవన్, మమతా బెనర్జీ నేతత్వంలోని తణమూల్ ప్రభుత్వం మధ్య వాగ్వాదాన్ని ఈ ఘటన మరింత పెంచిందనే చెప్పవచ్చు.

ప్రభాకర్‌రావుకు రెడ్‌కార్నర్ నోటీసు జారీపై నేడు నిర్ణయం

కోర్టు తీర్పు కోసం ఎదురు చూస్తున్న దర్యాప్తు అధికారులు



నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో కలకలం రేపిన ఫోన్‌ట్యాపింగ్ కేసులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావుకు రెడ్‌కార్నర్ నోటీసు జారీపై నాంపల్లి కోర్టు శుక్రవారం నిర్ణయం తీసుకోనున్నది. దీంతో కోర్టు ఎలాంటి నిర్ణయాన్ని ప్రకటిస్తుందోనన్న ఉత్కంఠ ఇటు దర్యాప్తు అధికారుల్లో, అటు ఐపీఎస్ అధికారుల్లో నెలకొంది. ఫోన్‌ట్యాపింగ్ కేసు వెలుగు చూడటానికి వారం క్రితం ఎస్ఐబీ మాజీ ఐజీ ప్రభాకర్‌రావు దేశం విడిచి వెళ్లినట్టు దర్యాప్తు అధికారులు గుర్తించారు. అదే సమయంలో ఈ కేసులో నిందితులుగా పేర్కొనబడిన నగర టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్‌రావుతో పాటు ఒక ప్రయివేటు ఛానెల్ సీఈఓ కూడా దేశం విడిచివెళ్లినట్టు సమాచారం.

దీంతో వీరి కోసం ఆ సమయంలో టుకౌట్ నోటీసులు కూడా దర్యాప్తు అధికారులు జారీ చేశారు. ఒక పక్క కేసు దర్యాప్తు సాగుతుండగానే దేశం విడిచి అమెరికాకు వెళ్లిన రాధాకిషన్‌రావు తిరిగి వచ్చి దర్యాప్తు అధికారులకు లొంగిపోవటం, ఆయనను దర్యాప్తు అధికారులు అరెస్ట్ చేయటం తెలిసిందే. కాగా, ప్రభాకర్‌రావు అమెరికాలో ఉన్నట్టు కొన్ని వార్తలు వచ్చినప్పటికీ.. ఆ విషయంలో దర్యాప్తు అధికారులు ఎలాంటి ప్రకటననూ చేయలేదు. కాగా, ఈ కేసులో ఇప్పటి వరకు అరెస్టయిన రాధాకిషన్‌రావు, అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్న, డీఎస్పీ ప్రణీత్‌రావుల విచారణలో తాము ప్రభాకర్‌రావు ఇచ్చిన ఆదేశాల మేరకే ఫోన్‌ట్యాపింగ్‌కు పాల్పడినట్టు వెల్లడించటం, అదే సమాచారాన్ని దర్యాప్తు అధికారులు కోర్టుకు అందజేశారు.

ఇటీవలే ఈ కేసులో ప్రధాన అనుమానితుడు ప్రభాకర్‌రావుగా పేర్కొంటూ దర్యాప్తు అధికారులు ఒక మెమోను కూడా అందజేశారు. ఈ నేపథ్యంలోనే ప్రభాకర్‌రావు ఆచూకీ కోసం రెడ్‌కార్నర్ నోటీసులు జారీ చేయటానికి అనుమతిని కోరుతూ దర్యాప్తు అధికారులు నాంపల్లి కోర్టులో పిటిషన్ వేయటం, అదే రోజు బుధవారం తాను క్యాన్సర్ చికిత్స కోసం అమెరికాలో ఉన్నానని తెలుపుతూ ప్రభాకర్‌రావు సైతం తన న్యాయవాది ద్వారా ఒక అఫిడవిట్‌ను కోర్టుకు సమర్పించారు. రెడ్‌కార్నర్ నోటీసుకు సంబంధించి ప్రభాకర్‌రావు తరపు న్యాయవాది, దర్యాప్తు అధికారుల తరపు న్యాయవాదుల వాదనలను విన్న న్యాయమూర్తి తన తీర్పును శుక్రవారానికి వాయిదా వేశారు. దీంతో రెడ్‌కార్నర్ నోటీసు జారీకి సంబంధించి న్యాయమూర్తి ఎలాంటి తీర్పును వెలువరిస్తారోనన్న ఉత్కంఠ ఇరు పక్షాల న్యాయవాదులతో పాటు దర్యాప్తు అధికారులు, సీనియర్ పోలీసు అధికారులలో నెలకొన్నది.

పోలింగ్ రోజు 9 జిల్లాలకు భారీ వర్ష సూచన!

- రాష్ట్రంలో పలుచోట్ల వర్షం
- 83 ప్రాంతాల్లో వర్షపాతం నమోదు
- ఒకటెండ్రు డిగ్రీలు పెరిగిన ఉష్ణోగ్రతలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మన రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ రోజు అయిన మే 13న తొమ్మిది జిల్లాల్లో భారీ వర్షాలు పడే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ మేరకు వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరిక జారీ చేసింది. ఆ జిల్లాల్లో అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో పాటు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులతో కూడిన వాన పడే అవకాశముందని తెలిపింది. గురువారం రాష్ట్రంలో పలుచోట్ల వర్షం కురిసింది. ఉదయం నుంచి రాత్రి 10 గంటల వరకు రాష్ట్రంలో 83 ప్రాంతాల్లో వర్షపాతం నమోదైంది. అందులో 15 ప్రాంతాల్లో మోస్తరు వర్షం కురువగా..మిగిలిన ప్రాంతాల్లో తేలికపాటి జల్లులు పడ్డాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడులో అత్యధికంగా 6.23 సెంటీమీటర్ల వర్షపాతం రికార్డయింది. రాష్ట్రంలో వచ్చే రెండు రోజులు కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడే సూచనలున్నాయనీ, కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో కూడిన గాలుల వాన పడొచ్చని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఆ జాబితాలో నిర్మల్, నిజామాబాద్, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశమున్న నేపథ్యంలో వాతావరణ శాఖ ఆ జిల్లాలకు ఎల్లో హెచ్చరిక జారీ చేసింది. నిన్నటితో పోలిస్తే రాష్ట్రంలో ఒకటెండ్రు డిగ్రీల మేర ఎండలు పెరిగాయి. నిజామాబాద్ జిల్లా జకోరలో అత్యధికంగా 43.6 గరిష్ట ఉష్ణోగ్రత రికార్డయింది.

అత్యధిక వర్షపాతం నమోదైన ప్రాంతాలు

బూర్గంపాడు (భద్రాద్రి కొత్తగూడెం)	6.23 సెంటీమీటర్లు
గోవిందారం(జగిత్యాల)	4.53 సెంటీమీటర్లు
సీతారామపట్నం(భద్రాద్రి కొత్తగూడెం)	4.45 సెంటీమీటర్లు
భద్రాచలం(భద్రాద్రికొత్తగూడెం)	3.03 సెంటీమీటర్లు
వీలేరు(హన్మకొండ)	2.73 సెంటీమీటర్లు

అత్యధిక ఉష్ణోగ్రతలు రికార్డయిన ప్రాంతాలు

జకోర (నిజామాబాద్)	43.6 డిగ్రీలు
నిజామాబాద్	43.2 డిగ్రీలు
సలూర(నిజామాబాద్)	43.0 డిగ్రీలు
బెల్లాల్(నిజామాబాద్)	42.4 డిగ్రీలు
నర్సాపూర్(నిర్మల్)	42.1 డిగ్రీలు

సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఆత్మహత్య

- ప్రేమికురాలితో మనస్పర్థలు
- రాజేంద్రనగర్ పరిధిలో ఘటన

నవతెలంగాణ-రాజేంద్రనగర్

ప్రేమికురాలితో మనస్పర్ధలు రావడంతో ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తాండూర్ ప్రాంతానికి చెందిన ఇమేజ్ పాటేల్ (28) రాజేంద్రనగర్‌లోని పరమారెడ్డి హిల్స్‌లో ఉంటూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. ఇతనికి అత్తాపూర్ ప్రాంతానికి చెందిన యువతితో పరిచయం ఏర్పడి, ప్రేమగా మారింది. కాగా, ఇటీవల ఇమేజ్ వేరే అమ్మాయితో మాట్లాడున్నాడని ప్రేమికురాలు అతనిపై అనుమానం వ్యక్తం చేసింది. ఈ విషయమై ఫోన్‌లో వీరిద్దరి మధ్య గొడవ జరిగింది. మనస్తాపానికి గురైన యువకుడు.. తాను ఉరేసుకుని చనిపోతానని ప్రేమికురాలికి చెప్పి ఫోన్ కట్ చేశాడు. వెంటనే ఆమె తన స్నేహితుడైన కృష్ణకాంత్‌కు జరిగిన విషయం చెప్పి ఇమేజ్ ఇంటికి వెళ్లి చూడాలని చెప్పింది. కృష్ణకాంత్ వెంటనే వెళ్లి చూడగా అప్పటికే ఇమేజ్ ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కృష్ణకాంత్ రాజేంద్రనగర్ పోలీసులకు సమాచారం అందించాడు.

మన్నె క్రిశాంక్ అరెస్ట్ అక్రమం: బీఆర్ఎస్ లీగల్ సెల్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మన్నె క్రిశాంక్‌ను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేశారని ఆ పార్టీ లీగల్ సెల్ ఒక ప్రకటనలో విమర్శించింది. ఈ నెల ఒకటిన చౌటుప్పల్ పంతంగి టోల్ ప్లాజా వద్ద ఎలాంటి ముందస్తు నోటీసులు లేకుండా అయన్ను అదుపులోకి తీసుకుని సంబందంలేని కేసులు పెట్టారని ఆరోపించింది. క్రిశాంక్‌పై నమోదు చేసిన సెక్షన్ల ప్రకారం ముందస్తుగా 41 సీఆర్‌పీసీ కింద నోటీసులు ఇవ్వాలని గుర్తు చేశారు. ఇలాంటి నిబంధనలు పాటించకుండా పోలీసులు పక్షపాతంగా వ్యవహరించారని పేర్కొంది. పోలీసులు నమోదు చేసిన సెక్షన్లకు, ఫిర్యాదుకు ఎలాంటి సంబంధం లేదని ఆరోపించింది. సోషల్ మీడియాలో ప్రచారమైన ఒక నోటీసు ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రతిష్ఠను దెబ్బతీసేలా ఉందని ఫిర్యాదులో ఉంటే, రాజకీపార్టీల ప్రతిష్ఠను దెబ్బతీసే ఉద్దేశ్యంతో మోసం చేయడం, ఫోర్జరీ పత్రాలను సృష్టించడం లాంటి సెక్షన్లను పోలీసులు ఆయనపై నమోదు చేశారని గుర్తు చేసింది. లోక్‌సభ ఎన్నికల్లో మన్నె క్రిశాంక్ ప్రచారం చేయకుండా ఉండేందుకే పోలీసులు ఇలాంటి కేసులు బనాయించి కావాలని వేధిస్తున్నారని విమర్శించింది. ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకోవాలని వారికి సూచించింది.

జేడీ శీలంకు ధన్యవాదాలు

- తెలంగాణ ఎంపీ అభ్యర్థులు వైఖరి స్పష్టం చేయాలి : దళిత క్రైస్తవుల ఎస్సీ రిజర్వేషన్ సాధన సమితి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చిన కేంద్ర మాజీ మంత్రి, బాపట్ల పార్లమెంటు నియోజకవర్గం (ఆంధ్రప్రదేశ్) కాంగ్రెస్ అభ్యర్థి జే.డీ.శీలంకు దళిత క్రైస్తవుల ఎస్సీ రిజర్వేషన్ సాధన సమితి ధన్యవాదాలు తెలిపింది.ఈ మేరకు గురువారం ఆ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు నాగళ్ల పోచయ్య ఇశ్రాయేల్ తదితర నాయకులు ఒక ప్రకటన విడుదల చేశారు.శీలంకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు.శీలం దళిత క్రైస్తవుల పట్ల నిబద్ధతతో పోరాడుతున్న నాయకుడని కొనియాడారు. దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చే విషయంలో తెలంగాణలో పోటీ చేస్తున్న ఎంపీ అభ్యర్థులూ తమ వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.

నేడు ప్రధాని మోడీ రాక

- ఐదు పార్లమెంట్ స్థానాలు కవర్ చేసేలా టూర్
- నారాయణపేటలో, హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో సభలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ శుక్రవారం రాష్ట్రానికి రానున్నారు. ఐదు లోక్‌సభ స్థానాలను కవర్ చేసేలా రెండు బహిరంగ సభల్లో పాల్గొననున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు మహబూబ్‌నగర్ పార్లమెంట్ స్థానం పరిధిలోని నారాయణపేటలో జరిగే సభలో ఆ నియోజకవర్గ అభ్యర్థి డీకే అరుణతో కలిసి తొలుత పాల్గొంటారు. సాయంత్రం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నాలుగు పార్లమెంట్ స్థానాలను కవర్ చేసేలా భారీ బహిరంగ సభను నిర్వహించనున్నారు. ఈ సభకు ప్రధాని ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఆయనతో పాటు ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె.లక్ష్మణ్, సికింద్రాబాద్ అభ్యర్థి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి, మల్కాజిగిరి అభ్యర్థి ఈటల రాజేందర్, చేవెళ్ల అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, హైదరాబాద్ అభ్యర్థి డాక్టర్ మాధవిలత సభలో పాల్గొననున్నారు.

వికలాంగుల సంక్షేమాన్ని పట్టించుకోని బీజేపీని ఓడించాలి

- భువనగిరి నియోజకవర్గంలో సీపీఐ(ఎం)కు మద్దతు
- మిగతా 16 నియోజకవర్గాల్లో ఇండియా బ్లాక్ (కాంగ్రెస్)ని గెలిపించాలి : ఎన్‌పీఆర్‌డీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వికలాంగుల సంక్షేమాన్ని పట్టించుకోని బీజేపీ అభ్యర్థులను పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పీఆర్‌డీ) పిలుపునిచ్చింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె వెంకట్, ఎం అడివయ్య, కోశాధికారి ఆర్ వెంకటేశ్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. మోడీ అధికారంలోకొచ్చిన తర్వాత వికలాంగులు పోరాడి సాధించుకున్న అనేక చట్టాలను రద్దు చేసేందుకు కుట్రలు పన్నారని తెలిపారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో వికలాంగులపై దాడులు, మహిళలపై లైంగిక వేధింపులు, పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. వాటిని అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. ధరల పెరుగుదలకు అనుగుణంగా పెన్షన్ రూ.5వేలకు పెంచాలన్న డిమాండ్‌ను నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. 2016 ఆర్‌పీడీ చట్టానికి కమిషనర్‌ను నియమించలేదని తెలిపారు. నేషనల్ ట్రస్ట్‌కు చైర్మెన్ నియమించలేదనీ, తొమ్మిది జాతీయ సంస్థలను నాలుగు సంస్థలుగా విలీనం చేసేందుకు నిర్ణయించారని తెలిపారు. ఆయా సంస్థల్లో కొత్త నియామకాలు చేపట్టలేదని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ సర్వీస్ ఉద్యోగ నియామకాల్లో వికలాంగులను మినహాయించేందుకు నిర్ణయించి, కోర్ట్ తీర్పుతో వెనక్కి తగ్గిందని తెలిపారు. ఎంపీ నిధుల్లో వికలాంగులకు కేటాయించిన వాటిని ఖర్చు చేయలేదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాక్ పోస్టులు భర్తీ చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

నర్సింగ్ విద్యార్థులకు ఉపాధి అవకాశాలు

- టీఎస్‌ఆర్టీసీ ఎమ్‌డీ వీసీ సజ్జనార్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

నర్సింగ్ విద్యార్థులకు విస్తృతమైన ఉపాధి అవకాశాలున్నాయని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్‌ఆర్టీసీ) మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ తెలిపారు. సుశిక్షితులైన నర్సులకు ప్రపంచవ్యాప్తంగా గిరాకీ ఉందనీ, నైపుణ్యాలను పెంచుకుని వృత్తిలో ఉన్నతంగా రాణించాలని సూచించారు. గురువారం హైదరాబాద్ తార్నాకలోని టీఎస్‌ఆర్టీసీ నర్సింగ్ కళాశాలలో 2023-24 బ్యాచ్‌కి చెందిన 40 మంది బీఎస్సీ నర్సింగ్ విద్యార్థుల ల్యాంప్ లైటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సజ్జనార్ మాట్లాడుతూ నర్సింగ్ వృత్తిలో రాణించాలంటే.. ఒత్తిడిని తట్టుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ వృత్తికి సంబంధించి శ్రమించే తత్వం, సహనం, వృత్తి నైపుణ్యం ఉన్నవారు తక్కువ వ్యవధిలోనే ఉన్నత స్థాయికి చేరుకుంటారని తెలిపారు. విసుగు, విరామం లేకుండా నర్సులు పనిచేస్తుంటారనీ, అలాంటి అంకితభావంతోనే అత్యున్నత సేవలు అందించిన ఫ్లోరెన్స్ నైటింగేల్ చరిత్రలో నిలిచిపోయారని గుర్తు చేశారు. జీవితంలో షార్ట్‌కట్స్ ఉండవనీ, కష్టపడితేనే ఏ వృత్తిలోనైనా ఉన్నతస్థాయికి చేరుకుంటారని వివరించారు. ఆర్టీసీ సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని తార్నాక ఆస్పత్రిని సూపర్ స్పెషాలిటీగా అప్‌గ్రేడ్ చేశామని తెలిపారు. ఆ ఆస్పత్రికి అనుసంధానంగా నర్సింగ్ కళాశాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రస్తుతం 128 మంది విద్యార్థులున్నారనీ, తక్కువ సమయంలోనే అత్యుత్తమ కళాశాలగా అది నిలిచిందని చెప్పారు. ఇక్కడి నర్సింగ్ కళాశాల విద్యార్థినులకు విదేశాల్లో ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం యాన్యువల్ స్పోర్ట్స్ మీట్‌లో భాగంగా నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన 50 మంది విద్యార్థినులకు ప్రశంసా పత్రాలను ఆయన అందజేశారు. కార్యక్రమంలో సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(అడ్మిన్) కృష్ణకాంత్, ఓఎస్డీ సైదిరెడ్డి, తార్నాక ఆస్పత్రి సీఎంవో డాక్టర్ శైలజామూర్తి, అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(సివిల్) రామ్మోహన్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ వసుంధర తులసి, వైస్ ప్రిన్సిపాల్ సోని, తదితరులు పాల్గొన్నారు.

రూ.2 కోట్ల విలువైన స్పిరిట్ పట్టివేత

- కెమికల్స్ కంపెనీపై ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల దాడి



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

ఓ కెమికల్స్ కంపెనీపై ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడి చేసి.. నిబంధనలకు విరుద్ధంగా నిల్వ ఉంచిన రూ.2 కోట్ల 31 లక్షల విలువ గల స్పిరిట్‌ను స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకెళ్తే.. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా దూలపల్లిలో జగదాంబ కెమికల్స్ కంపెనీపై గురువారం ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడులు నిర్వహించారు. అక్కడ 105 బ్యారెల్స్‌లో అక్రమంగా నిల్వ ఉంచిన 21 వేల లీటర్ల రా రెక్టిఫైడ్ స్పిరిట్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులు హనుమాన్ రామ్, శ్రావణ్ కుమార్‌ను అరెస్టు చేసి వారిపై 31 ఏ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

మతోన్మాద బీజేపీని ఓడించాలి

- సమస్యల పరిష్కారం కోసం పని చేసేది కమ్యూనిస్టులే
- భువనగిరి ఎంపీగా ఎండీ జహంగీర్‌ను గెలిపించాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డీజీ నర్సింహారావు



నవతెలంగాణ-మంచాల

ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో అవకాశవాద రాజకీయాలు చేసే మతోన్మాద బీజేపీని ఓడించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డీజీ నర్సింహారావు పిలుపునిచ్చారు. సుత్తి-కొడవలి-నక్షత్రం గుర్తుకు ఓటేసి భువనగిరి ఎంపీగా సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని కోరారు. గురువారం రంగారెడ్డి జిల్లా మంచాల మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎండీ జహంగీర్ 35 ఏండ్లుగా ప్రజా సేవలో ఉంటూ పార్టీలో పని చేస్తున్నారని అన్నారు. గ్రామ సర్పంచ్‌గా ఎన్నికై అనేక అభివృద్ధి పనులు చేశారని గుర్తు చేశారు. మిగతా పార్టీల అభ్యర్థులు నోట్ల కట్టలతో రాజకీయం చేయడం తప్పా చేసిందేమీ లేదన్నారు. బీజేపీ దేశంలో మత రాజకీయం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేండ్ల పాలనలో దేశ ప్రజలను అన్నింట్లో ఆగం చేసిందన్నారు.

పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి ప్రజలపై భారం మోపిందన్నారు. అన్యాయంగా కొన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వాలను కూల్చిందని ఆరోపించారు. ఈడీ, సీబీఐలతో ప్రతిపక్ష నాయకులను బెదిరిస్తోందని తెలిపారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పదేండ్లు అధికారంలో ఉండి ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాలయాపన చేసిందన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతో అధికారంలోకి వచ్చి, వాటిని పట్టించుకోవడం లేదన్నారు.

ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు మార బుగ్గ రాములు, మండల కమిటీ సభ్యులు పోచమోనీ కృష్ణ, పుల్లగళ్ళ గోపాల్, శాఖ కార్యదర్శులు ఎం.వెంకటేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శంకర్, నాయకులు జోగు శేఖర్, ఏర్పుల వీరేశం, మల్లేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

వికసిత్ భారత్ లేదు.. అచ్ఛేదిన్ రాలేదు..

- డాలర్‌తో పోల్చితే రూ.84కు పడిపోయిన రూపాయి విలువ
- బీజేపీ ఎజెండాలో ఎమోషనల్ బ్లాక్‌మెయిల్, అబద్ధాలే!
- రూపాయి పని చేయని బండి సంజయ్ మాట్లాడే భాషేందో తెల్వదు..
- ఇప్పటికే తేలిపోయిన 420 హామీలిచ్చిన కాంగ్రెస్ పని : కరీంనగర్ రోడ్‌షోలో మాజీ సీఎం కేసీఆర్





నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

సబ్‌కాసాత్, సబ్‌కా వికాస్ అని చెప్పిన నరేంద్ర మోడీ తన పదేండ్ల పాలనలో సబ్‌కా సత్యనాశ్, దేశ్‌కా సత్యనాశ్ చేశారని, డాలర్‌తో పోల్చితే రూ.84కు మన రూపాయి విలువ పడేసి దేశాన్ని అధోగతిపాలు చేశారని మాజీ సీఎం కేసీఆర్ విమర్శించారు. మోడీ చెప్పిన వికసిత్ భారత్, అచ్ఛేదిన్ రాలేదని, ఇంకోవైపు 420 హామీలిచ్చి ఏ ఒక్కటీ అమలు చేయకుండా రాష్ట్రంలో కాంగ్రెస్ కరువును తెచ్చిందని అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీం'నగరం'లోని తెలంగాణ చౌక్‌లో శుక్రవారం సాయంత్రం కేసీఆర్ రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2014 ఎన్నికలకు ముందు 150 హామీలతో గెలిచిన ప్రధాని నరేంద్ర మోడీ 'బేటీ పడావో బేటీ బచావో, అమృత్‌కాల్, అచ్ఛేదిన్, మేక్ ఇన్ ఇండియా, డిజిటల్ ఇండియా, వికసిత్ భారత్ అంటూ గొప్పగొప్ప మాటలు చెప్పి ఏ ఒక్కటీ నెరవేర్చలేదని విమర్శిం చారు. మోడీకంటే ముందు పని చేసిన 15మంది ప్రధానులు రూ.55 లక్షల కోట్ల అప్పు చేస్తే.. ఈయనొక్కడే రూ.105లక్షల కోట్ల అప్పులు చేశారని వివరించారు. ఇంత అప్పులు చేసినా దేశం నుంచి ఎగుమతులు నిలిచిపోయాయని, విదేశీమారక నిల్వలు లేకుండా పోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. కనీసం దేశంలోని దళితులకో, గిరిజనులకో, మైనారిటీలకో.. ఒక్క మంచి పని అయినా చేసిండా అంటూ ప్రశ్నిస్తూ.. కార్పొరేట్లకు మాత్రం రూ.15లక్షల కోట్ల అప్పులను మాఫీ చేసిండని తెలిపారు. ఆయన వ్యవసాయ వ్యతిరేక చట్టాలు తెస్తే వాటి రద్దు కోసం పోరాడిన 750 మంది రైతులను ఢిల్లీ గడ్డ మీద పొట్టన బెట్టుకున్నారని, తీరా పంజాబ్ ఎన్నికలు రాగానే క్షమాపణలు చెప్పి దొంగలా ఓట్లు అడుక్కున్నాడని విమర్శించారు. గత ఎన్నికల్లో రాష్ట్రంలో నలుగురు బీజేపీ ఎంపీలు గెలిచారని, వాళ్ల నాలుగు రూపాయల పని కూడా చేయలేదని అన్నారు. ఇక్కడ గెలిచిన బండి సంజయ్ పైసా పని చేయకపోగా ఏనాడూ పార్లమెంట్‌లో మాట్లాడలేదని ఎద్దేవా చేశారు. ఎంతసేపు మతవిద్వేషపు మాటలు తప్ప.. ఆయన భాష ఏదో కూడా అర్థం కాదని అన్నారు. గటువంటి వ్యక్తిని మళ్లీ గెలిపిద్దామా? అంటూ ప్రశ్నించారు. కరీంనగర్ చైతన్యవంతమైన గడ్డ అని, ఇక్కడి మేధావులు, విద్యావంతులు, యువకులు ఆలోచన చేయాలని, మంచి చేసే పార్టీని, నాయకున్ని ఎన్నుకోవాలని కోరారు.

కాంగ్రెస్ పనేందో తేలిపోయింది..

మొన్నటి ఎన్నికల్లో ఆరు గ్యారంటీలు కలిపి మరో 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పనితీరు ఏందో ఈ ఐదు నెలల కాలంలోనే తేలిపోయిం దని కేసీఆర్ అన్నారు. నోటికెన్ని వస్తే అన్ని వాగ్దానాలిచ్చి మోసం చేసిందన్నారు. కండ్లెదుటే కరెంటు పోతోందని, 365 రోజులూ సజీవ జలధారగా ఉన్న 200కిలోమీటర్ల గోదావరి ఎండిపోవడం, మిషన్‌భగీరథ నీళ్లు రాకపోవడం చూస్తుంటే ప్రజల కోపానికి ఈ పార్లమెంట్ ఎన్నికల తరువాత ఈ గవర్నమెంట్ ఉంటుందా? ఊడుతుందా? తేల్వకుండా ఉన్నదన్నారు. మహిళలకు ఆర్టీసీ ఫ్రీ స్కీమ్ చూస్తుంటే సర్కస్ ఆటలా మారిందని, మహిళలు జుట్టుపట్టుకుని కొట్లాడుకునే స్థితికి తెచ్చారని అన్నారు. రైతులకు ఏనాడూ కష్టం రాకుండా కంటికి రెప్పలా తాము కాపాడుకుంటూ వస్తే.. రేవంత్‌రెడ్డి సర్కారు వాళ్లను అష్టకష్టాలు పెడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్మల్ సభలో రాహుల్‌గాంధీ మాట్లాడుతూ మహిళలకు రూ.2500 ఇస్తున్నామని చెప్పారని, ఎవరికైనా ఆ డబ్బులు అందాయా? అని ప్రశ్నించారు. ఇవన్నీ ప్రజలు గమనించాలని కోరారు. ఇప్పటికే తన సర్వేలో కరీంనగర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి వినోద్‌కుమార్ 8శాతం ముందంజలో ఉన్నారని, ఈనెల 13న ఇదే ఉత్సాహాన్ని చూపి బీఆర్‌ఎస్‌కు మంచి మెజార్టీ ఇచ్చి వినోద్‌ను పార్లమెంట్‌కు పంపాలని కోరారు. ఈ రోడ్‌షోలో ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్‌రెడ్డి, బీఆర్‌ఎస్ అభ్యర్థి వినోద్‌కుమార్ సహా పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మోడీ కుర్చీ కదులుతున్నది

(మొదటిపేజీ తరువాయి)

ప్రధాని ప్రశ్నించారు. దీనికి కౌంటర్‌గానే కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే స్పందించారు. మోడీ వ్యాఖ్య ఎన్నికల ఫలితాలకు నిజమైన సూచిక అని పేర్కొన్నారు. మోదీజీ కుర్చీ వణుకుతున్నట్టు ఇది చూపిస్తున్నదని ఖర్గే ఎక్స్‌లో వివరించారు. ప్రధాని సాధారణంగా ఇద్దరు వ్యాపారవేత్తల గురించి రహస్యంగా మాట్లాడతారనీ, బుధవారం నాటి ర్యాలీలో వారి పేర్లను అతను బహిరంగంగా పెట్టటం ఇదే మొదటిసారని కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ అన్నారు. వారు (అంబానీ, అదానీ) డబ్బులిస్తారన్న వాదన మీకు వ్యక్తిగత అనుభవమా? అని ప్రశ్నించారు. సీబీఐ, ఈడీలను పంపి వారిని వీలైనంత త్వరగా విచారించాలనీ, ఇందులో భయపడొద్దని చెప్పారు. అదానీ, అంబానీలకు మోడీ ఇచ్చిన డబ్బును భారత్‌లోని పేదలకు తాము ఇస్తామని స్పష్టం చ ఏశారు. కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ ఇన్‌చార్జ్ జనరల్ సెక్రెటరీ జైరాం రమేష్ మాట్లాడుతూ.. మోడీ తన ఎన్నికల ఓటమిని చూసి కంగారుపడి ఇలాంటి ప్రకటనలు చేస్తున్నారని ఆరోపించారు. ఇద్దరు పారిశ్రామికవేత్తల వద్ద నల్లధనం మూటలు ఉంటే అదానీ, అంబానీలకు చెందిన గుత్తేదారులపై సీబీఐ, ఈడీ వంటి కేంద్ర సంస్థలు ఎందుకు చర్యలు తీసుకోవటం లేదని ఆయన ప్రశ్నించారు.ఇతర ప్రతిపక్ష నేతలు కూడా మోడీ ఆరోపణలపై విమర్శలు గుప్పించారు. నల్లధనాన్ని అరికట్టటంలో నోట్ల రద్దు విఫలమైందనటానికి ప్రధాని వ్యాఖ్యలే నిదర్శనమని సమాజ్‌వాదీ పార్టీ(ఎస్పీ) అధినేత అఖిలేష్ యాదవ్ అన్నారు. ఎలక్టోరల్ బాండ్ల(ఈబీ) ద్వారా బీజేపీకి విరాళాలు ఇచ్చిన వారిలో అదానీ కంపెనీల ప్రస్తావన లేదని తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) ఎంపీ సాకేత్ గోఖలే ఆరోపించారు.

రేవంత్ క్యాబినెట్‌లో మైనార్టీ మంత్రి ఏరి?

- కేసీఆర్ క్యాబినెట్‌లో డిప్యూటీ సీఎం, హోంమినిస్టర్ ఇచ్చాం.. ముస్లిం మైనార్టీల సమావేశంలో హరీశ్‌రావు : బీఆర్‌ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి



నవతెలంగాణ-సిద్దిపేట

రేవంత్ రెడ్డి క్యాబినెట్‌లో ఒక్క మైనార్టీ మంత్రి లేడని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సిద్దిపేటలోని కొండా భూదేవి గార్డెన్స్‌లో గురువారం జరిగిన ముస్లిం మైనార్టీల సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. కేసీఆర్ క్యాబినెట్‌లో డిప్యూటీ సీఎం, హోమ్ మినిస్టర్ పదవి మైనార్టీ నేతలకు ఇచ్చామన్నారు. సచార్ కమిటీని కాంగ్రెస్ ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ షాదీ ముబారక్ కింద రూ. లక్ష ఇస్తే, రేవంత్ రెడ్డి తులం బంగారం అదనంగా ఇస్తామని హామీ ఇచ్చారు.. కానీ తులం బంగారం పోయింది.. లక్ష రూపాయలూ పోయాయి అని అన్నారు. మీ పిల్లలు ఇతర దేశాలలో చదువుకోవడానికి కేసీఆర్ 3000 మందికి రూ.20 లక్షలు ఇచ్చారని తెలిపారు. కేసీఆర్ ఒక సెక్యులర్ లీడర్ అని అన్నారు. హిందూ, ముస్లింలు రెండు కండ్లలా పని చేస్తున్నామని, బీజేపీతో, బీఆర్‌ఎస్ పోరాట ఫలితంగా కేసీఆర్ కూతురు జైలుకు వెళ్లాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీతో బీఆర్‌ఎస్ కలిసి ఉంటే కవిత అరెస్టు అయ్యేవారా అని ప్రశ్నించారు.

నాలుగు నెలలు గడిచినా కాంగ్రెస్ ప్రభుత్వం రూ.4 వేల పెన్షన్ ఇవ్వడం లేదని, రైతులకు బోనస్ ఇవ్వడం లేదని విమర్శించారు. రేవంత్‌రెడ్డి బీజేపీతో కలిసి బీఆర్‌ఎస్‌ను లేకుండా చేయాలని చూస్తున్నారని, కాంగ్రెస్‌కు ఓటేస్తే బీజేపీకి వేసినట్టేనని అన్నారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి చదువుకున్న వ్యక్తి, ఐఏఎస్ అధికారి, ప్రజలకు మంచి సేవ చేసే వ్యక్తి అని, ఆయనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. సిద్దిపేటలో ఎంపీ, ఎమ్మెల్యే ఒకే పార్టీ వ్యక్తులు ఉంటే ప్రజలకు మరింత సేవ చేయగలుగుతామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్, నాయకులు వజిరుద్దీన్, మోయిజ్, ఫక్రుద్దీన్, అత్తర్ పటేల్, బాబ్ జాని, అక్బర్ నవాబ్ తదితరులు పాల్గొన్నారు.

వెస్ట్‌జోన్ డీసీపీపై చర్యలు తీసుకోండి

- ఎన్నికల సంఘానికి బీజేపీ ఫిర్యాదు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్ వెస్ట్ జోన్ డీసీపీ విజయకుమార్, బోరబండ ఎస్ఎహెచ్‌వో భూపాల్ గౌడ్‌పై చర్యలు తీసుకోవాలని బీజేపీ ఎలక్షన్ కమిటీ రాష్ట్ర కో ఆర్డినేటర్ ఎం.శశిధర్‌రెడ్డి ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని బోరబండలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న తమ పార్టీ నేత వెంకటేష్ తదితరులపై పోలీసులు అకారణంగా దాడి చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అందువల్ల ఎన్నికల ప్రవర్తనా నియమావళికి విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై చర్యలు తీసుకోవాలని వారు పేర్కొన్నారు.

రివర్స్ గేమ్

(మొదటిపేజీ తరువాయి)

దేశం. రెండోదేమో 'పేదల దేశం' అని చెప్పారు. దేశంలో ఇద్దరు బిలియనీర్లు ఉన్నారని, వారి ఆస్తులు అనేక రెట్లు పెరిగిపోయాయని భారత్ జోడో యాత్ర సందర్భంగా కూడా రాహుల్ చెప్పారు.

తదుపరి ప్రభుత్వాన్ని ఎన్నుకోబోయే ముందు అదానీ, అంబానీల గురించి ప్రజలు తీవ్రంగా ఆలోచించాల్సి ఉంటుందని మోడీ సరిగానే చెప్పారు. మోడీ ప్రభుత్వ ఆర్థిక విధానాలు బడా వ్యాపారులకు ప్రయోజనం చేకూర్చేందుకు ఉద్దేశించినవేనని ఈ సంవత్సరం ప్రారంభంలో ఇండియా టుడే పత్రిక నిర్వహించిన మూడ్ ఆఫ్ ది నేషన్ పోల్‌లో 52 శాతం మంది అభిప్రాయపడ్డారు.

వారి సంపద పెరిగిపోతోంది

గత పది సంవత్సరాల కాలంలో అదానీ, అంబానీల సంపద గణనీయంగా పెరిగింది. కోవిడ్ కాలం సైతం ఇందుకు మినహాయింపు కాదు. ఆ సమయంలో ఆర్థిక వృద్ధి స్తంభించిపోయింది. లక్షలాది మంది ప్రజలు జీవనోపాధి కోసం ఇబ్బందులు పడ్డారు. ప్రస్తుతం అంబానీ ఆసియాలోనే సంపన్నుడు. అదానీది రెండో స్థానం. ప్రపంచంలోని అత్యంత సంపన్నులైన పదిహేను మంది జాబితాలో వీరిద్దరి పేర్లూ ఉన్నాయి. మరోవైపు కుటుంబాల్లో పొదుపు తగ్గిపోతోంది. వాస్తవ వేతనాలు పడిపోతున్నాయి. నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉంది.

అదానీ గ్రూపుపై చర్యలేవి?

వాటాల విలువను పెంచుకునేందుకు స్టాక్ మార్కెట్‌లో అదానీ గ్రూపు అనేక అవకతవకలకు పాల్పడిందంటూ అమెరికాకు చెందిన హిండెన్‌బర్గ్ రిసెర్చ్ సంస్థ వెల్లడించి పదిహేను నెలలు గడిచాయి. అదానీ గ్రూపుపై వచ్చిన ఆరోపణలపై సెబీ దర్యాప్తు జరిపింది. ఈ వ్యవహారంపై విచారణ జరిపేందుకు సంయుక్త పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు చేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేసినప్పటికీ మోడీ ప్రభుత్వం పట్టించుకోలేదు. హిండెన్‌బర్గ్ తర్వాత పలువురు ఫైనాన్షియల్ జర్నలిస్టులు కూడా అదానీ గ్రూపు అక్రమాలు, అవకతవకలను బయటపెట్టారు. అవకతవకలు జరిగాయని సెబీ నిర్ధారించినప్పటికీ ఇప్పటి వరకూ ఆ గ్రూపుపై పెద్దగా చర్యలేవీ తీసుకోలేదు.

మహువా, రాహుల్ ఉదంతాలలో...

తృణమూల్ కాంగ్రెస్ నాయకురాలు మహువా మొయిత్రాను లోక్‌సభ నుండి బహిష్కరించి నప్పుడు ప్రతిపక్షాలు మండిపడ్డాయి. పార్లమెంటులో ఓ ప్రశ్నను లేవనెత్తినందుకే మోడీ ప్రభుత్వం ఆమెను లక్ష్యంగా చేసుకున్నదని ఆరోపణలు వచ్చాయి. అదానీ గ్రూపుపై వచ్చిన ఆరోపణలకు సంబంధించి మొయిత్రా సభలో ప్రభుత్వాన్ని నిలదీశారు. దీనిని ఇష్టపడని మోడీ సర్కారు ఆమెను సభ నుండి బయటికి పంపింది. మొయిత్రా అడిగిన ప్రశ్నకు ప్రభుత్వం నేటి వరకూ సమాధానం చెప్పలేదు. అదానీ గ్రూపుపై ఆరోపణలు చేసినందునే తనపై అనర్హత వేటు వేశారని, ఆ గ్రూపునకు వ్యతిరేకంగా ప్రసంగాలు చేసినందుకు తనపై పరువునష్టం కేసు వేశారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కూడా చెప్పారు.

కార్పొరేట్ ప్రయోజనాల కోసం...

ఈ ఉదంతాలను గమనిస్తే అంబానీ, అదానీలకు కొమ్ము కాస్తోంది ఎవరో అర్థమవుతుంది. కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల కోసం అహరహం శ్రమిస్తున్న మోడీ ప్రభుత్వం, ఎన్నికల వేళ ఆ నెపాన్ని కాంగ్రెస్‌పై రుద్దేందుకు ప్రయత్నిస్తోంది. వాస్తవాలు ప్రజలందరికీ తెలిసినవే అయినప్పటికీ నవ్విపోదురు గాక...అన్న చందంగా వ్యవహరిస్తోంది.

అదానీ, అంబానీలకు ఇంత ప్రాచుర్యం ఎందుకు లభిస్తోంది? ఎందుకంటే మోడీ తొలిసారి అధికారంలోకి వచ్చినప్పుడు కార్పొరేట్ ప్రయోజనాల కోసం అనేక నిర్ణయాలు తీసుకున్నారని పరిశీలకులు గుర్తు చేశారు. వివాదాస్పద వ్యవసాయ చట్టాలు, విమానాశ్రయాల ప్రయివేటీకరణ, మైనింగ్ నిబంధనల్లో మార్పులు వంటివి ఇందులో భాగమే.

ఆనవాళ్లు కోల్పోతున్న సీసీఐ

- పున్ణప్రారంభంపై పట్టింపేదీ..?: గత ఎన్నికల్లో హామీనిచ్చిన బీజేపీ
- ఐదేండ్లు గడిచినా తెరుచుకోని వైనం
- మళ్లీ నోరెత్తని కాషాయ నేతలు
- పరిశ్రమ మూతతో వేలాది మందికి ఉపాధి దూరం
- తాజాగా.. గెలిపిస్తే ప్రారంభిస్తామని కాంగ్రెస్ హామీ





ఆదిలాబాద్ ప్రాంత వాసులకు కల్పతరువుగా ఉన్న సీసీఐ పరిశ్రమ ఆనవాళ్లు కోల్పోతోంది. ప్రభుత్వాల నిర్లక్ష్యం.. పట్టింపులేమి కారణంగా పరిశ్రమ గడ్డుకాలాన్ని ఎదుర్కొంటోంది. మూతపడి ఏండ్లు గడుస్తున్నా.. తెరిపించేందుకు ఎలాంటి ప్రయత్నాలూ జరగడం లేదు. గెలిపిస్తే పరిశ్రమను తెరిపిస్తామని 2019 పార్లమెంటు ఎన్నికల సందర్భంగా బీజేపీ నాయకులు ఇచ్చిన హామీ నెరవేరలేదు. పైగా తుక్కు కింద విక్రయించేందుకు కేంద్ర ప్రభుత్వం టెండర్లు పిలిచింది. ఈ ఎన్నికల్లో మొత్తానికే ఆ అంశాన్నే ఆ పార్టీ విస్మరించింది. ఇక పరిశ్రమ పునరుద్ధరణ అంశం కలగానే మారుతుందనే ఆందోళన ఈ ప్రాంత వాసుల్లో వ్యక్తమవుతోంది. అయితే, కాంగ్రెస్ మాత్రం తమ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే పరిశ్రమను తెరిపించేందుకు కృషి చేస్తామని భరోసానిస్తోంది.

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ఆదిలాబాద్ ప్రాంతవాసులకు ఉపాధి కల్పించిన సిమెంటు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) మూతపడి 20ఏండ్లకు పైబడి అవుతోంది. దాన్ని తెరిపించడంపై ప్రభుత్వాలు దృష్టిసారించడం లేదు. 1984 ప్రారంభమై 1998 వరకు 14ఏండ్లపాటు నిర్విరామంగా సిమెంటు ఉత్పత్తి చేసిన ఈ పరిశ్రమ అర్ధాంతరంగా మూతపడింది. పరిశ్రమ పునరుద్ధరణకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం లేకపోవడంతో ఆనవాళ్లు కోల్పోయే పరిస్థితిలో కొట్టుమిట్టాడుతోంది. ఏడాది కిందట పరిశ్రమను తుక్కు కింద విక్రయించేందుకు కేంద్రం టెండర్లు పిలిచినా ఎవరూ ముందుకు రాకపోవడంతో అదీ నిలిచిపోయింది. ముఖ్యంగా 2019 పార్లమెంటు ఎన్నికల్లో ఈ పరిశ్రమను తెరిపిస్తామని హామీనిచ్చి బీజేపీ ఆదిలాబాద్‌లో తొలిసారి విజయం సాధించింది. గెలిచిన తర్వాత ఆ పార్టీ ఎంపీ పరిశ్రమ పునరుద్ధరణ విషయమై ఎలాంటి ప్రయత్నాలూ చేయలేదు. ఈ పరిశ్రమను తెరిపించాలని సీపీఐ(ఎం) కొన్నేండ్లుగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతోంది. ఏడాది కిందట పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు బివి.రాఘవులు, సీపీఐ(ం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం వేర్వేరుగా ఆదిలాబాద్‌కు వచ్చి పరిశ్రమను సందర్శించారు. తుక్కు కింద విక్రయించొద్దని, పరిశ్రమను తెరిపించి ఈ ప్రాంత వాసులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. బీఆర్‌ఎస్ సైతం పట్టణ బంద్ వంటి కార్యక్రమాలు నిర్వహించి సీసీఐ పునరుద్ధరించాలని డిమాండ్ చేసింది. పరిశ్రమను తెరిపించాలనే డిమాండ్లు ప్రజల నుంచీ వెల్లువెత్తుతున్నాయి.


తెరిపిస్తామని హామీనిచ్చిన కాంగ్రెస్

సీసీఐ పరిశ్రమలో సుమారు 700మందికి ప్రత్యక్షంగా.. మరో 1500మందికి పరోక్షంగా ఉపాధి కల్పించేది. తాజాగా ఈ పరిశ్రమను తెరిపిస్తామని కాంగ్రెస్ హామీనివ్వడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఏప్రిల్ 22న ఆదిలాబాద్‌లో నిర్వహించిన ఎన్నికల సభలో పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి పరిశ్రమను తెరిపిస్తామని భరోసా ఇచ్చారు. బీజేపీ, బీఆర్‌ఎస్ ప్రభుత్వాలు పరిశ్రమ పట్ల నిర్లక్ష్యం వహించాయని, తాము తెరిపించేందుకు కృషి చేస్తామని చెప్పారు.

అవసరమైతే ప్రయివేటు వ్యక్తులతో మాట్లాడి తెరిపించి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పడం ప్రాధాన్యత సంతరించుకుంది. మరోపక్క ఈ ఐదేండ్ల కాలంలో ఉమ్మడి జిల్లాలో కొత్త పరిశ్రమలు నెలకొల్పిన దాఖలాలు లేవు. దీంతో వేలాది మంది యువత ఉపాధి లభించక ఇబ్బందులు పడాల్సి వస్తోంది. సీసీఐని పునరుద్ధరిస్తే చాలా మందికి ఉపాధి లభించనుంది.

బదిలీ అయిన టీచర్లను ఎన్నికలయ్యాక రిలీవ్ చేయాలి

- యూఎస్‌పీసీ డిమాండ్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గత అక్టోబర్‌లో బదిలీ అయిన ఉపాధ్యాయులను పార్లమెంటు ఎన్నికలు ముగిసిన వెంటనే రిలీవ్ చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీసీ) స్టీరింగ్ కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. మల్టీజోన్-2 పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల పదోన్నతులు వెంటనే చేపట్టాలని కోరింది. యూఎస్‌పీసీ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సమావేశాన్ని గురువారం హైదరాబాద్‌లోని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో యు పోచయ్య అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం యూఎస్‌పీసీ స్టీరింగ్ కమిటీ సభ్యులు కె జంగయ్య, చావ రవి, పి నాగిరెడ్డి, టి లింగారెడ్డి, జాడి రాజన్న, జాదవ్ వెంకట్రావు, ఎస్ హరికిషన్, వి శ్రీను నాయక్, బి కొండయ్య, వై విజయకుమార్, టి లక్ష్మారెడ్డి సంయుక్తంగా ఒక ప్రకటన విడుదల చేశారు. టెట్ విషయంలో ఉపాధ్యాయులకు స్పష్టతనివ్వడంలో విద్యాశాఖ కమిషనర్ నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండించారు. ఎన్నికల అనంతరం ముఖ్యమంత్రి, ప్రధాన కార్యదర్శులను కలిసి విద్యాశాఖ కమిషనర్‌పై ఫిర్యాదు చేయాలని నిర్ణయించామని తెలిపారు. ఎన్‌సీటీఈ అధికారులతో ఉపాధ్యాయ సంఘాల సమావేశం ఏర్పాటు చేయించి టెట్‌పై స్పష్టత ఇప్పించటానికి కృషిచేసిన ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ తీర్మానాన్ని ఆమోదించామని పేర్కొన్నారు. బకాయి ఉన్న నాలుగు వాయిదాల డీఏను విడుదల చేయాలనీ, ఈ-కుబేర్‌లో ఉన్న పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని కోరారు. 317 జీవో బాధితులకు న్యాయం చేయాలనీ, మోడల్ స్కూళ్లను విద్యాశాఖ పరిధిలోకి తీసుకుని 010 పద్దు ద్వారా వేతనాలివ్వాలని సూచించారు. గురుకులాలు, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులను వేసవి సెలవుల్లోనే పూర్తి చేయాలని తెలిపారు. విద్యాసంవత్సరం ప్రారంభమయ్యేనాటికే పాఠశాలల్లో విద్యావాలంటీర్లను, పారిశుధ్య కార్మికులను నియమించాలనీ, ఉచిత విద్యుత్ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉపాధ్యాయులకు తగిన సౌకర్యాలను కల్పించాలనీ, అన్ని నియోజకవర్గాల్లో ఒకే విధమైన పారితోషికం ఇవ్వాలని డిమాండ్ చేశారు.



జొమావి ఖియాంగ్టే... మిజోరాంకు చెందిన ఈమె విదేశాల్లో పెద్ద పెద్ద కంపెనీల్లో పని చేశారు. వృద్ధాప్యంలో ఉన్న తన తల్లిదండ్రులను దగ్గరుండి చూసుకోవాలనే ఉద్దేశంతో స్వదేశానికి తిరిగి వచ్చారు. ఇక్కడికి వచ్చిన తర్వాత ఏం చేయాలో ఆలోచిస్తుండగా స్థానికంగా పండే పండ్లు ఆమెలో కొత్త ఆలోచనను రేకెత్తించాయి. భర్త వ్యాపార అనుభవంతో ఫామ్-టు-బాటిల్ స్టార్టప్ ప్రారంభించి ఈశాన్య ప్రాంతపు రుచులతో క్రాఫ్ట్ సోడాలను అందిస్తున్న ఆమె పరిచయం నేటి మానవిలో...

ఆల్ లోకల్... నేచురల్...



మోర్గాన్ స్టాన్లీతో పాటు అమెరికన్ ఎక్స్‌ప్రెస్ వంటి కంపెనీలలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ టెక్నాలజీ సెక్టార్‌లో పదిహేనేండ్లు పని చేసిన తర్వాత జోమావి 2016లో తన సొంత రాష్ట్రమైన మిజోరాంకు తిరిగి వచ్చారు. వృద్ధాప్యం, అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న తన తల్లిదండ్రులకు దగ్గరగా వుండాలని ఆమె ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయమే తర్వాత కాలంలో ఆమె జీవితాన్ని మార్చివేసింది. కాలేజీ రోజుల్లో పరిచయమైన తన అమెరికన్ భర్త ఫెలిపే రోడ్రిగ్జ్‌తో కలిసి సారాయిని అనే షోడా తయారీ సంస్థను స్థాపించారు.

కోవిడ్‌తో దెబ్బతిన్నది

యూనిలీవర్ వంటి బహుళజాతి కంపెనీలతో కలిసి పని చేసిన రోడ్రిగ్జ్‌కు వ్యాపారంలో విశేషమైన అనుభవం ఉంది. 'క్రాఫ్ట్ బ్రూవరీస్ దేశంలో ప్రజాదరణ పొందుతున్న సమయం అది. మేమిద్దరం కలిసి ఈశాన్య ప్రాంతంలో మొదటి క్రాఫ్ట్ బ్రూవరీని ఏర్పాటు చేయాలని నిర్ణయించుకున్నాం. మా బ్రాండ్‌ను లోకల్ బీర్ అని పిలిచాం' అని జోమావి చెప్పారు. ప్రభుత్వం మారే వరకు సుమారు మూడేండ్ల పాటు బ్రూవరీ లాభదాయకంగా నడిపారు. ఆ తర్వాత వారి లైసెన్స్ పునరుద్ధరించబడలేదు. దాంతో ఐజ్వాల్‌లోని ఉత్పత్తి కేంద్రం మూసివేయబడింది. అస్సాం, మేఘాలయతో పాటు కొంతకాలం భూటాన్‌లో స్థానిక బీర్‌ను తయారు చేయడం కొనసాగించారు. అయితే కోవిడ్ -19 మహమ్మారి రూపంలో మరొక పెద్ద దెబ్బ వచ్చింది. వ్యాపారం పూర్తిగా మూతపడింది.

సహజమైన సోడాలు

ఆ జంట తమ వ్యాపార కలల నుండి కొంత విరామం తీసుకొని కొత్త ఆలోచనకు పునాది వేశారు. ఈశాన్య వ్యవసాయ ఉత్పత్తులతో సహజ సోడాల తయారి ఆలోచనతో ముందుకు వచ్చారు. దీని ఫలితంగా డిసెంబర్ 2021లో Tui Bon Natural పేరుతో లోకల్ ఆల్ నేచురల్ కంపెనీ లాంచ్ చేయబడింది. ఆల్కహాల్ లేని పానీయాలు ఇవి. ప్రస్తుతం ఇది దేశీయ, స్థానికంగా లభించే పోమెలో, రోసెల్లె, ఆరెంజ్, డ్రాగన్ ఫ్రూట్ వంటి పండ్లతో క్రాఫ్ట్ సోడాలను తయారు చేస్తూ ఈశాన్య భారత ప్రజలకు ప్రత్యేకమైన రుచులను అందిస్తుంది. మిజోరంలో టుయ్ బాన్ అంటే 'చాలా రుచికరమైనది' అని అర్థం.

మార్కెటింగ్ తెలియదు

లోకల్ ఆల్ నేచురల్ అనే ఆలోచన భిన్నమైనదని జోమావి నమ్ముతున్నారు. ఎందుకంటే ఇది బహుళ ప్రయోజనాలు అందిస్తున్నది. 'ఆహార ఉత్పత్తి, మార్కెటింగ్ మధ్య భారీ అంతరం ఉందని మేము గ్రహించాం. రైతులు చాలా ఉత్పత్తి చేస్తున్నారు, కానీ సరైన ఫుడ్ ప్రాసెసింగ్ అందు బాటులో లేదు. వారి ఉత్పత్తులను ఎలా మార్కెట్ చేయాలో తెలియదు. ఆ సమయంలోనే పానీయాల మార్కెట్ పుంజుకుంది. స్థానికంగా లభించే వ్యవసాయ ఉత్పత్తులను తీసుకొని వాటిని పానీయాలుగా మార్చాలని మేము భావించాము' అని జొమావి చెప్పారు. మిజోరాంలోని అడవిలో సిట్రస్ పండ్లతో పాటు నాణ్యమైన అల్లం పుష్కలంగా పెరుగుతుంది. 'మేము ఈ సహజ రుచులతో ప్రీమియం క్రాఫ్ట్ సోడాను ఉత్పత్తి చేయాలనుకుంటున్నాం. అయితే వాటి కోసం ప్లాస్టిక్‌ని ఉపయోగించకుండా గాజు సీసాలలో విక్రయించాలనుకుంటున్నాం' అని ఆమె జతచేస్తుంది. ప్రారంభంలో వీరు నారింజ, అల్లం, పోమెలోతో పాటు ఒక రకమైన ద్రాక్ష పండ్లను ఎంచుకున్నారు. జిల్లా వ్యాప్తంగా రైతులు వీటిని ఉత్పత్తి చేస్తున్నారు. క్రాఫ్ట్ సోడాలు పూర్తిగా ప్రిజర్వేటివ్ లేదా షుగర్ ఫ్రీ కాదు. అయితే జింజర్ ఆలేలో చక్కెర తక్కువగా ఉంటుందని జోమావి అంటున్నారు.

రైతులకు అండగా...

ఐజ్వాల్‌లోని వారి యూనిట్‌లో ఆరుగురితో కూడిన బృందం ఉత్పత్తి కార్యకలాపాలను పర్యవేక్షిస్తుంది. దాదాపు 30 మంది ఉద్యోగులు ఉత్పత్తి ప్రక్రియలో పాల్గొంటున్నారు. 'బహుళ సవాళ్ల కారణంగా ఇక్కడ ఉత్పత్తి ఖర్చులు ఎక్కువగా ఉన్నాయి. మౌలిక సదుపాయాల కొరత, భూభాగం, డెలివరీ సమస్యలు, నైపుణ్యం కలిగిన కార్మికుల వంటి సమస్యలు ఎదుర్కొంటున్నాం. ఉదాహరణకు ఒక యంత్రం చెడిపోతే దాన్ని రిపేర్ చేయడానికి నైపుణ్యం కలిగిన సాంకేతిక నిపుణుడిని పొందడానికి ఎక్కువ సమయం పడుతుంది' అని జొమావి చెప్పారు. పోటీ విపరీతంగా ఉన్నప్పటికీ ఈశాన్య రుచులతో సోడాలకు ఆల్ లోకల్ ఆల్ నేచురల్ ప్రత్యేకతతో విజయవంతమైందని ఆమె నమ్ముతున్నారు. 'ఈ పానీయంలో అధిక నాణ్యత గల పదార్థాలను ఉపయోగిస్తూ రైతులకు అండగా నిలబడుతున్నాం. మీరు తాగే ప్రతి సీసాలో ఒక కథ ఉంటుంది. వాటిని సేకరించిన పొలాల్లో మీరు ఆ కథలను కనుగొనవచ్చు' అంటూ ఆమె తన మాటలు ముగించారు.



వివిధ మార్కెట్లను పరిశీలిస్తూ...

ఆమె సోడాలు, పానీయాల మార్కెట్ పోటీగా ఉందని గ్రహించింది. 'వాస్తవానికి మందారంతో కలిపిన మా పోమెలో సోడా జిన్‌తో చాలా రుచిగా ఉంటుంది' అని ఆమె అంటున్నారు. వారు మొదట చిన్న బ్యాచ్‌లలో స్థానిక మార్కెట్లో ఉత్పత్తిని పరీక్షించడం ప్రారంభించారు. 'మా విధానం ఎక్కువగా కమ్యూనిటీ ఆధారితమైనది. మేము సామూహిక ఉత్పత్తి మార్గంలో వెళ్లాలనుకోవడం లేదు. కానీ ప్రజల వద్దకు వెళ్లి వారి అవసరాలను అర్థం చేసుకోవాలి. దీనికోసం సంగీతకారులతో సొంత ఈవెంట్‌లు నిర్వహిస్తున్నాం. మా ఉత్పత్తులను ప్రమోట్ చేస్తున్నాం. ఈ విధంగా మేము కొత్త ప్రతిభను తెరపైకి తీసుకువస్తాం. మా ఉత్పత్తులకు మార్కెట్ ఏర్పాటు చేసుకుంటున్నాం' అని జోమావి వివరించారు.

దేశవ్యాప్త వాణిజ్యంలోకి

తక్కువ వ్యవధిలో వీరి బ్రాండ్ ఈశాన్య ప్రాంతంలో ప్రజాదరణ పొందింది. ఇటీవల బెంగుళూరులో కూడా దీన్ని ప్రారంభించారు. 'మేము అక్కడ కొన్ని కార్యక్రమాలను నిర్వహించాం. మంచి స్పందన వచ్చింది. త్వరలో దేశవ్యాప్త వాణిజ్యంలోకి ప్రవేశించేందుకు ప్రయత్నిస్తున్నాం. ప్రజల అభిరుచులలో తేడాను కూడా అర్థం చేసుకున్నాం. ఢిల్లీలో అల్లం ఆలేను ప్రజలు ఎక్కువగా ఇష్టపడతారు. బెంగళూరులో సిట్రస్ రుచులను ఇష్టపడతారు. ఇది మార్కెట్లను బాగా అర్థం చేసుకోవడానికి మాకు సహాయపడుతుంది' అని ఆమె చెప్పారు. ఈ ఉత్పత్తులు అమెజాన్‌లో కూడా అందుబాటులో ఉన్నాయి. ■

ఇండియా జీతేగా..

(మొదటిపేజీ తరువాయి)

మార్చేస్తారని, ఇప్పటికే మతోన్మాద ఎజెండాతో ముందుకు వెళుతున్నారని తెలిపారు. పార్లమెంటు, జ్యుడీషియరీ, ఎన్నికల కమిషన్ స్వతంత్రతను దెబ్బతీస్తున్నారని అన్నారు. ఎన్నికల కమిషన్‌కు తాము ఫిర్యాదు చేస్తే కనీసం ఎక్నాలడ్జ్‌మెంట్ ఇచ్చే పరిస్థితి కూడా లేదని పేర్కొన్నారు. ఈడీ, సీబీఐ రాజకీయ ఏజెన్సీలుగా మారిపోయాయని, పదేండ్ల బీజేపీ పాలనలో దేశంలో పేదల జీవనం కష్టంగా మారిందని, దీనిపై ఎన్నికల ప్రచారంలో మోడీ మాట్లాడటం లేదని అన్నారు. నల్లధనం లేకుండా చేస్తానని చెప్పిన ప్రధాని ఇప్పుడు అదానీ, అంబానీ కాంగ్రెస్‌కు నల్లడబ్బు ఇస్తున్నారని చెబుతున్నారని, దేశంలో ఇంకా నల్లడబ్బు ఉందని మోడీనే ఒప్పుకున్నారని పేర్కొన్నారు. మరి అంత డబ్బు చేతులు మారుతుంటే ఈడీ ఏమిచేస్తుందో మోడీ చెప్పాలని ప్రశ్నించారు. దేశంలో ఉన్న పోర్టులు, మౌలిక సదుపాయాలు, ప్రాజెక్టులన్నీ అదానీ, అంబానీలకు ఇచ్చారని, రూ.17 వేల కోట్ల ఆస్తి ఉన్న అదానీ.. మోడీ అండతో ఇప్పుడు ప్రపంచ కుబేరుడుగా మారాడని, అదే అదానీపై మోడీ విమర్శలు చేస్తున్నారని, ఓటమి భయానికి ఇంతకంటే పెద్ద నిదర్శనం ఇంకేమి కావాలని అన్నారు. ఉత్తర భారతదేశంలో ఇండియా వేదిక పార్టీలకు సీట్లు పెరుగుతున్నాయని, బీజేపీకి తగ్గుతున్నాయని తెలిపారు. ఏపీలో టీడీపీ లాంటి ప్రాంతీయ పార్టీల అండతోనే బీజేపీకి ఒకటీ అరా సీట్లు వస్తాయని, నేరుగా బీజేపీ గెలిచే పరిస్థితి లేదని అన్నారు. ఇప్పటికే కర్నాటక, మహారాష్ట్ర లాంటి రాష్ట్రాల్లో బీజేపీకి సీట్లు తగ్గుతాయని తేలిపోయిందన్నారు. మోడీ అవినీతిని కూడా చట్టబద్ధం చేశారనటానికి ఎన్నికల బాండ్లే నిదర్శమని తెలిపారు. నష్టాల్లో ఉన్న కంపెనీలు ఎక్కువ ఎన్నికల బాండ్లు కొని బీజేపీకి ఇచ్చాయని, అన్నివేల కోట్లు వాటికి ఎక్కడ నుంచి వచ్చాయో చెప్పాలన్నారు. విదేశీ నల్లధనమా, డ్రగ్స్ మాఫియా, ఆయుధ స్మగ్లరు ఇచ్చారో మోడీ సమాధానం చెప్పాలని పేర్కొన్నారు. అదే సమయంలో కంపెనీలపై ఈడీ దాడులు చేయడం, ఆ కంపెనీలు ఎన్నికల బాండ్ల రూపంలో బీజేపీకి వందల కోట్లు ఇవ్వడం జరిగిపోయాయని, ఈ పద్ధతుల్లో మోడీ అవినీతిని చట్టబద్ధం చేశారని పేర్కొన్నారు. కుంభకోణాలు, మైనార్టీలపై దాడులూ పెరిగాయని అన్నారు. డబుల్ ఇంజన్ సర్కారు అంటున్నారని, మణిపూర్లోనూ, ఉత్తరప్రదేశ్‌లోనూ డబుల్ ఇంజన్ సర్కార్లు మైనార్టీలు, దళితులు, గిరిజనులపై దాడులు, బుల్డోజర్‌తో కూల్చివేతలకు పాల్పడ్డాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగం ఆర్థిక, సామాజిక, విద్యా విషయకంగా వెనుకబడినవారికి రిజర్వేషన్లు కల్పించిందని, వాటిని రద్దు చేస్తామంటే వారి హక్కులను నాశనం చేయడం, వారి మనుగడను ప్రశ్నార్థకం చేయడమేనని తెలిపారు. ప్రస్తుతం దేశ ప్రజల్లో మార్పు స్పష్టంగా కనిపిస్తోందని, దీన్ని ఎవరూ ఆపలేరని అన్నారు. ఎమర్జెన్సీ సమయంలోనూ ప్రజల్లో వచ్చిన తిరుగుబాటు వల్లే నాయకులు ఐక్యం కావాల్సి వచ్చిందని వివరించారు. ఏపీలో బీజేపీతో కలవడం వల్ల చంద్రబాబుకు లాభం కంటే నష్టమే ఎక్కువని అన్నారు.

దేశాన్ని వీడుతున్న సంపన్నులు

(మొదటిపేజీ తరువాయి)

2015లో దేశంలో 2,36,000 హెచ్ఎన్ఐలు ఉన్నారు. ఈ సంఖ్య 2022 నాటికి 7,96,000కి పెరిగింది. ఇంకా, 2027 నాటికి ఈ సంఖ్య 16,50,000కి చేరుతుందని అంతర్జాతీయ ఏజెన్సీలు అంచనాలు వేస్తున్నాయి. సంపన్న వర్గంలోకి కొత్తగా ప్రవేశించిన వారి సంఖ్య.. విదేశాలకు వలస వచ్చిన వారి కంటే ఎక్కువగా ఉందని గణాంకాలు చూపిస్తున్నాయి.

యూఎస్, యూఏఈ, కెనడా, ఆస్ట్రేలియా, సింగపూర్, యూకేలు సంపన్న భారతీయులకు అత్యంత ప్రసిద్ధ గమ్యస్థానాలు ఉన్నాయి. సహజంగానే, ధనవంతులు భారత్ నుంచి వలస వచ్చినప్పుడు.. వారి సంపద కూడా వారితో పాటు తరలిపోతున్నది. ఇది ఆదాయ ఉత్పత్తి, సంపద సృష్టి, ఉపాధి అవకాశాలను ప్రభావితం చేస్తుందని ఆర్థిక నిపుణులు అంటున్నారు. హెచ్ఎన్ఐలు భారత్ నుంచి మాత్రమే కాకుండా ప్రపంచంలోని అనేక ప్రాంతాల నుంచి ఇతర దేశాలకు తరలిపోతున్నారని వారు చెప్తున్నారు. 2023లో ఇంగ్లాండ్(3200 మంది), రష్యా(3000), బ్రెజిల్(1200) దేశాల నుంచి కూడా ఇలాంటి వలసలు ఉన్నాయి. మొత్తానికి భారత్‌లో రెండు రకాల ధనవంతులున్నారని విశ్లేషకులు అంటున్నారు. ఒకరు దేశంలోనే ఉంటూ మరింత ధనవంతులు అవుతుంటే, ఇంకొకరు మరింత సంపన్నులు కావటానికి దేశాన్ని వీడుతున్నారని చెప్తున్నారు.

దలాల్ స్ట్రీట్‌లో 'ఎన్డీఏ'పై భయాలు

ముంబయి : దలాల్ స్ట్రీట్‌లో ఎన్నికల భయాలు మొదలయ్యాయి. ఎన్నికల ఫలితాలు ఊహించిన విధంగా ఉండకపోవచ్చనే అంచనాలు ఇన్వెస్టర్లను అమ్మకాలకు దిగేలా చేశాయి. గురువారం సెషన్‌లో భారీ నష్టాలను మూటగట్టుకున్నాయి. అమ్మకాల ఒత్తిడితో లక్షల కోట్ల సంపద ఆవిరయ్యింది. బిఎస్ఇ సెన్సెక్స్ 1062 పాయింట్లు లేదా 1.45 శాతం పతనమై 72,404.17కు క్షీణించింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 345 పాయింట్లు లేదా 1.55 శాతం కోల్పోయి 21,957 వద్ద ముగిసింది. సూచీలు రోజంతా నష్టాల్లోనే కొనసాగాయి.

సార్వత్రిక ఎన్నికల్లో మూడు దశల్లో పోలింగ్ పూర్తయిన వేళ పోలింగ్ సరళిపై మదుపరుల్లో అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఎన్నికల ముందు ఉన్న ఉత్సాహం వారిలో సన్నగిల్లింది. ముందుగా ఊహించినట్లు ఫలితం ఉండకపోవచ్చన్న అంచనాలు మార్కెట్ల పతనానికి దారి తీశాయి. "ఎన్డీఏ ప్రధాని అభ్యర్థిగా మళ్లీ నరేంద్ర మోడీని ప్రకటించినప్పటికీ.. మెజారిటీపై అనుమానాలు నెలకొన్నాయి. బిజెపి ఊహించిన దానికంటే బలహీనమైన మెజారిటీని పొందుతుందనే భయమే మార్కెట్లలో అస్థిరత పెరుగుదలకు కారణమని చెప్పవచ్చు" అని ఐఎఫ్ఎ గ్లోబల్ వ్యవస్థాపకుడు, చీఫ్ ఎగ్జిక్యూటివ్ అభిషేక్ గోయెంకా రాయిటర్స్‌తో తెలిపారు. సమీప భవిష్యత్‌లో మార్కెట్‌ను అంచనా వేయడానికి కొలమానంగా భావించే వోలటాలిటీ ఇండెక్స్ ఇండియా (విఐఎక్స్) పెరిగి 18 శాతానికి చేరడంతో ఇన్వెస్టర్లలో మరింత ఆందోళన చోటు చేసుకుందని నిపుణులు పేర్కొన్నారు. 2023 మార్చి త్రైమాసికంలో కంపెనీల ఆర్థిక ఫలితాలు నిరాశజనకంగా ఉండటం కూడా ప్రతికూలతను పెంచాయి.

ముఖ్యంగా ప్రధాన షేర్లలో అమ్మకాల ఒత్తిడి, విదేశీ సంస్థాగత మదుపరుల అమ్మకాలు సూచీలను ఒత్తిడికి గురి చేశాయి. దలాల్ స్ట్రీట్‌లో ఒక్క పూటలో రూ.7.3 లక్షల కోట్ల సంపద ఆవిరయ్యింది. బిఎస్ఇ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ కాపిటలైజేషన్ రూ.400 లక్షల కోట్ల నుంచి రూ.393.73 లక్షల కోట్లకు పడిపోయింది. సెన్సెక్స్-30లో టాటా మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ షేర్లు మినహా మిగిలిన అన్ని స్టాక్స్ ప్రతికూలతను ఎదుర్కొన్నాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, ఎల్అండ్‌టి, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐటిసి, ఏషియన్ పేయింట్స్, బిపిసిఎల్, కోల్ ఇండియా, ఒఎన్‌జిసి, అదానీ ఎంటర్‌ప్రైజెస్ తదితర షేర్లు భారీ నష్టాల్లో ముగిశాయి. నిఫ్టీలో ఆటో మినహా అన్ని రంగాలు క్షీణించాయి. ఆయిల్ అండ్ గ్యాస్ షేర్లు 3.2 శాతం నష్టపోయాయి. మెటల్ 2.9 శాతం, ఎఫ్ఎంసిజి 2.5 శాతం దిగజారాయి. ఫార్మా, రియాల్టీ సూచీలు 2శాతం చొప్పున పతనమయ్యాయి.

20 కోట్ల ఉద్యోగాలు ఎక్కడ ?

(మొదటిపేజీ తరువాయి)

నగర్, సత్రంవీధి, కురుమవాడ, శివకృష్ణ టాకీస్ ఏరియా, నెహ్రూపార్క్, స్టేషన్ రోడ్ మీదుగా మధ్యాహ్నం 1గంటకు సీపీఐ(ఎం) కార్యాలయానికి చేరుకుంది. అనంతరం సాయంత్రం 4గంటలకు తిరిగి ప్రచారాన్ని ఏసీరెడ్డి నగర్ డబుల్ బెడ్‌రూమ్ కాలనీ నుంచి ప్రారంభించి.. తహసీల్దార్ కార్యాలయం, పాత ఆంధ్రాబ్యాంకు, లేబర్ అడ్డా, గిర్నిగడ్డ, పాత గోదాములు, లక్ష్మీబాయి కుంట వరకు ప్రచారం జరిగింది. ఈ క్రమంలో సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ జహంగీర్, తమ్మినేని ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. వారికి ప్రజలు పూల మాలలు వేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అధ్యక్షతన లక్ష్మీబాయి కుంటలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో తమ్మినేని మాట్లాడారు.

మూడోసారి మోడీ గెలిస్తే దేశంలో ఎన్నికలనేవే ఉండవని అన్నారు. బీజేపీ.. భారత రాజ్యాంగానికి ప్రమాదకరమని, ప్రజాస్వామ్య మనుగడకు ముప్పు ఏర్పడుతుందని చెప్పారు. పదేండ్ల బీజేపీ పాలనలో ప్రజలపై అధిక భారాలు మోపుతూ దేశ సంపదను అదానీ, అంబానీలకు దోచిపెట్టడం తప్ప చేసిన అభివృద్ధి ఏమీలేదని తెలిపారు. ఎలక్టోరల్ బాండ్ల పేరుతో బీజేపీ అవినీతికి పాల్పడిందని అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తూ ప్రభుత్వ సంస్థలను ప్రయివేటుపరం చేసి, దేశంలో మోడీ ఓ నియంతలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. 2017లో మోడీ.. పార్లమెంట్ సాక్షిగా రైతుల పంటకు కనీస మద్దతు ధర కల్పిస్తామని హామీ ఇచ్చి అమలు చేయకుండా రైతులను మోసం చేశారని అన్నారు. పైగా నల్ల చట్టాలను అమలు చేస్తూ రైతులను కాల్చిచంపిన వాళ్ళు ఓట్లను ఎలా అడుగుతారని ప్రశ్నించారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయకపోగా, ఖాళీగా ఉన్న 30 లక్షల ఉద్యోగాలను సైతం భర్తీ చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేండ్లలో 20 కోట్ల ఉద్యోగాలు ఇవ్వకపోగా.. ఉన్న వారిని తొలగించారని అన్నారు. పదేండ్ల బీజేపీ పాలన శంపిలేనంటూ మూడోసారి గెలిస్తే ఎలా ఉంటుందో చూపిస్తానని ప్రధాని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. రిజర్వేషన్లను సమీక్షిస్తామన్న బీజేపీ ప్రభుత్వం.. తిరిగి అధికారంలోకి వస్తే వాటిని రద్దుచేసే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. 100 రోజుల్లో ధరలు తగ్గిస్తామని చెప్పిన మోడీ.. పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచారని విమర్శించారు. బీజేపీ కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తున్న గొంతుకలు, ప్రతిపక్ష పార్టీలు, ప్రజాసంఘాల నాయకులపై రాజ్యాంగ సంస్థలైన ఈడీ, సీబీఐ, ఈసీ, ఐటీ లాంటి వాటితో దాడులు చేయిస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందని విమర్శించారు. అందుకే దేశంలో మోడీ పాలనకు చరమగీతం పాడేందుకు నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడే భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ అబ్బాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్. రమ, బుర్రి ప్రసాద్, రాష్ట్ర నాయకులు శ్రీకాంత్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు, సాంబరాజు యాదగిరి, ఇర్రి అహల్య, సింగారపు రమేష్, జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, జోగు ప్రకాష్, సుంచు విజేందర్, ఎండీ షబానా, పార్టీ సీనియర్ నాయకులు బోట్ల శ్రీనివాస్, పట్టణ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

వచ్చేది కాంగ్రెస్ సర్కారే..

(మొదటిపేజీ తరువాయి)

చామల కిరణ్ కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ... భారత రాజ్యాంగమనేది పుస్తకం కాదు, అది పేద ప్రజల గుండె చప్పుడని వ్యాఖ్యానించారు. రాజ్యాంగంతోనే పేదలకు బలమైన శక్తి వచ్చిందన్నారు. అంతటి మహోన్నతమైన రాజ్యాంగ రూపకల్పన కోసం అంబేద్కర్, గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ లాంటి మహానుభావులు తమ చెమటను, రక్తాన్ని ధారపోశారని తెలిపారు. ఇప్పుడు దాన్ని రద్దు చేసేందుకు బీజేపీ కుట్రలు పన్నుతోందని హెచ్చరించారు. ఆ పార్టీ కుట్రలు, కుతంత్రాలను అడ్డుకునేందుకు ఇండియా కూటమి శాయశక్తులా పోరాడుతున్నదని చెప్పారు. రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, సోనియాగాంధీ, తాను, రేవంత్‌రెడ్డి కృషి చేస్తామని భరోసానిచ్చారు. పదేండ్ల బీజేపీ హయాంలో దేశంలోని సంపదంతా కేవలం రెండు శాతంగా ఉన్న బిలియనీర్ల చేతుల్లోకి పోయిందని రాహుల్ గాంధీ ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. అదానీ, అంబానీ లాంటి 22 మంది వ్యాపారుల కోసమే మోడీ పని చేశారని విమర్శించారు. రూ.లక్షల కోట్ల ప్రజల సొమ్మును వారికి పంచారని ఆరోపించారు. కాషాయ పార్టీ ఇన్ని రోజులు దేశ సంపదను

పెట్టుబడిదారులకు పంచిందనీ, తాము అధికారంలోకి రాగానే ఆ సొమ్మును పేదలకు పంచుతామని వివరించారు. పేదరికాన్ని సమూలంగా నిర్మూలించేందుకు తాము గొప్ప పథకాన్ని రూపొం దించామనీ, అధికారంలోకి రాగానే పేదల జాబితా తయారు చేస్తామని చెప్పారు. మ్యానిఫెస్టోలో పేర్కొన్న అన్ని అంశాలనూ అమలు చేస్తామని భరోసానిచ్చారు. మోడీ తన దివాళాకోరు విధానాలతో దేశంలో నిరుద్యోగుల సంఖ్యను పెంచారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే విద్యార్థులకు నైపుణ్యాలపై శిక్షణనివ్వటం ద్వారా ఉపాధి, ఉద్యోగావకాశాలను కల్పిస్తామని హామీనిచ్చారు.

విషం చిమ్ముతున్న బీజేపీ నేతలు : సీఎం రేవంత్

ఇటీవల రాష్ట్రానికి విచ్చేసిన ఓ బీజేపీ నాయకురాలు మాట్లాడుతూ 15 సెకన్ల సమయం ఇస్తే మైనార్టీలను తుద ముట్టిస్తామంటూ వ్యాఖ్యలు చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన విశ్వ నగరంలో ఆ పార్టీ నేతలు ఈ రకంగా విషం చిమ్ముతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మనం అన్ని పండుగలు చేస్తున్నాం. హిందూత్వం గురించి బీజేపీ వాళ్లు మనకు నేర్పాలా..? జనాలను రెచ్చగొట్టి ఓట్లు దండుకునేందుకు వాళ్లు ప్రయత్నిస్తున్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడిన ఆ బీజేపీ మహిళా నేతపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి, అరెస్టు చేయాలి...' అని రేవంత్ డిమాండ్ చేశారు. ఆమె మాటలను సమర్థించకపోతే వెంటనే ఆమెను పార్టీ నుంచి బహిష్కరించాలని ఆ పార్టీ నేతలను ఆయన కోరారు. శ్రీరాముని కళ్యాణం, హనుమంతుడి జయంతి తదితర ఉత్సవాలు, పండుగలను మనం చేసుకోవటం లేదా..? ఇప్పుడే వాటిని చేస్తున్నట్టు బీజేపీ చెబుతున్నదని ఎద్దేవా చేశారు. 'దేవుడు గుడిలో ఉండాలి...భక్తి గుండెల్లో ఉండాలి' అని ఈ సందర్భంగా సీఎం వ్యాఖ్యానించారు. పేద ప్రజల కోసం రాహుల్ గాంధీ తన జీవితాన్నే అంకితం చేశారని తెలిపారు. ఈ క్రమంలో మన రాష్ట్రంలో 14 పార్లమెంట్ స్థానాల్లో ఇండియా కూటమిని గెలిపించాలని పిలుపునిచ్చా రు. ఈ ఎన్నికలు మనకు జీవన్మరణ సమస్య అని హెచ్చరించారు. బీజేపీ ఏలుబడిలో ప్రమాదంలో పడిన రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని కోరారు. గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు బడుగు, బలహీనవర్గాలకు ఇచ్చిన రిజర్వేషన్లపై మోడీ కండ్లు పడ్డాయన్నారు. అందువల్ల వాటిని కాపాడుకోవాలంటే ఇండియా కూటమిని బలపరచాలని పిలుపునిచ్చారు. ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు, లాయర్లు, డాక్టర్లు, ఉద్యోగులు, నిరుద్యోగులు, మహిళలు, రైతులు, కూలీలు, విద్యార్థులు... ఇలా అన్ని వర్గాల ప్రజలు ఆలోచించి ఓటేయాలని కోరారు.

రేపు సాయంత్రం నుంచి మద్యం దుకాణాలు బంద్

(మొదటిపేజీ తరువాయి)

పేర్కొన్నారు. ఈ నెల 11 సాయంత్రం 5 గంటల నుంచి 13 సాయంత్రం 5 గంటల వరకు 48 గంటల పాటు, జూన్ 4న ఓట్ల లెక్కింపు మొదలైనప్పటి నుంచి పూర్తయ్యే వరకు మద్యం అమ్మకాలు నిలిపేయాలని ఆయన ఆదేశించారు. బైపోల్, ఇతర అత్యవసర పరిస్థితుల్లో సైతం నిషేధం వర్తిస్తుందని ఎన్నికల సంఘం ఈ సందర్భంగా పేర్కొంది. రాష్ట్రంలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు మద్యం అమ్మకాలపై నిషేధం విధిస్తున్నట్టు పేర్కొంది. ఈసీ ఆదేశం మేరకు పోలింగ్, కౌంటింగ్ సందర్భంగా మూడు రోజుల పాటు రాష్ట్రంలోని 17 పార్లమెంట్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో అమ్మకాలు నిలిపేస్తున్నామని పేర్కొంటూ ఆబ్కారీ శాఖ గురువారం ఒక ప్రకటన విడుదల చేసింది. మద్యం దుకాణాలతో పాటు డిపోలు, తయారీ, విక్రయాలు నిలిపి వేస్తున్నట్టు పేర్కొంది.

తెలంగాణలో 10 మావే

(మొదటిపేజీ తరువాయి)

ఇస్తామని ఇవ్వ లేదన్నారు. కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లను ముస్లింలకు పంచిందని ఆరోపించారు. బీజేపీ గెలిస్తే ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేసి వాటిని ఎస్సీ, ఎస్టీ, బీసీలకు పంచుతామని స్పష్టం చేశారు. ముగ్గురు ఒక్కటేనని ఏబీసీ అంటే అసదుద్దీన్, బీఆర్ఎస్, కాంగ్రెస్ అని వ్యాఖ్యానించారు. టెక్స్‌టైల్ రంగంలో మోడీ 8 లక్షల మందికి ఉపాధి కల్పించారని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్, బీజేపీ రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి, గంగిడి మనోహర్ రెడ్డి, తాడూరి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, నాయకులు పడాల శ్రీనివాస్, పడుమటి జగన్మోహన్‌రెడ్డి, పిట్టల అశోక్, బొల్ల సుదర్శన్ పాల్గొన్నారు.

ప్రహరీ కూలిన ఘటనలో ఆరుగురి అరెస్ట్

నవతెలంగాణ-దుండిగల్

మేడ్చల్ జిల్లా బాచుపల్లి రేణుకా ఎల్లమ్మ కాలనీలో భారీ వర్షానికి ప్రహరీ కూలి ఏడుగురు మృతిచెందిన ఘటనలో ఆరుగురిని పోలీసులు అరెస్టు చేశారు. భవన నిర్మాణదారుడు అరవింద్ రెడ్డి, సైట్ ఇంజినీర్ సతీష్, ప్రాజెక్ట్ మేనేజర్ ఫ్రాన్సిస్, గుత్తేదారు రాజేష్ సహా మరో ఇద్దరిని అరెస్టు చేశారు.

బహిరంగ ప్రకటన

ICICI Bank బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్, బొమ్మనహళ్లి హొసూరు మెయిన్ రోడ్డు, బెంగళూరు-560068.

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న రుణగ్రహీత/లు బ్యాంక్ నుంచి పొందిన రుణాలకు సంబంధించి అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించడంలో విఫలమైన కారణంగా వారి యొక్క రుణాలను నాన్ పెర్ఫామింగ్ అస్సెట్స్ (ఎన్‌పిఎ)గా వర్గీకరించడం జరిగింది. సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం బ్యాంక్ వారి వద్ద ఉన్న వారి యొక్క చివరిగా తెలిసిన చిరునామాలకు నోటీసులు పంపడం జరిగింది. సంబంధిత దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు సమాచారం ఇచ్చే ఉద్దేశంతో ఈ బహిరంగ ప్రకటన ద్వారా రుణగ్రహీతలకు తెలియజేయనైనది.

క్ర. సం.	రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారుడు పేరు/ (లోన్ అకౌంట్ నెంబర్) & చిరునామా	సెక్యూర్డ్ అస్సెట్ యొక్క ఆస్తి చిరునామా/ ఎన్‌ఫోర్స్ చేయాల్సిన ఆస్తి	నోటీసు పంపిన తేదీ/ నోటీసు తేదీ నాటికి బకాయి ఉన్న మొత్తం	ఎన్‌పిఎ తేదీ
1	నిఖిల అవన్ / శ్రీనివాస్ రావు / విజయ చాముండేశ్వరి / ఫ్లాట్ నంబర్ 405, మెట్రో హైట్స్, మమత, మమత, హైదరాబాద్-500068 / LBHYD00006005141 / LBHYD00006078319	షెడ్యూలు 'ఎ' ఆస్తి:- తెలంగాణా రాష్ట్రం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, జిహెచ్‌ఎంసి ఎల్.బి.నగర్ సర్కిల్ క్రింద, ఉప్పల్ రెవిన్యూ మండలం, ఫతుల్లాగూడ గ్రామం వద్ద గల సర్వే నం.65లో "బ్యూటీవెల్ అక్రోపోలిస్" లోని మూడవ అంతస్తులో అసంపూర్తిగా నిర్మించిన ఫ్లాట్ నం.3012 యొక్క ఫ్లింత్ ఏరియా 1060 చ.అ.ల విస్తీర్ణం, కామన్ ఏరియా మరియు ఒక కార్ పార్కింగ్ స్పేస్ నం.99 కలిపి, విస్తీర్ణం 100 చ.అ.లు మరియు అవిభాజ్య వాటా భూమి విస్తీర్ణం మొత్తం విస్తీర్ణం 4317 చ.గజాలలో 36.38 చ.గజాలు, లేదా 30.41 చ.మీటర్ల యావదాస్తి. మొత్తం భూమికి సరిహద్దులు: ఉత్తరం: సర్వే నం.65లో కె.చిల్లయ్యకు చెందిన భూమి, దక్షిణం: సర్వే నం.65లో ఎ.వీరారెడ్డికి చెందిన భూమి, తూర్పు: 40' వెడల్పు గల రోడ్డు, పశ్చిమం: సర్వే నం.65లో కె.ఆనందం మరియు ఇతరులకు చెందిన భూమి. మూడవ అంతస్తులోని అసంపూర్తిగా నిర్మించిన ఫ్లాట్ నం.3012కు సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఫ్లాట్ నం.3007, పశ్చిమం: 6'-6" వెడల్పు కారిడార్	19.03.2024 / 2451907.00	03.01. 2024
2	మహమ్మద్ అబ్దుల్ సయీద్ / కె.జి.ఎస్. డెక్కన్ ఫౌండ్రీ / షహీన్ సుల్తానా / ఫ్లాట్ నం.404, లేన్ రెసిడెన్సీ, సోమాజిగూడ, హైదరాబాద్-500069/ LBHYD00001033413	ఋణ దస్తావేజులో విశదీకరించిన / ఆస్తి దస్తావేజులోని వివరాల ప్రకారం, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్‌లోని శాంతి నగర్ వద్ద "గ్రీన్ వ్యూ" పేరున్న ఇంటి మున్సిపల్ నం.10-2-287/ఎ కలిగిఉన్న (జి+2) ఫ్లోర్లలోని అసంపూర్తిగా నిర్మించిన పోర్షన్ యొక్క విస్తీర్ణం 319 చదరపు గజాలు లేదా 266.68 చదరపు మీటర్లు మరియు సరిహద్దులు (విస్తీర్ణం 319 చదరపు గజాలు లేదా 266.68 చదరపు మీటర్లు): ఉత్తరం: పొరుగువారి ఇల్లు, దక్షిణం: ఇంటి పోర్షన్ 10-2-287/?, తూర్పు: రోడ్డు, పశ్చిమం: రోడ్డు.	21.03.2024 / 1892849.00	05.01. 2024
3	సయ్యద్ జహంగీర్ / ముబీనా సుల్తానా / జిజిఆర్ ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్, 706, మంజీరా మెజెస్టిక్ కమర్షియల్, హైదరాబాద్ - 500072 / LBHYD00005193307	ఆస్తి వివరణ:- రంగారెడ్డి జిల్లా, సరూర్‌నగర్ రెవిన్యూ మండలం, మన్సూరాబాద్ గ్రామం వద్ద లక్ష్మీనగర్‌లో, ఎల్.బి.నగర్ సర్కిల్-II, సరూర్‌నగర్ రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా క్రింద, వార్డు నం.3 క్రింద, జిహెచ్‌ఎంసి యొక్క బ్లాక్ నం.9 నందు గల సర్వే నం.91లోని ఫ్లాట్ నం.62లో నిర్మించిన 'అందాళ్ నివాస'లోని మొదటి అంతస్తు నందు నివాసిత ఫ్లాట్ నం.101 యొక్క ఫ్లింత్ ఏరియా ఆర్‌సిసి పైకప్పుతో 1000 చ.అడుగులు (కామన్ ఏరియాలు కలుపుకొని) మరియు ఒక కార్ పార్కింగ్‌తో సహా అనుపాత అవిభాజ్యపు వాటా కలిగిన భూమి విస్తీర్ణం మొత్తం భూమి విస్తీర్ణం 600 చ.గజాలు లేదా దీనికి తత్సమానమైన 501.6 చ.మీటర్లలో 40 చ.గజాలు లేదా దీనికి తత్సమానమైన 33.44 చ.మీటర్లు గల యావదాస్తి మరియు సరిహద్దులు: ఫ్లాట్ నం.62 యొక్క మొత్తం భూమి యొక్క సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నం.1, దక్షిణం: 30 అడుగుల వెడల్పు రోడ్డు, తూర్పు: పోరంబోకు భూమి, పశ్చిమం: 30 అడుగుల వెడల్పు రోడ్డు. మొదటి అంతస్తులోని ఫ్లాట్ నం.1 యొక్క సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ స్కై, దక్షిణం: తూర్పు: ఓపెన్ స్కై, పశ్చిమం: 6'-6" వెడల్పు గల కారిడార్, స్టెయిర్‌కేస్ & లిఫ్ట్.	19.03.2024 / 3864068.00	04.05. 2023
4	బండెల పరశురాములు / కోడూరు విజయ కుమారి / ఇ.నం.17-1-210/6/16, ఫ్లాట్ నం.401, దిగ్విజయ్ అపార్ట్‌మెంట్స్, భారత్ పెట్రోల్, సంతోష్ నగర్, హైదరాబాద్-500059 / LBHYD00006024421 / LBHYD00006131210	ఋణ దస్తావేజులో విశదీకరించిన / ఆస్తి దస్తావేజులోని వివరాల ప్రకారం, తెలంగాణాలోని, హైదరాబాద్‌లో ఐ.ఎస్. సదన్, మాదన్నపేట్ వద్ద గల సర్వే నం.48లో గల ఫ్లాట్ నం.16 నందు ఆవరణ కలిగిన ఇంటి నం.17-1-210/6/16 గాగల "దిగ్విజయ్ అపార్ట్‌మెంట్స్" గా తెలిసిన కాంప్లెక్స్ నందు మూడవ అంతస్తులో ఫ్లాట్ నం.401 యొక్క ఇంటి నం. 17-1-210/6/16/401 యొక్క బిల్టప్ ఏరియా 654.00 చదరపు అడుగులు మరియు కామన్ ఏరియాలు కలుపుకొని, అవిభాజ్య వాటా భూమి విస్తీర్ణం మొత్తం భూమి విస్తీర్ణం 1500 చదరపు గజాలలో 27.00 చదరపు గజాలతో సహా యావదాస్తి మరియు సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం ప్యాసేజ్ & స్టెయిర్‌కేస్, తూర్పు: ఫ్లాట్ నం.402, పశ్చిమం: ఫ్లాట్ నం.410.	19.03.2024 / 1676046.00	02.01. 2024
5	దేవరకొండ ఇంద్రాణి / కామంచి లవ రాజు / డోర్ నం.2-3-24, 4వ లేన్, చింతచెట్టు వీధి, నిడదవోలు, పశ్చిమ గోదావరి-534301 / LBGTR00004701535	ఆస్తి యొక్క షెడ్యూల్ "ఎ":- గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్-జిల్లా, నల్లపాడు పంచాయతీ పరిధులలో, ప్రస్తుతం గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధులు, నల్లపాడు గ్రామం వద్ద డోర్ నం.404, వి.జి.టి.ఎం. UDA ఫైల్ నం.E1-384/11, L.P.No.01/2012 (L.P.No.01/2011) సీతారాం టౌన్‌షిప్‌లోని ఎ.7-94 సెంట్లలో "సాయి తేజ హబ్" సైటు యొక్క విస్తీర్ణం 894 చ.గజాలు, దానికి సరిహద్దులు (L.P.No.01/2011) సీతారాం టౌన్‌షిప్, ఫ్లాట్ నం.1 యొక్క విస్తీర్ణం 894 చ.గజాలు, దానికి గల సరిహద్దులు: తూర్పు: ఫ్లాట్ నం.లు 8, 9, 10 - 77'-9", దక్షిణం: 40 అడుగుల వెడల్పు రోడ్డు - 103'-6", పశ్చిమం:40 అడుగుల వెడల్పు రోడ్డు-77'-9", ఉత్తరం: ఓపెన్ టు స్కై - 103'-6", ఈ సరిహద్దులలో సైటు మరియు దీని అనుభోగ హక్కులు మరియు అనుబంధాలు, మొ॥గు దాని యొక్క విస్తీర్ణం 894 చ.గజాలు లేదా 747-50 చ.మీటర్లు, షెడ్యూలు-బిలో 'ఎ' షెడ్యూలు సైటు యొక్క అవిభాజ్య మరియు పేర్కొనబడలేని వాటా విస్తీర్ణం మొత్తం విస్తీర్ణం 894 చ.గజాలలో 40 చ.గజాలు మరియు "సాయి తేజ హబ్" యొక్క గ్రౌండ్ ఫ్లోర్‌లోని పాక్షికంగా పూర్తయిన ఫ్లాట్ నం.జి2 యొక్క ఫ్లింత్ ఏరియా 1114.56 చ.అ.లు, (కామన్ ఏరియాలు మరియు ఒక కార్ పార్కింగ్ ఏరియా కలుపుకొని) పైన పేర్కొన్న మొత్తం నిర్మాణంలో కేటాయించబడిన సైటు యొక్క వాటా సరిహద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, పశ్చిమం: కామన్ కారిడార్, ఉత్తరం: ఓపెన్ టు స్కై. ఈ సరిహద్దులలోని గ్రౌండ్ ఫ్లోర్‌లో పాక్షికంగా పూర్తయిన ఒక ఫ్లాట్ నం.జి2, ఇది "సాయి తేజ హబ్"గా చెప్పబడిన స్టిల్ట్ ఫ్లోర్‌కు పైన, సాధారణ మరియు ఉమ్మడి హక్కులు, అనుభోగహక్కులు, అనుబంధాలతో సహా, మొ॥నవి మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లో ఒక కార్ పార్కింగ్ ఏరియా కేటాయింపుతో పాటు యావదాస్తి.	21.03.2024 / 2589890	03.01. 2024
6	దూదేకుల రఫీ / దూదేకుల ఖాజాబాను / ఆర్.కె. బైక్ పాయింట్, ఇ.నం.ఎల్‌ఐజి 337, గ్రౌండ్ ఫ్లోర్, భరత్ నగర్, హైదరాబాద్ - 500018 / LBHYD00005961511 / LBHYD00005969352	షెడ్యూలు 'ఎ' ఆస్తి:- తెలంగాణాలోని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా (గతంలో రంగారెడ్డి జిల్లా), జిహెచ్‌ఎంసి కూకట్‌పల్లి గ్రామం మరియు మండలం (గతంలో బాలానగర్ మండలం), ఆంజనేయ నగర్, ఇరిగేషన్ ఎంప్లాయీస్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ వద్ద గల సర్వే నం.లు 1011/5,6,7ఎ,8,9 మరియు 11లలో గల ఫ్లాట్ నం.163/భాగంలో ఇంటి నం.12-7-134/163 & ఫ్లాట్ నం.164/భాగంలో ఇంటి నం.12-7-134/164 కలిగిన "పద్మజా అవెన్యూ"లో గల ఫ్లాట్ నం.201 (రెండవ అంతస్తులో) యొక్క మున్సిపల్ నం. 12-7-134/163/201, (PTI No. 1141208960) యొక్క బిల్టప్ ఏరియా 930.0 చ.అడుగులు (కామన్ ఏరియాలు కలుపుకొని) మరియు ఒక కార్ పార్కింగ్ స్లాట్, మరియు అనుపాతంలో అవిభాజ్య వాటా భూమి యొక్క విస్తీర్ణం 23.00 చదరపు గజాలు లేదా 19.2 చ.మీటర్లు (మొత్తం 580 చ.గజాలలో) గల యావదాస్తి మరియు సరిహద్దులు ఈ క్రింది విధంగా ఉన్నాయి: భూమి సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారి భూమి, దక్షిణం: ఫ్లాట్ నం.165, తూర్పు: ఫ్లాట్ నం.లు 160, 161 & 162, పశ్చిమం: 13'8" ప్యాసేజ్ & ఫ్లాట్ నం.163 యొక్క భాగం. ఫ్లాట్ నం.201 యొక్క సరిహద్దులు: ఉత్తరం: స్టెయిర్‌కేస్ & ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: కారిడార్ & ఓపెన్ టు స్కై, పశ్చిమం: ఓపెన్ టు స్కై	16.03.2024 / 3285184.00	27.01. 2024
7	గంగ్యాడ అనిల్ కుమార్ / రాందాస్‌పల్లి మాధురి / ఫ్లాట్ నం.605, ఎ బ్లాక్, రిసీనియా ట్రెండిల్లా మల్లంపేట్ రోడ్, బృందావన్ కాలనీ, బాచుపల్లి, హైదరాబాద్-500090 / LBHYD00006571957 / TBHYD00006546985	ఆస్తి యొక్క "ఎ" షెడ్యూలు:- తెలంగాణ రాష్ట్రంలోని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, దుండిగల్-గండిమైసమ్మ మండలం, గాగిల్లాపూర్ గ్రామం వద్ద గల సర్వే నం.లు 229, 230, 231 & 232లలో గల ఖాళీ భూమి యొక్క విస్తీర్ణం ఎ. 13.10 గుంటలు లేదా 53612.68 చదరపు మీటర్లు గల యావదాస్తి మరియు దాని సరిహద్దులు: ఉత్తరం: సర్వేనం.13&228లోని భూమి, దక్షిణం: సర్వే నం.233లోని భూమి, తూర్పు: సర్వే నం.13లోని భూమి, పశ్చిమం: 40' అడుగుల రోడ్డు. షెడ్యూలు-"బి" విల్లా (ఈ విల్లా కొనుగోలుదారుకు విక్రయించబడుని ఒప్పందం కుదిరింది): షెడ్యూలు "ఎ"లో "సిద్ధార్థ్స్ విహాన్" పేరు గాగల ప్రాజెక్ట్‌లో నివాసిత విల్లా నం.226 యొక్క విస్తీర్ణం 141 చదరపు గజాలు, మొత్తం 1793 చ.అ.లలో విక్రయించదగిన బిల్టప్ ఏరియా 1368 చ.అ.ల కలిగిన కార్పెట్ ఏరియా నిర్మించదలచిన యావదాస్తి మరియు దాని సరిహద్దులు: ఉత్తరం: విల్లా నం.227, దక్షిణం: విల్లా నం.225, తూర్పు: 30' వెడల్పు రోడ్డు, పశ్చిమం: పొరుగువారి భూమి.	12.03.2024 / 4967127.00	04.01. 2024
8	గుడిపాటి రెడ్డి / మమత కేశి రెడ్డి / ఇ.నం.3-1-343/2, రోడ్ నం.6, ఎస్‌బిహెచ్ కాలనీ, వెంచర్ 3, మైత్రి నగర్, ఎల్.బి.నగర్, హైదరాబాద్-500074 / LBHYD00005237311	ఆస్తి యొక్క షెడ్యూలు: మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, మేడిపల్లి మండలం, పీర్జాదిగూడ మున్సిపాలిటీ వద్ద గల సర్వే నం.76లో కూల్చివేయబడిన ఇంటి నం.6-109, ఓల్డ్ నం.4-97/1 నందు నిర్మించిన "సిఎస్‌సి నివాస్" లోని మొదటి అంతస్తులోని ఫ్లాట్ నం.104, మున్సిపల్ నం.6-109/4/104, (అసెస్‌మెంట్ నం. 1198003950) యొక్క ఫ్లింత్ ఏరియా 900.00 చదరపు అడుగులు, (కామన్ ఏరియా మరియు గోడ మందం మరియు కార్ పార్కింగ్ ఏరియా కలుపుకొని) మరియు పైన తెలిపిన ఫ్లాటు యొక్క అవిభాజ్య వాటా భూమి విస్తీర్ణం 31.93 చదరపు గజాలు, దీనికి తత్సమానమైన 26.69 చదరపు మీటర్లు, (మొత్తం విస్తీర్ణం 511.00 చదరపు గజాలలో) యావదాస్తి, మరియు మొత్తం భూమి సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారి ఇంటి నం. 6-109/1 మరియు 2, దక్షిణం: 30' వెడల్పు రోడ్డు, తూర్పు: పొరుగువారి ఇంటి నం.6-111, పశ్చిమం: పొరుగు వారి ఇంటి నం.6-119/3. మొదటి అంతస్తులో ఫ్లాట్ నం.104 యొక్క సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై మరియు ఫ్లాట్ నం.102, తూర్పు: ఓపెన్ టు స్కై, పశ్చిమం: కారిడార్ మరియు లిఫ్ట్.	21.03.2024 / 2223897.00	21.01. 2024
9	కె.శ్రీనివాసులు / కందుకూరి రాజేశ్వరి / 19-26, ఫ్లాట్ నం.260/17, గౌతమ్ నగర్, మల్కాజిగిరి, హైదరాబాద్, తెలంగాణ-500047 / LBHYD00005184059	షెడ్యూలు "ఎ" ఆస్తి:- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, మల్కాజిగిరి సర్కిల్ మరియు మండలం, మల్కాజిగిరి, జిహెచ్‌ఎంసి పరిధులలో, మారుతినగర్ వద్ద గల బ్లాక్ నం.42లో, సర్వే నం.లు 351 మరియు 354/1 లలో 440.00 చ.గజాలు లేదా 367.84 చ.మీటర్లు విస్తీర్ణం కలిగిన ఫ్లాట్ నం.232లో నిర్మితమైయున్న మల్టీ-స్టోరీడ్ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ యొక్క యావదాస్తి, మరియు దాని సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నం.231, దక్షిణం: 25'-0" వెడల్పు రోడ్డు, తూర్పు: ఫ్లాట్ నం.లు 235 మరియు 234, పశ్చిమం: 25'-0" రోడ్డు. షెడ్యూలు 'బి' ఆస్తి (ఫ్లాటు యొక్క వివరణ): మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, మల్కాజిగిరి సర్కిల్ మరియు మండలం, మల్కాజిగిరి, జిహెచ్‌ఎంసి పరిధులలో, మారుతినగర్ వద్ద గల బ్లాక్ నం.42లోని సర్వే నం.లు 351 మరియు 354/1లోని 440.00 చ.గజాలు లేదా 367.84 చ.మీటర్ల మొత్తం విస్తీర్ణం కలిగిన ఫ్లాట్ నం.232లో "ఎమ్మార్ హోమ్స్" బ్లాక్-II" గా పేరున్న భవనంలో నాల్గవ అంతస్తులోని అసంపూర్తయిన నివాసిత ఫ్లాట్ నం.402-బి యొక్క విస్తీర్ణం 870.00 చ.అడుగుల బిల్టప్ ఏరియా (అన్ని కామన్ ఏరియాలు కలుపుకొని), మరియు అనుపాతంలోని అవిభాజ్యపు వాటా భూమి విస్తీర్ణం మొత్తం విస్తీర్ణం 440.00 చ.గజాలు లేదా 367.84 చ.మీటర్లలో 40.00 చ.గజాలు లేదా 33.44 చ.మీటర్లు కలిగిన యావదాస్తి, మరియు సరిహద్దులు ఈ క్రింది విధంగా ఉన్నాయి: ఉత్తరం: లిఫ్ట్, కారిడార్ మరియు స్టెయిర్‌కేస్, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఫ్లాట్ నం.401-ఎ, పశ్చిమం: ఓపెన్ టు స్కై	14.03.2024 / 2974612	03.01. 2024
10	లక్ష్మాలె ప్రీతి కుమారి / బసంత్‌లాల్ కమల్‌శెట్టి / ఇ.నం.8-210, గ్రౌండ్ ఫ్లోర్, 02, ఇంద్రారెడ్డి కాలనీ, ఆంధ్రా బ్యాంక్ దగ్గర, అల్వాల్, హైదరాబాద్-500050 / LBHYD00005367580	ఆస్తి యొక్క షెడ్యూలు: తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, మణికొండ మున్సిపాలిటీ క్రింద, గండిపేట్ మండలం, పుప్పాలగూడ గ్రామం వద్ద గల సర్వే నం.లు 61, 62, 64, 65, 68/1, 68/2, 69, 69/1, 70, 70/1, 71, 72, 72/1, 73, 76, 77, 85, 85/1, 86, 94, 120, 121, 122 నుండి 126లలో గల ఫ్లాట్ నం.147లోని ఇంటి నం.4-147/102 కలిగిన "భువనేశ్వరి ఆర్కేడ్"లోని మొదటి అంతస్తులో ఉన్న ఫ్లాట్ నం.102 యొక్క ఫ్లింత్ ఏరియా 1050 చదరపు అడుగులు (కామన్ ఏరియాలు మరియు ఒక కార్ పార్కింగ్ స్పేస్‌తో కవర్ చేయబడినవి కలుపుకొని) మరియు అనుపాతంలోని అవిభాజ్య వాటా భూమి విస్తీర్ణం 34.00 చ.గజాలు (మొత్తం విస్తీర్ణం 300 చదరపు గజాలలో) గల యావదాస్తి మరియు దాని సరిహద్దులు క్రింది విధంగా ఉన్నాయి: ఫ్లాటు యొక్క సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాటు నం.148, దక్షిణం: ఫ్లాటు నం.146, తూర్పు: 30'-0" వెడల్పు రోడ్డు, పశ్చిమం: ఫ్లాటు నం.144. మొదటి అంతస్తులోని ఫ్లాటు నం.102 యొక్క సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పశ్చిమం: కారిడార్ & స్కై మరియు ప్లాన్ నందు స్పష్టంగా విశదీకరించబడి మరియు ఎరుపు రంగులో గీయబడినది.	14.03.2024 / 3159195.00	04.01. 2024
11	మంచిరాల శ్రీనాథ్ / వంగ సుష్మా గౌడ్ / 201, 3వ సాయి నితిన్ రెసిడెన్సీ, మదీనగూడ, చందానగర్, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500049 / LBHYD00006352027 / TBHYD00006311534	'ఎ' ఆస్తి షెడ్యూలు: మేడ్చల్ జిల్లా, దుండిగల్-గండిమైసమ్మ మండలం, కొంపల్లి మున్సిపాలిటీ వద్ద గల సర్వే నం.195భాగం, 205భాగం, 206భాగంలోని వ్యవసాయ భూమి యొక్క విస్తీర్ణం 9814.27 చ.గజాలు గల యావదాస్తి మరియు దాని సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారి భూమి, దక్షిణం: 60 అడుగుల రోడ్డు, తూర్పు: పొరుగు వారి భూమి, పశ్చిమం: పొరుగువారి భూమి. ఆస్తి షెడ్యూలు (ఫ్లాట్ నం.-101 బి బ్లాక్): మేడ్చల్ జిల్లా, దుండిగల్-గండిమైసమ్మ మండలం, కొంపల్లి మున్సిపాలిటీ వద్ద గల సర్వే నం.195భాగం, 205భాగం, 206భాగంలో గల "మైరా" భవనంలోని బి బ్లాక్‌లో ఉన్న మొదటి అంతస్తులో ఉన్న ఫ్లాట్ నం.101 యొక్క బిల్టప్ ఏరియా 1735 చ.అడుగులు (కామన్ ఏరియా కలుపుకొని) మరియు స్టిల్ట్‌లోని ఒక కార్ పార్కింగ్‌తో సహా మరియు అవిభాజ్య వాటా భూమి విస్తీర్ణం 69 చ.గజాలు మరియు సరిహద్దులు ఈ క్రింది విధంగా ఉన్నాయి: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పశ్చిమం: కారిడార్.	26.03.2024 / 3793877.00	18.01. 2024
12	వాసిరెడ్డి నరసింహా రావు / వాసిరెడ్డి నవ్య / ఫ్లాట్ నం.32, సుభాష్ చంద్ర నగర్ కాలనీ, కుషాయిగూడ, నాగారం, హైదరాబాద్-500062 / LBHYD00003742027 / LBHYD00005077090	"ఎ" షెడ్యూలు ఆస్తి:- రంగారెడ్డి జిల్లా, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, గతంలో కీసర మండలం, కాప్రా సర్కిల్ మరియు మండలం, జిహెచ్‌ఎంసి క్రింద, కుషాయిగూడ, న్యూ వాసవి శివానగర్ (బ్లాక్ నం.09 క్రింద కవర్ అయిన) వద్ద సర్వే నం.192లో గల ఫ్లాట్ నం.42 యొక్క విస్తీర్ణం 166.66 చ.గజాలు దీనికి తత్సమానం 139.32 చ.మీటర్లలో పాక్షికంగా పూర్తయిన నివాసిత ఇంటి యొక్క బిల్టప్ ఏరియా 2400 చ.అడుగులు (గ్రౌండ్ ఫ్లోర్ 1200 చ.అ.లు, మొదటి అంతస్తు 1200 చ.అ.లు) గల యావదాస్తి మరియు సరిహద్దులు క్రింది విధంగా ఉన్నాయి: ఉత్తరం: 30'-00" వెడల్పు రోడ్డు, దక్షిణం: ఫ్లాట్ నం.లు 44 & 45, తూర్పు: ఫ్లాట్ నం.43, పశ్చిమం: ఫ్లాట్ నం.41.	12.02.2024 / 5181097.00	04.12. 2023
13	దమం ప్రియా ప్రశాంత్ / ప్రశాంత్ గోపల్జా దామమ్ / 24-135/2, ఆనంద్ బాగ్, ఎడిఆర్ హాస్పిటల్, సఫిల్‌గూడ, మల్కాజిగిరి, హైదరాబాద్-500047 / LBHYD00005245133 / LBHYD00005308630	ఆస్తి షెడ్యూలు: నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు సబ్-రిజిస్ట్రార్, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, కొండాయపాలెం గ్రామ పంచాయతీ, కొండాయపాలెం ఏరియా నం.48, పట్టా సర్వే నం.407లోని ఎ. 13.59 సెంట్లు, ఎ. 1-00 సెంట్ల భూమిగా కొండాయపాలెం గ్రామ పంచాయతీచే మార్పుచేయబడినది. ప్లాన్ నం.11 ఆమోదించబడిన తేదీ: 09-01-1971, ఫ్లాట్ విస్తీర్ణం 35 అంకణాలు లేదా 280 చదరపు గజాల స్థలం, దీనిలో ఆర్‌సిసి దాబా ఇంటికి సంబంధించిన డోర్ నం.26-1-1722-8, అసెస్‌మెంట్ నం.1031067468. సరిహద్దులు: తూర్పు: సర్వే నం.407/సి భూమిలోని వెంకటరావు ఇల్లు, దక్షిణం: సర్వే నం.407/సి భూమి, పశ్చిమం: ఫ్లాట్ నం.10లోని ఇంగిలేల మురళీ యొక్క ఇల్లు, ఉత్తరం: 33 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు. ఎగువ సరిహద్దులలోని ఫ్లాటు యొక్క విస్తీర్ణం 35 అంకణాలు లేదా 280 చదరపు గజాలు, గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి దాబా ఇంటితో కూడినది 1300 చదరపు అడుగులు, ఆర్‌సిసి దాబా ఇంటితో కూడినది 1354 చదరపు అడుగులు, ఇల్లు డోర్‌లు, డోర్ ఫ్రేమ్స్, కప్‌బోర్డ్స్, కిటికీలు, రూఫ్ ఫిట్టింగ్స్‌తోను అమర్చబడినది, ఫుట్ స్పేస్, హెచ్.ఎస్‌సి. నం. 3311309004085 ఎలక్ట్రిసిటీ సర్వీస్, డిపాజిట్స్, ల్యాట్రిన్, బాత్‌రూమ్, ఎలక్ట్రిక్ మోటార్, మున్సిపల్ వాటర్ ట్యాప్.	09.02.2024 / 6721561.00	02.10. 2023
14	బతరాజు వెంకయ్య / బతరాజు వసంత / ఇ.నం.6-9-174/ఎ, 1 ఎన్‌జిఓ కాలనీ, హైదరాబాద్ రోడ్, రాఘవేంద్ర కాలనీ, నల్లగొండ-508001 / LBHYD00006037416 / LBHYD00006047977	ఆస్తి "ఎ" షెడ్యూలు: రంగారెడ్డి జిల్లా, పెద్ద అంబర్‌పేట్ రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా అధికారిక పరిధిలో, పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ క్రింద, రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెట్ రెవిన్యూ మండలం, పెద్ద అంబర్‌పేట్ గ్రామం వద్ద గల సర్వే నం.లు 132 మరియు 133లలోని ఫ్లాట్ నం.87 యొక్క విస్తీర్ణం 200 చ.గజాలు లేదా దీనికి తత్సమానము 167.22 చ.మీటర్లు, దీనిలో ఆర్.సి.సి. పైకప్పుతో నిర్మించిన నివాసిత ఇంటి నం.8-87 (అసెస్‌మెంట్ నం.1176003512) యొక్క ఫ్లింత్ ఏరియా 575 చ.అడుగులు గాగల యావదాస్తి మరియు సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నం.88లోని ఇల్లు, దక్షిణం: ఫ్లాట్ నం.86లోని ఇల్లు, తూర్పు: 20' వెడల్పు గల రోడ్డు, పశ్చిమం: ఫ్లాట్ నం.93.	15.02.2024 / 5178553.00	28.12. 2023
15	సోమినేని మానస / మామిళ్లపల్లి వెంకట నరసింహా, 3-5, కోట వీర రాఘవుని కోట, ప్రకాశం, ప్రకాశం-523113 / LBHYD00006311296 / LBHYD00006361702	ఆస్తి షెడ్యూలు: తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, కుత్బుల్లాపూర్ గ్రామం, మండలం & జిహెచ్‌ఎంసి సర్కిల్, పద్మానగర్ కాలనీ ఫేజ్-II వద్ద గల బ్లాక్ నం.8 క్రింద కవర్ చేయబడిన, సర్వే నం.లు 100, 101 మరియు 105లలోని ఫ్లాట్ నం.87లో గల "శ్రీ సాయి గణేష్ రెసిడెన్సీ"గా పేరున్న భవనంలోని రెండవ అంతస్తులో గల అసంపూర్తయిన ఫ్లాట్ నం.201 యొక్క బిల్టప్ ఏరియా 1366.0 చ.అ.లు, (కామన్ ఏరియా కలుపుకొని) మరియు కార్ పార్కింగ్, భూమి యొక్క అవిభాజ్య వాటా విస్తీర్ణం 45.0 చ.గజాలు (మొత్తం 450.0 చ.గజాలలో)తో సహా గల యావదాస్తి. మొత్తం అపార్ట్‌మెంట్ యొక్క సరిహద్దులు: ఉత్తరం: 30' వెడల్పు రోడ్డు, దక్షిణం: ఫ్లాట్ నం.109, తూర్పు: ఫ్లాట్ నం.88, పశ్చిమం: ఫ్లాట్‌నం.86. ఫ్లాట్ యొక్క సరిహద్దులు: ఉత్తరం: కారిడార్ మరియు స్టెయిర్‌కేస్, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పశ్చిమం: ఓపెన్ టు స్కై	29.01.2024 / 4924548.00	03.11. 2023
16	రాపూరు హేమలత / తురక అజయ్ / వడ్డిపాలెం తలమంచి, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, నెల్లూరు-524315 / LBNEL00006331571 / LBNEL00006331633 / TBNEL00006301988 / TBNEL00006301989	ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు సబ్-రిజిస్ట్రేషన్, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధులలో, పొదారుపల్లి వద్ద గల సర్వే నం.71/7, ఇది న్యూ సర్వే నం.78/4లోని ఎ.4.50 సెంట్లకు సమానము, దీని తూర్పు వైపు ఎ. 2.50 సెంట్ల భూమి "రాజుల లే-అవుట్" పేరుతో లే-అవుట్ ఫ్లాట్ ఫ్లాట్లుగా విభజించబడినది, మున్సిపల్ వార్డు నం.26-1, సమీప డోర్ నం.1656, ఫ్లాట్ నం.10 యొక్క ఖాళీ స్థలం 33 అంకణాల 24 చ.అ.లు లేదా 266.66 చ.గజాలు కలిగి ఉన్నది. సరిహద్దులు: తూర్పు: లే-అవుట్ రోడ్డు-ఈ దిశలో కొలత 40'-00", దక్షిణం: ఫ్లాట్ నం.9లోని సైటు-ఈ దిశలో కొలత 60'-00", పశ్చిమం: ఫ్లాట్ నం.23లోని సైటు-ఈ దిశలో కొలత 40'-00", ఉత్తరం: ఫ్లాట్ నం.11లోని ఇల్లు-ఈ దిశలో కొలత 60'-00", ఈ సరిహద్దులలోని విస్తీర్ణం 33 అంకణాల 24 చ.అ.లు లేదా 222.969 చ.మీ.లు లేదా 266.66 చ.గజాలు మరియు అన్ని అనుభోగ హక్కుల అనుబంధంతో కలిగి ఉన్న ఖాళీ సైటు ఆస్తి.	15.02.2024 / 4906123.00	04.12. 2023
17	మెదురు సాయి కుమార్ / ఎం.ఎస్.పంచాక్షరం / ఇ.నం.17-2-628/20, ఫ్లాట్ నం.101, గాయత్రి నివాస్, కుర్మగూడ, దోబీఘాట్ దగ్గర, సైదాబాద్, హైదరాబాద్-500059 / LBHYD00005491053	షెడ్యూలు "ఎ" ఆస్తి: ఎల్.బి.నగర్ రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా, ఎల్.బి.నగర్ సర్కిల్ క్రింద, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, రంగారెడ్డి జిల్లా, సరూర్‌నగర్ రెవిన్యూ మండలం, కర్మన్‌ఘాట్ గ్రామం, హనుమాన్ నగర్, బ్లాక్ నం.3, వార్డు నం.8 వద్ద గల సర్వే నం.60లోని ఫ్లాట్ నం.75 యొక్క మొత్తం విస్తీర్ణం 500 చ.గజాలలో "సంజన రెసిడెన్సీ"గా తెలిసిన భవనంలోని నాల్గవ అంతస్తులో నూతనంగా నిర్మించిన ఫ్లాట్ నం.401 యొక్క విస్తీర్ణం 1107 చ.అడుగులు (కామన్ ఏరియా మరియు కార్ పార్కింగ్‌తో కలుపుకొని), మరియు భూమి యొక్క అవిభాజ్యపు వాటా విస్తీర్ణం 46 చ.గజాలు మరియు సరిహద్దులు: మొత్తం భూమి సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నం.74, దక్షిణం: ఫ్లాట్ నం.76, తూర్పు: 30' వెడల్పు రోడ్డు, పశ్చిమం: ఫ్లాట్ నం.35. ఫ్లాట్ నం.401 యొక్క సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పశ్చిమం: కారిడార్ & ఫ్లాట్ నం.లు 402 & 403.	16.03.2024 / 4365232.00	01.01. 2024
18	మేఘ రాజు సాదుల్ / రాజు అశోక్ సాదుల్ / ఫ్లాట్ నం.201, విఎంబి ఎన్‌క్లేవ్, లహరి ఎన్‌క్లేవ్, హైదరాబాద్-500055 / LBHYD00005594914	షెడ్యూలు "ఎ" ఆస్తి: తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, గాజులరామారం సర్కిల్, మండలం: కుత్బుల్లాపూర్, జిహెచ్‌ఎంసి, గాజులరామారం గ్రామం, లహరి ఎన్‌క్లేవ్ వద్ద, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా & రీజియన్ జిల్లా, సబ్-జిల్లా: కుత్బుల్లాపూర్ పరిధిలోని సర్వే నం.222 లోని భాగంలో గల ఫ్లాట్ నం.275 (విస్తీర్ణం: 200.0 చ.గజాలు), ఫ్లాట్ నం.276 (విస్తీర్ణం: 200.0 చ.గజాలు), మొత్తం విస్తీర్ణం: 400.0 చ.గజాలు లేదా 334.4 చ.మీ.ల యావదాస్తి మరియు సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నం.274, దక్షిణం: ఫ్లాట్ నం.277, తూర్పు: 40' వెడల్పు రోడ్డు, పశ్చిమం: ఫ్లాట్ నం.లు 287 & 288. ఆస్తి షెడ్యూలు: తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, గాజులరామారం సర్కిల్, మండలం: కుత్బుల్లాపూర్, జిహెచ్‌ఎంసి, గాజులరామారం గ్రామం, లహరి ఎన్‌క్లేవ్ వద్ద, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా & రీజియన్ జిల్లా, సబ్-జిల్లా: కుత్బుల్లాపూర్ పరిధిలోని సర్వే నం.222 లోని భాగంలో గల ఫ్లాట్ నం.275 & 276లలో గల "వి.ఎం.బి. ఎన్‌క్లేవ్" పేరున్న భవనంలో రెండవ అంతస్తులోని అసంపూర్తయిన ఫ్లాట్ నం.201 యొక్క ఫ్లింత్ ఏరియా 1200.0 చ.అ.లు (కామన్ ఏరియా మరియు కార్ పార్కింగ్ కలుపుకొని), మరియు భూమి యొక్క అవిభాజ్యపు వాటా విస్తీర్ణం: 50.0 చ.గజాలు (మొత్తం 400.0 చ.గజాలలో) గల యావదాస్తి మరియు సరిహద్దులు క్రింది విధంగా ఉన్నాయి: ఉత్తరం: కారిడార్, స్టెయిర్‌కేస్ & లిఫ్ట్, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పశ్చిమం: ఓపెన్ టు స్కై	30.03.2024 / 2864083.00	02.02. 2024
19	మహమ్మద్ సోహైల్ అహ్మద్ / అనీస్ సుల్తానా / నం.6-31-9, సావర్కర్ నగర్, నాచారం, ఐ.ఇ.నాచారం, రంగారెడ్డి, హైదరాబాద్-500076 / LBHYD00005658813	ఋణ దస్తావేజులో విశదీకరించిన / ఆస్తి దస్తావేజులోని వివరాల ప్రకారం, నల్లగొండ జిల్లా, శాంతి నగర్, బ్లాక్ నం.11, వార్డు నం.5 వద్ద గల సర్వే నం.100లోని ఇంటి ఫ్లాట్ నం.1లో భాగం యొక్క విస్తీర్ణం 179 చ.గజాలు మరియు సరిహద్దులు (179 చ.గజా విస్తీర్ణంలో): ఉత్తరం: ఫ్లాట్ నం.1 యొక్క భాగం, దక్షిణం: 25 అ.ల వెడల్పు రోడ్డు, తూర్పు: ఫ్లాట్ నం.1 యొక్క భాగం, పశ్చిమం: 30 అ.ల వెడల్పు రోడ్డు.	21.03.2024 / 2647407.00	12.01. 2024
20	పార్లపల్లి నరేష్ / పార్లపల్లి తిరపతమ్మ / ఫ్లాట్‌నం.114, గ్రౌండ్ ఫ్లోర్, I-పోర్షన్, మేడ్చల్ మల్కాజిగిరి, కమలానగర్, చెంగిచెర్ల, మేడ్చల్-500092 / LBHYD00005169097	షెడ్యూలు "ఎ" ఆస్తి: రంగారెడ్డి జిల్లా, కీసర మండలం, కాప్రా గ్రామం వద్ద గల సర్వే నం.లు 663 యొక్క భాగం, 567, 668 మరియు 671)ల లోని భూమి విస్తీర్ణం 51536 చదరపు మీటర్లు లేదా 554733 చదరపు అడుగులు లేదా 12 ఎకరాల 29.4 గుంటల యావదాస్తి మరియు మొత్తం భూమి యొక్క సరిహద్దులు: ఉత్తరం: 18 మీ.ల వెడల్పు రోడ్డు, దక్షిణం: సర్వ నం.671లోని భూమి, తూర్పు: సర్వే నం.671లోని భూమి, పశ్చిమం: సర్వే నం.671, 583 & 666ల లోని భూమి. షెడ్యూలు "బి" ఆస్తి: రంగారెడ్డి జిల్లా, ప్రస్తుతం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా క్రింద, కీసర మండలం, కాప్రా గ్రామం వద్ద బ్లాక్ నం.ఎ4లో 663, 667, 668 మరియు 671ల భాగపు ఆస్తి షెడ్యూలు 'ఎ'లో నిర్మితమైన "జనప్రియ లేక్ ఫ్రంట్ వద్ద సితార"గా పేరున్న ప్రాజెక్టు గల ఐదవ అంతస్తులో నివాసిత అపార్ట్‌మెంట్ నం.ఎ4-518 యొక్క కార్పెట్ ఏరియా 537.05 చదరపు అడుగులు, బాల్కనీలు మరియు సర్వీస్ ఏరియా కలుపకుండా 23.22 చదరపు అడుగులు మరియు అనుపాతంలోని కామన్ ఏరియా 184.73 చదరపు అడుగులు, మొత్తం విక్రయించదలచిన ఏరియా 745 చదరపు అడుగులు మరియు భూమి యొక్క అవిభాజ్యపు వాటా విస్తీర్ణం 13.58 చ.మీ.లు లేదా 16.24 చ.గ.లు (అనగా కామన్ ఏరియాలోని అనుపాతపు వాటా యొక్క కలపని పోర్షన్‌తో సహా మరియు కామన్ ఏరియా, ప్రాజెక్ట్ యొక్క గృహ సాధారణ సౌలభ్యాలు మరియు సౌకర్యాల కోసం ఉపయోగించబడిన ఉమ్మడి ప్రాంతం) లోయర్/అప్పర్ సెల్లార్ లెవల్‌లోని 120 చ.అడుగులతో కవరయిన కార్ పార్కింగ్ స్థలం/లు ఉపయోగించు హక్కు కలిగిన యావదాస్తి. అపార్ట్‌మెంట్ యొక్క సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై & స్టెయిర్‌కేస్, తూర్పు: స్టెయిర్‌కేస్‌నకు ప్యాసేజ్ & ఓపెన్ టు స్కై, పశ్చిమం: ఫ్లాట్ నం.ఎ4-511.	31.01.2024 / 1741379.00	12.08. 2023
21	కొండేటి లక్ష్మీ శ్రావణి / 503, సోని ఎన్‌క్లేవ్, హైదరాబాద్-500084 / LBHYD00006440566 / TBHYD00006381470	షెడ్యూలు నం."ఎ": తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, బాచుపల్లి గ్రామం మరియు మండలం వద్ద గల సర్వే నం.126/భాగం మరియు 137/భాగంలలో గల భూమి విస్తీర్ణం ఎ. 21.11 గుంటలు దీనికి తత్సమానము 1,02,971 చదరపు గజాలు (లేదా) 86,096.87 చదరపు మీటర్లు, రోడ్డు వెడల్పు మారిన తరువాత, ఎఫ్‌టిఎల్ మరియు నాలా యొక్క నికర విస్తీర్ణం 86,502 చదరపు గజాలు కలిగిన యావదాస్తి, సరిహద్దులు: ఉత్తరం: గండి మైసమ్మ క్రాస్ రోడ్స్‌కు కలుపు ప్రధాన రహదారి, దక్షిణం: సర్వే నం.186లోని ప్రభుత్వ భూమి, తూర్పు: విజిత్ కళాశాల యొక్క సర్వే నం.137/పి & ఎన్‌సిసి లిమిటెడ్ యొక్క సర్వే నం126/పి లలో గల భూమి, పశ్చిమం: సర్వే నం.లు 125/భాగం, 127 & 128లలోని భూమి. షెడ్యూలు నం."బి" అపార్ట్‌మెంట్: నివాసిత అపార్ట్‌మెంట్ "వాసవి ఎస్ అర్బన్" నందు గల బ్లాక్/టవర్ నం.బ్లాక్ 5లోని ఏడవ అంతస్తులో అపార్ట్‌మెంట్ నం.బి5-701 యొక్క విక్రయించదలసిన ఏరియా 975.00 చ.అ.లు, మరియు భూమి యొక్క అవిభాజ్యపు వాటా 23.60 చ.గ.లతో సహా మరియు ప్రమోటర్ యొక్క విచక్షణతో కేటాయించబడిన 1 కార్ పార్కింగ్ స్లాట్/లు. ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ప్రవేశ ద్వారం, కారిడార్, స్టెయిర్‌కేస్ షాఫ్ట్ & స్టెయిర్ కేస్, పశ్చిమం: ఓపెన్ టు స్కై	24.01.2024 / 1495269.00	06.05. 2023
22	డోలి వంశీకృష్ణ / డోలి భూ లక్ష్మి / డోర్ నం.201, ఇ.నం.3-5, 6వ అంతస్తు, కోకాపేట్, రాజేంద్రనగర్, హైదరాబాద్ - 500075 / LBHYD00005148637	షెడ్యూలు "ఎ" ఆస్తి: తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, మేడిపల్లి మండలం, పీర్జాదిగూడ గ్రామం & మున్సిపాలిటీ వద్ద గల సర్వే నం.లు 121, 127 & 128లలోని ఫ్లాట్ నం.169 ఉత్తర భాగం యొక్క విస్తీర్ణం 147 చ.గ.లు 122.89 చ.మీ.ల లోని ఇంటి యావదాస్తి, మరియు సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నం.168, దక్షిణం: ఫ్లాట్ నం.169 దక్షిణ భాగం, తూర్పు: 30' వెడల్పు గల రోడ్డు, పశ్చిమం: ఫ్లాట్ నం.156.	15.02.2024 / 4106882.00	04.12. 2023
23	అనంతుల కాటమయ్య / అనంతుల భాగ్య లక్ష్మి / పి.నం.329, ఇ.నం.8-7-96, టి.పి. 1 32, గ్రౌండ్ ఫ్లోర్, టీచర్స్ కాలనీ, బి.ఎస్.రెడ్డి, హైదరాబాద్-500070 / LBHYD00005920005 / LBHYD00005933827	షెడ్యూలు "ఎ" ఆస్తి: తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెట్ రెవిన్యూ మండలం, తుర్కయాంజాల్ మున్సిపాలిటీ క్రింద, ఎల్.బి.నగర్ ఎస్.ఆర్.ఓ. వద్ద రిజిస్ట్రేషన్ గల సర్వే నం.639లో ఫ్లాటు నం.185 (దక్షిణం భాగం) యొక్క విస్తీర్ణం 147 చ.గజాలు లేదా దీనికి తత్సమానమైన 122.90 చ.మీ.లలో అసంపూర్తిగా నిర్మించబడిన ఇల్లు "వింటేజ్ హోమ్స్" ఫేజ్-IIIలోని ఆర్.సి.సి. పైకప్పు కలిగిన గ్రౌండ్ అంతస్తు యొక్క ఫ్లింత్ ఏరియా 829.35 చ.అడుగులు, మొదటి అంతస్తు యొక్క ఫ్లింత్ ఏరియా 829.35 చ.అడుగులు, మొత్తం ఫ్లింత్ ఏరియా 1658.7 చ.అడుగులు కలిగిన యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నం.185 (ఉత్తర భాగం), దక్షిణం: ఫ్లాట్ నం.184, తూర్పు: 30' వెడల్పు రోడ్డు, పశ్చిమం: ఫ్లాట్ నం.లు 133 మరియు 134.	07.02.2024 / 4636687.00	02.12. 2023
24	మండవ వెంకట నవీన్ / మండవ లక్ష్మి జానకి / కోచర్లకోట చైతన్య / మండవ లక్ష్మి జానకి / సి 804, శ్రీ సాయి రామ్ టవర్స్, మంజీరా పైప్ లైన్, హఫీజ్‌పేట్, హైదరాబాద్-500050 / LBHYD00005780871 / LBHYD00005802865	ఋణ దస్తావేజులో విశదీకరించిన / ఆస్తి దస్తావేజులోని వివరాల ప్రకారం, రంగారెడ్డి జిల్లా, జిహెచ్‌ఎంసి శేరిలింగంపల్లి సర్కిల్ క్రింద, హఫీజ్‌పేట్ గ్రామం వద్ద గల సర్వే నం.లు 105 నుండి 114 వరకు గల వాటిలో ప్రాజెక్టు యొక్క భాగమైన "వాసవి లేక్ సిటీ (పశ్చిమం)"లోని టవర్ నం.2లో గల పదకొండవ అంతస్తులోని అసంపూర్తయిన ఫ్లాట్ నం.21105 యొక్క సూపర్ బిల్టప్ ఏరియా 1865 చదరపు అడుగులు (బాల్కనీలు, ఉమ్మడి ఏరియాలు, ఉమ్మడి సౌకర్యాలు మరియు రెండు కార్ పార్కింగ్‌లతో సహా) మరియు భూమి యొక్క అవిభాజ్యపు వాటా విస్తీర్ణం మొత్తం 41381.11 చదరపు గజాలలో 48.10 చదరపు గజాలు కలిగిన యావదాస్తి మరియు సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై మరియు ఫ్లాట్ నం.21104, తూర్పు: కారిడార్, పశ్చిమం: ఓపెన్ టు స్కై	29.01.2024 / 11253810.00	28.12. 2023
25	ఎం.నాగమోహన్ / మొగిళ్లపాక ఉమాదేవి / ఇ.నం.10-5-779/37/4/2, తుకారం గేట్, సరస్వతీ విద్యా నికేతన్ దగ్గర, వెంకట్ నగర్, లాలాగూడ, హైదరాబాద్ - 500017, తెలంగాణ / LBHYD00005758141	ఋణ దస్తావేజులో విశదీకరించిన / ఆస్తి దస్తావేజులోని వివరాల ప్రకారం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, మేడిపల్లి మండలం, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ క్రింద, చెంగిచెర్ల గ్రామం వద్ద గల సర్వే నం.లు 114, 118, 120 & 121ల లోని ఫ్లాట్ నం.187 యొక్క విస్తీర్ణం 125 చ.గ.లు, తూర్పు భాగం మరియు 188 యొక్క పశ్చిమ భాగం (జి+1)లలో ఆర్.సి.సి.తో అసంపూర్తయిన ఇంటి యొక్క గ్రౌండ్ ఫ్లోర్-850 చ.అ.లు మరియు మొదటి అంతస్తు-850 చ.అ.లు, మొత్తం 1700 చ.అ.ల యావదాస్తి. ఉత్తరం: ఫ్లాట్ నం.184 & 183, దక్షిణం: 25' వెడల్పు రోడ్డు, తూర్పు: ఫ్లాట్ నం.188 తూర్పు భాగం, పశ్చిమం: ఫ్లాట్ నం.187 పశ్చిమ భాగం.	08.02.2024 / 6104335.00	03.01. 2023
26	కొండపల్లి హనుమయ్య / నాగమల్లేశ్వరి నాగమల్లేశ్వరి / 6-74, లక్ష్మారెడ్డిపాలెం, పెద్ద అంబర్‌పేట్, హయత్‌నగర్, కున్‌ట్లూర్, హైదరాబాద్ - 501505 / LBHYD00005854867 / LBHYD00005857111	షెడ్యూలు ఆస్తి: పెద్ద అంబర్‌పేట్, రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా పరిధిలో, పెద్ద అంబర్‌పేట్ గ్రామపంచాయతీ పరిధిలో రంగారెడ్డి జిల్లా, హయత్‌నగర్ రెవిన్యూ మండలం, అంబర్‌పేట్ కలాన్ గ్రామం వద్ద సర్వే నం.620లో గల ఓపెన్ ల్యాండ్ యొక్క ఫ్లాట్‌నం.58 విస్తీర్ణం 300 చ.గజాలు లేదా 250.8 చ.మీటర్లు (మొత్తం విస్తీర్ణం ఎ. 8-21 గుంటలలో) గల యావదాస్తి మరియు సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నం.57, దక్షిణం: ఫ్లాట్ నం.59, తూర్పు: 25' వెడల్పు గల రోడ్డు, పశ్చిమం: ఫ్లాట్ నం.38, ప్లాన్ నందు స్పష్టంగా విశదీకరించబడి మరియు ఎరుపు రంగులో గీయబడినది.	22.02.2024 / 3907793	06.12. 2023
27	భాషబోయిన అర్చన / అంబాల వినయ్ కుమార్ / నం.3-36-139/ఎ, ఫ్లాట్ నం.8, దుర్గయ్య గార్డెన్, సంజీవయ్య కాలనీ, వెస్ట్ మారేడ్‌పల్లి, సికింద్రాబాద్, తెలంగాణ-500026 / LBHYD00006226679 / LBHYD00006234614	షెడ్యూలు "ఎ" ఆస్తి: మేడ్చల-మల్కాజిగిరి జిల్లా, మల్కాజిగిరి సర్కిల్ యొక్క సర్కిల్ మరియు మండలం క్రింద, మల్కాజిగిరి గ్రామం, "అన్నపూర్ణ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ" వద్ద సర్వే నం.లు 844/16/Aa, (844/16/) లలోని ఫ్లాట్ నం.లు 97, 98, 101 మరియు 102లలో మున్సిపల్ నం. 17-119/97/98/101/102/503 (పిటిఐ నం.1280569041) కలిగిన రెసిడెన్షియల్ కాంప్లెక్స్ "వినాయకాస్ పార్క్ వ్యూ అడోబ్"లో ఐదవ అంతస్తులో నివాసిత ఫ్లాట్ నం.3 (ఫ్లాట్ నం.503) యొక్క బిల్టప్ ఏరియా 1170 చ.అడుగులు, కామన్ ఏరియా మరియు కార్ పార్కింగ్ కలుపుకొని మరియు అనుపాతంలోని భూమి యొక్క అవిభాజ్యపు వాటా విస్తీర్ణం మొత్తం భూమి విస్తీర్ణం 888 చ.గజాలలో 44.40 చ.గజాలు గల యావదాస్తి. సరిహద్దులు: ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై & ఫ్లాట్ నం.504, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: కారిడార్, పశ్చిమం: ఓపెన్ టు స్కై. కాంప్లెక్స్ యొక్క సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నం.లు 99 & 100, దక్షిణం: పొరుగువారి ఆస్తి & పి.నం.96, తూర్పు: 40'-0" వెడల్పు గల రోడ్డు, పశ్చిమం: 30'-0" వెడల్పు గల రోడ్డు.	11.01.2024 / 5751039.00	01.11. 2023
28	మెంచు భార్గవ్ / మెంచు పర్వతాలు / ఇ.నం.1-6-141-8/1బి, శ్రీ విద్యా నగర్ కాలనీ, సూర్యాపేట్ - 508213 / LBHYD00006281975 / LBHYD00006308439	షెడ్యూలు "ఎ" ఆస్తి:- సూర్యాపేట్ జిల్లా, సూర్యాపేట్ మున్సిపల్ పరిధులలో, పిల్లలమర్రి రెవిన్యూ గ్రామం (గాంధీనగర్) వద్ద గల సర్వే నం.469లోని ఫ్లాట్ నం.26 భాగం & ఫ్లాట్ నం.12/1 భాగం విస్తీర్ణం 224.00 చ.గజాలు దీనికి తత్సమానము 187.29 చ.మీ.లు గల దానిలో అసంపూర్తయిన నివాసిత ఇంటి సైట్ ఫ్లింత్ ఏరియా 1393.93 చ.అడుగుల యావదాస్తి మరియు సరిహద్దులు: తూర్పు: 30 అడుగుల వెడల్పు రోడ్డు, పశ్చిమం: జి.ఉపశ్రీ యొక్క ఫ్లాట్, ఉత్తరం: ఎం.భార్గవ్ యొక్క స్థలం, దక్షిణం: ఎం.భార్గవ్ యొక్క స్థలం.	16.02.2024 / 1864505.00	25.12. 2023
29	మూల సంధ్య / నారాయణ రెడ్డి, నాగారం / జి నోటి 279, భాస్కర్ రావు నగర్, బిన్‌స్లైన్ కాలనీ, జివి8 ఇన్‌స్లైన్, కరీంనగర్-505211 / LBHYD00004552295 / LBHYD00005412166	షెడ్యూలు "ఎ" ఆస్తి:- తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, దుండిగల్-గండిమైసమ్మ మండలం, కొంపల్లి గ్రామం మరియు గ్రామ పంచాయతి వద్ద గల సర్వే నం.107/8లోని కాంప్లెక్స్ పేరు "వెంకటేశ్వర నిలయం" కలిగిన బ్లాక్-ఎలోని 3వ అంతస్తులో అసంపూర్తయిన ఫ్లాట్ నం.303 యొక్క బిల్టప్ ఏరియా 1315 చ.అ.లు (కామన్ ఏరియా కలుపుకొని) మరియు కార్ పార్కింగ్ 100 చ.అ.లు (నం.9) మరియు భూమి యొక్క అవిభాజ్యపు వాటా విస్తీర్ణం 50 చ.గ.లు (మొత్తం 800 చ.గ.లలో)తో సహా యావదాస్తి మరియు సరిహద్దులు: 3వ అంతస్తులో ఫ్లాట్ నం.303 యొక్క సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: కారిడార్, పశ్చిమం: కారిడార్ & ఫ్లాట్ నం.302. భూమి యొక్క సరిహద్దులు: ఉత్తరం: యజమాని యొక్క భూమి, దక్షిణం: ఫ్లాట్ నం.లు 36 & 49 & కె.శారద, ఎ.రమాదేవి, తూర్పు: 40' వెడల్పు గల రోడ్డు, పశ్చిమం: 40' వెడల్పు రోడ్డు	12.03.2024 / 3374156.00	02.01. 2024
30	ముల్లి యశ్వంత్ కుమార్ / ముల్లి సువర్ణ / ఇ.నం.2-71/1, బాలాజీ నగర్ ఏరియా, వాటర్ ట్యాంక్ దగ్గర, ఘట్‌కేసర్ గ్రామం, హైదరాబాద్ - 501301 / LBHYD00004959732	ఋణ దస్తావేజులో విశదీకరించిన / ఆస్తి దస్తావేజులోని వివరాల ప్రకారం, ఘట్‌కేసర్ ఎస్.ఆర్.ఓ. క్రింద, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, ఘట్‌కేసర్ మండలం, ఘట్‌కేసర్ గ్రామం మరియు మున్సిపాలిటీ వద్ద గల సర్వే నం.లు 136, 137, 138, 139, 140, 141, 142, 143, 144 & 145లలో ఫ్లాట్ నం.83ఎ యొక్క విస్తీర్ణం 231 చ.గ.లు లేదా 193.11 చ.మీ.లలోని ఇంటి నం.4-406/83 ఎ గల సన్‌షైన్ పార్క్ అనెక్స్‌లోని యొక్క ఆర్‌సిసితో కూడిన గ్రౌండ్ ఫ్లోర్ యొక్క ఫ్లింత్ ఏరియా 745 చ.అ.లు మరియు మొదటి అంతస్తు విస్తీర్ణం 745 చ.అ.లు, మొత్తం ఫ్లింత్ ఏరియా 1490 చ.అ.ల యావదాస్తి మరియు సరిహద్దులు (ఆర్‌సిసితో కూడిన గ్రౌండ్ ఫ్లోర్ యొక్క ఫ్లింత్ ఏరియా 745 చ.అ.లు మరియు మొదటి అంతస్తు విస్తీర్ణం 745 చ.అ.లు, మొత్తం ఫ్లింత్ ఏరియా 1490 చ.అ.లు): ఉత్తరం: ఫ్లాట్ నం.84ఎ, దక్షిణం: ఫ్లాట్ నం.82ఎ, తూర్పు: 40' వెడల్పు గల రోడ్డు, పశ్చిమం: పొరుగువారి భూమి.	16.03.2024 / 3165302.00	23.01. 2024
31	ముత్యా కుసుమకంటి / వెంకట రామ కృష్ణ కొప్పుల / ఫ్లాట్ నం.75, ఫ్లాట్ నం.204, మయూరి సుశాంత్ ఎస్టేట్, ఎస్‌బిఐ బ్యాంక్ ఎదురుగా, భాగ్యనగర్ కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072 / LBHYD00004785671	షెడ్యూలు "ఎ" ఆస్తి:- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, కుత్బుల్లాపూర్ మండలం మరియు మున్సిపాలిటీ, గాజులరామారం గ్రామం వద్ద గల సర్వే నం.157 (పి)లోని భవనం పేరు "స్లెండర్" యొక్క బ్లాక్ 'సి'లోని ఐదవ అంతస్తులో ఫ్లాట్ నం.506 యొక్క బిల్టప్ ఏరియా 1493 చ.అ.ల విస్తీర్ణం మరియు 440 చ.అ.ల కామన్ ఏరియా మరియు రిజర్వు చేయబడిన డబుల్ కార్ పార్కింగ్ స్లాట్ నం.C2 E 6ab, సుమారుగా విస్తీర్ణం 240 చ.అ.లు మరియు అనుపాతంలోని భూమి అవిభాజ్యపు వాటా మొత్తం భూమి విస్తీర్ణం 17,709.5 చ.మీ.లలో 48.3 చ.గజాలు (4.38 ఎకరాలు) గల యావదాస్తిమరియు సరిహద్దులు: మొత్తం భూమి యొక్క సరిహద్దులు: ఉత్తరం: సర్వే నం.157 (పి)లోని భూమి, దక్షిణం: ప్రస్తుతం ఉన్న రోడ్డు మరియు సర్వే నం.157 (పి)లోని భూమి, తూర్పు: సర్వే నం. 158 (పి) మరియు 159 (పి)లలోని భూమి, పశ్చిమం: సర్వే నం.157 (పి)లోని భూమి. ఫ్లాట్ యొక్క సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: స్టెయిర్‌కేస్/ ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పశ్చిమం: కారిడార్.	18.03.2024 / 4433803.00	08.01. 2024
32	ఎస్.నవీన్ కుమార్ శాస్త్రి / పి.ఎస్.కామేశ్వరి / నం.29-1502/1/ఎ, ఫ్లాట్ నం.5, రోడ్ నం.1ఎ, శ్రియా హాస్పిటల్, వెస్ట్ కాకతీయ నగర్, శ్రియా హాస్పిటల్, నేరేడ్‌మెట్, హైదరాబాద్-500056 / LBHYD00004284149	ఋణ దస్తావేజులో విశదీకరించిన / ఆస్తి దస్తావేజులోని వివరాల ప్రకారం, రంగారెడ్డి జిల్లా (ప్రస్తుతం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా), కీసర మండలం, కాప్రా మున్సిపాలిటీ క్రింద, కమలానగర్ వద్ద గల సర్వే నం.317 మరియు 458లలో గల ఫ్లాట్ నం.లు సి-9 మరియు సి-10 భాగంలో "శ్రీ శ్రీనివాస ప్యాలెస్"లోని నాల్గవ అంతస్తులో నివాసిత డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్ నం.405 యొక్క సూపర్ బిల్టప్ ఏరియా 1050.00 చ.అ.లు, మరియు అన్ని కామన్ ఏరియాలు కలుపుకొని, స్టెయిర్‌కేస్, ప్యాసేజ్, కార్ పార్కింగ్ మొ॥వి, మరియు అనుపాతంలోని భూమి అవిభాజ్యపు వాటా విస్తీర్ణం 30.00 చ.గజాలు లేదా 25.08 చ.మీ.లు (మొత్తం విస్తీర్ణం 850.00 చ.గజాలు లేదా 710.6 చ.మీ.లలో)తో సహా గల యావదాస్తి మరియు సరిహద్దులు క్రింది విధంగా ఉన్నాయి (విస్తీర్ణం 1050 చ.అ.లు): ఉత్తరం: ఫ్లాట్ నం.401, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: స్టెయిర్‌కేస్, పశ్చిమం: ఓపెన్ టు స్కై	19.03.2024 / 1830818.00	22.01. 2024
33	నంద్రు గణేష్ బాబు / నంద్రు సుకన్య / 5-108-1, మూకపాటి నగర్, నందిగామ, నందిగామ - 521185 / LBHYD00005780814 / LBHYD00005799778	ఆస్తి షెడ్యూలు: కృష్ణా జిల్లా, ఇబ్రహీంపట్నం సబ్-రిజిస్ట్రార్, విజయవాడ, గొల్లపూడి గ్రామం, ఎల్.పి.నం. 17/80, సర్వే నం.90/1లోని ఫ్లాట్ నం.41 యొక్క విస్తీర్ణం 232 చ.గజాలలో 32.32 చ.మీ.ల విభాజ్యపు వాటా. తూర్పు: సముద్రాల కృష్ణవేణి యొక్క ఆస్తి, దక్షిణం: రావూరి రామాయమ్మ యొక్క ఆస్తి, పశ్చిమం: రోడ్డు, ఉత్తరం: గోసుగుంట రామగుర్నాథ గుప్తా యొక్క ఆస్తి. రెండవ ఐటం షెడ్యూలు: రెండవ అంతస్తులో పాక్షికంగా నిర్మించిన ఫ్లాట్ నం.ఎస్2 యొక్క విస్తీర్ణం 760 చ.అడుగులు, మరియు 150 చ.అ.ల కామన్ ఏరియా మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లోని 120 చ.అ.ల టు-వీలర్ మరియు కార్ పార్కింగ్‌తో సహా యావదాస్తి. తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, పశ్చిమం: స్టెయిర్ కేస్, లిఫ్ట్ కామన్ కారిడార్, ఉత్తరం: ఓపెన్ టు స్కై	21.02.2024 / 2611969.00	05.11. 2023

మిగతా తరువాయి పేజీలో...



ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటుపరం చేస్తున్న బీజేపీ

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా బీజేపీ ప్రయివేటుపరం చేస్తోందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య అన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మౌలాలీలోని ఆర్టీసీ కాలనీ, పిల్లి నర్సింగరావ్ కాలనీలో గురువారం కాంగ్రెస్ అభ్యర్థి సునితామహేందర్‌రెడ్డికి మద్దతుగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.వీరయ్య మాట్లాడుతూ.. బీజేపీ హామీ మేరకు ఇప్పటివరకు 20 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాలి మరి ఇచ్చిందా అని ప్రశ్నించారు. దేశంలో 83 శాతం యువత నిరుద్యోగులుగా ఉన్నారని తెలిపారు. ప్రభుత్వరంగ సంస్థలను వేగంగా ప్రయివేటుపరం చేస్తున్నారని, ఆర్టీసీ కూడా ఉండొద్దని.. రవాణా సవరణ చట్టం తెచ్చారన్నారు. బీజేపీ ప్రభుత్వ హయాంలో మహిళలకు భద్రత లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని మోడీకి క్రికెట్ చూడటానికి, సముద్రంలో ఈదటానికి, మీడియాకు పోజులు ఇవ్వడానికి సమయమున్నది కానీ హత్రాస్ ఘటనపై స్పందించడానికి సమయం లేదని విమర్శించారు. బిల్కిస్ భాను కేసులో లైంగికదాడి నిందుతులను విడుదల చేస్తే భేష్ అన్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడీ మళ్లీ వస్తున్నారని, రామున్ని చూసి ఓటెయ్యాలంటున్నారని.. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆర్ఎస్ఎస్ రాజ్యాంగాన్ని, మూడు రంగుల జెండాను ఒప్పుకోలేదని గుర్తు చేశారు. వ్యాపారాల కోసం, రాజకీయ ప్రయోజనాల కోసం ఈటల బీజేపీలో చేరారని విమర్శించారు.

మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సునితా మహేందర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి పి.సత్యం, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోమటి రవి, ఎన్.శ్రీనివాస్, నాయకులు బంగారు నరసింగరావు, విజయ్‌కుమార్, సుమిత్రా, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తక్షణమే బలపరీక్ష

- హర్యానా గవర్నర్‌కు జేజేపీ లేఖ

చండీగఢ్ : హర్యానాలో బీజేపీ ప్రభుత్వానికి తక్షణమే బలపరీక్ష నిర్వహించాలని ఆ రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయకు జననాయక్ జనతా పార్టీ (జేజేపీ) అధ్యక్షులు దుశ్యంత్ చౌతాలా లేఖ రాసారు. ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు మద్దతు ఉపసంహరించుకోవడంతో రాష్ట్రంలోని బీజేపీ ప్రభుత్వం మైనార్టీలో పడిన నేపథ్యంలో చౌతాలా గవర్నర్‌కు ఈ విజ్ఞప్తి చేశారు. అలాగే రాష్ట్రంలో ప్రస్తుతం నెలకున్న రాజకీయ పరిస్థితిపై మెమెరాండం సమర్పించడానికి శుక్రవారం సమయం ఇవ్వాలని కూడా లేఖలో గవర్నర్‌ను చౌతాలా కోరారు. కాగా, మరోవైపు అసెంబ్లీలో మెజార్టీ కోల్పోవడంతో బీజేపీ కుయుక్తులకు పాల్పడుతోంది. జేజేపీలోని కొంత మంది ఎమ్మెల్యేలతో బేరసారాలకు దిగుతోంది. మహారాష్ట్రలో శివసేనను చీల్చినట్లే జేజేపీని కూడా చీల్చడానికి యత్నం చేస్తుంది. హర్యానాలో మొత్తం ఎమ్మెల్యే సంఖ్య 90 కాగా, ప్రస్తుతం 88 ఎమ్మెల్యేలు ఉన్నారు.

దొంగ ఓట్లు వేస్తూ దొరికారు

- గుజరాత్‌లో బీజేపీ కార్యకర్తల అరెస్ట్



గాంధీనగర్ : అసలే కోతి...ఆపై కల్లు తాగింది...అన్న చందంగా దొంగ ఓట్లు వేసిందే చాలక ఆ ఘనకార్యాన్ని సామాజిక మాధ్యమంలో పోస్ట్ చేసిన ఇద్దరు బీజేపీ కార్యకర్తలను గుజరాత్ పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. మహిసాగర్ జిల్లా దాహోడ్ లోక్‌సభ స్థానానికి చెందిన బీజేపీ కార్యకర్తలు విజయ్ భభోర్, మనోజ్ మాగస్‌లను ప్రజా ప్రాతినిధ్య చట్టం, ఐపీసీ సెక్షన్ల కింద అరెస్ట్ చేశామని పోలీస్ సూపరింటెండెంట్ జేదీప్‌సింగ్ జడేజా తెలిపారు. ప్రథంపురాలోని 220 నెంబర్ పోలింగ్ కేంద్రంలో వీరు బోగస్ ఓటింగ్‌కు పాల్పడ్డారని ఆయన చెప్పారు. భభోర్ తండ్రి రమేష్ భభోర్ గతంలో సంత్రామ్‌పూర్ తాలూకా అధ్యక్షుడిగా పనిచేశారు. ఐపీసీలోని 171, 188 సెక్షన్ల కింద వీరిని అరెస్ట్ చేశారు. కాగా దొంగ ఓట్ల ఉదంతం నేపథ్యంలో ఆ కేంద్రంలో జరిగిన పోలింగ్‌ను రద్దు చేసినట్లు ఎన్నికల కమిషన్ ప్రకటించింది. ఈ నెల 11న అక్కడ రీపోలింగ్ జరుగనుంది. భభోర్ ఫేస్‌బుక్ ఖాతాలో దొంగ ఓట్ల బాగోతం ప్రత్యక్షప్రసారం జరిగింది. భభోర్ మరో వ్యక్తితో కలిసి పోలింగ్ కేంద్రంలో ప్రవేశించాడు. ఈవీఎంను అనేకసార్లు చేతిలోకి తీసుకున్నాడు. ఎన్నికల అధికారుల హెచ్చరికలను కూడా పెడచెవిన పెట్టాడు. 'మాకు పది నిమిషాల సమయం ఇవ్వండి. ఇక్కడే కూర్చుంటాం. ఉదయం నుండి పోలింగ్ కొనసాగుతోంది' అని భభోర్ అంటున్నట్టు వీడియోలో కన్పించింది. బీజేపీ మాత్రమే గెలవాలని, ఈ ఈవీఎం తన తండ్రిదని కూడా అతను చెప్పాడు. బీజేపీ ఎన్నికల చిహ్నమైన కమలం గుర్తుపై బటన్ నొక్కాలని అతను అక్కడికి వచ్చిన ఓటర్లకు చెప్పాడు. ఈవీఎంను చేతిలో పట్టుకొని నాట్యం చేస్తున్న దృశ్యం కూడా వీడియోలో ఉంది. సామాజిక మాధ్యమంలో వీడియో వైరల్ కావడంతో రాష్ట్రంలో దుమారం రేగింది. కాగా సంత్రామ్‌పూర్‌లోని గోతిబ్‌లో ఇరవై ఐదు పోలింగ్ కేంద్రాల్లో కూడా ఇద్దరు వ్యక్తులు బోగస్ ఓట్లు వేశారని కాంగ్రెస్ ఎన్నికల ఏజెంట్లు ఫిర్యాదు చేశారు. భభోర్, మాగస్‌లు తనపై దాడి చేసి బెదిరించా రని కాంగ్రెస్ ఏజెంట్ తెలిపారు. దొంగ ఓట్ల ఘటన నేపథ్యంలో నలుగురు పోలింగ్ అధికారులకు ఈసీ నోటీసులు జారీ చేసింది.



ఆటలు

బెంగళూర్ మురిసింది



- పంజాబ్‌పై 60 పరుగుల తేడాతో గెలుపు
- విరాట్ కోహ్లి, రజత్ పాటిదార్ అర్థ సెంచరీలు
- బెంగళూర్ 241/7, పంజాబ్ 181/10

నవతెలంగాణ-ధర్మశాల

ఐపీఎల్ 17వ సీజన్ ప్లే ఆఫ్స్ ఆశలు ఆవిరైన తర్వాత రాయల్ చాలెంజర్స్ బెంగళూర్ వరుస విజయాలు నమోదు చేస్తోంది. ధర్మశాలలో ధనాధన్ దంచికొట్టిన రాయల్ చాలెంజర్స్ బెంగళూర్ 60 పరుగుల తేడాతో పంజాబ్ కింగ్స్‌పై ఘన విజయం సాధించింది. 242 పరుగుల ఛేదనలో పంజాబ్ కింగ్స్ చతికిల పడింది. 17 ఓవర్లలో 181 పరుగులకే కుప్పకూలింది. రోసో (61, 27 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్సులు) చెలరేగినా.. జానీ బెయిర్‌స్టో (27), ప్రభసిమ్రన్ సింగ్ (6), శశాంక్ సింగ్ (37, 19 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సులు), జితేశ్ శర్మ (5), లియాం లివింగ్‌స్టోన్ (0), శామ్ కరన్ (22), ఆశుతోష్ శర్మ (8) అంచనాలను అందుకోలేదు. ఆర్సీబీ బౌలర్లలో మహ్మద్ సిరాజ్ (3/43), స్వప్నిల్ (2/28), ఫెర్గుసన్ (2/29), కర్ణ్ శర్మ (2/36) రాణించారు. అంతకముందు, విరాట్ కోహ్లి (92, 47 బంతుల్లో 7 ఫోర్లు, 6 సిక్సులు), రజత్ పాటిదార్ (55, 23 బంతుల్లో 3 ఫోర్లు, 6 సిక్సులు) అర్థ సెంచరీలకు తోడు కామెరూన్ గ్రీన్ (46, 27 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్) రాణించటంతో రాయల్ చాలెంజర్స్ బెంగళూర్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 241 పరుగుల భారీ స్కోరు సాధించింది.

మెరిసిన విరాట్ : టాస్ నెగ్గిన పంజాబ్ కింగ్స్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. డుప్లెసిస్ (9), విల్ జాక్స్ (12)ను సాగనంపిన కవేరప్ప బెంగళూర్‌ను గట్టి దెబ్బ కొట్టాడు. పవర్‌ప్లేలో సాధారణంగా సాగిన బెంగళూర్ ఇన్నింగ్స్‌కు కోహ్లి (92), రజత్ పాటిదార్ (55) ఊపు తీసుకొచ్చారు. రజత్ పాటిదార్ మూడు ఫోర్లు, ఆరు సిక్సర్లతో 21 బంతుల్లోనే అర్థ సెంచరీ సాధించగా.. విరాట్ కోహ్లి ఐదు ఫోర్లు, రెండు సిక్సర్లతో 32 బంతుల్లో అర్థ సెంచరీ సాధించాడు. పాటిదార్ నిష్క్రమించినా కామెరూన్ గ్రీన్ (46) తోడుగా విరాట్ కోహ్లి జోరు కొనసాగింది. చివర్లో దినేశ్ కార్తీక్ (18, 7 బంతుల్లో 1 ఫోర్, 2 సిక్సులు) సైతం మెరవటంతో రాయల్ చాలెంజర్స్ బెంగళూర్ 241 పరుగుల భారీ స్కోరు సాధించింది.

ఐపీఎల్‌లో నేడు
గుజరాత్ X చెన్నై
వేదిక : అహ్మదాబాద్, రా॥ 7.30
స్టార్‌స్పోర్ట్స్‌లో ప్రసారం..



నీరజ్ చోప్రాపైనే ఫోకస్

- దోహా డైమండ్ లీగ్ 2024



దోహా (ఖతార్) : ఖతార్ రాజధానిలో నేడు భారత బల్లెం వీరుడు నీరజ్ చోప్రా ప్రధాన ఆకర్షణగా నిలువనున్నాడు. ఒలింపిక్ గోల్డ్ నిలుపుకోవటం సహా 90 మీటర్ల మార్క్ అందుకోవటమే లక్ష్యంగా దోహా డైమండ్ లీగ్‌లో నీరజ్ చోప్రా బరిలోకి దిగుతున్నాడు. 2024 సీజన్‌లో నీరజ్ చోప్రా పోటీపడుతున్న తొలి ఈవెంట్ ఇదే. దక్షిణాఫ్రికా, టర్కీలో కఠోర శిక్షణ తీసుకున్న నీరజ్ చోప్రా నేడు జావెలిన్ త్రో విభాగంలో సహచర అథ్లెట్ కిశోర్ కుమార్ ఝూ తోడుగా పతక వేట సాగించనున్నాడు. కిశోర్ కుమార్ సైతం ఆస్ట్రేలియాలో శిక్షణ తీసుకుని నేరుగా డైమండ్ లీగ్‌లో పోటీపడుతున్నాడు. ఈ పోటీల అనంతరం భువనేశ్వర్‌లో జరుగనున్న 27వ ఫెడరేషన్ కప్ నేషనల్ చాంపియన్‌షిప్స్‌లో నీరజ్ చోప్రా, కిశోర్ కుమార్ ఝూలు పోటీపడనున్నారు.



రూ.636 కోట్లతో లార్డ్స్ స్టేడియం ఆధునీకరణ!

లండన్ (ఇంగ్లాండ్) : చారిత్రక లార్డ్స్ క్రికెట్ స్టేడియం అత్యాధునిక సొబగులు సంతరించుకోనుంది. క్రికెట్ పుట్టినిల్లుగా విరాజిల్లుతున్న లార్డ్స్‌లో ఆడటం క్రికెటర్లకు, అక్కడ మ్యాచ్ చూడటం అభిమానులకు ఓ అందమైన స్వప్నం. ఇక నుంచి లార్డ్స్‌లో క్రికెట్ ఆస్వాదన, అనుభూతిని రెట్టింపు చేసేందుకు మేర్లీబోన్ క్రికెట్ క్లబ్ (ఎంసీసీ) నిర్ణయించింది. సుమారు రూ.636 కోట్లు (61 మిలియన్ పౌండ్లు) భారీ బడ్జెట్‌తో లార్డ్స్ స్టేడియాన్ని ఆధునీకరించేందుకు 18000 సభ్యులతో కూడిన ఎంసీసీ ఆమోదించింది. ఈ మేరకు ఎంసీసీ ఎస్టేట్స్ డైరెక్టర్ రాబర్ట్ ఎబ్డన్ తెలిపారు. ఇందులో భాగంగా 1930 నాటి అలెన్ స్టాండ్‌ను పూర్తిగా పడగొట్టి ఆ స్థానంలో నూతన నిర్మాణం చేపడతారు. టావెర్న్ స్టాండ్స్‌కు అదనంగా కాంటిలివర్డ్ శైలిలో నాల్గో అంతస్తులో సీటింగ్ గ్యాలరీ ఏర్పాటు చేయనున్నారు. 2027 సీజన్‌కు ఆధునిక లార్డ్స్ స్టేడియం అందుబాటులోకి రానుండగా.. 2025, 2026 క్రికెట్ సీజన్ల సమయంలో నిర్మాణ పనులను ఆపనున్నారు.

మనిక బత్రకు నిరాశ

- క్వార్టర్‌ఫైనల్లో ఓటమి



జెద్దా (సౌదీ అరేబియా) : భారత అగ్రశ్రేణి టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి మనిక బత్ర.. సౌదీ స్మాష్ టోర్నమెంట్ నుంచి నిష్క్రమించింది. తొలి రౌండ్లో రోమానియా అమ్మాయిపై 3-0 విజయంతో ప్రీ క్వార్టర్స్‌కు చేరిన బత్ర.. వరల్డ్ నం.2 చైనా ప్యాడ్లర్ వాంగ్ మన్యుపై 3-1తో సంచలన విజయం సాధించిన సంగతి తెలిసిందే. గురువారం జరిగిన క్వార్టర్‌ఫైనల్లో వరల్డ్ నం.5, జపాన్ అమ్మాయి హయట చేతిలో మనిక బత్ర 1-4తో ఓటమి చవిచూసింది. తొలి సెట్‌లో 11-7తో మనిక మంచి ఆరంభం సాధించినా.. వరుసగా 6-11, 4-11, 11-13, 2-11తో నిరాశపరిచింది. భారత బెస్ట్ ర్యాంక్ ప్లేయర్ ట్యాగ్‌ను ఆకుల శ్రీజకు కోల్పోయిన మనిక.. సౌదీ స్మాష్ మెరుపులతో తిరిగి ర్యాంకింగ్స్‌లో పుంజుకోనుంది.

కారు గుర్తుకు ఓటేయ్యండి : సునీతా బాల్ రాజ్

నవతెలంగాణ - మీర్ పేట్



ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు జమాల్పూర్ సునీతా బాల్ రాజ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 9వ డివిజన్ పరిధిలో కసాని కోడలుతో కలిసి గురువారం ఇంటింటీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బలహీన వర్గాలకు చెందిన కాసాని జ్ఞానేశ్వర్ ముధిరాజ్‌ను ఈ ఎన్నికల్లో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కార్పొరేటర్ సిద్దాల లావణ్య బీరప్ప, దోమలపల్లి ధనలక్ష్మి రాజ్ కుమార్ పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా 'మజ్లిస్' ప్రచారం



నవతెలంగాణ - మలక్‌పేట్

గెలుపే లక్ష్యంగా మజ్లిస్ పార్టీ ప్రచారం చేస్తుందని మలక్‌పేట్ ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్ బలాల అన్నారు. ఈ మేరకు గురువారం ఎంఐఎం ఎంపీ అభ్యర్థి అసదుద్దీన్ ఒవైసీని గెలిపించాలని కోరుతూ ఇంటింటీ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏంఐఎం నాయకులు సైపుద్దీన్ షఫీ, సయ్యద్ అలీమ్, పలువురు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



పాలనను గాలికొదిలేసి..

కేసీఆర్‌ను విమర్శిస్తున్నారు

- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ - చైతన్యపురి

రాష్ట్ర ప్రభుత్వ పాలనను గాలికి వదిలేసి మాజీ సీఎం కేసీఆర్‌ను విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. గురువారం చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతుగా ఆర్కేపురం ఎన్టీఆర్ నగర్‌లో ర్యాలీ నిర్వహించి, కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్న కొట్లాడి సాధించే శక్తి ప్రజలు నాకు ఇచ్చారని అన్నారు. పదవి ఉన్నా లేకున్నా ప్రజల మధ్యనే ఉంటూ ప్రజల సమస్యలపై కొట్లాడుతానని భరోసా ఇచ్చారు. ఈ ఎన్నికల్లో కాసాన్ని జ్ఞానేశ్వర్‌కు ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిపై 60000 ఓట్ల మెజార్టీతో గెలిచానని..ప్రజల కోసం కొట్లాడడానికి ఎమ్మెల్యే పదవి ఒకటి చాలని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మోసపూరితమైన వాగ్దానాలు ప్రజలకు తెలిసిపోయాయని, మళ్లీ కేసీఆర్ పాలన కావాలంటే కాసాని జ్ఞానేశ్వర్‌ను అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దయానంద్ గుప్త , మండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్, మాజీ రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ అయ్యాచితం శ్రీధర్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్, డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్ పాల్గొన్నారు.

రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించండి : ఎమ్మెల్యే

నవతెలంగాణ - ఎల్బీనగర్

మల్కాజిగిరి పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కొత్తపేట డివిజన్ పరిధిలోని జైన్ మందిర్ నుంచి మోహన్ నగర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటేసి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలు చేసి గద్దెనెక్కిన తర్వాత ప్రజా సమస్యలను గాలికి వదిలేసింద న్నారు. ప్రజలు ఇప్పుడు మార్పు కోరుకుంటున్నారని చెప్పా రు. వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సాగర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు లింగాల రాహుల్ గౌడ్, మహేష్ రెడ్డి, విజయ గౌడ్, ఉదయ్ గౌడ్, రూప తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - సంతోష్ నగర్

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమని మాజీ అధ్యక్షులు ముడుపు రాజిరెడ్డి అన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని చంపాపేట్ డివిజన్ పరిధిలో గురువారం ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో పార్టీ శ్రేణులు, నాయకులు జంగయ్య తిరుపతి రెడ్డి, రమాదేవి, యాదిరెడ్డి, కొత్తపేట ప్రభాకర్, సలీం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



వాసవీ శ్రీ నిలయం

ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కట్ట భరత్





నవతెలంగాణ- ఎల్బీనగర్

వాసవీ శ్రీనిలయం ప్లాట్ ఓనర్స్ మెయిటనెన్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షునిగా కట్టా భరత్, ఉపాధ్యక్షునిగా గర్లపాటి రవీందర్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎల్బీనగర్‌లోని ఆర్టీసీ కాలనీ చింతల్ కుంటలో గల వాసవీ శ్రీనిలయం ప్లాట్ ఓనర్స్ మెయిటనెన్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసై టీకి ఇటీవల పాలకవర్గాన్ని ఎన్నుకున్నారు. మొత్తం 12 మందితో గల ఈ పాలకవర్గంలో అధ్యక్షునిగా కట్టా భరత్, ఉపాధ్యక్షునిగా గర్లపాటి రవీందర్ రెడ్డి ఎన్నికయ్యారు. వీరిద్దరే ప్రస్తుతానికి ఆఫీస్ బేర ర్లుగా ఉన్నారు.

ఈ సందర్భంగా కట్టా భరత్ మాట్లాడుతూ తనను అధ్యక్షునిగా ఎన్నుకున్న సొసైటీ ఓటర్లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ పాలకవర్గం పదవీలో మూడేండ్ల పాటు ఉంటుం దన్నారు. పాలకవర్గంలో డి.హర్షవర్ధన్ రెడ్డి, కొత్త శ్రీకాంత్, అలకొండ వెంకట్ రెడ్డి, ఎం.ఎస్.బాలాజీ, గోవిందు ఉమ, తోట విజయలక్ష్మి, అక్బర్ షేక్, తిరునగరి వెంకట అచ్యుత రాం, తుంగతుర్తి సంజీవ రావు, చావ పరమేశ్వరీ ఉన్నారన్నారు. సొసైటీ పరిధిలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, దాని అభివృద్ధికి శాయశక్తులా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

- బీఆర్ఎస్ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కటిక శిశుపాల్ రెడ్డి

నవతెలంగాణ - మీర్‌పేట్



రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకోవాలని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కటిక శిశుపాల్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 70 సంవత్సరాలు దాటుతున్న ఇంకా చాలామంది ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోలేకపోతున్నారని అన్నారు. అందుకే చట్టాలు చేసే సభలలో ప్రజలను మర్చిపోయి స్వలాభం కోసం సంపాదించుకొని నాయకులు ఎన్నికవుతున్నారని తెలిపారు. అందుకే ప్రజలు తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. మంచి నాయకులను ఎన్నుకునే మంచి అవకాశాన్ని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా కల్పించారని గుర్తుచేశారు. ఓటు హక్కు వినియోగంపై ప్రభుత్వాలు, ఎన్నికల సంఘం ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని చెప్పారు. ప్రజలకు నివాస ప్రాంతాలలో అందుబాటులో పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేసి, ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. రాజ్యాంగం ప్రకారం మన దేశం ప్రజాస్వామ్య దేశం ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు చాలా విలువైందని వివరించారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు చాలా ప్రాధాన్యత ఉందని అన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ విలువైన తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

- పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కే మా మద్దతు
- ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జనిగే విష్ణువర్ధన్



నవతెలంగాణ-తుర్కయంజాల్ / హయత్‌నగర్

పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకే తమ మద్దతు ఉంటుందని, కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జెనిగె విష్ణువర్ధన్ కోరారు. ఉద్యమ కారుల ఫోరమ్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డి అధ్యక్షతన గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నీళ్లు, నిధులు, నియామకాలే లక్ష్యంగా ఎందరో అమరుల త్యాగాల పునాదులపై ఏర్పడిన రాష్ట్రంలో ఉద్యమకారులను గత కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. ఉద్యమకారుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామన్న సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ హామీలపై పూర్తి నమ్మకంతో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ సంపూర్ణ మద్దతు ఇస్తోందని ప్రకటించారు.

భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి ఓటేసి గెలిపించాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. రేవంత్ నాయకత్వంలో రాష్ట్రంలో ఆరు గ్యారంటీలు అమలు జరుగుతుందని భావిస్తున్నామన్నారు. అలాగే ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలు అమలు చేస్తారని నమ్ముతున్నామని అన్నారు. ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాల న్నారు. ప్రతి ఒక్క ఉద్యమకారుడికి గుర్తింపు కార్డు ఇవ్వాలని కోరారు. అలాగే కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు 250గజాల ఇంటి స్థలం ఇవ్వాలని అన్నారు. ఈ సమావేశంలో టీయూఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కారింగుల నరేందర్ గౌడ్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బోసుపల్లి వీరేష్, రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు దుగ్గాని శ్యామల, ఉపాధ్యక్షురాలు తస్నీరు కళాపూర్ణ, తుర్కయంజాల్ మున్సిపల్ అధ్యక్షుడు నక్క జంగయ్య గౌడ్, మహిళా అధ్యక్షురాలు అమనగంటి రాధ, ప్రధాన కార్యదర్శి అండెకార్ బాబూలాల్ తదితరులు పాల్గొన్నారు.



సునీతా మహేందర్ రెడ్డిని గెలిపించండి

సీపీఐ(ఎం) నాయకులు ఎల్లయ్య

నవతెలంగాణ- ఎల్బీనగర్

మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని సీపీఐ(ఎం) పార్టీ ఎల్బీనగర్ సర్కిల్ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య కోరారు. ఈ మేరకు గురువారం ఎల్బీనగర్ నియోజకవర్గం ఎల్బీనగర్ సర్కిల్ పరిధిలోని హస్తినాపురం డివిజన్ నందనవనం రాజీవ్ శెట్టి నగర్, వివిధ కాలనీలు, బస్తీలలో సునీతా మహేందర్ రెడ్డిని ఈ ఎన్నికల్లో గెలిపించాలని కోరుతూ కరపత్రాలను పంచారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ సర్కిల్ సభ్యులు బి దుర్గారావు, పార్టీ సభ్యులు వై గణేష్, భవాని తిరుపతమ్మ, సాయి తదితరులు పాల్గొన్నారు.

11 నుంచి 13 వరకు

మద్యం దుకాణాలు బంద్



- ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు

నవతెలంగాణ - చైతన్యపురి

లోక్ సభ ఎన్నికల దృష్ట్యా ఈ నెల 11 నుండి 13వ తేదీ వరకు మద్యం దుకాణాలు, బార్లు, కల్లు దుకాణాలు మూసివేయాలని చార్మినార్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు గురువారం ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ ప్రొహిబిషన్ ఎక్సైజ ఆదేశాల మేరకు, డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి హైదరాబాద్ పర్యవేక్షణలో ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్, చార్మినార్ పరిధిలో సి జే జి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో లోక్ సభ ఎలక్షన్స్ - 2024 నేపథ్యంలో గత నెల రోజులుగా స్పెషల్ డ్రైవ్స్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఇందులో భాగంగా నమోదు అయిన కేసుల సంఖ్య 15, అరెస్ట్ కాబడిన వ్యక్తుల సంఖ్య 15, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ పట్టుబడిన వ్యక్తులు 10, అక్రమంగా మద్యం నిల్వ, అమ్మకాలు జరుపుతూ పట్టుబడిన వ్యక్తులు 5 గురు, సీజ్ చేయబడిన మద్యం 50.31 (లీటర్లు) విలువ (55, 407), పరారీలో ఉంటూ ప్రస్తుతం అరెస్టు కాబడిన వ్యక్తులు 40, బైండేవర్ కాబడిన అనుమానిత వ్యక్తులు12 మంది అని వెల్లడించారు.

'ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరడానికి

దోస్తు ద్వారా అప్లై చేయండి'

నవతెలంగాణ - హయత్ నగర్



ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్‌లో డిగ్రీ మొదటి సంవత్సరం ప్రవేశాలు ప్రారంభమైనట్టు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.జ్యోత్న్న ప్రభ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ పాసైన విద్యార్థినీ విద్యార్థులు డిగ్రీ ఫస్ట్ ఇయర్ బి.ఏ., బి.కామ్., బీఎస్సీ కోర్సులలో చేరడానికి డిగ్రీ ఆన్లైన్ సర్వీసెస్ తెలంగాణ (DOST) ద్వారా అప్లై చేసుకోవాలని సూచించారు. గత సంవత్సరం నుండి కళాశాలలో బి.బి.ఏ కోర్సును ప్రత్యేకంగా ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఇందులో విద్యార్థులు చదువుకుంటూనే ఉపాధి పొందడానికి మంచి అవకాశం ఉంటుందని తెలిపారు. అన్ని సౌకర్యాలు కలిగిన కళాశాలలో డాక్టరేట్, నెట్, సెట్ కలిగిన అనుభవజ్ఞులైన అధ్యాపకులచే అత్యుత్తమ బోధన జరుగుతుందని తెలియజేశారు. విశాలమైన కళాశాల ప్రాంగణం, లైబ్రరీ, ఎన్.సి.సి, ఎన్ఎస్ఎస్ విభాగాలతో పరిపుష్టమై విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దుతున్న హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరడానికి మొదటి ఆప్షన్‌గా కళాశాల పేరును దోస్త్ వెబ్ ఆప్షన్ లలో నమోదు చేసుకోవాలన్నారు. ఈ నెల 25వ తేదీ వరకు ఆన్లైన్ ద్వారా డిగ్రీ మొదటి సంవత్సరంలో చేరడానికి విద్యార్థులు అప్లై చేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలియజేశారు.

రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

- మేయర్ పారిజాత నర్సింహారెడ్డి

నవతెలంగాణ - బడంగ్‌పేట్

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మేయర్ పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. గురువారం మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని సాయి బాలాజీ కాలనీలో పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా చేవెళ్ళ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా.గడ్డం రంజిత్ రెడ్డికి మద్దతుగా గడప గడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఈ పార్లమెంట్ ఎన్నికల్లో రంజిత్ రెడ్డి విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.అందుకు ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని కోరారు. అనంతరం కాంగ్రెస్‌లో చేరిన కాలనీ జనరల్ సెక్రటరీ ముకుందా రెడ్డికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, నాయకులు చప్పిడి సంతోష్ రెడ్డి, రామిడి కృష్ణ రెడ్డి, పెద్ద బావి సుదర్శన్ రెడ్డి(బాబు), గట్టు బాలకృష్ణ, కాలనీ ప్రెసిడెంట్ మధుకర్ రెడ్డి, కొవ్వూరి రాకేష్, రాము కాలనీ వాసులు పాల్గొన్నారు.



కాసానికి మద్దతుగా సరూర్‌నగర్‌లో ప్రచారం

నవతెలంగాణ - ఎల్బీనగర్

చేవెళ్ల బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు మద్దతుగా సరూర్ నగర్ డివిజన్‌లో బీఆర్ఎస్ నాయకులు గడప గడపకూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు ఆకుల అరవింద్ కుమార్ మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి మంచి మద్దతు లభిస్తుందని హర్షం వ్యక్తం చేశారు. మన సమస్యలపై పోరాటం చేయాలంటే మన గళం పార్లమెంట్‌లో వినిపించాలంటే బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరారు. బడుగు, బలహీనవర్గాల నాయకుడు చేవెళ్ల అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో ఇంటూరి అంకిరెడ్డి, మాజీ కౌన్సిలర్ దర్పల్లీ అశోక్, సీనియర్ నాయకులు లోకసాని కొండల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు పందుల రాజు, పోలే అరవింద్, మహిళా రాష్ట్ర నాయకులు సుశీల రెడ్డి రిషి, కట్ట ప్రవీణ్, జహీర్, ఇస్మాయిల్, నరేష్, పెరుమాళ్ళ, అభిలాష్, గోపాల్, ప్రత్యూష్, శ్రీనివాస్, ఐ.రమేష్ గౌడ్, మారగోని యాదగిరి గౌడ్, కొండ గిరిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో-కన్వీనర్‌గా ఉప్పల

నవతెలంగాణ- నాగోల్



ఏప్రిల్‌లో 500 మందితో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి రోహిత్ చౌదరీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన ఉప్పల శ్రీనివాస్ గుప్తాను టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్‌గా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నియమించింది. వైశ్య కుల సంఘానికి పదేండ్లుగా రాష్ట్ర అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న శ్రీనివాస్ గుప్తా.. గత ప్రభుత్వంలో టూరిజం కార్పొరేషన్ చైర్మన్‌గా విశిష్ట సేవలందించారు. రాజకీయ అనుభవాన్ని, నిరంతర సేవా స్ఫూర్తిని గుర్తించిన కాంగ్రెస్ అధిష్టానం శ్రీనివాస్ గుప్తా కు టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో-కన్వీనర్ బాధ్యతలు అప్పగించింది. పేద వధూవరులకు ఉచితంగా మంగళసూత్రం, మెట్టెలు పంపిణీ చేస్తూ కులమతాలకు అతీతంగా అందరీ మన్నలను పొందుతున్న విషయం విధితమే. అనంతరం ఉప్పల శ్రీనివాస్ గుప్తాను టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో-కన్వీనర్‌గా నియమిస్తూ రాష్ట్ర కన్వీనర్ మధుయాష్కీ గౌడ్ నియామక పత్రం అందజేశారు. తర్వాత నియమాకానికి సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, మధుయాష్కీ లకు ఉప్పల శ్రీనివాస్ గుప్తా కృతజ్ఞతలు తెలియజేశారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ - మలక్‌పేట్

రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందారు. స్థానిక పోలీసుల కథనం ప్రకారం..మలక్‌పేట్‌కు చెందిన దుర్గాప్రసాద్(65) భార్య నాగనిశ్చలతో కారులో కందుకూరు నుంచి హైదరాబాద్ వస్తున్నాడు. ఈ క్రమంలో కొత్తూరు వాగు సమీపంలో ఎదురుగా వచ్చిన లారీని కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న దుర్గాప్రసాద్ అక్కడికక్కడే మృతిచెందగా.. నాగనిశ్చలకు తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు మలక్‌పేట్ ఎస్ఐ సైదులు తెలిపారు.

ఫిల్లింగ్ స్టేషన్ల ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

జలమండలి ఎండీ సుదర్శన్ రెడ్డి ఆకస్మిక తనిఖీలు చేశారు. ఎల్లారెడ్డి గూడ, వెంగళ్ రావు నగర్, ఎస్.ఆర్.నగర్, వెంకటగిరి, తట్టిఖాన ఫిల్లింగ్ స్టేషన్లను ఆయన ఆకస్మికంగా సందర్శించి రికార్డులు పరిశీలించారు. ఎండీ మాట్లాడుతూ.. ట్యాంకర్ డెలివరీలో పెండెన్సీ లేకుండా చూడాలన్నారు. ట్యాంకర్ డెలివరీకి సంబంధించిన ఇన్ అండ్ ఔట్ లాగ్ బుక్స్ పరిశీలించారు. లాగ్ బుక్స్ సక్రమంగా నిర్వహించాలని.. అందులో డెలివరీ టైమింగ్స్ తప్పని సరిగా నమోదు చేయాలన్నారు. పెండెన్సీ క్లియర్ చేసేందుకు తగినంత సిబ్బందిని సమకూర్చుకోవాలని సూచించారు. డిమాండ్ ను బట్టి.. డెలివరీ టైమింగ్స్ ను కూడా పెంచుకోవాలని వివరించారు. ఫిల్లింగ్ స్టేషన్లలోని సీసీ కెమెరాలు సక్రమంగా పని చేస్తున్నాయో లేదో పరిశీలించారు.

డ్రైవర్ బస్సు ఎక్కనివ్వకపోవడవంతో మహిళ ఆందోళన

నవతెలంగాణ-మెహిదీపట్నం

రాష్ట్రంలో ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణ పథకం ప్రారంభమైనప్పటి నుంచి నిత్యం ఎక్కడో ఒక చోట ఘర్షణలు చోటుచేసుకుంటూనే ఉన్నాయి. తాజాగా హైదరా బాద్‌లో బస్సు ఓవర్ లోడ్ అయ్యిందని ఓ మహిళను బస్సు ఎక్కించుకునేందుకు ఆర్టీసీ డ్రైవర్ నిరా కరించాడు. దాంతో డ్రైవర్‌తో ఆ మహిళ తీవ్రంగా గొడవ పడింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. లక్డికాపూల్‌లోని బస్ స్టాప్‌కు ఓ ఆర్టీసీ బస్సు వచ్చింది. అయితే ఓ మహిళ ఆ బస్సు ఎక్కుతుండగా ఇప్పటికే బస్సు ఓవర్ లోడ్ అయిందని ఆ బస్సు డ్రైవర్ నిరాకరించాడు. దాంతో తనను ఎందుకు ఎక్కించుకోవు అంటూ డ్రైవర్ ను ఆమె ప్రశ్నించింది. బస్సు పూర్తిగా నిండిపోయిందని.. ఇబ్బంది అవుతుందని డ్రైవర్ చెప్పాడు. బస్సు ఎక్కించుకుంటావా లేదా అంటూ గొడవ పడింది. దాంతో ఇద్దరి మధ్య కాసేపు వాగ్వాదం చోటుచేసుకుంది. చివరకు ఎలాగో మహిళను బస్సులోకి ఎక్కించుకోవడంతో కథ ముగిసింది. అందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరలవుతోంది. ఫ్రీ బస్సు వల్ల ఇంకెన్ని గోడవలు జరుగుతాయో అని పలువురు ప్రయాణికులు చర్చించుకోవడం కనిపించింది.

ప్రజా సమస్యలు పరిష్కరించడంలో మోడీ ప్రభుత్వం విఫలం

- సీపీఐ(ఎం) ముషీరాబాద్ నియోజకవర్గం కార్యదర్శి మద్యల దశరథ్



నవతెలంగాణ-ముషీరాబాద్

పదేండ్ల మోడీ పాలన ప్రజా సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని ఎమర్జెన్సీ నియమించిన నియంతృత్వం రాజ్యాంగ మౌలిక సూత్రాలైన ప్రజాస్వామ్యం లౌకిక విలువలు మీద దాడి చేస్తున్నారని సీపీఐ(ఎం) ముషీరాబాద్ నియోజకవర్గం కార్యదర్శి మద్యల దశరథ్ అన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ ని గెలిపించాలని మత విద్వేషాలు ప్రేరేపిస్తున్న బీజేపీని ఓడించాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ముషీరాబాద్ నియోజకవర్గంలోని ముషీరాబాద్ డివిజన్ అంబేద్కర్ నగర్, భరత్ నగర్, మొరం బంధ బాపూజీ నగర్ బస్తీలలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) ముషీరాబాద్ నియోజకవర్గం కార్యదర్శి మద్యల దశరథ్ హాజరై మాట్లాడుతూ 13న జరిగే పార్లమెంటు ఎన్నికలలో బీజేపీని దాని మిత్ర పక్షాలను ఓడించాలని కోరారు. మతం పేరుతో రాముడి పేరుతో ప్రజల దృష్టిని మరలిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) ముషీరాబాద్ డివిజన్ కమిటీ సభ్యులు ఏ శ్రీరాములు, ఈ ఏకే భాష, నరేష్, మహేష్ , రాఘవేందర్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

పద్మారావు గౌడ్ గెలుపునకు కృషి

- ఎమ్మెల్యే ముఠా గోపాల్



నవతెలంగాణ-ముషీరాబాద్

సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్ గెలుపునకు ప్రతి కార్యకర్త అలుపెరుగకుండా కృషి చేస్తున్నారని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. గురువారం నియోజకవర్గంలోని అడిక్‌మెట్ డివిజన్‌లో కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి జరిగిందన్నారు. ప్రజలు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని బలంగా కోరుకుంటున్నారని ప్రచారంలో ప్రజల వద్ద నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. కార్యకర్తలలో నూతన ఉత్సాహం వచ్చిందని పద్మారావు గౌడ్ గెలుపునకు కృషి చేస్తున్నారన్నారు. ముషీరాబాద్ నుంచి అత్యధిక మెజారిటీ అందిస్తామని తెలిపారు. అభివృద్ధిని చూసి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ బల్ల శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సురేందర్, మచ్చ కుర్తి ప్రభాకర్, నాయకులు నేత శ్రీనివాస్, బొట్టు శ్రీనివాస్, రవి యాదవ్, సత్యనారాయణ, తదితర నాయకులు పాల్గొన్నారు.

వికలాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ మ్యానిఫెస్టోలో పొందుపరచడం హర్షనీయం

- డెవలప్మెంట్ సొసైటీ ఆఫ్ డెఫ్ జాతీయ కన్వీనర్ వల్లభనేని ప్రసాద్, కో కన్వీనర్ కాటమోని వెంకటేష్ గౌడ్



నవతెలంగాణ-ముషీరాబాద్

కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల మేనిఫెస్టోలో వికలాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ప్రకటించడం హర్షనీయమని డెవలప్మెంట్ సొసైటీ ఆఫ్ డే జాతీయ కన్వీనర్ వల్లభనేని ప్రసాద్, కో కన్వీనర్ కాటమోని వెంకటేష్ గౌడ్‌లు అన్నారు. ఈ మేరకు ఇండియా కూటమికి మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. గురువారం బాగ్‌లింగంపల్లిలోని డెవలప్మెంట్ సొసైటీ ఆఫ్ డెఫ్ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర నాయకుల సమాశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి జాతీయ కన్వీనర్ వల్లభనేని ప్రసాద్, కో కన్వీనర్ కాటమోని వెంకటేష్ గౌడ్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వికలాంగులు వివిధ సంఘాలకు చెందిన వికలాంగులు ఇండియా కూటమికే మద్దతు ఇచ్చేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఏఐసీసీ కాంగ్రెస్ పార్టీ వికలాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ మేనిఫెస్టోలో పొందుపరచడం వికలాంగుల సమస్యలు సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ, ఇమ్రాన్ ఖాన్, ఉద్దీన్, తదితర నాయకులు పాల్గొన్నారు.

చివరి 72 గంటలు కీలకం



- స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించాలి
- హైదరాబాద్ నియోజకవర్గం జనరల్ అబ్జర్వర్ పీఐ శ్రీవిద్య

నవతెలంగాణ-సిటీబ్యూరో

పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియలో చివరి 72 గంటలు చాలా కీలకమైనవని, ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, ప్రశాంతంగా జరిగేలా పగడ్బందీగా నిర్వహించాలని హైదరాబాద్ నియోజకవర్గ జనరల్ అబ్జర్వర్ పిఐ శ్రీవిద్య అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏ ఆర్ ఓ, ఏసీపి, నోడల్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికలలో చివరి 72 గంటలు, 48 గంటలు, 24 గంటలు చాలా కీలకమైనవని, ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, ప్రశాంతంగా జరుగేలా ఏఆర్‌ఓలు, ఏసీపీలు, పోలింగ్ సిబ్బంది పగడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో కనీస మౌలిక వసతులు ఫర్నిచర్, తాగునీరు, కరెంటు, టాయిలెట్స్, షామియానా, కూలర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికల విధులలో ఉన్న పోలింగ్ సిబ్బందికి భోజన ఏర్పాట్లు చేయాలన్నారు. స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్(ఎస్ఓపీ) కచ్చితంగా అనుసరించాలని, ఎఫ్ఎస్ టి, ఎస్ఎస్ టి, ఎమ్‌సీసీ, పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. హైదరాబాద్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఈవీఎంల నిర్వహణకు సంబంధించిన ప్రతి అంశాన్ని వీడియోగ్రాఫీ చేయాలని అన్నారు. ఈవీఎంల నిర్వహణ జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌లో సెక్యూరిటీ ఉండేలా చూడాలన్నారు. ఈవీఎంలు స్ట్రాంగ్ రూముల వరకు జాగ్రత్తగా వీడియోగ్రఫీ చేయాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో, రిసెప్షన్ సెంటర్‌లలో కౌంటర్ వారీగా ఈవీఎంలను తీసుకోవాలని చెప్పారు. మే 11సాయంత్రం 5.00 గంటల నుండి మే13 సాయంత్రం 6.00 గంటల వరకు ఎలాంటి రాజకీయ ప్రచారం, పాదయాత్రలు జరగకుండా చూడాలని, ప్రచార సామాగ్రి సీజ్ చేయాలని, మద్యం దుకాణాలు మూసివేయాలని అన్నారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల మేరకు కచ్చితంగా అమలు చేయాలన్నారు. ఈవీఎం మెషిన్లను పోలింగ్ కేంద్రాలకు తీసుకువెళ్లే వాహనాల పరిస్థితిని(కండిషన్) ముందుగానే సెక్టోరల్ అధికారులు పరిశీలించాలన్నారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రానికి 200 మీటర్ల వరకు ఎవరూ గూమికూడా వద్దని,100 మీటర్ల లోపు నిలబడకుండా ఏ ఆర్ ఓ లు, పోలీస్ అధికారులు చూడాలని అన్నారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాల వద్ద ప్రింటర్ లను అనుమతించ వద్దని, పోలింగ్ కేంద్రాలలో గుర్తింపు కార్డులు లేకుండా అనుమతించ వద్దనితెలిపారు. శాంతి యుతంగా ఎన్నికలు నిర్వహణ జరిగేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో డీసీపీ స్నేహ మెహ్రా, డీఆర్ఓ వెంకట చారి, ఏఆర్‌ఓలు, ఏసీపీలు, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్‌కు వడ్డెర సంక్షేమ సంఘం సంపూర్ణ మద్దతు'



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తమ వడ్డెర సామాజిక వర్గం సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతు ఇచ్చి గెలిపించుకుంటామని అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గుంజ శ్రీనివాస్ ప్రకటించారు. ఈ మేరకు గురువారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గుంజ శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో 29 రాష్ట్రాల్లో వడ్డెర్లు లక్షల సంఖ్యలో ఉన్నారని, రాష్ట్రంలో దాదాపు 30 లక్షల మంది వడ్డెర్లు ఉన్నారన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం తమ జనాభాను కేవలం 2 లక్షలుగా గుర్తించి తీవ్ర అన్యాయం చేసిందన్నారు. రాళ్లు కొట్టడం, భవన నిర్మాణం, మట్టి పని చేస్తూ జీవనం కొనసాగిస్తూ వడ్డెర్లు విద్య, ఉద్యోగ, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో పూర్తిగా వెనుకబడి ఉన్నారని, తమను ఎస్టీ జాబితాలో చేర్చకుండా బీసీ జాబితాలో బీసీ (ఏ) గ్రూప్ లో చేర్చడం వల్ల అన్ని విధాలుగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం ఎ.రేవంత్ రెడ్డిని కలిసి విన్నవించగా తమను ఎస్టీ జాబితాలో తప్పకుండా చేర్చి, వడ్డెర్ల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డెర్ల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. అనంతరం అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు వేముల లక్ష్మణ్, మహిళా విభాగం జాతీయ అధ్యక్షురాలు వి.తిరుమల దేవి మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు చెందిన వడ్డెర్లను ఎస్టీ జాబితాలో కలపడంతో పాటు ప్రత్యేక కార్పొరే షన్, మైనింగ్‌లో వడ్డెర సొసైటీలకు 30శాతం రిజర్వేషన్లు కల్పించాలని, వడ్డెర్లకు రాజకీయ ప్రాతినిధ్యం లేనందు వల్ల ఎమ్మెల్సీ పదవులను కేటాయించాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం జాతీయ ఉపాధ్యక్షులు కుంచాల వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి ఎస్. వెంకటేష్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రేపని గిరిబాబు, కార్మిక విభాగం అధ్యక్షులు ఎస్.గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆటో కార్మికులకు నెలకు రూ.15 వేలు ఇవ్వాలి



- బీఆర్‌టీయు ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వేముల మారయ్య

నవతెలంగాణ-ముషీరాబాద్

ఆటో కార్మికులకు నెలకు రూ.15 వేలు ఇవ్వాలని బీఆర్‌టీయు ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వేముల మారయ్య డిమాండ్ చేశారు. గురువారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బీఆర్‌టీయు ఆటో యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు వేముల మారయ్య హాజరై మాట్లాడుతూ ఆటో కార్మికులను కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వచ్చిన తరువాత ఉచిత బస్సు పథకంతో ఆటో కార్మికుల నడ్డి విరిచారని ఆటో కార్మికుల కుటుంబాలు రోడ్డున పడి రాష్ట్ర వ్యాప్తంగా అనేకమంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. ఆటో కార్మికులకు సంవత్సరానికి రు.12వేల పథకాన్ని అమలు చేస్తామని అధికారికంగా (యాడ్ ద్వారా) ప్రకటించారు. కానీ నెలకి రూ.15వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను తుంగలో తొక్కి ఆటో డ్రైవర్ల సమస్యలను పట్టించుకోకుండా మోసపూరిత హామీలు ఇచ్చి ఆటో డ్రైవర్లను మరొకసారి మోసగించాలన్నారు. ఈ సమావేశంలో పోలె నిరంజన్, రమేష్ , యస్. రామకృష్ణ అహ్మద్, డి.శ్రీనివాస్ మారయ్య, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు మా పూర్తి మద్దతు

- రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కనకం కొమరెల్లి



నవతెలంగాణ-ముషీరాబాద్

సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ పూర్తి మద్దతు ప్రకటిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కనకం కొమరెల్లి అన్నారు. గురువారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో అధ్యక్షులు కనకం కొమురెల్లి హాజరై మాట్లాడుతూ 2014 ముందు నాటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉమ్మడి రాష్ట్ర - ప్రభుత్వం శేర్లింగంపల్లి గోపాలపల్లి గ్రామంలోని సర్వే నెంబర్ 36, 37 లలో 425 ఎకరాల ప్రధాన ఉద్యోగ సం ఘాల సభ్యులకు కేటాయించిందని తెలిపారు. 2014లో అక్రమంగా నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ స్థలాన్ని వెనక్కి తీసుకుందని ఆరోపించారు. తమకు న్యాయం చేయాలని అనేక పర్యాయాలు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కలిసి విన్నవించడానికి చేసిన ప్రయత్నాలు సఫలం కాలేదని విచారం వ్యక్తం చేశారు. నాడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కేటాయించిన ఈ ప్లాట్లు తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతనే తమకు వస్తాయని విశ్వాసంతో ఉన్నామని గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు ఎన్నికల్లో ఓట్లు వేశామని ఆయన తెలిపారు. తమ సమస్యపై రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి విన్నవించామని తమ సమస్యపై పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందించారని ఆయన వివరించారు. ఈ ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తూము అశోక్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ సూర్యకళ, వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాలస్వామి, ఈసీ మెంబర్లు లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

టీఎన్జీవో ఆధ్వర్యంలో క్యాన్సర్ ఆస్పత్రిలో అన్నదానం



నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు అసద్ అన్వర్, మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ సయ్యద్ మజీదుల్లా హుస్సేనీ (ముజీబ్) ఆధ్వర్యంలో గురువారం మెహదీ నవాబ్ జంగ్ క్యాన్సర్ ఆస్పత్రి ఆవరణలో సుమారు 600 రోగుల సహాయకులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ముజీబ్ మాట్లాడుతూ వేదాలలో, ఖురాన్ షరీఫ్ గ్రంథాలలో అన్నదాన కార్యక్రమానికి చాలా ఆదరణ ఉన్నదని తెలిపారు. తన తల్లిదండ్రుల పేరు మీద క్యాన్సర్ ఆస్పత్రికి చికిత్స కోసం వచ్చే రోగుల సహాయకులకు అన్నదాన చేయడంతో తన జీవితం ధన్యమైం దన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ కె. ఆర్.రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు కుర్రాడి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి వైదిక్ శాస్త్రా, ఈసీ మెంబర్లు బొలిగిద్ద శంకర్, శ్రీధర్ నాయుడు, ఏపీఆర్ఓ మహమ్మద్ వహీద్, మొహమ్మద్ ముస్తఫా షరీఫ్ ,హబీబ్ చావూస్, ఆస్పత్రి యూనిట్ సభ్యులు చంద్రశేఖర్, జూనియర్ శివ, మిత్రులు ఉస్మాన్ అలీ ఉస్మాని రామకష్ణ రెడ్డి పాల్గొన్నారు.

'కాంగ్రెస్‌కు వాయిస్ ఆఫ్ క్రిస్టియన్ యూనిటీ సంపూర్ణ మద్దతు'



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

రాష్ట్రంలో జరగనున్న లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తమ సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని వాయిస్ ఆఫ్ క్రిస్టియన్ యూనిటీ ప్రకటించింది. గురువారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో యూనిటీ ప్రధాన కార్యదర్శి డా.రాధా మాథ్యూస్, బిషప్ లు సింగం విల్సన్, ముల్కల భాస్కర్, సుధాకర్, సామ్యేల్ జాన్, ఆనంద్ కుమార్, రేవరెండ్ కె.సిన్హా, డా.వి.కె.హెంద్రీ, బ్రదర్ అడమ్ రాజు, పొలిటికల్ అడ్వైజర్ డి.డి.వెంకట్ రాజు తదితరులు మాట్లాడుతూ దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, మణిపూర్, ఛత్తీస్ ఘడ్ తదితర రాష్ట్రాలలో క్రైస్తవులపై దాడులు, చర్చిల ధ్వంసం, మహిళలు, పిల్లలపై అత్యాచారాలు, దాడుల హింసాకాండను అరికట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 40 లక్షల మంది క్రైస్తవుల ఓటు బ్యాంకు ఉందని, తమను అన్ని ప్రభుత్వాలు, పార్టీలు ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుంటున్నాయే తప్ప తమ డిమాండ్లు, సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు.మన దేశం అత్యాచారాల్లో 7వ స్థానంలో ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మతఛాందస వాదానికి తాము వ్యతిరేకమని, అంతే తప్ప ఏ మతంపై తమకు ఎలాంటి ద్వేషం లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, క్రైస్తవులు ఒక తాటిపైకి వచ్చి సెక్యులర్ పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.మొదటి నుంచి క్రైస్తవులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉందని గుర్తు చేశారు.జై శ్రీరామ్ పేరుతో బీజేపీ, ఆర్ఎస్ఎస్ క్రైస్తవులపై దాడులకు పాల్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ లోక్ సభ ఎన్నికల్లో బీజేపీని ఓడించకపోతే ప్రజాస్వామ్యం కనుమరుగైపోతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో యూనిటీ లీగల్ అడ్వైజర్ సిహెచ్.సునీల్, ప్రతినిధులు జవహర్ కెనడీ, రెబెక్ కిషోర్, గ్రేస్ వనీలా తదితరులు పాల్గొన్నారు.

'పద్మారావుగౌడ్‌ను గెలిపించుకుంటాం'

- జెమినిస్తాన్‌పూర్, ముషీరాబాద్, పార్శిగుట్ట గౌడ సంఘాల నాయకులు



నవతెలంగాణ-ముషీరాబాద్

పద్మారావుగౌడ్‌ను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని జెమినిస్తాన్ పూర్, ముషీరాబాద్, పార్శిగుట్ట గౌడ సంఘాల నాయకులు స్పష్టం చేశారు. గురువారం రాంనగర్‌లో సంఘాల నాయకులు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో పొలగొనీ లక్ష్మణ్ గౌడ్, పరకాల రజని కాంత్ గౌడ్, హరిశంకర్ గౌడ్, రాము గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రమేష్ గౌడ్, దయానంద్ గౌడ్, బాల మల్లేష్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్, బీజేపీ పార్టీల అభ్యర్థులకు డిపాజిట్లు కూడా రావన్నారు. పద్మారావుగౌడ్‌కు రోజు రోజుకు ప్రజాదరణ పెరుగుతుందన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్‌లో పద్మారావుగౌడ్‌ను భారీ మెజారిటీతో గెలిపిస్తామన్నారు. గౌడ్‌లకే కాకుండా అన్ని వర్గాల పేదల మనిషి పద్మారావుగౌడ్ అని అన్నారు. గౌడ్‌లకు న్యాయం కేసీఆర్ సిఎంగా ఉన్న సమయంలో జరిగిందన్నారు. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు పద్మారావుగౌడ్ దరిదాపున కూడా పోటీలో ఉండరన్నారు.

ఇంటర్మీడియట్‌లో వివిధ కోర్సులకు దరఖాస్తుల స్వీకరణ..



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ఇంటర్మీడియట్ అడ్మిషన్లకు విద్యార్థుల నుంచి వివిధ కోర్సులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు నాంపల్లి మౌలానా ఆజాద్ మెమోరియల్ ప్రభుత్వ మోడల్ జూనియర్ బాలికల కళాశాల ప్రిన్సిపల్ పి.దుర్గా తెలిపారు. గురువారం నాంపల్లిలోని మౌలానా ఆజాద్ మెమోరియల్ ప్రభుత్వ మోడల్ జూనియర్ బాలికల కళాశాలలో విద్యార్థినిలకు ఇంటర్మీడియట్ దరఖాస్తుల ఫారాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వివిధ కోర్సుల్లో చేరేందుకు విద్యార్థులకు దరఖాస్తు అందించి స్వీకరిస్తున్నట్లు తెలిపారు. తమ కళాశాలలో తెలుగు, ఇంగ్లీష్ , ఉర్దూ మీడియాలు ఉన్నాయన్నారు. విద్యార్థులు ఎంపీసీ, బైపీసీ, సీఇసీ, హెచ్ఇసీ కోర్సులు ఉన్నాయని ఈ కోర్సుల్లో చేరే విద్యార్థులు కళాశాలలో దరఖాస్తులు పొంది దరఖాస్తు ఫారంలో తాము ఏ కోర్సులలో చేరాలనుకుంటున్నారో ఆ కోర్సు వివరాలను దరఖాస్తులో వ్రాసి, దరఖాస్తుతో పాటు ఎస్ఎస్‌సీ మార్కుల మెమో, రెండు పాస్ ఫోటోలు, ఫోన్ నెంబర్, ఆధార్ కార్డుతో జత చేసి కళాశాలలో అందజేయాలని సూచించారు. జూన్ 30వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరిస్తామన్నారు. అలాగే ఒకేషనల్ కోర్సులు ఎంఎల్‌టి, ఓఎ, పీఎస్ టిటి, సిజీటి, ఈఎన్‌సిటి, సిఎస్ కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. విద్యార్థులకు తమకు నచ్చిన కోర్సులో చేరవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది శ్రీనివాస్, లక్ష్మీకాంత్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పేద వర్గాలకు న్యాయం చేయడంలో న్యాయ వ్యవస్థ పూర్తిగా విఫలం

- అఖిల భారత వెనకబడిన ప్రజల సునామీ పార్టీ జాతీయ అధ్యక్షులు సి.హెచ్.భూపాల్ గౌడ్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వంటి వెనకబడిన పేద వర్గాలకు న్యాయం చేయడంలో భారతీయ న్యాయ వ్యవస్థ పూర్తిగా విఫలమైందని అఖిల భారత వెనుకబడిన ప్రజల సునామీ పార్టీ, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి సి.హెచ్.భూపాల్ గౌడ్ విమర్శించారు. గురువారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతీయ న్యాయ వ్యవస్థ ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు వంద శాతం వ్యతిరేకంగా ఉందని ఆరోపించారు. కేవలం అగ్రవర్ణాలకే అనుకూలంగా వ్యవహరిస్తుందన్నారు. బీసీలను మోసం చేస్తున్న బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ఓట్లు వేయకూడదని ఆయన సూచించారు.బీసీలకు రాజ్యాధికారమే లక్ష్యంగా తమ పార్టీ ముందుకెళుతుందన్నారు.ఈ ఎన్నికల్లో తమ పార్టీ విజయం సాధిస్తే అవినీతి రహిత సమాజాన్ని నిర్మిస్తామన్నారు.రాజ్యాంగాన్ని రచించింది అంబేద్కర్ కాదని, బ్రాహ్మణ సమాజం చెప్పిన విధంగా అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని ఆరోపించారు.ప్రస్తుతం న్యాయ వ్యవస్థ రాజకీయ నాయకులకు అండగా నిలుస్తుందని, న్యాయ వ్యవస్థపై ప్రజలకు నమ్మకం పోయే పరిస్థితులు ఏర్పడ్డాయని ఆరోపించారు.న్యాయ వ్యవస్థలో అవినీతిని నిర్మూలించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని ఆయన ఆరోపించారు.ఈ పార్లమెంట్ ఎన్నికల్లో సికింద్రాబాద్ నియోజకవర్గ స్థానం నుంచి ఉంగరం గుర్తుతో పోటీ చేస్తున్న తనకు ప్రజలు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు.

రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి



నవతెలంగాణ-అల్వాల్

మచ్చ బొల్లారం డివిజన్‌లోని ఏడు గుళ్ళు నుండి ప్రారంభమైన పాదయాత్ర రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని పాదయాత్ర నిర్వహించారు. మచ్చ బొల్లారం ఏడు గుళ్ళు నుండి ప్రారంభమైన పాదయాత్ర డైరీ ఫార్మ్ రోడ్ అంబేద్కర్ నగర్ వరకు కొనసాగుతుందని తెలిపారు. ముఖ్య అతిథిగా మల్కాజ్గిరి ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. వారి వెంట శ్రీధర్ గౌడ్, కార్పొరేటర్లు శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబిత, అనిల్ కిషోర్ స్థానిక నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, డోలి రమేష్, మల్లేష్ గౌడ్, ఢిల్లీ పరమేష్ , శ్రీనివాస్, లక్ష్మణ్ యాదవ్, శోభన్ బాబు, రమేష్, యాదగిరి గౌడ్, సరిత , రమేష్ , సులోచన, శ్రీనివాస్, హరిత ముదిరాజ్ వర్ష, సుభాషిని, శ్రీమతి రెడ్డి తదితరులున్నారు.

ఉద్దేమర్రిలో జోరుగా కాంగ్రెస్ ప్రచారం



నవతెలంగాణ-శామీర్‌పేట:

పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా గురువారం మల్కాజిగిరి పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డికు మద్దతుగా మూడుచింతలపల్లి మండలంలోని ఉద్దేమర్రి గ్రామంలో కాంగ్రెస్ శ్రేణులు జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు, అమలు చేస్తున్న తీరును ప్రజలకు వివరిస్తూ గడపగడపకు తిరిగి కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేమూరి విష్ణు గౌడ్, వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ పట్ట బాల్ నర్సింహా, మాజీ ఉప సర్పంచ్ శ్రవణ్ కుమార్, నల్ల ప్రభాకర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు తునికి వెంకటేష్, రాజిరెడ్డి, లక్ష్మణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలకు బూత్ కమిటీ సభ్యులు సన్నద్ధంగా ఉండాలి



నవతెలంగాణ-కాప్రా

ఎన్నికలకు బూత్ కమిటీ సభ్యులు సన్నద్ధంగా ఉండాలని, ఎమ్మెల్యే ఎన్నికల్లో ఓటేసిన బీఆర్ఎస్ అభిమానులందరితో తిరిగి అదే విధంగా ఓటు వేయించాలని కాంగ్రెస్ , బీజేపీకి ఓటు వేసిన వారిని కూడా బీఆర్ఎస్‌కు ఓటు వేసే విధంగా ప్రచారం చేయాలని గ్రేటర్ బీఆర్ఎస్ నాయకులు సాయి జన శేఖర్ అన్నారు. నాచారంలో మొత్తం 300 మంది బూత్ లెవెల్ కమిటీ సభ్యులతో గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమీపిస్తున్న సమయంలో పార్టీ నాయకులు కార్యకర్తలు హుషారుగా పనిచేయాలన్నారు. నాచారంలో కార్పొరేటర్, ఎమ్మెల్యే బీఆర్ఎస్ అని, రాబోయే ఎంపీ కూడా బీఆర్ఎస్ పార్టీ అయి ఉండాలని ఆకాంక్షించారు. లక్ష్మారెడ్డి గెలుపులో నాచారం ముఖ్య భూమిక పోషించాలని కోరారు. కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ మీకు ఎలాంటి సమస్యలున్న తన శక్తివంతం లేకుండా పనిచేస్తారని, అలాగే శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి మీకు ఏ ఆపద వచ్చినా ఏ కష్టం వచ్చినా ఎల్లవేళలా మీ వెంట ఉంటాడని తెలియజేశారు.

మల్లాపూర్ డివిజన్‌లో కార్పొరేటర్ ప్రచారం



నవతెలంగాణ-కాప్రా

బీఆర్ఎస్ మల్కాజిగిరి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ గురువారం కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి బ్యాంక్ కాలనీ, బాబానగర్, చాణక్యపురి, గోకుల్ నగర్ భవాని నగర్, మే ఫ్లవర్ పార్క్, జనప్రియ టౌన్షిప్, గ్రీన్ హిల్స్ కాలనీలల్లో ఓటర్లను అభ్యర్థిస్తూ ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా స్థానిక కాలనీల్లో చేసిన అభివద్ధి పనులను తెలియజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'అన్ని వర్గాలను ఆకట్టుకున్న కాంగ్రెస్'



నవతెలంగాణ-కాప్రా

కొద్ది రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకున్నదని చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ అన్నారు. గురువారం మోడీ బంగ్లోస్ అసోసియేషన్ వారితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో మీరు మద్దతు ఇచ్చారు... ఇపుడు కూడా మీరు మద్దతు ఇవ్వాలని కోరారు. ఎలాంటి సమస్యలున్న తీరుస్తామని హామీనిచ్చారు. రేవంత్ రెడ్డి చేస్తున్న అభివద్ధితో రానున్న రోజుల్లో దేశంలో అగ్రగామిగా తెలంగాణ ఉంటుందన్నారు. ఆరుగ్యారంటీలు ఆరు సద్గుణాలు కలిగిన ప్రజా ప్రభుత్వం మన కాంగ్రెస్ ప్రభుత్వం అని, సునీతా మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మోడీ బంగ్లోస్ ప్రెసిడెంట్ చెన్నం గోపి , జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్ , కార్య వర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థి ఎన్నికల ప్రచారం



నవతెలంగాణ-కాప్రా

ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి మహమ్మద్ జహంగీర్ పాషా కాప్రా డివిజన్, సాయిబాబా నగర్ నుంచి భారీ ర్యాలీతో పాదయాత్ర నిర్వహించారు. సీనియర్ నాయకులు శ్రేణులతో కలిసి వార్డు లోని ప్రతీ ఇంటికి వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని, డోర్ స్టిక్కర్స్ వేస్తూ కర పత్రాలు పంచుతూ ప్రచారం చేశారు. కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమ శేఖర్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, పార్టీ డివిజన్ అధ్యక్షులు సుడుగు మహేందర్ రెడ్డి, కాసం మహిపాల్ రెడ్డి గిరి బాబు, సీనియర్ నాయకులు నవీన్ గౌడ్, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-ఘట్కేసర్

ఘట్కేసర్ మండలంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం వెంకటాపురం చౌదరిగుడ గ్రామాలలో డోర్ టు డోర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్నం తరుణ్ గౌడ్, జిల్లా కార్యదర్శి బండ్లగూడ క్రాంతి గౌడ్, మేడ్చల్ నియోజకవర్గ అధ్యక్షుడు కొత్త శశాంత్ గౌడ్, బి బ్లాక్ ప్రెసిడెంట్ వేముల మహేష్ గౌడ్, కాంగ్రెస్ ఘట్కేసర్ మండల అధ్యక్షుడు కర్ర రాజేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పరమేష్ యాదవ్,పెంటయ్య పోషయ్య, గడ్డి నరసింహా, నిరుడు వెంకటేష్ ,ఉదారి శ్రీధర్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఇంకుడు గుంతల నిర్మాణంపై ఎండీ సమీక్ష



నవతెలంగాణ-సీటీబ్యూరో

వాటర్ ట్యాంకర్ల డిమాండ్ అధికంగా ఉన్న ప్రాంతాల్లో ఇంకుడు గుంతల నిర్మాణం కోసం జలమండలి చేస్తున్న సర్వే కొనసాగుతోందని ఎండీ సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఇం కుడు గుంతల సర్వేపై ఆయన ప్రధాన కార్యాలయంలో గురువారం సమీక్షించారు. ఈ వేసవిలో నగరంలోని దాదాపు 30 వేలకు పైగా కుటుంబాలు అధికంగా వాటర్ ట్యాంకర్లు బుక్ చేసుకున్నారన్నారు. దీనికి కారణం వారి ప్రాంతాల్లో భూగర్భ జలాలు అడుగంటిపోవడమే అని చెప్పారు. ఆ ప్రాంతాల్లో మళ్లీ ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా ఉండేందుకు మొత్తం 18 స్వచ్ఛంద సంస్థల ద్వారా జల మండలి ఇంకుడు గుంతల సర్వే చేపట్టిందన్నారు. ఈ స్వచ్ఛంద సంస్థలకు చెందిన ప్రతినిధులు ఇప్పటికే 2500లకు పైగా కుటుంబాల్లో ఇంకుడు గుంతల నిర్మాణంపై సర్వే చేశారని తెలిపారు. వీరంతా ఆయా కుటుంబాలకు ఇంకుడు గుంతల నిర్మాణం ఆవశ్యకత, అవగాహన కల్పించారని పేర్కొన్నారు. ఈ వివరాల్ని ప్రత్యేక యాప్‌లో నమోదు చేశారని వివరించారు. ఈ సమీక్షలో రెవెన్యూ డైరెక్టర్ వీఎల్ ప్రవీణ్ కుమార్, ఇంకుడు గుంతల ప్రత్యేకాధికారి జాల సత్యనారాయణ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

వేసవికాలంలో ప్రజలు విద్యుత్ పొదుపును బాధ్యతగా భావించాలి

- సుల్తాన్ బజార్ విద్యుత్ ఏఈ విశాలాక్షి

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

వేసవికాలంలో వినియోగదారులు విద్యుత్ పొదుపు ను బాధ్యతగా భావించాలని సుల్తాన్ బజార్ విద్యుత్ ఏఈ విశాలక్ష్మి అన్నారు. గురువారం సుల్తాన్ బజార్ లోని విద్యుత్ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ.. సుల్తాన్ బజార్ విద్యుత్ సెక్షన్ పరిధిలో 16 వేల విద్యుత్ కనెక్షన్‌లు ఉన్నాయని తెలిపారు. ప్రజలు విద్యుత్ పొదుపు చేయడం వల్ల విద్యుత్ భారం తగ్గుతోందన్నారు. విద్యుత్ వినియోగం ప్రధానంగా గృహావసరాలు, పారిశ్రామిక రంగాలకు పెద్ద మొత్తంలో ఉంటుందన్నారు. వేసవికాలం మొదలుకావడంతో ఎండలు మండిపోతున్నాయి అన్నారు. దీంతో విద్యుత్ వినియోగం రోజురోజుకూ పెరుగుతోందని తెలిపారు. వేసవిలో ప్రజలు ఏసీలు, కూలర్లు, ఫ్రిజ్‌లు, ఫ్యాన్ల వంటి విద్యుత్ పరికరాలను విస్తృతంగా వాడుతుండడంతో విద్యుత్ వినియోగం పెరుగుతోందని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సకాలంలో తమ విద్యుత్ పెండింగ్ బిల్లులను చెల్లించాలని సూచించారు. విద్యుత్ సమస్యలు తలెత్తితే 9490619830, 94408129666 ఈ నెంబర్లను సంప్రదించాలని విద్యుత్ వినియోగదారులకు సూచించారు.

మేడ్చల్ మున్సిపల్ చైర్ పర్సన్‌పై అవిశ్వాస తీర్మాన నోటీసు



నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపిక నర్సింహ రెడ్డి పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని కోరుతూ గురువారం 16 మంది కౌన్సిలర్లు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నోటీసు అందజేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ భర్త మర్రి నర్సింహారెడ్డి బుధవారం కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డిని వారి నివాసంలో కలసి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు చర్చలు జరిపారు. కాగా మున్సిపల్ చైర్ పర్సన్ కాంగ్రెస్‌లోకి వస్తున్నారని వార్తలు రావడంతో వారి రాకను కాంగ్రెస్ మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాఘవేంద్ర గౌడ్,కౌన్సిలర్ చాపరాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రొయ్యపల్లి మల్లేష్ గౌడ్ తీవ్రంగా వ్యతిరేకిస్తూ ప్రకటన విడుదల చేశారు. మర్రి దీపికా నర్సింహారెడ్డి కాంగ్రెస్‌లోకి రావడానికి మెజార్టీ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు వ్యతిరేకిస్తున్నారన్నారు. దీనికి కారణం గత బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో విచ్చలవిడిగా యధేచ్చగా అవినీతి అక్రమాలకు పాల్పడ్డా రని ఆ చెడ్డ పేరు కాంగ్రెస్‌కు వస్తుందనే వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. ఆ మరుసటిరోజే మున్సిపల్ చైర్ పర్సన్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని నోటీసులు ఇచ్చారు. అవిశ్వాసానికి నోటీస్ ఇచ్చిన వారిలో వైస్ చైర్మెన్ చీర్ల రమేష్ కురుమ, కౌన్సిలర్లు వీరమల్ల మానస శ్రావణ్ కుమార్ గుప్తా,రొయ్యపల్లి సరితా మల్లేష్ గౌడ్, జాకట దేవరాజ్, పెంజర్ల స్వామి యాదవ్, రామన్నగారి మణికంఠ గౌడ్, సముద్రం సాయికుమార్, నడికొప్పు నాగరాజు ముదిరాజ్ (చాపరాజు),బత్తుల శివ కుమార్ యాదవ్, పానుగంటి సుహాసిని,బత్తుల ప్రియాంక మధుకర్ యాదవ్, జంగా హరికష్ణ యాదవ్,పాలకుర్తి భవాని రాఘవేందర్ గౌడ్,నారెడ్డి కష్ణవేణి రవీందర్ రెడ్డి, సాటే మాధవి నరేందర్ వంజరి, కౌడే మహేష్ ఉన్నారు.

ఎంపీ ఆర్.కృష్ణయ్యపై దాడి హేయమైన చర్య

- బీసీ యువ జాన సంఘం జాతీయ అధ్యక్షులు గువ్వల భరత్



నవతెలంగాణ-ముషీరాబాద్

రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్యపై దాడి హేయమైన చర్య దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని బీసీ యువ జాన సంఘం జాతీయ అధ్యక్షులు గువ్వల భరత్ విద్య నగర్ బీసీ భవన్ నుంచి ప్రతిక ప్రకటన ద్వారా తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్.కృష్ణయ్య పై దాడి చేశారన్నారు. ఆర్.కృష్ణయ్య పై దాడి యావత్ బీసీ సమాజంపై దాడిగా పరిగణిస్తున్న అన్నారు. ఇలాంటి పిరికిపంద రాజకీయాలు చేస్తే ఎవరూ భయపడరని ప్రజలు మాపై చూపిస్తున్న ఆదరణ తట్టుకోలేక ఎలాగైనా మమ్మల్ని హతమార్చాలని ఇలాంటి రాళ్ల దాడులు చేస్తున్నారు అని మండి పడ్డారు. ప్రతి ఒక్కరు దానిని ఖండించాలన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి



- సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జీ. దామోదర్ రెడ్డి

నవతెలంగాణ-కాప్రా

కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి జీ. దామోదర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ మల్కాజిగిరి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో నాచారం, హెచ్ఎమ్ టీ నగర్, బాపూజీ నగర్, వెంకటేశ్వర నగర్ తదితర ప్రాంతాల్లో కరపత్రాలను ఓటర్లకు పంచుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దామోదర్ రెడ్డి మాట్లాడుతూ భారత్ స్వాతంత్య్రం సిద్ధించి 75 ఏండ్లు గడిచినా ప్రజల జీవితాల్లో మాత్రం ఆశించిన మార్పు రాలేదన్నారు. కేంద్రంలో మోడీ సర్కారు 2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దేశంలో పరిస్థితులు దారుణంగా మారాయని తెలిపారు. దేశ ఆర్థికాభివద్ధి మేడిపండు చందంగా తయారైందన్నారు. సంపన్నులు మరింత సంపన్నులుగా అందనంత స్థాయికి ఎదుగుతున్నారని, పేదలు మాత్రం మరింత పేదరికంలోకి కూరుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లోనైనా ప్రజలు ఆలోచించి ఓటు వేసి.. తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి.సత్య ప్రసాద్, సీపీఐ నియోజకవర్గ నేతలు కపాకర్, శోభ, రాజేశ్వరి, కిష్టమ్మ, శివాని, లలిత, నీలంబరి,యాకమ్మ, రాంబాబు, నాగలక్ష్మి, విజయ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ ఎంపీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలి

- ఏఐవైఎఫ్ నాయకుల ప్రచారం



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థికి హస్తం గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపి ంచాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ప్రధాన కార్యదర్శి నెర్లకంటి శ్రీకాంత్, కల్లూరు ధర్మేంద్ర పిలుపునిచ్చారు. ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా హైదరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి వలి ఉల్లా సమీర్ మద్దతుగా గురువారం గోషామహల్, కోఠి, సుల్తాన్ బజార్ ప్రాంతాల్లో ఓటర్లకు కరపత్రాలను పంచుతూ ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో మే13న జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్, మాజీద్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-మేడ్చల్

బీఆర్ఎస్ మల్కాజిగిరి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మేడ్చల్ మండల అధ్యక్షులు దయానంద్ యాదవ్ కోరారు. గురువారం మండల పరిధిలోని రావల్ కోల్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. దయానంద్ యాదవ్ మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని రాబందుల పాలు చేయకుండా, రాష్ట్రం కోసం ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాటం చేసిన కేసీఆర్‌కు అండగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాల వల్ల రాష్ట్రంలో ప్రజలు సుఖ సంతోషంగా ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వెంకటేశ్,మాజీ సర్పంచ్‌లు రాజమల్లారెడ్డి, మహేందర్ ముదిరాజ్, మండల ప్రధాన కార్యదర్శి సుదర్శన్, వైస్ ప్రెసిడెంట్ రఘుపతిరెడ్డి, యూత్ అధ్యక్షులు హరత్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు సత్తిరెడ్డి,నాయకులు నిశిత రెడ్డి, మామిండ్ల వెంకటేష్, యాదయ్య యాదవ్, సొసైటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రేమ హస్తం ఫౌండేషన్ సమ్మర్ క్యాంప్



నవతెలంగాణ-ఘట్కేసర్

ఘట్కేసర్ మున్సిపాలిటీ ఎన్ ఎఫ్ సి నగర్‌లో ప్రేమ హస్తం ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చిన్న పిల్లలకు సమ్మర్ క్యాంప్ ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా ఘట్కేసర్ మున్సిపాలిటీ వైస్ చైర్మెన్ పలుగుల మాధవ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ కొమ్మగొని రమాదేవి, మహిపాల్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాధవ రెడ్డి మాట్లాడుతూ ఇంత పెద్ద కార్యక్రమం చేయడం చాలా శుభ పరిణామన్నారు. పిల్లలకు చల్లటి వాతావరణంలో శిక్షణ ఇచ్చి వారికి కల్చరల్ యాక్టివిటీస్ నేర్పించారని తెలిపారు. పిల్లలకు చదువుతోపాటు సంస్కారం మర్యాదలు నేర్పించడంతోపాటు ట్రస్ట్ ద్వారా వారికి ఆట పోటీలలో కూడా నైపుణ్యం ఇస్తున్నందున ట్రస్ట్ వారికి అభినందనలు తెలియజేశారు. పిల్లలు సెల్ ఫోన్ లకు దూరంగా ఉండాలని, అందుకు తల్లి దండ్రులు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ట్రస్ట్‌కు తన వంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ఈ సమ్మర్ క్యాంపులో నిర్వహించిన ఆటల పోటీలలో గెలపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. చిన్నారులు ప్రదర్శించిన సంస్కృతి కార్యక్రమాలు ఆకర్షించాయి. వివాహ వార్షికోత్సవం జరుపుకుంటున్న ప్రేమ హస్తం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ డైరెక్టర్ డాక్టర్ విజయ్ దార్ల- ఎల్లా బేత్ దార్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు బొట్టు కపనిధి, పల్లె విజయ్ గౌడ్, బీఆర్ఎస్ జిల్లా సోషల్ మీడియా సభ్యులు ఎండీ సిరాజ్, మోతి, ట్రస్ట్ సభ్యులు నాగేశ్వరరావు, శ్యాంసుందర్, మోసెస్ తదితరులు పాల్గొన్నారు.

'బెదిరింపులకు పాల్పడుతున్న వారి నుంచి రక్షణ కల్పించండి'



నవతెలంగాణ-ముషీరాబాద్

బ్యాంకు తాకట్టులో ఉన్న ఇంటిని మోసపూరితంగా కొనుగోలు చేయడంతో పాటు అదనపు అంతస్తులను బలవంతంగా ఆక్రమించుకునేందుకు బెదిరింపులకు పాల్పడుతున్న వారినుంచి రక్షణ కల్పించాలని బాధితులు విజ్ఞప్తి చేశారు. సివిల్ వివాదంలో జోక్యం చేసుకుని ఇంటి ఆక్రమణకు సహకరిస్తున్న పోలీసు అధికారుల నుంచి సైతం తమకు రక్షణ కల్పించాలని కోరారు. దోమలగూడలో కలకలం రేకెత్తిస్తున్న ఇంటి ఆక్రమణకు సంబంధించి బాధితులు ప్రకాష్ చంద్ర శ్రీవాత్సవ, ఆయన భార్య షీలా ప్రకాష్, కుమార్తె దుర్గేశ్వరీ శ్రీవాత్సవ గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. దోమలగూడ డివిజన్ గగన్ మహల్ 7 వ నంబర్ వీధిలో కాంగ్రెస్ నేత ప్రకాశ్ చంద్ర శ్రీవాత్సవకు 500 గజాల స్థలం ఉంది. ఇందులో 300 గజాల స్థలంలో ఒక ఇంటిని నిర్మించుకుని, మిగిలిన 200 గజాల స్థలాన్ని తన భార్య షీలా ప్రకాష్ పేరిట గిఫ్ట్ డీడ్ చేశాడు. సదరు స్థలంలో రెండు అంతస్తుల కోసం జీహెచ్ఎంసీ నుంచి అనుమతి తీసుకుని ఇంటి నిర్మాణం చేపట్టారు. తన కుమార్తె దుర్గేశ్వరి విదేశీ చదువుల కోసం బ్యాంక్ ఆఫ్ బరోడాలో భార్య పేరిట ఉన్న 200 గజాల ఇంటిని తాకట్టు పెట్టి 60 లక్షల రూపాయలు రుణం తీసుకున్నాడు. ఆ తరువాత నిబంధనలకు విరుద్ధంగా అదనంగా మరో 3 అంతస్తులను నిర్మించి, వాటి క్రమబద్ధీకరణ కోసం బీఆర్ఎస్‌లో దరఖాస్తు చేసుకున్నారు. కరోనా సమయంలో మూడు నెలల రుణ వాయిదాలు కట్టని ప్రకాష్ చంద్రకు బ్యాంకు నుంచి నోటీసులు రావడంతో పాటు సదరు భవనాన్ని వేలం వేసే ప్రక్రియ వెంటవెంటనే జరిగిపోయాయి. శైలేష్,శిరీష్ అనే వ్యక్తులు తాకట్టులోని భవనాన్ని కొనుగోలు చేయడంతో రుణం తీరిపోగా మిగిలిన మొత్తాన్ని షీలా ప్రకాష్ ఖాతాలోకి బ్యాంకు అధికారులు బదలాయించారు. అయితే రెండు అంతస్తుల వరకే తాకట్టు ఉన్నందున, ఆపై ఉన్న మూడు అంతస్తులు తనకే చెందుతాయని, అసలు కరోనా సమయంలో వెసులుబాటును కాదని సమాచారం లేకుండా తమ ఇంటిని వేలం వేశారని ఆరోపిస్తూ బాధితులు కోర్టును ఆశ్రయించారు. ఒక పక్క న్యాయస్థానంలో వివాదం కొనసాగుతుండగానే ఇంటిని బ్యాంకు నుంచి కొన్న వ్యక్తులు పోలీసులతో వచ్చి తమను బెదిరించి రెండు అంతస్తులు ఆక్రమించుకున్నారని ఆరోపించారు.ఇపుడు పైన ఉన్న మూడు అంతస్తులను ఆక్రమించుకుని, విలువైన సామాగ్రిని మాయం చేసారని, అందులోకి వెళ్లే దారిని మూసివేసి వేధింపులకు పాల్పడుతు న్నారని వాపోయారు. 15 మందికి పైగా వ్యక్తులు వచ్చి సీసీ కెమెరాలు తొలగించి ఇంటిని దోమలగూడ పోలీసుల సమక్షంలోనే ఆక్రమించుకున్నారని ప్రకాశ్ కుమార్తె దుర్గేశ్వరి చెప్పారు. సివిల్ వివాదంలో పోలీసుల జోక్యం, ఇంటిని కొన్నవారి నుంచి ప్రాణహాని ఉందంటూ పోలీసు ఉన్నతాధికారులను ఆశ్రయించినా ఫలితం లేదన్న ఆమె.. కాంగ్రెస్ పాలకులు స్పందించి న్యాయం చేయాలని కోరారు.

దీనిపై దోమలగూడ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి స్పందిస్తూ.. సివిల్ కేసులో పోలీసులకు ఎటువంటి జోక్యం ఉండదని తెలిపారు. ఇరువర్గాల వారు పరస్పరం దాడులు చేసుకోవడంతో ఇరు వర్గాల ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేశామన్నారు.. ఆ భవనానికి సంబంధించిన అంశము కోర్టు, జీహెచ్ఎంసీ పరిధిలో ఉంది కావున ఆ భవనం తో పోలీసులకు ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు.

కుట్టు మిషన్ అందజేత



నవతెలంగాణ-సీటీబ్యూరో

అడ్డగుట్టకు చెందిన మంగ అనే మహిళకు సెవెన్ రేస్ ఫౌండర్ సారా కుట్టు మిషన్ అందజేశారు. మంగ చాలా పేద మహిళ అని, తనకు తెలిసిన హరిత, హరీష్ అనే దాతల నుంచి సేకరించిన కుట్టు మిషన్‌ను అందజేసినట్టు తెలిపారు. పేదలకు తన వంతు సహాయ, సహకారాలు అందిస్తున్నట్టు సారా తెలిపారు. ఇలాంటి సహాయలు భవిష్యత్‌లోను అందజేస్తాను అని తెలిపారు.



పార్లమెంట్ ఎన్నికలలో మేడ్చల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలని గురువారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పరిధిలో సీపీఐ(ఎం) నాయకులు బాచుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) నాయకులు మాట్లాడుతూ మతోన్మాద బీజేపీని ఓడించాలని ఇండియా కూటమి కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని హస్తం గుర్తుపై అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. బాచుపల్లి ఇంద్రానగర్ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల సీపీఐ(ఎం) నాయకులు ఎం.చంద్రశేఖర్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, నరసింహ, ప్రవీణ్, యాదగిరి, కన్నయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-దుండిగల్

అవినీతి బీజేపీని ఓడిద్దాం



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పి. సత్యం

నవతెలంగాణ-బాలానగర్

దేశంలో అవినీతి ప్రభుత్వం రాజ్యమేలుతుందని, ఎలక్ట్రోల్ బాండ్ల అవినీతిని చట్టబద్ధచేసిన అవినీతి ప్రభుత్వం బీజేపీని చిత్తుగా ఓడించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పి.సత్యం అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్‌లోని కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం మీడియా సమావేశంలో ఇండియా కూటమి అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలని సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి పి.సత్యం మాట్లాడుతూ...దేశంలో రాజకీయ, ఆర్థిక, సామాజిక సమానత్వం రావాలని దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుం దన్నారు. వామ పక్షాలుగా మా శ్రమకు మించి ఈ మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల్లో పని చేస్తామని ప్రజాస్వామ్యన్ని కాపాడు కుందామని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్ మాట్లాడుతూ వామపక్ష సహకారంతో మల్కాజిగిరిలో పట్నం సునీత మహేందర్ రెడ్డిని గెలిపించుకుంటా మన్నారు. దేశంలో బడా కార్పొరేట్ లకు దేశాన్ని తాకట్టు పెడుతున్న మోదీని ఓడిద్దామన్నారు. అనంతరం పీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వినోద్ రెడ్డి మాట్లాడుతూ మల్కాజిగిరిలో మళ్ళీ కాంగ్రెస్ జెండా ఎగురుతుందని కమలం, గులాబీలు వాడి పోతాయన్నారు. సీపీఐ(ఎం) కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి ఐలాపురం రాజశేఖర్ మాట్లాడుతూ కూకట్‌పల్లి నియోజకవర్గ బూత్ స్థాయిలో కాంగ్రెస్ గెలుపు కోసం ఐక్యంగా పోరాటం నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు హర్షవర్ధన్ రెడ్డి, సత్యం శ్రీరంగం, పటోళ్ల నాగిరెడ్డి, లక్ష్మయ్య, సీపీఐ(ఎం) కూకట్ పల్లి కార్యదర్శి ఎం.శంకర్, మండల నాయకులు కృష్ణానాయక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధులు ప్రశాంతంగా నిర్వహించాలి

- జనరల్ అబ్జర్వర్ డాక్టర్ ఎం.ఎస్.ప్రియాంక శుక్లా

నవతెలంగాణ-సీటీబ్యూరో



పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ఎన్నికల నియమ నిబంధనలను అనుసరించి జిల్లాలో నోడల్ అధికార్లకు, పోలీస్ అధికారులు తమరికి కేటాయించిన విధులను సమన్వయం చేసుకుంటూ ఎన్నికల విధులు ప్రశాంతంగా నిర్వహించాలని జనరల్ అబ్జర్వర్ డాక్టర్ ఎం.ఎస్.ప్రియాంక శుక్లా అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని విసి హాల్‌లో జరిగిన సమావేశంలో పోలీస్ అబ్జర్వర్ డాక్టర్ రామేశ్వర్ సింగ్, వ్యయ పరిశీలకులు మనోజ్ అలోయిస్ లక్రా, ధృవ్ భోళా జిల్లా ఎన్నికల అధికారి, గౌతమ్, పోలీస్ అధికారులు, ఏఆర్‌ఓలు, నోడల్ అధికారులు ఈ సమావేశం పాల్గొన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం లో 72 గంటల కంటే ముందు పోలింగ్‌కు ఏర్పాట్లు, ఎన్నికలు స్వేచ్ఛగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఎస్ఎస్‌టి, ఎఫ్ఎస్‌టి, విఎస్‌టి, అకౌంటింగ్ టీం, ఎంఎంసి, ఎక్స్పెజ్ సభ్యులు సమర్ధవంతంగా భాద్యతలు నిర్వహించాలని జనరల్ అబ్జర్వర్ ప్రియాంక శుక్లా అన్నారు. పోలింగ్ స్టేషన్ రూట్‌లలో ఎన్నికల నిర్వహణ సామాగ్రిని సంబంధిత సెక్టోరియల్ అధికారులు, ప్రిసైడింగ్ అధికారులు ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా మెటీరియల్ పంపిణీ చేయాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో సీసీటీవీలు ఏర్పాటు చేయాలన్నారు. బిఎల్‌ఓలు ఓటరు స్లిప్పులను 100 శాతం పంపిణీ చేసేలా చూడాలన్నారు. వేసవికాలం దృష్టిలో ఉంచుకొని ప్రతి పోలింగ్ కేంద్రంలో అవసరమైన మెడికల్ కిట్స్ అందుబాటులో ఉంచాలన్నారు. చల్లటి త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, 108 అంబులెన్స్, అందుబాటులో ఉంచాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో షామియానాలు, కుర్చీలు, చల్లటి మంచినీరు, టెయిలెట్స్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాల్లో ర్యాంపు, వీల్ చైర్‌లు ఏర్పాటు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. 100 మీటర్ల దూరం లైన్ మార్క్ ఉండాలన్నారు. పోలింగ్ రోజు ఉదయం 5 గంటలకు ఏజెంట్ల సమక్షంలో మాక్ పోల్ నిర్వహించాలన్నారు. సెల్ ఫోన్లు అనుమతించడం జరగదని తెలిపారు. పోలీస్ అబ్జర్వర్ రామేశ్వర్ సింగ్ మాట్లాడుతూ పోలీస్ అధికారులు, ఎన్నికల అధికారులు సమన్వయం చేసుకుంటూ ఎన్నికల విధులు నిర్వహించాలన్నారు. లా అండ్ ఆర్డర్ అదుపులో పెట్టే బాధ్యత పోలీస్ యంత్రాంగం పై ఉందని అన్నారు. రాష్ట్ర సరిహద్దుల్లో ఏర్పాటుచేసిన చెక్ పోస్టులు ఎన్నికలు పూర్తయ్యే వరకు కొనసాగుతాయని తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఉండాలన్నారు.

వ్యయ పరిశీలకులు మనోజ్ అలాయిస్ లక్రా మాట్లాడుతూ జిల్లాలో ప్రతిష్టమైన నిఘా ఏర్పాటు చేసి అక్రమంగా తరలించే మద్యం, నగదు పై అధికారులు దృష్టి కేంద్రీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అభిలాష్ అభినవ్, డీసీపి నిఖిత పంత్, డీసీపి పద్మ, అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య, విజేందర్ రెడ్డి, డిఆర్‌ఓ హరిప్రియ, ఏఆర్‌ఓలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేయాలి



నవతెలంగాణ-సీటీబ్యూరో

పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని మల్కాజిగిరి జిల్లా రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ గౌతమ్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ వీసీ హాల్‌లో ఎన్నికల పై మల్కాజిగిరి, మేడ్చల్, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, ఉప్పల్, ఏఆర్వోలకు తగిన సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ ప్రక్రియ సజవుగా, పారదర్శకంగా జరిగేలా ఏఆర్‌ఓలు బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. పార్లమెంట్ ఎన్నికలు కూడా క్రితంలో విధులు నిర్వహించిన విధంగా అదే స్ఫూర్తితో పనిచేసి ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయాలని అన్నారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రతి సెగ్మెంట్‌లో ఓటర్ స్లిప్‌లను 100శాతం పంపిణీ జరిగేలా చూడాలని, పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతి సౌకర్యాలు ఉండేలా చూడాలన్నారు. ఏఆర్‌ఓలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి పరిశీలించాలన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొన్న సిబ్బందికి ఎలాంటి అసౌకర్య కలగకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య, ఏఆర్‌ఓలు పాల్గొన్నారు.

ప్రగతి చిల్డ్రన్స్ క్లబ్‌లో సమ్మర్ క్యాంప్ ముగింపు



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్‌లో గల సుందరయ్య భవన్‌లో ప్రగతి చిల్డ్రన్స్ క్లబ్ 2024సమ్మర్ క్యాంపు ద్వారా పిల్లల ఆటలు, పాటలు, మాటల సందడి ఏప్రిల్ 30వ తేదీ నుంచి మే 9 వ తేదీ వరకు అనేక అంశాలపై కార్యక్రమాలు నిర్వహించి - 10వ తేదీన గురువారం ముగింపు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా బయాగ్నోసిస్ ల్యాబ్ సీఈఓ డాక్టర్ రామచంద్ర రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుందరయ్య భవనంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నడుస్తున్నటువంటి ఈ క్రమంలో వేసవి సెలవుల్లో పిల్లలకు అనేక అంశాలపై విజ్ఞాన విషయాలను తెలియజేయడం ఎంతో సంతోషించదగిన విషయం అని అన్నారు. భవిష్యత్తులోనూ ఇట్లాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం చాలా అవసరమని చెబుతూ నిర్వాహకుల ను అభినందించారు. సుందరయ్య భవన నిర్వాణ కమిటీ కన్వీనర్ సిహెచ్ ఎం.చారి మాట్లాడుతూ.. పిల్లలకు చిన్నతనం నుంచే సమాజంలోని అనేక అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని భవిష్యత్తులోను కొనసాగిస్తామని తెలిపారు. సామాజిక అవసరాల కోసం పిల్లలను ఉన్నతులుగా తీర్చిదిద్దేందుకు వారిలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయటానికి ఇట్లాంటి క్యాంపులు పిల్లలకు ఎంతో ఉపయోగపడుతూ, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. తల్లిదండ్రులు, పిల్లల కోరిక మేరకు వచ్చే సంవత్సరం నుంచి 20 రోజుల క్యాంపు నిర్వహిస్తామని తెలిపారు.

బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని గెలుపు ఖాయం



నవతెలంగాణ-కూకట్‌పల్లి

బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు ఖాయం అని గడప గడపకి ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కొరకు, ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ ఆదేశాలతో, కారుగుర్తుకు ఓటు వేయమని ఆల్విన్ కాలనీ ఫేస్1 విజయనగర్ కాలనీ, నవోదయ కాలనీలలో కాలనీ పెద్దలు అంజిరెడ్డి, రాజీ రెడ్డి, స్వరూప, లావణ్య, మంజుల, కాసినాథ్ యాదవ్, చిన్నోళ్ల శ్రీను తదితరులతో, కలిసి పాదయాత్రలో డివిజన్ మాజీ అధ్యక్షులు జిల్లా గణేష్ నేత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు చాలా స్పష్టంగా బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు కచ్చితంగా పట్టం కట్టబోతున్నారనీ తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ అవగాహన రాహిత్య నిర్ణయాలతో, అమలు కానీ హామీలు ఇచ్చి అమలు చేయకపోవడం, ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈసారి కచ్చితంగా బీఆర్ఎస్ జెండా ఎగరడం కాయం అని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కట్ట శ్రీను, రవి, రాములు గౌడ్, వెంకటేష్ గౌడ్, జగదీష్, సత్యనారాయణ, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందాం



- కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

మల్కాజిగిరి నుంచి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందామని కేపీహెచ్‌బీ డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా గురువారం కేపీహెచ్‌బీ డివిజన్ పరిధిలోని 9 వ ఫేస్‌లో కార్పొరేటర్ ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకున్నామని తెలిపారు. మౌలిక సదుపాయాలు కల్పనలో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో ఎక్కడా ఇబ్బంది లేకుండా నిధులు కేటాయించి డివిజన్ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, సాయిబాబా చౌదరి, సురేష్ రెడ్డి, పాతూరి గోపి, వెంకట్ రెడ్డి, కట్టా నరసింగ రావు, భూషయ్య, రాంగోపాల్, కార్యకర్తలు, మహిళ నాయకులు, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరిలో ఈటల ఓటమి ఖాయం

- టీపీసీసీ సెక్రటరీ ప్రోటోకాల్ కమిటీ సభ్యుడు సూరజ్ తివారీ, కాంగ్రెస్ గ్రేటర్ హైదరాబాద్ మాజీ సంయుక్త కార్యదర్శి అశోక చారి





నవతెలంగాణ-బాలానగర్

మల్కాజిగిరి పార్లమెంట్ ఓటర్లను అవమానపరిచిన బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ మల్కాజిగిరి పార్లమెంట్ ఓటర్లకు క్షమాపణ చెప్పాలని టీపీసీసీ ప్రోటోకాల్ సభ్యుడు సూరజ్ తివారి, గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ మాజీ సంయుక్త కార్యదర్శి అశోక చారి సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్కాజిగిరి ఓటర్లు డబ్బు, మద్యం తీసుకుని ఓట్లు వేస్తారని మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఓటర్లు విజ్ఞులు మేధావులని, వారికి వెంటనే ఈటెల రాజేందర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పట్నం సునీతా మహేందర్ రెడ్డి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్ పర్సన్‌గా అనేక సేవలందించారని, రాజేందర్ 2001 నుంచి 2021 వరకు ఇరవై ఏండ్లు కేసీఆర్‌తో కలిసి తెలంగాణను విధ్వంసం చేసింది నిజం కాదాని ప్రశ్నించారు. మీకు పంపకాల్లో పంచాయితీతో విడిపోయారు, తప్ప ప్రజల కోసం కాదని అన్నారు. 2021లో వరదలు వచ్చి ఈ ప్రాంతం ముంపుకు గురైతే ఆనాడు ఈటెల పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. పదేండ్లు మంత్రిగా ఉండి, ఏనాడైనా మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోకి వచ్చావా అని ప్రశ్నించారు? ఏం చేశావని మల్కాజిగిరి ప్రజలను ఓటు అడుగుతాన్నావన్నారు. మల్కాజిగిరి ప్రజలను ఓటు అడిగే హక్కు మీకు లేదని, రాజేందర్, కేసీఆర్ వేర్వేరు కాదు.. నాణానికి బొమ్మా బొరుసు లాంటి వారని, కేసీఆర్ కాళేశ్వరం పేరుతో దోచుకుంటుంటే ఆర్థిక మంత్రిగా నిధులు విడుదల చేసింది ఈటల కాదా అన్నారు. కరోనా సమయంలో మాజీ రాజ్యసభ సభ్యుడు సంతోష్ రావు కోట్లాది రూపాయలు వెనకేసుకుంటుంటే వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్నది ఈటల రాజేందర్ కాదా అని అన్నారు. కేసీఆర్ అవినీతిపై ఈటెల ఏనాడైనా అమిత్ షా, మోదీకి పిర్యాదు చేశారా? ఈటెల, కేసీఆర్ ది పగలు కుస్తీ.. చీకట్లో దోస్తీ ఈటలకు పదవి, పరపతి తప్ప తెలంగాణ ప్రజల సంక్షేమం పట్టదని రిజర్వేషన్లు రద్దు చేసే బీజేపీ వైపు ఉంటారో ఎస్సీ, ఎస్టీ, బీసీల వైపు ఉంటారో రాజేందర్ తేల్చుకోవాలన్నారు. మోదీ తెలంగాణకు ఇచ్చిందేం లేదు, గాడిద గుడ్డు తప్ప.. మల్కాజిగిరి పార్లమెంట్‌లో సునీతను లక్ష ఓట్ల మెజారిటీతో ప్రజలు గెలిపిస్తారని వారు ధీమా వ్యక్తం చేశారు.

రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యం

- టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి సొంటి రెడ్డి పున్నారెడ్డి



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీని 2024లో ప్రధానమంత్రిని చేయడమే లక్ష్యంగా సైనికుల్లా పనిచేద్దామని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా గురువారం సాయంత్రం డివిజన్ పరిధి చంద్రగిరినగర్, చిత్తారమ్మదేవి నగర్, ప్రకాశంపంతులు నగర్, పీఎం రెడ్డి నగర్, ప్రాంతాలలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి గడపగడపకు పాదయాత్ర నిర్వహించారు. మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ.అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని చేయి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ పాలన వస్తే ప్రవేశపెట్టబోయే పథకాల గురించి ఓటర్లకు వివరిస్తూ చైతన్యపరిచారు. రాష్ట్రంలో ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీతో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ పాలనలోనే దేశం, రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని వ్యాఖ్యానించారు. గడచిన పదేండ్లలో రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలకులు, కేంద్రంలో బీజేపీ పాలకులు ప్రజలకు ఏం చేశారో చెప్పాలన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఒకటేనని ప్రజలు గమనిస్తున్నారని వారి మాయమాటలు నమ్మొద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా కాలనీల నాయకులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో ప్రచారంలో పాల్గొన్నారు.

మోడీ పదేండ్ల పాలనలో ప్రజల సమస్యలు పరిష్కరించడంలో విఫలం



నవతెలంగాణ-దుండిగల్

కేంద్రంలో ప్రధానమంత్రిగా మోడీ 10 ఏండ్ల పరిపాలనలో ప్రజల సమస్యలు పరిష్కరించడంలో వైఫల్యం చెందారని బాచుపల్లి మండల సీపీఐ(ఎం) నాయకులు అన్నారు. నియంతృత్వ పోకడలతో రాజ్యాంగ మౌలిక సూత్రాలైన ప్రజాస్వామ్యం, లౌకిక విలువల మీద దాడి చేస్తున్నదని, ఈ నెల13 న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ మిత్ర ప్రక్షాళను ఓడించాలని, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలని బాచుపల్లి మండల సీపీఐ(ఎం) నాయకులు తెలిపారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రగతి నగర్‌లో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఇండియా కూటమి గెలుపే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా నియోజకవర్గంలో పట్నం సునీత మహేందర్ రెడ్డిని పార్లమెంటరీ అభ్యర్థిగా గెలిపించాలని ప్రగతి నగర్‌లో వీధి వ్యాపారస్తులకు, ఎన్టీఆర్ పార్కులో వాకర్స్‌కు కరపత్రాల పంపిణీతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) నాయకులు మాట్లాడుతూ బీజేపీ మత ప్రాతిపదిక మీద ప్రజల ప్రజల మధ్యన విభజన సృష్టిస్తున్నదని మోడీని ఈ ఎన్నికలలో మోడీని గద్దె దించడం ద్వారా దేశాన్ని కాపాడుకుందాం అని పేర్కొన్నారు. పోరాటాలకు సీపీఐ (ఎం) అండగా నిలుస్తున్నదని ప్రత్యామ్నాయ విధానాలను అమలు పరచడం ద్వారా కేరళ వామపక్ష ప్రభుత్వం దేశానికే దిక్సూచిగా నిలిచిందని తెలిపారు. బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి వామపక్షాల బలం మాత్రమే చాలదని, దేశంలోని లౌకిక శక్తులన్నీ ఇందుకోసం పూనుకోవలసిన అవసరం ఉందన్నారు. ఇదే లక్ష్యంతో ప్రతిపక్షాలన్నీ ఇండియా పేరుతో ఒక సమూహంగా ఏర్పడ్డాయని తెలిపారు.

అందులో ప్రధాన పాత్ర వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలో ఉన్నదని ఈ రాష్ట్రంలో 16స్థానాలలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం)జిల్లా నాయకులు వెంకట రామయ్య, బాచుపల్లి మండలనాయకులు వెంకట రాజు, బాలపీర్, భీమేష్ తదితరులు పాల్గొన్నారు.


మతతత్వ బీజేపీని ఓడించండి... కాంగ్రెస్‌ను గెలిపించండి



నవతెలంగాణ-దుండిగల్

నిజాంపేట్‌లోని ఇందిరమ్మ కాలనీలో కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి హస్తం గుర్తుకే ఓటు వేయాలని రోడ్ షో నిర్వహించారు. కాలనీలో ఉన్న సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రచారంలో భాగంగా కొలను హనుమంత్ రెడ్డి, మేయర్ నీల గోపాల్ రెడ్డి, కొలను శ్రీనివాస్ రెడ్డి, కే.ఏసురత్నం, సీపీఐ కార్యదర్శి పి.శ్రీనివాస్, ఆశి యాదయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మతతత్వ బీజేపీని ఓడించి కాంగ్రెస్ పార్టీని గెలిపిద్దామని తెలిపారు. అనంతరం బౌరంపేట్ బస్టాండ్‌లో ఓటర్లను ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ గతంలోపేద ప్రజలకు ఇండ్ల పట్టాలు ఇచ్చినామని అది కాంగ్రెస్ హయాంలోనే పేద ప్రజలను ఆదుకున్నామని తెలిపారు. సీపీఐ దుండిగల్ నాయకులు బిక్షపతి, ఎల్లయ్య తదితరులు ఉన్నారు. కాంగ్రెస్ నాయకులు బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, దళిత యువకులు, వారి బృందం టీ నర్సింగ్ రావు డప్పు నృత్యాలతో ఘన స్వాగతం పలికినారు. అందరూ కాంగ్రెస్ చేయి గుర్తుకు ఓటు వేయాలని పెద్ద ర్యాలీగా వెళుతూ ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహించారు.


కుత్బుల్లాపూర్‌లో సమ్మర్ ఉత్సవ్ మేళా



- నేడు, రేపు ప్రత్యేక ఆఫర్
- ఉచితంగా గేట్ ఎంట్రీ

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఈ వేసవిలో నగరవాసులను అలరించేందుకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ మున్సిపాలిటీ ఆఫీస్ పక్కన హెచ్ఎంటి గ్రౌండ్‌లో ఏర్పాటుచేసిన సమ్మర్ ఉత్సవ్ మేళా సందర్శకులను ఆకట్టుకుంటోంది. అవతార్ సినిమాలో వివిధ పాత్రలలో కనిపించే ఏలియన్స్‌ను మేళాలో ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఈ ఏలియన్స్ పిల్లలను పెద్దలను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. వీటితోపాటు ప్రత్యేకంగా ఎంటర్టైన్మెంట్ జోన్‌లో 15 రకాల వివిధ రైడ్స్, ఎ మ్యూజ్మెంట్ రైట్స్, షాపింగ్ మాల్స్ ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. మనం నేరుగా చూడలేని ఏలియన్స్ విన్యాసాలను సమ్మర్ ఉత్సవ్ మేళాలో నేరుగా చూసి అనుభూతి చెందవచ్చు. వేసవి సెలవుల్లో కుటుంబ సమేతంగా ఈ మేళాను సందర్శించి ఆహ్లాదంగా గడపవచ్చు. శుక్రవారం, శనివారం రెండు రోజులపాటు సందర్శకులకు ఉచితంగా సమ్మర్ ఉత్సవ్ మేళా ప్రవేశం ఉంటుందని మేనేజర్ కేఎం డేవిడ్ తెలిపారు. ప్రతిరోజు సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు సమ్మర్ ఉత్సవ్ మేళా అందుబాటులో ఉంటుందని చెప్పారు. ఈ అవకాశాన్ని సందర్శకులు ఉపయోగించుకోవాలన్నారు.





పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా గురువారం మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డికి మద్దతుగా రాజీవ్ గాంధీనగర్ నుంచి బాచుపల్లి చౌరస్తా మీదగా మల్లంపేట్, బౌరంపేట్ బస్ స్టాప్, గండిమైసమ్మ, గాగిల్లాపూర్, దుండిగల్, డి పోచంపల్లి, బహదురుపల్లి, దూలపల్లి, కొంపల్లి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి, మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి, ఎన్ఎంసి ప్రెసిడెంట్ కొలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-దుండిగల్

లాలాగూడలో గృహిణి అదృశ్యం



నవతెలంగాణ-ఓయూ

గృహిణి అదృశ్యమైన ఘటన లాలాగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ అమర్ సింగ్ తెలిపిన వివరాల ప్రకారం ఒరిస్సాకు చెందిన జగన్నాథ్ నాయక్‌కు ఏడాది క్రితం సుష్మితతో వివాహం జరిగింది. నెల రోజుల నుంచి దంపతులు లాలాపేటలోని లక్ష్మీనగర్ ప్రాంతంలో ఇల్లు అద్దెకు తీసుకొని నివాసముంటున్నారు. అయితే ఈ నెల 6న ఉదయం భర్త పనికి వెళ్లాడు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో సుష్మిత బయటకు వెళ్లింది. ఉద్యోగం ముగించుకొని ఇంటికొచ్చిన భర్తకు సుష్మిత కనిపించకపోవడంతో ఆమెకు ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ వచ్చింది. దాంతో తెలిసిన వారిని వాకబు చేసినా, పరిసర ప్రాంతాల్లో ఎంత వెతికినా ఆచూకీ లభించలేదు. దాంతో బుధవారం రాత్రి లాలాగూడ పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వెగా శ్రీ గోల్డ్ అండ్ డైమండ్స్ అక్షయ తృతీయ ప్రత్యేక ఆఫర్లు



నవతెలంగాణ-బంజారా హిల్స్

వెగా శ్రీ గోల్డ్ అండ్ డైమండ్స్ అక్షయ తృతీయ ప్రత్యేక ఆఫర్లు ప్రకటించింది. గురువారం సంస్థ ప్రతినిధులు నవీన్ కుమార్ వానమా, మణిదీప్ యేచూరి, కలయాణ్ కుమార్ గొల్లలు మాట్లాడుతూ రూ. రెండు లక్షల కొనుగోలుపై ఒక గ్రామం గోల్డ్ కాయిన్ ఉచితంగా అందిస్తామని తెలిపారు. 15వ తేదీ వరకు ఈ ఆఫర్లు కొనసాగుతాయని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జన జాతర సభ సక్సెస్

భారీగా హాజరైన కాంగ్రెస్ శ్రేణులు







నవతెలంగాణ-సిటీబ్యూరో

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో గురువారం కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన జనజాతర సభ సక్సెస్ అయ్యింది. జాతరలా సాగిన కాంగ్రెస్ జన జాతర సభకు మల్కాజిగిరి, చేవెళ్ల, భువనగిరి నియోజకవర్గాల నుంచి కార్యకర్తలు, మహిళలు, యువత భారీగా తరలివచ్చారు. దీంతో ఎల్బీ నగర్ కూడలి, కొత్తపేట పరిసర ప్రాంతాల్లో కాంగ్రెస్ జెండాలతో రెపరెపలాడాయి.

కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ సభ వద్దకు సాయంత్రం ఆరు గంటలకే చేరుకున్నారు. కార్యకర్తలు అందరు వచ్చిన తర్వాత రాహుల్ గాంధీ వేదికపైకి వచ్చారు. సభ వేదికపైకి రాహుల్ గాంధీ రావడంతో జై రాహుల్ గాంధీ, జై రేవంతన్న నినాదాలతో సభా ప్రాంగణం హోరెత్తింది. సాయంత్రం 6:54 గంటలకు రేవంత్ రెడ్డి ప్రసంగం ప్రారంభించారు. దేవుడు గుడిలో ఉండాలి.. భక్తి గుండెల్లో ఉండాలి అని పేర్కొన్నారు. బీజేపీ ఏమీ ఇచ్చింది.. గాడిద గుడ్డు ఇచ్చింది అని ప్రజలతో పలికించారు. సభకు రాహుల్ గాంధీ రావడంతో మేడ్చల్ మల్కాజిగిరి, చేవెళ్ల, భువనగిరి పార్లమెంటు పరిధి కవర్ చేసేలా సభ నిర్వహించారు. ఈ సభలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ దీపా దాస్ మున్షి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వేం నరేందర్ రెడ్డి మధుయాష్కీ గౌడ్, మల్ రెడ్డి రంగారెడ్డి, అనిత హరినాథ్ రెడ్డి, అంజన్ కుమార్ యాదవ్ సహా ముగ్గురు లోకసభ అభ్యర్థులు హాజరైన ఈ సభలో రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి మాత్రమే మాట్లాడారు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి స్పీచ్ లు ప్రారంభమైనప్పటినుంచి కార్యకర్తలు మహిళలు యువత కుర్చీలపై నిలబడి ఫోటోలు తీసుకునేందుకు ఆసక్తి కనిపించారు.

ఎల్బీ నగర్ లోని సరూర్ నగర్ స్టేడియంలో గురువారం రాత్రి జరిగిన జన జాతర సభలో ప్రధాన ద్వారం నుంచి కాకుండా అర కిలోమీటరు దూరంలోని వెనుక గేటు నుంచి పంపడం తో నేతలు, కార్యకర్తలు, ప్రజలు కాస్త ఇబ్బంది పడ్డారు. వేదిక పై స్థానిక నేతల హల్చల్ కనిపించింది. చల్లా నర్సింహారెడ్డి అధ్యక్షత వహించగా.. మధు యాష్కీ గౌడ్, మల్ రెడ్డి రాంరెడ్డి, రామ్మోహన్ గౌడ్, దేపా భాస్కర్ రెడ్డి, కొత్తపల్లి జైపాల్ రెడ్డి, వజీర్ ప్రకాష్ గౌడ్ లు ఉన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మాట్లాడే సమయంలోనూ ప్రెస్ గ్యాలరీ సమీపంలోని కుర్చీలు ఖాళీగా కనిపించాయి. సభ ముగిసిన అనంతరం కార్యకర్తలు అవుట్ ఫుట్ గేటు నుంచి బయటకు పోయేది ఉండగా ఒక్కసారిగా వీఐపీ గేటు నుంచి ఒక్కసారిగా దూసుకొచ్చారు. ఈ క్రమంలో మెట్ల కోసం ఏర్పాటుచేసిన ఒక చెక్క విరిగింది. ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదు. మఫ్టీలో ఉన్న పోలీసులు చొరవ తీసుకొని కార్యకర్తలను నెమ్మదిగా బయటకు పంపించారు. ఈ క్రమంలో పలువురి ఫోన్లతో పాటు బంగారు వస్తువులు చో రికి గురవ్వడం గమనార్హం.అయితే సభ సక్సెస్ కావడంతో కార్యకర్తల్లో జోష్ కనిపించింది.



పోలింగ్ బూత్‌లను పరిశీలించిన వెస్ట్ జోన్ డీసీపీ

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్, అడిషనల్ డీసీపీ హనుమంతరావు ,ఏసీపీ వెంకట్ రమణ ,ఇన్స్పెక్టర్ శేఖర్‌తో కలిసి బోరబండ డివిజన్‌లోని పోలింగ్ బూత్‌లను గురువారం పరిశీలించారు. ఎన్ని ఉన్నాయి.. ఎక్కడెక్కడ ఉన్నాయి అని స్వయంగా పరిశీలించి సమస్యాత్మక బూత్‌లను ఐడెంటిఫై చేయాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు.

మాదిగలను మోసం చేస్తున్న బీజేపీ

- దళిత క్రైస్తవ దండోరా జాతీయ కన్వీనర్ ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్



నవతెలంగాణ-ఓయూ

అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో వర్గీకరణ చేస్తానని హామీ ఇచ్చి పదేండ్లు గడిచినా కనీసం ఆర్డినెన్స్ కూడా తేకుండా గత అసెంబ్లీ ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగ ఉపకులాల ఓట్లను కొల్లగొట్టడానికి వర్గీకరణ పేరుతో అటు బీజేపీ, ఇటు మంద కృష్ణ మాదిగ మోసం చేస్తున్నారని దళిత క్రైస్తవ దండోరా జాతీయ కన్వీనర్ ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్ విమర్శించారు. బుధవారం తార్నాక లోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నరసింహారావు వర్గీకరణపై అడిగిన ప్రశ్నకు కేంద్ర సామాజిక న్యాయశాఖ మంత్రి లిఖితపూర్వక సమాధానమిస్తూ భారత రాజ్యాంగ అధికరణ 341 సవరించి వర్గీకరణ చట్టం తేవడం అసాధ్యమని, కేవలం ఏడు రాష్ట్రాలు మాత్రమే వర్గీకరణకు అనుకూలంగా ఉన్నాయని, మిగతా రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయని చెప్పారన్నారు. అంతేకాకుండా కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ వర్గీకరణకు అనుకూలంగా ఆర్డినెన్స్ తేవడం అసాధ్యమని ప్రకటించారన్నారు. బీజేపీ 303 ఎంపీ స్థానాలు ఉండి ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలతో కలిసి లోకసభ రాజ్యసభలో సుదీర్ఘ కాలంగా కఠినమైన అనేక చట్టాలు తెచ్చారని, కానీ దళితులకు సంబంధించిన వర్గీకరణ చట్టం ఎందుకు తేలేదని ఆయన ప్రశ్నించారు. కేవలం ఎన్నికల ప్యాకేజీ కోసమే మందకృష్ణ మాదిగ బీజేపీని సమర్థిస్తున్నాడని తెలిపారు. కోర్టులో ఉన్న అంశంతో బీజేపీకి ఏమి సంబంధం అని ప్రశ్నించారు. ఇప్పటికైనా మాదిగ ఉపకులాలను మోసం చేయడం మానుకోవాలని హెచ్చరించారు. రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను వ్యతిరేకిస్తున్న మనువాద పార్టీ బీజేపీకి మద్దతు ఇవ్వడాన్ని తాము ఖండిస్తున్నామని తెలిపారు.

ఔట్సోర్సింగ్ కార్మికులకు వేసవి సెలవులు ప్రకటించాలి



- ఓయూ కాంట్రాక్టు, ఔట్ సోర్సంగ్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) అధ్యక్షులు టి.మహేందర్

నవతెలంగాణ-ఓయూ

ఓయూలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికులకు సెలవులు ప్రకటించాలని ఓయు కాంట్రాక్టు,ఔట్ సోర్సంగ్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) అధ్యక్షులు టి.మహేందర్ కోరారు. గురువారం ఓయూ రిజిస్ట్రార్ పి. లక్ష్మీనారాయణ,చీఫ్ వార్డెన్ డాక్టర్ శ్రీనివాసరావులకు ఆయన ఆధ్వర్యంలో వేరువేరుగా మెమోరండం అందజేశారు. ఈ సందర్భంగా టి.మహేందర్ మాట్లాడుతూ ఓయూలో హాస్టల్ అండ్ మెస్‌లలో దాదాపు 382 మంది ఔట్ సోర్సింగ్ కార్మికులకు కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. ఎండలు బాగా కొట్టడంతో వంటలు చేసేటప్పుడు వేడిని తట్టుకోలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వారి బాధలను చూసి చలించిపోయమని అన్నారు. సంవత్సరంలో దాదాపు 300 రోజులపాటు మంటల దగ్గర వంటలు చేస్తూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి ఉందని,హాస్టల్స్‌కు సెలవులు ప్రకటించినప్పుడు మాత్రమే వీరికి ఎంతో కొంత ఉపశమనం ఉంటుంది కానీ అలా అవకాశం ఇవ్వకుండా మండుటెండల్లో పని చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరికి వేతనాలతో కూడిన సెలవులు ఇవ్వాలని కోరారు. ఈ మేరకు ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.లక్ష్మీనారాయణ సానుకూలంగా స్పందించి పై అధికారులతో మాట్లాడి సెలవు ప్రకటించే విధంగా ఆలోచిస్తామన్నారు. కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆర్.సీతారాం,వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్ రావు, ఉపాధ్యక్షులు శ్రీను, నాగరాజు ,సహా కార్యదర్శి నరేష్,శివ ,మహేందర్ , మోహన్ , మాక్సూద్, పాల్గొన్నారు.

మరోసారి రెయిన్‌బో పాఠశాల ప్రభంజనం

నవతెలంగాణ-కంటోన్మెంట్

ఓల్డ్ బోయిన్‌పల్లి రెయిన్‌బో పాఠశాల విద్యార్థులు మరోసారి ప్రభంజనం సృష్టించారు. ముగ్గురు విద్యార్థులు 10/10 జీపీఏ, ఇద్దరు 9.8, ముగ్గురు 9.5 సాధించారు. పాఠశాలలో నిష్ణాతులైన ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల ప్రత్యేక చొరవ తీసుకుని ప్రతీ ఒక్క సబ్జెక్ట్ బోధన చేయడంతో విద్యార్థులు ఈ రకంగా జీపీఏ సాధించగలిగారు. ప్రతీ ఏడాది ఈ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం చాటుతున్నారు. పాఠశాల కరస్పాండెంట్ నాగూరి బాబు విద్యార్థులకు ప్రత్యేక ప్రత్యేక శ్రద్ధ చూపటం మరొక కారణం. విద్యార్థులకు కేవలం విద్యనే కాకుండా మానసిక వికాసాన్ని పెంపొందించేందుకు ప్రత్యేకమైన సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలు, ఇతర పోటీలు నిర్వహిస్తూ విద్యార్థుల మేధస్సును వెలికితీయడంలో ఈ పాఠశాల ప్రఖ్యాతిగాంచింది. కేవలం బోయిన్‌పల్లి ప్రాంతంలోని విద్యార్థులకే కాకుండా పరిసర ప్రాంతాలలో విద్యార్థులు కూడా ఈ పాఠశాలలో చేరి విద్యాభ్యాసం పూర్తి చేసుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించారు. కేవలం పదో తరగతి విద్యార్థులకే కాకుండా యూకేజీ నుంచి విద్యార్థులపై ప్రత్యేక చొరవ తీసుకోవడం వల్ల వారు క్రమశిక్షణకు మారుపేరుగా మెలుగుతున్నారు విద్యార్థులు మంచి జీపీఏలు సాధించటం పట్ల విద్యార్థులను కరస్పాండెంట్ నాగురిబాబు ప్రత్యేకంగా సన్మానించారు.

మాల మాదిగల మధ్య చిచ్చు పెట్టిన కిషన్ రెడ్డి

- మాల సంఘాల జేఏసీ చైర్మెన్ చెరుకు రామచందర్, వర్కింగ్ చైర్మెన్ బేర బాలకిషన్



నవతెలంగాణ-ఓయూ

రాష్ట్రంలో మాల మాదిగల మధ్య చిచ్చుపెట్టి స్వార్థ రాజకీయాలు చేసే బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంటు అభ్యర్థి కిషన్ రెడ్డిని చిత్తుగా ఓడిస్తామని మాల సంఘాల జేఏసీ చైర్మెన్ చెరుకు రామచందర్, వర్కింగ్ చైర్మెన్ బేర బాలకిషన్ (బాలన్న)లు శపథం చేశారు. కాంగ్రెస్ సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఆదం సంతోష్ కుమార్ ను మాల సంఘాల జేఏసీ నాయకులు గురువారం కలిసి కాంగ్రెస్ పార్టీకి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని, దానం నాగేందర్ ను భారీ మెజార్టీతో గెలిపిస్తామని తెలియజేశారు. అనంతరం సికింద్రాబాద్ లో జరిగిన విలేకరుల సమావేశంలో చెరుకు రామచందర్ మాట్లాడుతూ నాగేందర్ కు మాల సంఘాలన్ని మద్దతు తెలిపి గెలిపించాలని నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. బీజేపీ ప్రభుత్వ హయాంలో దేశ వ్యాప్తంగా దళితులుపైన, క్రైస్తవులపైన, ఆదివాసీలపైన జరిగిన అనేక దాడులను ఖండించారు. దేశంలోని ప్రజలందరికీ రక్షణ లేకుండా పోయిందన్నారు. అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కు అనే ఆయుధంతో బీజేపీని భూస్థాపితం చేయాలని పిలుపు నిచ్చారు. మోడీ హయాంలో ప్రభుత్వ సంస్థలన్నీ ప్రయివేటికరించి అంబానీ, అదానీలకు కట్టబెట్టాలని చూస్తున్న విధానాన్ని ఆక్షేపించారు. 400పైగా సీట్లను ఇస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని, రాజ్యాంగ పీఠిక లోని లౌకిక వాదం అనే పదాన్ని మారస్తామని బీజేపీ పెద్దలు చెబుతున్నారని.. రాజ్యాంగాన్ని మార్చే హక్కు ఎవరికీ లేదని స్పష్టం చేశారు. కిషన్ రెడ్డిని ఓడించడం కోసం కిషన్ రెడ్డి అంతం మాలల పంతం అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లనున్నట్టు వెల్లడించారు. బేర బాలకిషన్ (బాలన్న) మాట్లాడుతూ కిషన్ రెడ్డి మాలల బద్ధ శత్రువని తెలిపారు. మాల మాదిగలు కలిసి ఉంటే వారి పప్పులుడకవని తమ మిత్రుడు కృష్ణ మాదిగను వారి వెంట తిప్పుకుంటూ నాటకాలాడుతూ మాలల ఆత్మ స్థైర్యాన్ని దెబ్బతిస్తున్నారని ఆరోపించారు. మాలల ఉనికే లేకుండా చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. కిషన్ రెడ్డి బినామీ డబ్బులన్ని మంద కృష్ణ మీద పెట్టి మాలల మీదకు ఎగదోస్తున్నారని చెప్పారు. మనువాదం వైపు వెళుతున్న బీజేపీకి అంటకాగుతూ దళితుల మధ్య చిచ్చు పెట్టవద్దని మంద కృష్ణకు హితవు పలికారు. నీ స్వలాభం కోసం చేస్తున్న పనులు తెలుసుకుంటున్న మాదిగలు కూడా నీకు దూరమౌతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాల సంఘాల జేఏసీ నాయకులు తాళ్లపల్లి రవి నాను, అనిల్ కుమార్, సత్యనారాయణ, రవి పాల్గొన్నారు.

హామీలను అమలు చేయని కాంగ్రెస్

- మాజీమంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ సికింద్రాబాద్ అభ్యర్థి పద్మారావు గౌడ్



నవతెలంగాణ-బేగంపేట్

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 5 నెలలు అవుతున్నా ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని బీఆర్ఎస్ సికింద్రాబాద్ అభ్యర్థి పద్మారావు గౌడ్, మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌లు అన్నారు. గురువారం సాయంత్రం సనత్ నగర్ లోని అల్లా ఉద్దీన్ కోటిలో వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం బస్తీ వాసులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ దొంగ హామీలతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికలలో ఎన్నికలలో గెలవడం కోసం అనేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారాలను నమ్మి మరోసారి మోసపోవద్దని సూచించారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాతనే అల్లా ఉద్దీన్ కోటి ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న అనేక సమస్యలు పరిష్కారించిన విషయాన్ని గుర్తుచేశారు. పట్టాల పంపిణీ, రోడ్లు, డ్రయినేజీ, తాగునీటి సరఫరా వ్యవస్థల ను అభివృద్ధి చేసిన విషయాన్ని తెలిపారు. ఎంతో మంది ప్రాణాలను బలిగొన్న హై టెన్షన్ విద్యుత్ లైన్ ను కూడా తమ ప్రభుత్వ హయాంలోనే తొలగించి బస్తీ వాసుల దీర్ఘకాలిక సమస్యను పరిష్కరించినట్టు తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలే కాకుండా అనేక సంక్షేమ కార్యక్రమాలను కూడా అమలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అయితే బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన పథకాలను కూడా అమలు చేయడం లేదని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పనితీరుకు, కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు ఉన్న తేడాను ప్రజలు గుర్తించారని అన్నారు. కిషన్ రెడ్డి కేంద్రమంత్రిగా ఉండి నియోజకవర్గ ప్రజలకు చేసిందేమీ లేదని ధ్వజమెత్తారు. కనీసం ప్రజల వద్దకు వచ్చిన పాపాన పోలేదన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న వ్యక్తి పద్మారావు గౌడ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం బస్తీవాసులు వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జి మేడే రాజీవ్ సాగర్, కార్పొరేటర్ కొలన్ లక్ష్మి, మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, బస్తీ అధ్యక్షులు కరీం లాలా, సభ్యులు జాఫర్, అస్రఫ్, రఫిక్, పాజిల్, రిజ్వానా, వసీం, నాయకులు ఖలీల్, జమీర్, సురేష్ గౌడ్, రాజేష్, ఆకుల రాజు, భూపాల్ రెడ్డి, పి.శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్ విజయారెడ్డి ఎన్నికల ప్రచారం



నవతెలంగాణ-బంజారా హిల్స్

జూబ్లీహిల్స్ డివిజన్ పరిధిలోని దుర్గ భవాని నగర్, గౌతమ్ నగర్, ఏబీఎన్ ఆంధ్రజ్యోతి చౌరస్తా నుంచి ఎలక్ట్రికల్ ఆఫీస్ పరిసర ప్రాంతాలలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి, ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను గెలిపించాలని కోరుతూ కార్పొరేటర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి విజయా రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మోహన్ యాదవ్, మహేందర్, శ్రీనివాస్, వెంకటేష్,యాదయ్య, పద్మప్రియాంక,ఎస్సీ సెల్ అధ్యక్షులు రాజు,బీసీ సెల్ అధ్యక్షులు కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైల్వేను పరిరక్షించి కార్మికుల హక్కులను కాపాడుతాం

- బీఆర్ఎస్ సికింద్రాబాద్ అభ్యర్థి పద్మారావు గౌడ్





నవతెలంగాణ-ఓయూ

రైల్వే సిబ్బంది ప్రయోజనాలను పరిరక్షించేలా తమ వంతు కషి చేస్తామని, రైల్వే కార్మికుల పక్షాన వారి గళాన్ని పార్లమెంటులో వినిపిస్తామని బీఆర్ఎస్ సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. గురువారం లాలాగూడలోని రైల్వే వర్క్ షాపు వద్ద కార్మిక సంఘాల నేతలతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ రైల్వేలో ప్రయివేటీకరణ వల్ల కార్మికుల ప్రయోజనాలు దెబ్బతింటున్నాయని తెలిపారు. పాత పింఛను విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్‌కు తాము మద్దతు తెలుపుతామని చెప్పారు. శాసనసభ్యుడిగా, రాష్ట్ర మంత్రిగా, డిప్యూటీ స్పీకర్‌గా వ్యవహరించిన దశల్లో కార్మికులకు అందుబాటులో నిలిచానని, ఎంపీగా అవకాశం కల్పిస్తే వారి శ్రేయస్సుకు పాటు పడతానని తెలిపారు. జంటనగరాల్లో రైల్వే క్వార్టర్స్ మరమ్మతులు, కొత్త క్వార్టర్స్ నిర్మాణం, మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని, గతంలో సైతం రైల్వే మంత్రికి, జీ.ఎం.కు వివిధ సందర్భాల్లో ప్రతిపాదించామని తెలిపారు. లాలాగూడ కేంద్రీయ రైల్వే ఆస్పత్రిలో సదుపాయాల మెరుగుదల, అంబులెన్స్ సదుపాయాల ఏర్పాటు, జెనెరిక్ మెడిసిన్స్ కౌంటర్ ఏర్పాటు, కరోనా వాక్సిన్ రైల్వే ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు అందించేలా గతంలో తమ ప్రభుత్వం నుంచి అనుమతి సాధించామని తెలిపారు. రైల్వే ఆస్పత్రిలో కరోనా బెడ్స్ ఏర్పాటు, ఐసోలేషన్ వార్డులను ఏర్పాటు చేయించామని, లాలాగూడ రైల్వే వర్క్ షాప్ ఉత్పాదనను పెంచేందుకు నిధులు మంజూరు చేయాలని, ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా ప్రతిపాదిం చామని తెలిపారు. రైల్వే లాండ్స్ పరిరక్షించుకొనేందుకు సహకరిస్తూనే అడ్డగోలుగా నిర్మించే ప్రహరీ గోడల వల్ల రైల్వే సిబ్బంది, స్థానికులు ఇబ్బంది పడుతున్న విషయాన్ని అధికారులకు తెలియచేశామని గుర్తు చేశారు. అలాగే కాజీపేట్‌లో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి స్థానిక నిరుద్యోగులకు అవకాశాలు కల్పించాలని ప్రతిపాదించామని తెలిపారు. తాజాగా ఇటీవల రంజాన్ మాసంలో రైల్వే ఉద్యోగులు పవిత్ర రోజా ఉపవాస దీక్షలు జరుపుకునేందుకు వీలుగా ఇండ్లకు ముందుగా చేరుకొందుకు ప్రతిపాదించి అనుమతిని సాధించామని, సితాఫలమండిని మోడల్ స్టేషన్ గా అభివద్ధి చేయాలనే ప్రతిపాదనలను మొట్ట మొదటి సారిగా 2016లో అందించినట్టు చెప్పారు. రైల్వే ఉద్యోగుల పిల్లల ఉన్నత విద్యావకశాలకు వీలుగా మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ ఏర్పాటు చేయాలని, క్రీడలకు ఉపకరించే హాకీ అకాడమి ఏర్పాటు చేయాలని తామే ప్రతిపాదించామని తెలిపారు. రైల్వే జూనియర్ కాలేజీ గుర్తింపు రుసుం తగ్గించేందుకు వీలుగా అప్పటి ముఖ్యమంత్రి కార్యాలయాన్ని సంప్రదించి ఆర్డర్స్ తెప్పించామని, స్థానిక విద్యార్థులకు సీట్స్ పెంచేలా జీ.ఎం.పై వత్తిడి తెచ్చామని పద్మారావు గౌడ్ పేర్కొన్నారు. కాగా పద్మారావు గౌడ్‌తో రైల్వే ఓబీసీ ఉద్యోగుల సంఘం నేతలు, పాత పింఛను పునరుద్ధరణ కమిటి ప్రతినిధులు సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత రమేష్, కార్మిక సంఘాల నేతలు పాల్గొన్నారు.

కార్పొరేటర్ దేదీప్య ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

వెంగళరావు నగర్ డివిజన్‌లో ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆదేశాల మేరకు కార్పొరేటర్ దేదీప్య రావు, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు విజయ్ స్థానిక మహిళలు నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి బీఆర్ఎస్ సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పద్మారావు గౌడ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, కారు గుర్తుపై ఓటు వేయాలని విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ శ్యామ్ రావు, డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మూడు రోజులు మద్యం అమ్మకాలు బంద్



- హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-సిటీబ్యూరో

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రేపటి(శనివారం) నుంచి మూడు రోజుల పాటు హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల్లో మద్యం అమ్మకాలపై నిషేధం విధిస్తూ నగర పోలీసు కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి గురువారం ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 13న పోలింగ్ నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా శనివారం సాయంత్రం ఆరు గంటల నుంచి సోమవారం సాయంత్రం 6 గంటల వరకు మద్యం అమ్మకాలపై నిషేధం విధించారు. వైన్ షాప్‌లు, బార్‌లు, పబ్‌లకు ఈ ఆదేశాలు వర్తిస్తాయని కమిషనర్ తెలిపారు.

ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని సందర్శించిన కమిషనర్



నవతెలంగాణ-సిటీబ్యూరో

సికింద్రాబాద్ లోని కేంద్రీయ విద్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పరిశీలించారు. ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌ను వంద శాతం వినియోగించుకునేలా శుక్రవారం, శనివారం (మే 9, 10 తేదీల్లో) ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలు కొనసాగిస్తున్నట్టు తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఇప్పటి వరకు ఎంత మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారని సంబంధిత సిబ్బందిని ఆరా తీశారు. పోస్టల్ బ్యాలెట్ కు సంబంధించి ఆయా ప్రక్రియ సజావుగా జరుగుతుండటం పై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.



కాంగ్రెస్ బీఆర్ఎస్ నాయకుల మధ్య ఘర్షణ

- ఒకే చోట ఒకే సమయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ మేయర్ ప్రచారం
- ఓ వ్యక్తి మీసాలు మెలేయడంతో మొదలైన గొడవ..

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

బోరబండలో గురువారం సాయంత్రం కాంగ్రెస్ బీఆర్ఎస్ నాయకుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఇరు పార్టీలకు సమయం, ఒకేచోట ప్రచారం చేయడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బోరబండలో గురువారం సాయంత్రం 6 గంటల నుంచి ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ భారీ సంఖ్యలో తన అనుచరులతో, బోరబండ లోని కాంగ్రెస్ నాయకుడు కార్పొరేటర్, మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ ఇంటి వద్దకు వచ్చి అక్కడ ఉన్న మసీదులోకి వెళ్లి నమాజు జరుపుతుండగానే కార్యకర్తలతో కలిసి చిల్లాకు పూలమాల వేశారు. అనంతరం ర్యాలీగా బాబా ఫసియుద్దీన్ ముందు నుంచే వెళ్తుండగా ఆగ్రహించిన బాబా.. ఎమ్మెల్యేని అడ్డుకొని నమాజు జరుగుతుండగా ప్రచారం చేశాడని, అక్రమంగా మసీదులోనికి వెళ్లాడని అక్కడే ఉన్న ఎస్సై నాగుల్ మేరాతో విషయం చెప్పారు. అన్ని ఆధారాలు ఉన్నాయని వీడియోలు తీశామని వెంటనే ఎమ్మెల్యేపై కేసు రిజిస్టర్ చేయాలని కోరారు. పై అధికారులకు విషయం తెలియపరచి చర్యలు తీసుకుంటామని బాబాకు పోలీసులు హామీ ఇచ్చారు. రెండు పార్టీలు ఒకే సమయంలో ఒకే ఏరియాలో ప్రచారాలు చేస్తున్నప్పటికీ ఒక ఎస్సై ,ఇద్దరు కానిస్టేబుళ్లు మాత్రమే ప్రచారంలో కనబడ్డారు.

అనంతరం ర్యాలీగా బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు వెళ్లి బోరబండ లోని సైట్ 3 వీకర్ సెక్షన్ లో ఎదురుపడ్డారు. కాంగ్రెస్ ప్రచార వాహనంపై ఆ పార్టీ నాయకులు ప్రచారం చేస్తుండగానే, ఆ పక్కనుంచే బీఆర్ఎస్ నాయకులు ర్యాలీగా వెళ్లారు. ఒక ఎస్సై ఇద్దరు కానిస్టేబుళ్ల మాత్రమే ఉండి వారిని ముందుకు పంపిస్తుండగా , ఓ వ్యక్తి మీసాలు తిప్పాడు. అది చూసిన కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే ప్రచార రథం పైకి చెప్పులు, వాటర్ బాటిళ్ల విసిరి వేశారు. ఈ క్రమంలో చెప్పు ఎమ్మెల్యే కి తాకింది. దాంతో పోలీసులు ఇరువర్గాలను అడ్డుకొని బీఆర్ఎస్ నాయకులను ముందుకు పంపించారు. రెండు పార్టీలకు ఒకే ఏరియాలో ఒకే సమయంలో అనుమతి ఎలా ఇచ్చారని కనీసం 10 మంది కూడా పోలీసులు బందోబస్తులో లేరని పలువురు ఆరోపిస్తున్నారు. గొడవకు ప్రధాన కారణం ఓ బీఆర్ఎస్ నాయకుడు మీసాలు తిప్పటమేనని కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నారు.



పోల్ వార్-2024

నవతెలంగాణ
www.navatelangana.com

కులం - మతం ఆధారంగా ఓటేయొద్దు

వారిద్దరూ టూరిస్టులు.. ఇక్కడ ఉండరు

- తెలంగాణ కోసం తెగించి కొట్లాడేది బీఆర్ఎస్సే..
- మోడీ చేసిన అభివృద్ధి ఏమీ లేదు : బీఆర్ఎస్ యువ ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్



నవతెలంగాణ- కంటోన్మెంట్

"కులం, మతం ఆధారంగా ఓటెయొద్దు.. మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థి సునితా మహేందర్‌రెడ్డి, బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ పొలిటికల్ టూరిస్టులు.. బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాత్రమే లోకల్.. ఉప్పల్‌లోనే ఉంటాడు.. కాబట్టి రాగిడిని భారీ మెజార్టీతో గెలిపించాలి" అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సికింద్రాబాద్ ఇంపీరియల్ గార్డెన్స్‌లో గురువారం నిర్వహించిన బీఆర్ఎస్ యూత్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు.

మల్కాజ్‌గిరి కాంగ్రెస్ అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డిది తాండూర్.. ఆమె చేవెళ్ల సీటు అడిగితే బలవంతంగా రేవంత్ రెడ్డి మల్కాజ్‌గిరి సీటు కట్టబెట్టారని తెలిపారు. అలాగే బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ స్థానికుడు కాదని, హుజురాబాద్ అని అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి మాత్రమే లోకల్ అని తెలిపారు. కావునా రాగిడి లక్ష్మారెడ్డిని, బీఆర్ఎస్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత సాయన్నను గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలకే గ్యారంటీ లేదు కాబట్టి ఆ పార్టీ నేతలు చెప్పే మాటలకు ఏం గ్యారంటీ ఉంటుందని ప్రశ్నించారు. ఊసరవెల్లి రంగులు మార్చినట్టు హామీల అమలు గురించి రేవంత్ రెడ్డి నెలలు, తారీఖులు మారుస్తున్నారని విమర్శించారు. రేవంత్ పాలనలో కొత్త పరిశ్రమలు రాకపోగా.. ఉన్న ఇండస్ట్రీలు తరలిపోతున్నాయని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ అద్భుతంగా అభివృద్ధి చెందిందని తెలిపారు. యాదాద్రిలాంటి అద్భుతమైన ఆలయాన్ని నిర్మించామని గుర్తు చేశారు. యువత అంతా ఓటింగ్‌లో పాల్గొని నచ్చిన నాయకుడికి ఓటేయాలని సూచించారు.

పదేండ్ల కింద మోడీ ఇచ్చిన హామీలేవీ అమలు కాలేదని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా క్రూడాయిల్ ధర తగ్గినా దేశంలో పెట్రోల్ ధరలు తగ్గించలేదన్నారు. పదేండ్లలో పెట్రోల్, డీజిల్ రేట్లు పెంచి ప్రజల నుంచి రూ.30 లక్షల కోట్లు వసూలు చేశారని వివరించారు. అందులో నుంచి రూ.14.5 లక్షల కోట్లతో అంబానీ, అదానీల రుణాలను మాఫీ చేశారని ఆరోపించారు. ఇది నిజం కాదని బీజేపీ నేతలు చెబితే తాను రాజీనామాకు సిద్ధమని సవాల్ విసిరారు. ఎన్నికల్లో తెలంగాణ కోసం తెగించి కొట్లాడే బీఆర్ఎస్‌కే మద్దతివ్వాలన్నారు. ఓటు వేసిన అనంతరం వీవీ ప్యాట్ స్లిప్పులను కూడా చూసుకోవాలని సూచించారు. ఈ సమ్మేళనంలో బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత, మాజీ మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి, కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సబ్బండ వర్ణాలకు అవస్థలు తప్పవు

కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుకు అంతా కృషి చేద్దాం : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

- మోడీ హయాంలో ప్రజాస్వామ్యం ఖూనీ : ఎంపీ రేణుకా చౌదరి
- కాంగ్రెస్ అభ్యర్థి రాఘురామ్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ.. ఖమ్మం మిర్చియార్డులో కార్మికులు, వ్యాపారులతో సమ్మేళనం

నవతెలంగాణ- ఖమ్మం

లోక్‌సభ ఎన్నికల్లో పొరపాటున మోడీ మళ్ళీ అధికారంలోకి వస్తే.. దేశంలో ఇవే చివరి ఎన్నికలు అవుతాయని, రాజ్యాంగాన్ని ఎత్తివేసి ఆయన నియంతలా వ్యవహరిస్తారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. గురువారం ఖమ్మంలోని మిర్చి మార్కెట్ సమీపంలోని ఆదిలక్ష్మి కోల్డ్ స్టోరేజ్ ప్రాంగణంలో దిగుమతి శాఖ అధ్యక్షులు దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు అధ్యక్షతన కార్మిక, వ్యాపారుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తమ్మినేని మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని, బీజేపీని చిత్తుచిత్తుగా ఓడించడమే పరిరక్షణ మార్గం అని అన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి దిక్సూచిలా ఉన్న భారత రాజ్యాంగాన్ని రద్దుచేసి, మనుధర్మ రాజ్యాంగాన్ని తీసుకొస్తారని విమర్శించారు. అందరికీ ఇండ్లు, అర్హులకు ఉద్యోగాలు, రైతులకు మూడింతల మద్దతు ధర అంటూ మోడీ అధికారంలోకి వచ్చి ఇవేమీ ఆచరణలో పెట్టలేదని తెలిపారు. బీసీ కులగణన చేపట్టి, అన్ని తరగతుల వారికి పూర్తిస్థాయిలో రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్‌కు వామపక్షాలు పూర్తిస్థాయిలో మద్దతు తెలుపుతున్నాయని, రాష్ట్రంలోనే ఖమ్మం ఎంపీ స్థానంలో అత్యధిక మెజారిటీ సాధిస్తుందని తెలిపారు.

రాజ్యసభ సభ్యులు రేణుకాచౌదరి మాట్లాడుతూ.. ప్రధాని మోడీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని, అరాచకపాలన సాగిస్తున్నారని అన్నారు. ప్రజలు చూస్తూ ఊరుకోవద్దని, ఓటు ద్వారా బుద్ధిచెప్పాలని విజ్ఞప్తి చేశారు. ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురామ్‌రెడ్డి మాట్లాడుతూ.. పదేండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదని, రూ.7 లక్షల కోట్ల అప్పులు చేసి ప్రజలపై పెనుభారం మోపిందని విమర్శించారు. తనకు ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించాలని, ప్రజాసేవ చేసుకుంటానని తెలిపారు.

తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ.. మోడీ నల్లధనం తీసుకొస్తానని తేలేదని, రెండు కోట్ల ఉద్యోగాలని ఉన్నవి పీకారని అన్నారు. ఈ దేశానికి ప్రధాని మోడీ మహమ్మారిలా తయారయ్యారని, వామపక్షాలతో కలిసి నిలువరిద్దామని అన్నారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పనైపోయిందని, దానికి ఓటు వేస్తే మురిగిపోయినట్లేనని అన్నారు. రఘురామ్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగేందర్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణ, సీపీఐ రాష్ట్ర నాయకులు బాగం హేమంతరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.విక్రమ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ మానుకొండ రాధా కిషోర్, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు యర్రా శ్రీనివాసరావు, తుశాకుల లింగయ్య, భూక్యా శ్రీనివాసరావు, టీపీసీసీ నేత మద్ది శ్రీనివాసరెడ్డి, మద్దినేని స్వర్ణకుమారి, కార్పొరేటర్లు యర్రా గోపి, యల్లంపల్లి వెంకట్రావు, బండారు యాకయ్య, బండారు వీరబాబు, వజినేపల్లి శ్రీనివాసరావు, ఎస్‌కే సైదులు, పత్తిపాక నాగ సులోచన, షేక్ హిమామ్, మద్ది సత్యం కైలాసప వేణు తదితరులు పాల్గొన్నారు.

వేములవాడకు కోడెనూ ఇవ్వలేదు

- మోడీ నాయకత్వంలో ప్రమాదంలో ప్రజాస్వామ్యం : రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

వేములవాడకు వచ్చిన నరేంద్ర మోడీ ఆలయ అభివృద్ధికి ఏదైనా ఇస్తారనుకున్నాం.. కానీ కోటి రూపాయలు కాదు కదా.. ఒక కోడె కూడా ఇవ్వలేదని రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని తిరుమల గార్డెన్‌లో సీపీఐ నియోజకవర్గ నాయకులతో జరిగిన సమావేశంలో మంత్రి పొన్నం మాట్లాడారు. రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లు ఎత్తేయాలనే కుట్రతో నరేంద్ర మోడీ ఉన్నారన్నారు. ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు విజయానికి సీపీఐ నాయకులు సమిష్టిగా కృషి చేయాలని కోరారు. 30 సంవత్సరాల తరువాత మోడీ ప్రభుత్వం సింగిల్ లార్జెస్ట్ పార్టీగా వచ్చిందన్నారు. ఇప్పుడు ఇస్ బార్ చార్ సౌ అంటూ .. 400 సీట్లు



వస్తాయని అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. పైకి శ్రీరామ్.. లోలోపల రిజర్వేషన్లకు రాంరాం.. చెబుతున్నారన్నారు. దేశానికి ఏం చేశారో చెప్పుకోకుండా అక్షింతలు వచ్చాయా...? రాముడు ఫొటో వచ్చిందా అంటున్నారని విమర్శించారు. మొదటి, రెండో విడత పోలింగ్ తరువాత ప్రధాని దిగజారి మాట్లాడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జాతీయ కార్యదర్శి చాడా వెంకట్‌రెడ్డి, నియోజకవర్గస్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మా సమస్యలు పరిష్కరిస్తేనే ఓట్లేస్తాం..

- లేకుంటే బహిష్కరిస్తాం.. భద్రాద్రి జిల్లా పెద్ద వెంకటాపురం గ్రామస్తుల తీర్మానం



నవతెలంగాణ- ఆళ్ళపల్లి

"మా గ్రామ సమస్యలు పట్టించుకోని నాయకులకు ఓట్లెందుకు వేయాలి.. సమస్యలను పరిష్కరిస్తేనే పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు వేస్తాం.. లేదంటే ఎన్నికలను బహిష్కరిస్తాం" అని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండలం పెద్ద వెంకటాపురం గ్రామస్తులు తీర్మానించారు. తమ గ్రామ ప్రధాన సమస్యలు తీర్చాకే ఓట్లడగటానికి రావాలని, అంతవరకు రావొద్దని గురువారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామ పెద్దలు మాట్లాడుతూ.. గ్రామంలో సుమారు 500 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. గతంలో గెలిచిన నాయకులు తమ సమస్యలు పట్టించుకోకుండా మొఖం చాటేస్తున్నారని, అబద్ధపు హామీలిచ్చి, మాయ మాటలు చెప్పి పబ్బం గడుపు కుంటున్నారని విమర్శించారు. గతంలో అనేక పర్యాయాలు ఎన్నికల సమయం లో మోసపోయామని, అందుకే ఈసారి ఈ నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు.

మండల కేంద్రం నుంచి గ్రామానికి రహదారి సౌకర్యం, త్రీఫేస్ కరెంట్, తాగునీటి సౌకర్యం, సింగారం, బూసరాయి గ్రామాలకు వెళ్లడానికి బీటీ రోడ్లు, గ్రామంలో సెల్ టవర్ ఏర్పాటు, అంగన్వాడీ నూతన భవనం వెంటనే నిర్మించాలని కోరారు. వీటిని పరిష్కరిస్తేనే ఓట్లు వేస్తామని స్పష్టం చేశారు. పోడు భూములకు ఫారెస్ట్ అధికారుల నుంచి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ దొర, పటేల్‌లు వజ్జ సురేందర్, కొమరం నాగరాజు, మాజీ సర్పంచ్ వజ్జ నరసింహారావు, హరికృష్ణ, కల్యాణ్, వజ్జ సత్యం, వజ్జ వసంతరావు, శేఖర్, కె.లక్ష్మి, వి.పద్మ, భుజంగరావు, రాంబాబు, దేవకుమారి, సుజాత, రాజేష్, ఉమా, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.



ఎన్డీఏ కూటమికి 200 సీట్లు దాటవు

- టీమిండియాదీ అదే పరిస్థితి
- ప్రాంతీయ పార్టీలదే కీలక పాత్ర

బీఆర్ఎస్ 16 గెలిస్తే తెలంగాణ ప్రయోజనాలకు భరోసా : మాజీ మంత్రి జగదీష్ రెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పార్లమెంటు ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికైనా, టీమిండియాకైనా 200 సీట్లు దాటవనీ, ఏ కూటమికి మెజార్టీ సీట్లు రావని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత జగదీష్ రెడ్డి అభిప్రాయపడ్డారు. గురువారం హైదరాబాద్‌లోని సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీట్ ది ప్రెస్‌లో ఆయన మాట్లాడారు. కేంద్రంలో కొత్త ప్రభుత్వ ఏర్పాటులో ప్రాంతీయ పార్టీలే కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. బీఆర్ఎస్ మాత్రమే తెలంగాణ ప్రయోజనాల కోసం పోరాడే పార్టీ అనీ, బీజేపీ, కాంగ్రెస్‌లకు ఇతర రాష్ట్రాల ప్రయోజనాల ముందు తెలంగాణ ప్రయోజనాలు పట్టవని విమర్శించారు. రాష్ట్రానికి అటు, ఇటు ఉన్న రాష్ట్రాల్లో తమ ప్రాబల్యం కోసం తెలంగాణ రైతుల ప్రయోజనాలను తాకట్టు పెట్టిన సందర్భాలున్నాయని ఉదహరించారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో 16 సీట్లు బీఆర్ఎస్ గెలిస్తే ... ఇక తెలంగాణ ప్రయోజనాలకు ఢోకా ఉండదని చెప్పారు.

ఇప్పటికీ రాష్ట్రంలో బీఆర్ఎస్ బలంగా ఉందనీ, కేసీఆర్ బలమైన నేతగా ఉన్నారని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీలకు పలు నియోజకవర్గాల్లో అభ్యర్థులు లేక బీఆర్ఎస్ నుంచి నేతలను తీసుకుని టికెట్లు ఇచ్చారని చెప్పారు. దేశంలోనే తెలంగాణను అన్ని రంగాల్లో నెంబర్ వన్‌గా సీఎం కేసీఆర్ తీర్చిదిద్దారని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ డెలివరీ చేసుకునే స్థాయికి వైద్యరంగాన్ని తీసుకెళ్లారనీ, గురుకులాలతో పేదలకు మెరుగైన విద్యనందించారని గుర్తుచేశారు. అలాగే వ్యవసాయ, దాని అనుబంధ రంగాలను అభివృద్ధి చేసి ఆకలికేకల తెలంగాణను అన్నపూర్ణ తెలంగాణగా మార్చారని చెప్పారు. అయితే గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అధికంగా ఆశలు చూపించి, అధికారంలోకి వచ్చిన మొదటిరోజు నుంచి మోసం చేయడం మొదలుపెట్టిందని విమర్శించారు. ప్రజలు కాంగ్రెస్ మోసాలను గ్రహించి పార్లమెంటులో బీఆర్ఎస్‌ను గెలిపించాలని నిర్ణయించుకున్నట్టు తెలిపారు. ప్రధాని మోడీ, సీఎం రేవంత్ రెడ్డి ఇద్దరూ ఒక్కటేనని జగదీష్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్‌కు కేంద్రంలో ఉన్న బీజేపీ సహకరించలేదని తెలిపారు. కాళేశ్వరం నివేదికను కేంద్రం లీక్ చేసి సహకరించిందని ఉదహరించారు. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం తదితర విషయాలను ముందుకు తెచ్చి తాగునీరు, విద్యుత్ సమస్యలను చర్చకు రాకుండా కాంగ్రెస్ కుట్ర చేస్తున్నదని విమర్శించారు. మైనార్టీలకు రిజర్వేషన్ల తొలగింపును సమర్ధించేంది లేదని స్పష్టం చేశారు. యస్ఎల్‌బీసీని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ తొమ్మిదేండ్ల పాలనలో ఎందుకు పూర్తి చేయలేదని పోయిందని ప్రశ్నించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలిసే...కాంగ్రెస్ అలవి కాని హామీలను ఇచ్చి మోసం చేసిందే కాకుండా... ఆ నెపాన్ని కేంద్రంపై నెట్టి చేతులు దులుపుకోవాలని చూస్తున్నదన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్ ప్రజలకు ఉపయోగపడని చెత్త మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు.



రేవంత్ రెడ్డిని ఎందుకు వదిలేశారు?

-మోడీకి సూటి ప్రశ్న

సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి డబ్బుల సంచులు మోస్తున్నారని ఆరోపిస్తున్న ప్రధాని నరేంద్రమోడీ చర్యలెందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం అధీనంలో ఉన్న ఈడీ, సీబీఐ తదితర దర్యాప్తు సంస్థలు ఎందుకు మిన్నకుండిపోయాయో ప్రధాని వివరణ ఇవ్వాలని జగగీష్ రెడ్డి డిమాండ్ చేశారు. ఇద్దరూ ఒక్కటయ్యారనేందుకు ఇదే నిదర్శనమని తెలిపారు.



సరికొత్త సస్పెన్స్ థ్రిల్లర్.. సిట్

అరవింద్ కృష్ణ, రజత్ రాఘవ కాంబోలో రాబోతున్న సస్పెన్స్ థ్రిల్లర్ 'సిట్' (స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్). ఎస్ఎన్ఆర్ ఎంటర్టైన్మెంట్స్, వైజాగ్ ఫిలిం ఫ్యాక్టరీ, వాసిరెడ్డి సినిమాస్ బ్యానర్స్ పై ఈ సినిమాని నాగిరెడ్డి, తేజ్ పల్లి, గుంటక శ్రీనివాస్ రెడ్డి నిర్మిస్తున్నారు. విబిఆర్ (విజయ్ భాస్కర్ రెడ్డి) దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతోంది.

ఇందులో అరవింద్ కృష్ణ పవర్ ఫుల్ పోలీసాఫీసర్‌గా, రజత్ రాఘవ్ కీలక పాత్రని పోషిస్తున్నారు. నటాషా దోషి హీరోయిన్‌గా నటిస్తుండగా, రుచిత సాధినేని, అనుక్ రాథోడ్, కౌశిక్ మేకల తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. తాజాగా ఈ చిత్ర ట్రైలర్‌ని యువ హీరో విశ్వక్ సేన్ విడుదల చేశారు. ట్రైలర్ చాలా ఆసక్తికరంగా ఉందని ఆయన మూవీ యూనిట్‌ని అభినందించారు. ఈ చిత్రానికి బాలిరెడ్డి, రమేష్ గుండా, వాసిరెడ్డి నరేంద్ర సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.

నవచిత్రం

తెలుగులోనూ విజయం ఖాయం

తమిళంలో ఘన విజయం సాధించిన 'రంగోలి' చిత్రాన్ని తెలుగులో 'సత్య'గా విడుదల నేడు (శుక్రవారం) విడుదల చేస్తున్నారు. హమరేష్, ప్రార్థన జంటగా వాలి మోహన్ దాస్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాని శివం మీడియా పై నిర్మాత శివమల్లాల తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నారు.



శివ మల్లాల

ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, 'ఇది అచ్చ తెలుగు సినిమాలా ఉంటుంది. హీరో ధనుష్ లాగా, జీ.వి.ప్రకాష్ లాగా ఉన్నాడని అందరూ అనడం. అలాగే ఈ సినిమాని తమిళంలో రెడ్ జైంట్ ప్రొడక్షన్స్ రిలీజ్ చేయడం, అమెజాన్ వాళ్ళు ఈ సినిమా రైట్స్ అడగడం, అలాగే సోషల్ మీడియాలో కూడా దాదాపు 2 మిలియన్ల మంది 'రంగోలి 2' ఎప్పుడు అని పోస్టులు పెడుతున్నారు. అంత హైప్ ఉన్న సినిమాని తెలుగులోకి తీసుకురావడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమాలో చదువు, ఫాదర్, సన్ బంధమే కాకుండా ఫ్యామిలీ ఎమోషన్స్ ఉంటాయి. ఇది తెలుగులోనూ కచ్చితంగా విజయం సాధిస్తుంది' అని తెలిపారు.



Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

రాష్ట్రాలపై కేంద్రం పెత్తనం

- కపిలవాయి దిలీప్‌కుమార్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం పెత్తనం చేస్తున్నదని టీపీసీసీ ఎలక్షన్ మేనేజ్‌మెంట్ కమిటీ కన్వీనర్ కపిలవాయి దిలీప్‌కుమార్ విమర్శించారు. మోడీ సర్కారు రాష్ట్రాల హక్కులను హరిస్తూ...వాటిని నిర్వీర్యం చేస్తున్నదని వాపోయారు. పంచాయతీరాజ్ చట్టంలోని గైడ్‌లైన్స్‌ను కేంద్రం పాటించడం లేదన్నారు.గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో మాజీ మంత్రి పుష్పలీల, డాక్టర్ లింగం యాదవ్‌తో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. గ్రామపంచాయతీ నిధులపై కేంద్రం అజమాయిషీ చేస్తున్నదని విమర్శించారు.బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రాష్ట్రాలకు హక్కులు ఉండబోవన్నారు.దేశంలో బీజేపీకి రెండువందల సీట్లకు మించి రావన్నారు. మోడీ గ్రాఫ్ వంద శాతం పడిపోయిందని పుష్పలీల ఎద్దేవా చేశారు. ఓడిపోతామన్న ఫ్రస్టేషన్‌లోనే మోడీ, ఆ పార్టీ నేతలు మాట్లాడుతున్నారని విమర్శించారు.

ప్రజ్వల్ కోసం మోడీ ప్రచారం దుర్మార్గం

- ఏఐసీసీ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కాలంబ



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రేపిస్టు ప్రజ్వల్ రేవణ్ణ కోసం ప్రధాని మోడీ ప్రచారం చేయడం దుర్మార్గమని ఏఐసీసీ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కాలంబ అన్నారు. వేల మంది మహిళలను బలత్కారం చేశారనీ,వారి వీడియోలను చిత్రీకరించారని గుర్తు చేశారు.మహిళా క్రీడాకారులను లైంగికంగా వేధించిన బ్రిజ్ భూషణ్ కుటుంబానికి లోక్‌సభ సీటును బీజేపీ ఇచ్చిందని విమర్శించారు.ఈ విషయమైన మహిళలు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. గురువారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో జాతీయ అధికార ప్రతినిధి సుజాతపాల్,మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు సునీతారావుతో కలిసి అల్కాలంబ విలేకర్లతో మాట్లాడారు. దేశంలో మహిళలకు రక్షణ లేకుండాపోయిందని ఈసందర్భంగా ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ మహిళలను వంటింటికే పరిమితం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగాన్ని మార్చడం ద్వారా రిజర్వేషన్లు ఎత్తివేయాలని బీజేపీ పన్నాగం పన్నుతున్నదని తెలిపారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా కోసం మహాలక్ష్మి రూ.500కు గ్యాస్,ఆరు గ్యారంటీ స్కీములు అమలు చేస్తున్నాయన్నారు.కర్నాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళాభివృద్ధి కోసం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని తెలిపారు.మహిళా సాధికారత కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమవుతుందన్నారు.అదానీ,అంబానీలకు మోడీ దేశ సంపదను దోచిపెడుతున్నారని ఆరోపించారు.దేశంలో ప్రజాస్వామ్యం ఉండాలన్నా...మహిళలకు రక్షణ కావాలన్నా...కాంగ్రెస్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు.

మున్నేరులో ముగ్గురు బాలురు మృతి

నవతెలంగాణ-ఖమ్మం రూరల్

మున్నేరులో పడి ముగ్గురు చిన్నారులు ప్రాణం కోల్పోయారు. ఈ విషాద ఘటన ఖమ్మంరూరల్ మండలం గుదిమళ్ల సమీపంలో గురువారం జరిగింది. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం నగరం మమత రోడ్డులోని రామచంద్రయ్య నగర్‌లో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న ఆముదాల చిరంజీవి ఆటో డ్రైవర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. మున్నేరులో చేపలు పట్టేందుకు చిరంజీవి తన ఇద్దరు కుమారులు లోకేశ్(14), హరీశ్(12), వారి ఇంటి పక్కనే ఉండే బానోత్ గణేశ్ (14)తో కలిసి వెళ్లారు. ఖమ్మం-దేవరపల్లి జాతీయ రహదారి కోసం గుదిమళ్ల-దంసలాపురం గ్రామాల మధ్య మున్నేరుపై వంతెన నిర్మాణ పనులు జరుగుతు న్నాయి. వంతెన పిల్లర్ల కోసం మున్నేరులో గుంతలు తవ్వారు. ఆ గుంతలో చేపలు పట్టేందుకు నలుగురూ దిగారు. చిరంజీవి ఓ వైపున ఉండి చేపలు పడుతుండగా, మరోవైపు అవతలి ఒడ్డున ముగ్గురు బాలురులు ఈతకొడుతున్నారు. పిల్లర్ కోసం తవ్విన గుంత లోతుగా ఉండటాన్ని గమనించని చిన్నారులు అందులో మునిగిపోయారు. చిరంజీవితో పాటు, కొంత దూరంలో చేపల వేటకు వచ్చిన స్థానికులు వెంటనే గల్లంతయిన వారి కోసం గాలింపు చేపట్టారు. విషయం తెలిసిన పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అందరూ కలిసి గాలింపు చేపట్టగా ముగ్గురి మృతదేహాలు లభ్యమయ్యాయి. సంఘటనా స్థలాన్ని శిక్షణ ఐపీఎస్ అధికారి మౌనిక, స్థానిక పోలీసులు సందర్శించారు. మృతదేహాలను ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

లోకేశ్ భద్రాచలంలోని గురుకుల పాఠశాలలో 8వ తరగతి పూర్తి చేశాడు. హరీశ్ ఖమ్మం రోటరీనగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో 5వ తరగతి పూర్తి చేశాడు. బానోత్ గణేశ్ స్వగ్రామం రఘునాథపాలెం మండలం రాంక్యాతండా. గణేష్ కుటుంబం కొంత కాలంగా ఖమ్మం మమత రోడ్డులోని రామచంద్రయ్యనగర్‌లో గుడిసె వేసుకొని నివాసం ఉంటోంది. గణేశ్ చిన్నప్పుడే తండ్రి చనిపోయాడు. తల్లి కళావతి రోడ్డుపక్కనే రాగి జావ విక్రయిస్తూ కుమారుడిని చదివించేది. ఈ నేపథ్యంలో ఈ ప్రమాదం జరగడం ఆ కుటుంబాల్లో తీవ్ర విషాదం నింపింది.

జగన్ విదేశీ పర్యటనకు అనుమతించొద్దు

- కోర్టులో సిబిఐ వాదనలు




హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విదేశీ పర్యటనకు అనుమతి వ్వొద్దని సిబిఐ న్యాయస్థానాన్ని సిబిఐ కోరింది. విదేశాలకు వెళ్లేందుకు అనుమతి కోరుతూ వైఎస్ జగన్ బుధవారం దాఖలు చేసిన పిటిషన్‌పై సిబిఐ కోర్టులో గురువారం విచారణ జరిగింది. జగన్‌పై ఆర్థిక లావాదేవీలకు సంబంధించి ముఖ్యమైన కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, ఇటువంటి సమయంలో ఆయనకు విదేశీ పర్యటనలకు అనుమతులు ఇవ్వొద్దని సిబిఐ న్యాయవాది కోర్టులో వాదనలు వినిపించారు. ఈ నెల 17 నుంచి జూన్ ఒకటి వరకు యూరప్ వెళ్లేందుకు అనుమతించాలని వైఎస్ జగన్ కోర్టును అభ్యర్థించిన సంగతి తెలిసిందే. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును ఈ నెల 14వ తేదీకి వాయిదా వేసింది.

భారత్‌కు జంక్‌ఫుడ్ ముప్పు

'అనారోగ్యకరమైన ఆహారంతో 50 శాతానికి పైగా వ్యాధులు'

ఆధునిక జీవనశైలితో వస్తున్న మార్పులు అనేక అనారోగ్యాలను తెచ్చిపెడుతున్నాయి. ఉపాధి అవకాశాల కోసం ప్రజలు పల్లెలు వదిలి నగరాలకు రావడం పెరుగుతోంది. అంతేకాదు... గతంతో పోలిస్తే పల్లెల్లోనూ నగరీకరణ పోకడలు పెరిగాయి. దాంతో పట్టణాల్లోనే కాదు... పల్లెల్లోనూ కాలుష్యం పెరగడం, పచ్చదనం తగ్గడం, ఆటలాడటానికి అనువైన స్థలాల లేమి వంటివి పెరిగాయి. ఇలాంటి మరెన్నో కారణాలు అనారోగ్యానికి చేర్చుతున్నాయి.





న్యూఢిల్లీ: దేశ జనాభాలో 56 శాతానికి పైగా అనారోగ్యకరమైన ఆహార పదార్థాల వల్లనే అనారోగ్యం బారిన పడుతున్నారని భారత వైద్య పరిశోధనా మండలి, జాతీయ పోషకాహార సంస్థ (ఐసీఎంఆర్..ఎన్ఐఎన్) పేర్కొన్నాయి. పోషకాహార లోపాలను నివారించడానికి బుధవారం 17 ఆహార మార్గదర్శకాలను విడుదల చేశాయి.

ఆరోగ్యకరమైన ఆహారం మాత్రమే శారీరక శ్రమ కరోనరీ హార్ట్ డిసీజ్, హైపర్‌టెన్షన్‌ను తగ్గించగలదు. టైప్ 2 డయాబెటిస్‌ను 80 శాతం వరకు నివారి స్తుంది. ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడం ద్వారా అకాల మరణాలను నివారించవచ్చునని హైదరాబాద్ ఆధారిత సంస్థ తెలిపింది.

ఎలా నివారించవచ్చు..

చిన్న చిన్న జాగ్రత్తలతోనే అనారోగ్యాన్ని చాలావరకు నియంత్రించవచ్చు. ఆహారంలో ఉప్పు తగ్గించుకోవడం, తాజాపండ్లు, ఆకుకూరలు, కాయగూరలు ఎక్కువగా తీసుకోవడం, స్థూలకాయం ఉంటే తగ్గించుకోవడం, పొగతాగే అలవాటు, మద్యం మానేయడం వంటివి చేస్తే చాలు రక్తపోటుతో వచ్చే అనర్థాలను చాలావరకు నివారించవచ్చు. ఆరోగ్యంగా జీవించొచ్చు. కానీ అనివార్యంగా పెరుగుతున్న ఒత్తిడి, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు వ్యాధుల పెరుగుదలకు దోహదం చేస్తున్నాయి.

చక్కెర, కొవ్వులతో కూడిన అత్యంత ప్రాసెస్ చేయబడిన ఆహారాల వినియోగం వల్ల అధిక బరువు, ఊబకాయం సమస్యలు తీవ్రతరం చేస్తాయి. ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాల కంటే అనారోగ్యకరమైన, అధిక ప్రాసెస్ చేసిన, అధిక కొవ్వు, చక్కెర, ఉప్పు ఆహారాలు చవక పదార్థాలు అందుబాటులో ఉన్నాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. పోషకాలు అధికంగా ఉండే కూరగాయలు, చిక్కుళ్లు, పచ్చి ఆకు కూరలు, వేర్లు, దుంపలు , పండ్లు, పాలు రోజుకు సిఫారసు చేసిన ఆహారాలలో సగం ప్లేట్‌లో ఉండాలి. ఇతర ప్రధాన భాగాన్ని తృణధాన్యాలు, మిల్లెట్లు ఆక్రమించాలి. దాని తర్వాత పప్పులు, మాంసపు ఆహారాలు, గుడ్లు, పల్లీలు, నువ్వులు పాలు లేదా పెరుగు ఉండాలి. సురక్షితమైన, శుభ్రమైన ఆహారాన్ని తినడం, తగినంత నీరు తాగడం వంటి ఎనిమిది ఆహార సమూహాల నుంచి 'మై ప్లేట్ ఆఫ్ ది డే' కోసం కనీసం ఎనిమిది ఆహార సమూహాల నుంచి మాక్రోన్యూట్రియెంట్‌లు మార్గదర్శకాలు సిఫారసు చేశాయి, తృణధాన్యాలు తీసుకోవడం 45శాతానికి పరిమితం చేయాలి. పప్పులు, గుడ్లు, మాంసపు ఆహారం 14 నుంచి 15 శాతం వరకు ఉండాలి. కొవ్వు పదార్థాలు 30 శాతానికి పరిమితం చేయాలి.

నూనె గింజలు, పల్లీలు, నువ్వులు, పాలు, పాల ఉత్పత్తులు వరుసగా రోజుకు మొత్తం శక్తిలో 8-10 శాతానికి ఉండాలి. శరీరంలో కొవ్వు పెరగకుండా ఉప్పు తక్కువ మోతాదులో తీసుకోవాలి. నూనె, కొవ్వు పదార్థాలు తీసుకోవడం పరిమితం చేయాలి. స్థూలకాయాన్ని నివారించడానికి ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించడం, సరైన వ్యాయామం చేయడం, అల్ట్రా-ప్రాసెస్డ్ ఫుడ్‌లను కనిష్టంగా తగ్గించాలి. ఫుడ్ లేబుల్స్‌పై ఉండే సమాచారాన్ని చదివి ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఎంపిక చేసుకోవాలి. రోజు తినే ఆహారంలో 50 నుంచి 70 శాతం తృణధాన్యాలు, 6 నుంచి 9 శాతం పప్పుదినుసులు, మాంసం, చికెన్, గుడ్లు, చేపలు ఉండాలి. "గత కొన్ని దశాబ్దాలుగా భారతీయుల ఆహారపు అలవాట్లు చాలా మార్పులకు లోనయ్యాయి, ఇది నాన్-కమ్యూనికేబుల్ వ్యాధుల వ్యాప్తికి దారితీసింది, అయితే పోషకాహార లోపం యొక్క కొన్ని సమస్యలు కొనసాగుతూనే ఉన్నాయి" అని ఆరోగ్య శాఖ కార్యదర్శి, రీసెర్చ్, డైరెక్టర్ జనరల్, రాజీవ్ బహ్ల్ అన్నారు.

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న బీజేపీ

ఎన్నికల్లో ఓడించి బుద్ధి చెప్పాలి

- సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ.జహంగీర్‌ను గెలిపించాలి : పార్టీ నల్లగొండ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి



నవతెలంగాణ-చండూరు

మతోన్మాద బీజేపీ కేంద్రంలో అధికారంలోకొచ్చాక ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తోందని.. ఈ ఎన్నికల్లో ఆ పార్టీని ఓడించి తగిన బుద్ధి చెప్పాలని సీపీఐ(ఎం) నల్లగొండ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి.జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ గురువారం నల్లగొండ జిల్లా చండూరు మున్సిపల్ పట్టణంలో ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. దేశం అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో ఉన్న సమయంలో పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. పూటకో పార్టీ మార్చే నాయకులను ఓడించాలన్నారు.

మునుగోడు నియోజకవర్గ వెనుకబాటుకు కారణం గత పాలకులే అని చెప్పారు. మూసీ నది ప్రక్షాళన చేయాలని పాదయాత్రలు, సాగు, తాగునీరు కోసం పోరాటాలు నిర్వహించడంలో కమ్యూనిస్టులు కీలకపాత్ర పోషించారని తెలిపారు. మునుగోడు నియోజకవర్గంలో ఇండ్ల స్థలాల కోసం, కార్మికుల కోసం, గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడింది సీపీఐ(ఎం) అని గుర్తు చేశారు. అందువల్ల సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి.జహంగీర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంట్‌కు పంపిస్తే ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తారని అన్నారు. భారత రాజ్యాంగాన్ని మార్చి, ఆ స్థానంలో మనుధర్మాన్ని తిసుకొచ్చి ఫ్యూడల్ పద్ధతులు ప్రవేశపెట్టడం కోసం బీజేపీ కుట్ర చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్‌ఎస్‌ఎస్ ఆలోచనలకు అడ్డుగా ఉన్న భారత రాజ్యాంగాన్ని మార్చడమే ధ్యేయంగా బీజేపీ పని చేస్తుందని విమర్శించారు. ఇప్పటికే సీఏఏ, పౌరసత్వ రద్దు, జ్యోతిష్యశాస్త్ర అమలు, విద్యా కాషాయీకరణకు చర్యలు చేపట్టిందని తెలిపారు. ఈడీ, సీబీఐ లాంటి సంస్థలను ఉపయోగించి ప్రతిపక్షాలను బెదిరించడం, వారిని లొంగదీసుకోవడం, మేధావులను జైళ్లలో పెడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో చట్టసభల్లో కమ్యూనిస్టుల బలం పెరగాల్సి ఉందని, ఇక్కడి నుంచి సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్ సుత్తికొడవలి నక్షత్రం గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం, మండల కార్యదర్శి మొగుదాల వెంకటేశం, నాయకులు జెర్రిపోతుల ధనుంజయగౌడ్, బొట్టు శివకుమార్, చిట్టిమల్ల లింగయ్య, ఎండి సలీం, కుంభం కృష్ణారెడ్డి, అద్దంకి నర్సింహ, కొల్లు రవి, సైదులు పాల్గొన్నారు.

రాజ్యాంగ రక్షణకు గొంతెత్తి నినదించాలి

- అమలు కాని రాజ్యాంగ పీఠికలోని అంశాలు : రాజకీయ విశ్లేషకులు పరకాల ప్రభాకర్



నవతెలంగాణ-మిర్యాలగూడ

రాజ్యాంగ పీఠికలో ఉన్న అంశాలు ఏ ఒక్కటి కూడా ప్రస్తుతం అమలు కావడం లేదని.. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ రక్షణ కోసం ప్రజలు గొంతెత్తి నినదించాల్సిన అవసరం ఉందని ప్రముఖ రాజకీయ విశ్లేషకులు పరకాల ప్రభాకర్ అన్నారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడలోని ఐఎంఏ హాల్ రామచంద్రగూడలో జనవిజ్ఞాన వేదిక నాయకులు డా.ముప్పా రామారావు అధ్యక్షతన'పదేండ్ల కేంద్ర పాలనలో ప్రజాజీవితం.. దేశ భవిష్యత్' అనే అంశంపై టీపీజే ఏసీ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గురువారం సదస్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా పరకాల ప్రభాకర్ మాట్లాడుతూ.. రాజ్యాంగ మౌలికసూత్రాలకు లోబడి పరిపాలించాల్సిన పాలకులు.. వాటిని విస్మరిస్తున్న విషయాన్ని ప్రజలు గమనించా లని కోరారు. డాక్టర్ ముప్పా రామారావు మాట్లాడుతూ.. దేశానికి రాజ్యాంగమే ఐకాన్ అని, ప్రతి ఒక్కరూ రాజ్యాంగ సూత్రాలకు కట్టుబడి ఉండాలని అన్నారు. మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి, టీపీజాక్ నాయకులు రవీందర్ మాట్లాడుతూ.. దేశంలో పేదరికం, నిరుద్యోగ నిర్మూలన, ఆదాయ సమానతలకు చర్యలు తీసుకోవాల్సిన పాలకులు అసమానతలు పెంచే కార్యక్రమాలు చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు డాక్టర్ రాజు, బీసం రామయ్య, వేనేపల్లి పాండు రంగారావు, జ్వాల వెంకటేశ్వర్లు, సీపీఐ(ఎం) నాయకులు డబ్బికార్ మల్లేశ్, రావినాయక్, జనవిజ్ఞాన వేదిక నాయకులు కొండల్‌రెడ్డి, సుదర్శన్, మౌసమ్ హుస్సేన్, బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు.

శ్యాం పిట్రోడా రాజీనామా ఓ డ్రామా

- అవి ఆయన మాటలు కాదు కాంగ్రెస్‌వే : ఎంపీ కె.లక్ష్మణ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ ముఖ్య నేత శ్యాం పిట్రోడా రాజీనామా ఓ డ్రామా అనీ, నష్టనివారణ చర్యల్లో భాగమేనని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ విమర్శించారు. ఈశాన్య భారత్ ప్రజలను చైనీయులతో, ఉత్తర భారత్ ప్రజలను శ్వేతజాతీయులతో, దక్షిణ భారతీయులను ఆఫ్రికన్లతో పోల్చుతూ పిట్రోడా చేసిన వ్యాఖ్యలు వ్యక్తిగతం కాదనీ, అవి కాంగ్రెస్ పార్టీవేనని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలనీ, ఆయన్ను దేశబహిష్కరణ చేయాలని డిమాండ్ చేశారు. గురువారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. పిట్రోడా రాజీవ్‌గాంధీ కుటుంబానికి దగ్గరివాడనీ, రాహుల్‌గాంధీకి వ్యక్తిగత సలహాదారుడని చెప్పారు. దేశ వ్యతిరేక విధానాలకు మద్దతిచ్చే నాయకులకు కాంగ్రెస్ టికెట్లు ఇవ్వడం దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు. మోడీ వికసిత్ భారత్ నినాదాన్ని ఇస్తుంటే కాంగ్రెస్ నేతలు మాత్రం విభజిత్ భారత్ నినాదాలిస్తున్నారని విమర్శించారు. రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ కంటే నెహ్రూ పాత్ర ఎక్కువ ఉందని శ్యాం పిట్రోడా మాట్లాడితే కాంగ్రెస్ ఎందుకు నోరు తెరవడం లేదని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి కాంగ్రెస్‌లో కొత్తగా చేరారనీ, ఆయన ఆ పార్టీ చరిత్ర తెలుసుకుని మాట్లాడాలని హితవు పలికారు. రాహుల్ గాంధీ కి పాకిస్తాన్ మద్దతు తెలుపుతున్నదని ఆరోపించారు. దేశం పాక్, భారత్‌గా విడిపోవడానికి కాంగ్రెస్ విధానాలే కారణమన్నారు.

మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డికి బిగ్ షాక్

- మాల్‌ను సీజ్ చేస్తామని ప్రకటన
- హైదరాబాద్ నుంచి వచ్చిన ఆర్టీసీ ఉన్నతాధికారులు



నవతెలంగాణ-ఆర్మూర్

నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణ కేంద్రంలో ఆర్టీసీ డిపో పక్కన గల స్థలంలో నిర్మించిన మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి మాల్‌ను సీజ్ చేస్తామని అధికారులు తెలిపారు. గురువారం టీఎస్ ఆర్టీసీ అధికారులు, పోలీసుల ఆధ్వర్యంలో మాల్ వద్ద నిర్వాహకులకు మైక్ ద్వారా హెచ్చరికలు జారీ చేశారు. ఆర్టీసీకి సంబంధించిన స్థలంలో మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి మాల్ నిర్మించిన విషయం తెలిసిందే. అయితే, లీజు డబ్బులు చెల్లించాలని నెల రోజుల కిందటే లీజుదారుడు విశ్వజిత్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రయివేట్ లిమిటెడ్‌కు ఆర్టీసీ అధికారులు నోటీసులు అందజేశారు. అయినా స్పందించకపోవడంతో ఆర్టీసీ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు హైదరాబాద్ నుంచి వచ్చిన ఆర్టీసీ అధికారులు.. మాల్‌ను సీజ్ చేస్తామని దుకాణాదారులను హెచ్చరించారు. హైకోర్టు ఉత్తర్వుల మేరకు మాల్‌ను సీజ్ చేస్తున్నట్టు స్పష్టం చేశారు. ఆర్టీసీ సంస్థకు లీజుదారుడు రూ.3 కోట్లా 14లక్షల బకాయి ఉన్నట్టు తెలిపారు. బకాయిలు చెల్లించడానికి దుకాణ యజమానుల విజ్ఞప్తి మేరకు గురువారం సాయంత్రం వరకు గడువు ఇస్తూ నోటీసు అందజేశారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మాల్ సీజ్ అంశం చర్చనీయాంశమైంది. హైదరాబాద్ నుంచి వచ్చిన ఆర్టీసీ ప్రత్యేక అధికారులలో ఆర్టీసీ డిప్యూటీ ఆర్ఎం.శంకర్, ఆర్టీసీ డిపో మేనేజర్ ఆంజనేయులు, డిపో సూపర్‌వైజర్ తదితరులున్నారు.

బాణాసంచా ఫ్యాక్టరీలో పేలుడు

- శివకాశిలో తొమ్మిది మంది మృతి



శివకాశి : తమిళనాడులోని శివకాశిలో ఒక బాణాసంచా ఫ్యాక్టరీలో పేలుడు సంభవించి ఆరుగురు మహిళలతో సహా తొమ్మిది మంది సజీవ దహనమయ్యారు. మరో 13 మంది తీవ్రంగా గాయపడ్డారు. గురువారం మధ్యాహ్నం సుదర్శన్ ఫైర్‌వర్క్స్ యూనిట్‌లో ఈ పేలుడు జరిగింది. పేలుడు వార్త తెలియగానే శివకాశీ, విరుధునగర్ నుంచి వచ్చిన మూడు అగ్ని మాపక యంత్రాలు సుమారు రెండు గంటల పాటు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొని వచ్చాయి. ఈ పేలుడులో ఒక కార్మికుడు గల్లంతయ్యాడనే అనుమానంతో ఆయన కోసం శిథిలాల మధ్య పోలీసులు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు. నైపుణ్యం లేని కార్మికులు సున్నితమైన రసాయనాల మిశ్రమాలను కలుపుతుండగా ఈ పేలుడు సంభవించి ఉంటుందని పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. ప్రమాద సమయంలో ఫ్యాక్టరీలో సుమారు 100 కార్మికులు పనిచేస్తున్నారని పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వేగంగా సహాయక కార్యక్రమాలు నిర్వహించాలని, క్షతగాత్రులందరికీ మెరుగైన చికిత్స అందించాలని ఆదేశించారు. ఎన్నికల కమిషన్ నుంచి అనుమతి రాగానే బాధితులందరికీ ప్రభుత్వ సహాయ సహకారాలను అందిస్తామని హామీ ఇచ్చారు.

రఫాపై ఇజ్రాయిల్ దాడిని ఆమోదించిన బైడెన్

ప్రపంచ సమకం



ఇజ్రాయిల్ గాజాలోని దక్షిణానగల నగరమైన రఫాపై దాడిని సోమవారంనాడు ప్రారంభించింది. జనాభాను ఖాళీ చేయమని ఆదేశాలు జారీ చేసింది. 12 లక్షల కంటే ఎక్కువ మంది శరణార్థులు(వీరిలో 600,000 కంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్నారు) ప్రస్తుతం రఫాలో తగినంత ఆహారం, నీరు, పరిశుభ్రత లేదా మందులు లేకుండా దుర్భర పరిస్థితులలో ఆశ్రయం పొందుతున్నారు. ఇజ్రాయిల్ సోమవారం గాజా అంతటా నివాస గృహాలపై బాంబుదాడి చేసింది. అనేకమంది మరణించారు. వీరిలోఎక్కువగా మహిళలు, పిల్లలు ఉన్నారు. ఎంతోమంది గాయపడ్డారు. మంగళవారం ఇజ్రాయి రఫా సరిహద్దు క్రాసింగ్‌ను స్వాధీనం చేసుకుని గాజాలోని ఆకలితో అలమటిస్తున్న జనాభాకు కీలకమైన ఆహారాన్ని మూసివేసింది. మంగళవారం ఒక ప్రసంగంలో అధ్యక్షుడు జో బైడెన్ రఫా నగరంపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడిని సమర్థించాడు. పాలస్తీనియన్లపై ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణహోమాన్ని సమర్థించడానికి నీచంగా హోలోకాస్ట్‌ను ఉపయోగించుకున్నాడు. "యూదులపై ఈ పురాతన ద్వేషం హోలోకాస్ట్‌తో ప్రారంభం కాలేదు... ఈ ద్వేషం చాలా మంది వ్యక్తుల హృదయాల్లో లోతుగాకొనసాగుతూనే ఉంది... ఆ ద్వేషం అక్టోబర్ 7, 2023న ప్రాణం పోసుకుంది" అని బైడెన్ ప్రకటించాడు. ఐరోపాలో అత్యంత శక్తివంతమైన పెట్టుబడిదారీ రాజ్యమైన నాజీ జర్మనీలో అరవై లక్షలకుపైగా యూదులను హతమార్చిన హోలోకాస్ట్‌ను అక్టోబర్ 7 నాటి సంఘటనలతో సమానం చేయడానికి బైడెన్ చేసిన ప్రయత్నం చరిత్రను పూర్తిగా తప్పుదారి పట్టించడమే అవుతుంది.

హోలోకాస్ట్‌కు, గత ఆరు నెలలుగా జరుగుతున్న సంఘటనలకు మధ్యగల ఏకైక సమాంతరం ఏమిటంటే నాజీ జర్మనీలో యూదులకు వ్యతిరేకంగా జరిగిన మారణకాండను తలపించేలా నేడు యూదు దేశమైన ఇజ్రాయిల్ గాజాలోని పాలస్తీనియన్లను హతమారుస్తోంది. గత 75 సంవత్సరాలలో పాలస్తీనియన్లపై ఇజ్రాయిల్ చేసిన నేరాలను, ఘోరాలను, హత్యాకాండలను బైడెన్ అసలు పట్టించుకోలేదు. బైడెన్ ప్రసంగం అన్ని ముఖ్యమైన విషయాలలో హోలోకాస్ట్ స్మారక కార్యక్రమంలో బెంజమిన్ నెతన్యాహు శుక్రవారం చేసినవ్యాఖ్యలకు అద్దం పట్టింది. రఫాపై దాడి చేసి గాజా మొత్తాన్ని లొంగదీసుకుంటానని ఇజ్రాయిల్ ప్రధాన మంత్రి ప్రతిజ్ఞ చేశాడు. " ఎన్ని విభేదాలున్నప్పటికీ ఇజ్రాయిల్ భద్రతకు, స్వతంత్ర యూదు రాజ్యంగా ఉనికిలో ఉండటానికి నేను నిబద్ధుడై ఉన్నాను" అని బైడెన్ మంగళవారం చేసిన ప్రసంగంలో గాజాలో ఇజ్రాయిల్ మారణహోమానికి తన పూర్తి మద్దతును పునరుద్ఘాటించాడు. వాస్తవానికి, రఫా దండయాత్రతో బైడెన్ "ఏకీభవించలేదు"అనే వాదన అబద్ధం. ఇజ్రాయిల్ పాలన ఏమి చేసినా ఎటువంటి పరిణామాలు ఉండవని బహిరంగంగా ప్రకటించడం ద్వారా గాజా జనాభాను ఊచకోత కోయడానికి వైట్ హౌస్ ఇజ్రాయిల్‌కు ఒక బ్లాంక్ చెక్ ఇస్తోంది. గాజా మారణహోమాన్ని బైడెన్ సమర్థించడం, యుద్ధ వ్యతిరేక నిరసనలపై అతని అణిచివేత సెమిటిజం వ్యతిరేకతతో ప్రేరేపించబడిందనే వాదన అబద్ధం. వందలాది నిరసనకారులు బైడెన్ పోలీసు అణిచివేతకు గురయ్యారు. వీరు పోలీస్ లాఠీలను, బాష్పవాయువును, రబ్బరు బుల్లెట్లను ఎదుర్కొన్నారు. అరెస్టు చేయబడ్డారు. వారాంతంలో, న్యూయార్క్ నగర మేయర్ ఎరిక్ ఆడమ్స్ గాజా మారణహోమానికి వ్యతిరేకంగా నిరసనలను 'ముగిస్తాము' అని బెదిరించాడు. అయితే సెనేటర్ టామ్ కాటన్‌నిరసనలను 'చిన్న గాజాలు' అని పేర్కొన్నాడు. పోలీసులు నిరసనకారులను గాజాలో ప్రజలను ఇజ్రాయిల్ పరిగణిస్తున్నట్లుగానే పరిగణించాలని సూచించాడు.మారణహోమానికి వ్యతిరేకతను సెమిటిజం అని నిందించడంలో బైడెన్ జియోనిస్ట్ అబద్ధాన్ని పునరావతం చేస్తున్నాడు. ఇది యూదుల గుర్తింపును ఇజ్రాయిల్‌కు మద్దతుతో సమానం చేస్తుంది. ఈ మితవాద కథనం ప్రకారం, అమెరికన్ యూదులు వారి మతం ద్వారా నిర్వచించబడి ఇజ్రాయిల్ రాజ్యంతో విడదీయరాని సంబంధంలో ఉంటారు. జియోనిస్ట్ రాజ్యం సామ్రాజ్యవాదం సాధనంగా ఎల్లవేళలా పనిచేస్తోంది. హోలోకాస్ట్ ను ఉటంకించటం ద్వారా అమెరికా సామ్రాజ్యవాదం యొక్క దోపిడీ ప్రయోజనాలను సమర్థించటానికి బైడెన్‌చేస్తున్న ప్రయత్నాలను ప్రపంచవ్యాప్తంగా ప్రజలు నగ్నంగా కనిపిస్తున్న దగాగా భావిస్తున్నారు. మానవ హననాన్ని రాజ్య విధాన సాధనంగా ఉపయోగించటాన్ని 20వ శతాబ్దంలో సాగించిన మారణ హోమాలను పునరావతం చేయాలనే ఉద్దేశంగల ఒక సామ్రాజ్యవాద దేశం బహిరంగంగా ఆమోదించటమే బైడెన్ ప్రసంగ సారం.

అమెరికా విశ్వవిద్యాలయాల్లో ఎగిసిపడుతున్న విద్యార్థుల నిరసనలు



ఫీచర్స్ అండ్ పాలిటిక్స్

ఇజ్రాయిల్ యుద్ధోన్మాదాన్ని, దానికి అమెరికా అందిస్తున్న ఆర్థిక, సైనిక అండదండలను వ్యతిరేకిస్తూ అమెరికా విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులు నిరసనలతో హోరెత్తిస్తున్నారు. ఇంత పెద్ద ఎత్తున్న విద్యార్థుల నిరసనలు తెలియజేయడానికి కారణాలేమై వుంటాయని అక్కడి అధికార యంత్రాంగం ఇప్పుడు సమాధానాల కోసం అన్వేషిస్తోంది. ఈ నేపథ్యంలో వర్సిటీల్లో విద్యార్థుల నిరసనాగ్రహాలకు ఆజ్యం పోస్తున్న అంశాలేమిటి? అసలు అమెరికా ఉద్యమ వారసత్వంలో అవి ఎలా భాగమవుతున్నాయనే విషయాన్ని పిట్స్‌బర్గ్‌లోని కార్నెగీ మెల్లన్ విశ్వవిద్యాలయంలో 'ఆంగ్లం, మాధ్యమాల అధ్యయనం' విభాగ ప్రొఫెసర్ కాథీ న్యూమాన్ విశ్లేషించారు. టైమ్స్ ప్రతినిధి రుద్రనీల్ ఘోష్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పంచుకున్న అంశాలు కుప్లంగా..

అమెరికా విశ్వవిద్యాలయాలలో పాలస్తీనాకు అనుకూలంగా ఆకస్మిక నిరసనల విస్ఫోటనం తెలియజేస్తున్నదేమిటి ?

ఇది అకస్మాత్తుగా జరిగిందని చెప్పలేం. గతేడాది అక్టోబర్ 7న జరిగిన దాడికి ప్రతిగా ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణకాండను వ్యతిరేకిస్తూ విద్యార్థులు తమ గళం వినిపిస్తునే వున్నారు. అక్టోబరు 7న జరిగిన దాడికి ఇజ్రాయిల్ ప్రతిస్పందనపై వారి విమర్శలు, వ్యాఖ్యలతో అక్టోబరు 8నుండి స్వరం వినిపిస్తునే వస్తున్నారు. కొలంబియా విశ్వవిద్యాలయం న్యూయార్క్ పోలీసులను పిలిచిన తర్వాత అక్కడి విద్యార్థులపై జరిగిన దాడులతో నిరసన శిబిరాల ఏర్పాటు వ్యూహం దేశవ్యాప్తంగా విస్తరించిందని నేను భావిస్తున్నాను. గాజాలో ఇజ్రాయెల్ సైనిక వ్యూహాన్ని విమర్శించడం, అలాగే ఈ తరహాలో నిరసనలు చేస్తున్న ఇతర విద్యార్థులకు సంఘీభావాన్ని ప్రదర్శించడం ప్రధానంగా కనిపిస్తోంది.

బయటి ఆందోళనకారులు వర్సిటీల్లో విద్యార్థులను ప్రేరేపిస్తున్నారనే కథనాలను ఎలా చూడాలి?

ఇక్కడ లేవదీస్తున్న అనేక ప్రశ్నల్లో ఇదొకటి. అసలు యూనివర్సిటీ కమ్యూనిటీ అంటే ఏమిటి? ఆ కమ్యూనిటీలో ఎవరుంటారు? వర్సిటీల్లో నిరసనలను నేను ప్రత్యక్షంగా చూస్తున్నాను. నిరసనల్లో పాల్గొనే విద్యార్థులపై విదేశీ ప్రభావాలున్నాయని నేను భావించడం లేదు. విద్యార్థులు తమ కళాశాలల్లో తత్వశాస్త్ర తరగతులు, పొలిటికల్ సైన్స్ తరగతులు, యుద్ధం మరియు హింస వంటి అంశాలపై తరగది గదుల్లో నేర్చుకున్న పాఠాల సారాంశాన్నే విద్యార్థులు నిరసనగా మలిచినట్టు నాకు అనిపిస్తోంది. వాస్తవానికి విశ్వవిద్యాలయాల యాజమాన్యాలే విద్యార్థులను బయటకు నెట్టేస్తుండటం ఇక్కడి వైచిత్రి. విద్యార్థులను బహిష్కరించడం..రిజిస్టర్ల నుంచి పేర్లు తొలగించడం, క్రమ శిక్షణ చర్యల్లో భాగంగా గ్రేడ్లు తగ్గించడం చేస్తున్నారు. కాబట్టి ఎవరు విశ్వవిద్యాలయానికి చెందుతారు? అనే ప్రశ్నను విద్యార్థుల నిరసనలు లేవనెత్తుతున్నాయి. సంవత్సరానికి 70,000 డాలర్లు చెల్లించే ఒక యువకుడు ఆ విశ్వవిద్యాలయ కమ్యూనిటీకి చెందుతాడని నేను ఖచ్చితంగా అనుకుంటున్నాను.

కొంతమంది నిరసనకారులు యూదులకు వ్యతిరేకంగా మాట్లాడగలిగే వాక్చాతుర్యాన్ని కలిగి ఉన్నారనే వాదనలు గురించి చెబుతారా!

ఎవరైనా యూదు వ్యతిరేక చర్యలు తీసుకున్నా నేను ఖండిస్తాను. నేను మూడు ఆరోపణలు విన్నాను. యూదులకు, ఇజ్రాయిల్ విద్యార్థులకు వ్యతిరేకంగా విద్వేష ప్రసంగాలు, వేధింపులు ఈ నిరసనలు, ఆందోళనల్లో వున్నాయనేది అందులో మొదటి ఆరోపణ. యూదు నిరసనకారులు, ముస్లింలు, అరబ్బులు పట్ల అలాగే నిరసనకారుల శరీర రంగును విమర్శిస్తూ ద్వేషపూరిత ప్రసంగాలు, వేధింపులు ప్రతికూల నిరసనల్లో వున్నాయనేది రెండో ఆరోపణ. సాయుధ పోలీసులు హింసాత్మక వాతావరణాన్ని సృష్టిస్తూ, విద్యార్థులు చదువుకునేందుకు ఏమాత్రమూ భద్రత లేని వాతావరణాన్ని సష్టించారన్నది మూడో ఆరోపణ. ఈ ఆరోపణలన్నింటికీ మద్దతునిచ్చేలా పోలీసు చర్యలు, నినాదాలు, కొంతమంది వ్యవహార శైలి, సంకేతాలను నేను ప్రత్యక్షంగా చూశాను. కానీ ఇక్కడ చాలామంది నిరసనకారులు లక్ష్యం యూదు వ్యతిరేకత లేదా ఇజ్రాయెల్ నిర్మూలన అని అనుకోవడం లేదు.

- ఈ నిరసనలు అమెరికా విద్యారంగంలో పాతుకుపోయిన వామపక్ష ప్రేరణలచే నడపబడుతున్నాయనే భావించవచ్చునా?

ఈ భావనకు ఎప్పుడో చాలా కాలం క్రితమే కాలం చెల్లిపోయింది. విద్యార్థులు ఏం డిమాండ్ చేస్తున్నారు, వారు చదువుకునే విద్యా సంస్థల్లోనే ఈ డిమాండ్లు వారెందుకు చేస్తున్నారనేది సరైన ప్రశ్న. వియత్నాంలో ఉన్నట్లుగా సైనిక ముసాయిదా లేదు. కానీ ఇప్పుడు అక్కడ ఏమి ఉందో నేను మీకు చెప్తాను: కుంగదీస్తున్న విద్యార్థి రుణం వుంది. ఇజ్రాయెల్‌కు 26 బిలియన్ డాలర్లు పంపుతూ అమెరికన్ కాంగ్రెస్ ఇటీవలే ఒక బిల్లును ఆమోదించింది. ఆ మొత్తం డబ్బుతో విద్యార్థుల రుణంలో గణనీయమైన మొత్తాన్ని తుడిచిపెట్టవచ్చు. వియత్నాంలో లాగా విద్యార్థులు భౌతికంగా రూపొందించబడరు, కానీ వారి ఆర్థిక భవితవ్యాలు రూపొందించబడుతున్నాయి. ఈ యుద్ధానికి మద్దతుగా అమెరికా అపారమైన మొత్తంలో డబ్బును ఖర్చు చేస్తోంది. ఇజ్రాయిల్‌కు అమెరికా ఈ సహాయాన్ని అందించకపోతే, ఇజ్రాయెల్ ఇప్పుడు చేస్తున్న తరహాలో ఈ సైనిక కార్యకలాపాలను నిర్వహించలేదు. అక్టోబరు 7 నుండి కూడా ఇజ్రాయిల్ చర్యలను, అలాగే వాటిని అమెరికా సమర్థించడాన్ని లేదా ప్రోత్సహించడాన్ని తీవ్రంగా విమర్శిస్తున్న ప్రాంతాల నుండే విద్యార్థుల డిమాండ్లు వస్తున్నాయి.

ఈ నిరసనలు అమెరికా అధ్యక్ష ఎన్నికలను ప్రభావితం చేస్తాయని మీరు అనుకుంటున్నారా ?

అధ్యక్ష ఎన్నికలా ! అమెరికా రాజకీయాల గురించి అస్సలు నాకు పట్టని విషయాల్లో ఒకటి, తదుపరి అధ్యక్షుడు ఎవరు కాబోతున్నారనేది. సాధారణంగా అధ్యక్ష ఎన్నికలకు దాదాపు రెండు సంవత్సరాల ముందు నుండే ఈ ఊహాగానాలు ప్రారంభమవుతాయి. ఇది అస్సలు భరించలేని విషయం. ఆపై ఈ ఆందోళనలకు సంబంధించిన చాలా కవరేజ్ 'ఈ నిరసనలు బైడెన్‌కు మంచివా లేదా చెడ్డవా' ట్రంప్‌కు మంచివా లేదా చెడ్డవా' అని విశ్లేషించడానికే మొగ్గు చూపుతాయి. దీనివల్ల అసలైన అంశం ప్రాముఖ్యతను కోల్పోతుందని భావిస్తున్నాను. ఈ నిరసనలు చాలా స్పష్టమైన లక్ష్యాన్ని కలిగి ఉన్నాయి, అది ఇజ్రాయెల్ పట్ల అమెరికా అనుసరించే విధానం. ఇందులో యూనివర్సిటీ ఎండోమెంట్ సంస్థలు ఆయుధ కంపెనీలలో పెట్టుబడి పెట్టే విధానాన్ని కలిగి వుండడం వంటివి వున్నాయి. రక్షణ శాఖ నుండి మా విశ్వవిద్యాలయానికి అపారమైన నిధులు వస్తాయి. కాబట్టి విశ్వవిద్యాలయాలు, అమెరికా సైనిక సాంకేతికత మరియు సైనిక విధానానికి మధ్య ప్రత్యక్ష సంబంధం వుంటుంది.

ఇక్కడ సోషల్ మీడియా, డీప్‌ఫేక్‌ల గురించి మీరు ఆందోళన చెందుతున్నారా?

అదేమీ నాకు పెద్ద ఆందోళనే కాదు. అంతకన్నా మరింత ముఖ్యమైన వాటిపైనే నేను దష్టి సారిస్తాను. ఉన్నత విద్య యొక్క ఊహించిన లక్ష్యం విద్యే, కానీ ఇక్కడ నేను ఈ నిరసనలు, ఆందోళనలను చూసినప్పుడు, విద్యార్థులు బోధించడాన్ని, పరస్పరం సహకరించుకుంటూ సమావేశాలు నిర్వహించడానిన, కలిసి తినడాన్ని, ఒకరి సంస్కతుల గురించి మరొకరు తెలుసుకోవడాన్ని చూస్తున్నాను. ఈ నిరసనలు ఉన్నత విద్యకు సంబంధించి అత్యుత్తమమైనదానికి ప్రతిబింబమని నేను భావిస్తున్నాను. అందువలన, విశ్వవిద్యాలయం యొక్క ఆత్మ (తీరు, లక్ష్యం, ఆలోచనలు) గురించే నేను నిజంగా చింతిస్తున్నాను. నావరకు, ఈ విద్యార్థులే విశ్వవిద్యాలయం యొక్క ఆత్మను సూచిస్తారు. పెద్దలుగా, అధ్యాపకులుగా, నిర్వాహకులుగా, ఇప్పటి నుండి మేము మా విద్యార్థులు చెప్పేది వినాలి.

సెప్టెంబరు 17 - అక్టోబరు16 మధ్య

శ్రీలంక అధ్యక్ష ఎన్నికలు

కొలంబో : సెప్టెంబరు 17, అక్టోబరు 16 మధ్య శ్రీలంక అధ్యక్ష ఎన్నికలు నిర్వహించనున్నట్లు శ్రీలంక ఎన్నికల కమిషన్ గురువారం ప్రకటించింది. రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా నిర్దిష్ట కాలపరిమితిలో అధ్యక్ష ఎన్నికల నిర్వహణకు నామినేషన్లు ఆహ్వానిస్తామని ఎన్నికల కమిషన్ చైర్మన్ రత్ననాయకె తెలిపారు.

కొత్త చిహ్నంతో అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘె అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేస్తారని భావిస్తున్నట్లు గత నెల్లో ఆయన సహాయకుడు తెలిపారు. 2022 మేలో ప్రభుత్వ ఆర్థిక సంక్షోభానికి నిరసనగా అనూహ్య రీతిలో కొనసాగిన ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనల అనంతరం మహిందా రాజపక్సాను ప్రధానిగా విక్రమసింఘె తొలగించారు.

ఆ తర్వాత రెండు నెలలకు అధ్యక్షుడుగా గొటబయా రాజపక్సాను తొలగించి తాను అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. మాజీ అధ్యక్షుడు, శ్రీలంక ఫ్రీడమ్ పార్టీ (ఎస్ఎల్ఎఫ్‌పి) చైర్మన్ మైత్రిపాల సిరిసేన ఇటీవల మాట్లాడుతూ, తమ పార్టీ తరపున ప్రస్తుతం న్యాయ శాఖ మంత్రిగా పనిచేస్తున్న విజయదాస రాజపక్స పోటీ చేస్తారని తెలిపారు.

భారత్ అంతరంగిక వ్యవహారాల్లో

అమెరికా జోక్యం ! : రష్యా విమర్శ

మాస్కో : భారత్ అంతరంగిక వ్యవహారల్లో, ప్రస్తుతం జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల ప్రక్రియలో అమెరికా జోక్యం చేసుకుంటోందని రష్యా విమర్శించింది. రష్యా, సౌదీ అరేబియా విధానాలను అనుసరించేందుకు భారత్ ప్రయత్నిస్తోందంటూ వాషింగ్టన్ పోస్ట్ ఇచ్చిన వార్తా కథనంపై స్పందిస్తూ రష్యా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మరియా జకరోవా పై వ్యాఖ్యలు చేశారు. భారతదేశ జాతీయ మనస్తత్వం, చరిత్ర గురించి అమెరికాకు అవగాహన లేదు. అందువల్లే భారత్‌లో మత స్వేచ్ఛ గురించి నిరాధారమైన ఆరోపణలు చేస్తోందని ఆమె విమర్శించారు. న్యూఢిల్లీపై అమెరికా ప్రతీసారీ ఇలాంటి నిరాధారమైన ఆరోపణలు చేస్తూ వుంటుంది. మత స్వేచ్ఛ ఉల్లంఘించబడుతోందంటూ కేవలం భారత్‌పైనే కాదు, అనేక ఇతర దేశాలపై కూడా ఇలాగే అర్థం లేని, నిరాధారమైన ఆరోపణలు చేయడాన్ని చూస్తున్నాం. ఇదంతా కూడా అమెరికా అవగాహనా లోపం తప్ప మరొకటి కాదు. భారతదేశం యొక్క చారిత్రక నేపథ్యాన్ని, వారి జాతీయ మనస్తత్వాన్ని సరిగా అర్థం చేసుకోలేకపోవడమే ఇందుకు ప్రధాన కారణమని ఆమె పేర్కొన్నారు. ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల ప్రక్రియను సంక్లిష్టం చేయడానికి ప్రయత్నిస్తున్నారంటూ ఆమె విమర్శించారు. వలసవాద కాలం నాటి మనస్తత్వ ధోరణి కారణంగానే ఇలా వ్యవహరిస్తోందన్నారు. భారత్‌లోని అంతర్గత రాజకీయ పరిస్థితులను అసమతుల్యత చేయడానికి వారు ప్రయత్నించడమే అసలు కారణమని అన్నారు. గురుపత్వంత్ సింగ్ పన్నూన్‌ను గతేడాది అమెరికా గడ్డపై హతమార్చేందుకు జరిగిన విఫల కుట్రకు సంబంధించి రీసెర్చ్ అండ్ అనాలసిస్ వింగ్ (రా) అధికారి పేరును వాషింగ్టన్ పోస్ట్ ప్రస్తావించింది. పేరు వెల్లడించని వర్గాల ద్వారా ఈ సమాచారం అందిందని ఉటంకిస్తూ దీనిపై వార్తా కథనాన్ని ప్రచురించింది. దీన్ని భారత్ తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ కేసుపై దర్యాప్తు జరుగుతోందంటూ వాషింగ్టన్ పోస్ట్ కథనంలో అవాంఛనీయమైన, నిర్ధారించబడని ఆరోపణలు వున్నాయని భారత్ విదేశాంగ శాఖ పేర్కొంది.

మాస్కోలో విక్టరీ పరేడ్



- అంతర్జాతీయ ఘర్షణలు పెచ్చరిల్లకుండా చూస్తామన్న పుతిన్

మాస్కో : నాజీ జర్మనీపై 1945లో సోవియట్ యూనియన్ సాధించిన విజయం 79వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఇక్కడ రెడ్ స్క్వేర్ వద్ద గురువారం వార్షిక మిలటరీ పరేడ్ జరిగింది. పరేడ్‌కు ముందు బలగాలను, అతిథులను ఉద్దేశించి అధ్యక్షుడు పుతిన్ ప్రసంగించారు. నాజీయిజంపై పోరాడి అసువులు బాసిన సైనికులందరికీ ఘనంగా నివాళులర్పించారు. జపాన్ సైనికవాదానికి వ్యతిరేకంగా చైనీయులు ప్రదర్శించిన సాహసాన్ని గౌరవించారు. ఉమ్మడి పోరాట చరిత్రను, అలయన్స్ స్ఫూర్తిదాయకమైన సాంప్రదాయాన్ని రష్యా ఎన్నడూ మరిచిపోదన్నారు.

కొన్ని పశ్చిమ దేశాలు చరిత్రను వక్రీకరిస్తూ పునర్విచారణ జరపడాన్ని, కొత్తగా ప్రాంతీయ ఘర్షణలను రెచ్చగొట్టడానికి ఉద్దేశించబడిన నాజీవాదాన్ని ప్రస్తుతం అనుసరించే వారిని సమర్ధించడానికి ప్రయత్నించడాన్ని పుతిన్ తీవ్రంగా విమర్శించారు. అంతర్జాతీయ ఘర్షణలు పెచ్చరిల్లకుండా నివారించడానికి రష్యా చేయగలిగిందంతా చేస్తుందని పుతిన్ అన్నారు. అదే సమయంలో, తమను ఎవరైనా బెదిరించడానికి కూడా అనుమతించబోమన్నారు. రష్యా వ్యూహాత్మక బలగాలు ఎప్పుడూ పోరాటానికి సిద్ధంగా వుంటాయన్నారు. రష్యా ప్రస్తుతం ఒక క్లిష్టమైన దశలో సాగుతోందని, మాతృభూమి భవిష్యత్తు మనలో ప్రతి ఒక్కరిపై ఆధారపడి వుంటుందని అన్నారు. రష్యాకు, ప్రజలకు స్వేచ్ఛతో కూడిన సురక్షితమైన భవితవ్యాన్ని అందివ్వగలననే విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు.

ఆధునిక ఆయుధ వ్యవస్థల ప్రదర్శన

తొమ్మిది వేల మంది సైనికులు ఈ పరేడ్‌లో పాల్గొన్నారు. 70 మిలటరీ శకటాలు, ఇతర ఆయుధాలను, పరికరాలను ప్రదర్శించారు. రష్యా జాతీయ పతాకాన్ని, సోవియట్ విజయ పతాకాన్ని స్క్వేర్‌లోకి తీసుకువస్తూ గౌరవ వందనం చేయడంతో పరేడ్ ప్రారంభమైంది. ఆధునిక, వ్యూహాత్మక క్షిపణి వ్యవస్థలు, మిస్సైల్ లాంచర్లతో సహా పలు ఆధునిక ఆయుధ వ్యవస్థలను ప్రదర్శించారు. రెడ్ స్క్వేర్ మీదుగా యుద్ధ విమానాలు వైమానిక విన్యాసాలతో పరేడ్ ముగిసింది. ఈ సందర్భంగా రష్యావ్యాప్తంగా పలు నగరాల్లో కూడా ఇదే తరహాలు ఉత్సవాలు జరిగాయి.

బ్రెజిల్‌ను ముంచెత్తిన వరదలు..100 మంది మృతి



బ్రెసిలీయా : బ్రెజిల్‌ను భారీ వరదలు ముంచెత్తుతున్నాయి. ముఖ్యంగా దక్షిణ ప్రాంతంలోని రాష్ట్రం రియో గ్రాండే దో సుల్‌లో గత 80 ఏళ్లల్లో ఎన్నడూ లేనంతగా వరదలు పొంగుతున్నాయి. ఈ వరదల కారణంగా 100 మందికి పైగా మరణించారు. వేలాది మంది నిరాశ్రయులయ్యారు. మరో రెండు మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో వరదలు మరింత విజృంభిస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు. వరదల కారణంగా బుధవారం నాటికి 372 మంది గాయపడ్డారని, మరో 128 మంది ఆచూకీ తెలియడం లేదని రాష్ట్ర అధికారులు తెలిపారు. వరదలకు సుమారు 10 లక్షల మంది ప్రభావితమయ్యారని చెప్పారు. వరదల ఉధృతి ఉండటంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది.

'నిజ్జార్' కేసులో అరెస్టులపై సమాచారం లేదు : కేంద్రం

న్యూఢిల్లీ : ఖలిస్తానీ అనుకూల నాయకుడు హర్దీప్ సింగ్ నిజ్జార్ హత్య కేసులో ముగ్గురు భారతీయుల్ని అరెస్టు చేసినట్లు కెనడా నుంచి ఏ విధమైన అధికారిక సమాచారం లేదని కేంద్ర విదేశాంగ శాఖ గురువారం స్పష్టం చేసింది. కేవలం ఈ కేసులో ముగ్గురు భారతీయుల అరెస్టు గురించి మాత్రమే కెనడా తెలిపిందని, తదుపరి సమాచారం అందుబాటులో లేదని పేర్కొంది. ఈ వివరాలను విదేశాంగ శాఖ అధికారిక ప్రతినిధి రణధీర్ జైస్వాల్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. అలాగే ఈ కేసులో కెనడా అధికారులు భారత అధికారులతో నిర్దిష్ట సమాచారాన్ని లేదా ఆధారాలను పంచుకోలేదని కూడా జైస్వాల్ తెలిపారు. 'కెనడా ప్రభుత్వ చర్యలో రాజకీయ ప్రయోజనాలు ఉన్నాయి. ఆ దేశంలో వేర్పాటువాదులు, తీవ్రవాదులు, హింసను సమర్థించే వారికి రాజకీయ మద్దతు లభిస్తుందని మేం ఎప్పటి నుంచో చెబుతున్నాం. అక్కడ భారత దౌత్యవేత్తలను బెదిరించారు. విధులు నిర్వహించకుండా నిరోధించారు. మా అప్పగింత అభ్యర్థనలు అనేకం కెనడా వద్ద పెండింగ్‌లో ఉన్నాయి' అని జైస్వాల్ తెలిపారు.

షుగర్ బెల్ట్‌లో శరద్ పవార్‌కే పట్టు

- 'పశ్చిమ మహా'లో బిజెపికి సవాల్
- ఇక్కడి 10 స్థానాలే కీలకం

జె.జగదీష్



మహారాష్ట్రలో ఈసారి రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోయాయి. శివసేన ఇప్పుడు ఉద్ధవ్, షిండే గ్రూపుల కింద చీలిపోయింది. ఎన్‌సిపి శరద్ పవార్, అజిత్ పవార్ గ్రూపులుగా విడిపోయింది. కాంగ్రెస్, శివసేన(ఉద్ధవ్), ఎన్‌సిపి (శరద్ పవార్) కలిసి మహా వికాస్ అఘాడీ(ఎంవిఎ)గా పోటీ చేస్తున్నాయి. బిజెపి, శివసేన(షిండే), ఎన్సీపీ(అజిత్ పవార్) కలిసి మహాయుతి కూటమిగా ఏర్పడ్డాయి. దీంతో ఈసారి రాష్ట్రంలో రెండు కూటముల మధ్య హోరా హోరీ పోరు నెలకొన్నది. ముఖ్యంగా పశ్చిమ మహారాష్ట్రలో పాగా వేసేందుకు రెండు కూటములు శక్తియుక్తులన్నీ ఒడ్డుతున్నాయి.

ఎంవిఎ ఆశలన్నీ ఇక్కడే

పశ్చిమ మహారాష్ట్రలో పుణే, మావల్, శిరూర్, బారామతి, షోలాపూర్, మధ, సతారా, సంగ్లి, కొల్హాపూర్, హట్కనంగలె లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. అందులో బారామతి, షోలాపూర్, మధ, సంగ్లి, సతారా, కొల్హాపూర్, హట్కనంగలె నియోజకవర్గాలకు మూడో దశలో ఎన్నికలు జరిగాయి. ఇంకా పుణే, మావల్, శిరూర్ స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉంది. ఈ ప్రాంతం గతంలో ఎన్సీపి, కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉండేది. 2019లో ఎన్‌సిపి 3, బిజెపి 4, శివసేన 3 సీట్లు గెలిచాయి. మొత్తం మహారాష్ట్రలో ఎంవిఎ ఈ ప్రాంతంపైనే ఎక్కువ ఆశలు పెట్టుకున్నది.

శరద్ పవార్‌కు కంచుకోట

పశ్చిమ మహారాష్ట్రలో చెరుకు రైతులు ఎక్కువ. ఈ ప్రాంతాన్ని షుగర్ బెల్ట్ అని పిలుస్తారు. రైతు సహకార సంఘాల ప్రభావం ఈ ప్రాంతంలో ఎక్కువ. వీటిల్లో ఎన్‌సిపి అధినేత శరద్ పవార్‌కు మంచి పట్టు ఉంది. ఈసారి తన పార్టీలోనే చీలిక రావడంతో పవార్‌కు కఠిన పరీక్ష ఎదురవుతున్నది. దీంతో కచ్చితంగా తన ఆధిపత్యాన్ని నిరూపించుకోవాలని పవార్ పట్టుదలగా ఉన్నారు.

బిజెపికి అసలైన సవాల్

బిజెపికి మహారాష్ట్రలో ప్రతి సీటూ కీలకంగా మారింది. ముఖ్యంగా పశ్చిమ మహారాష్ట్రలోని పది స్థానాల్లో మెజారిటీ స్థానాలు గెలుచుకునేందుకు బిజెపి తీవ్రంగా ప్రయత్నిస్తున్నది. అజిత్ పవార్ ద్వారా ఎన్‌సిపి బలాన్ని తగ్గించేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్నది. అయితే, ఈ ప్రాంతంలో ఎన్‌సిపి (శరద్ పవార్), కాంగ్రెస్ ఇప్పటికీ బలంగా ఉండటం, శివసేన(ఉద్ధవ్) కూడా కొన్ని చోట్ల బలంగా ఉండటం బిజెపికి సవాల్‌గా మారింది.

ఈసారి సగమైనా వస్తాయా?

లోక్‌సభ నియోజకవర్గాల సంఖ్యతో దేశంలోనే ఉత్తరప్రదేశ్ తర్వాతి స్థానం (రెండవ)లో ఉన్న మహారాష్ట్రలో బిజెపి, దాని మిత్రపక్షాలు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయాయి. 2019లో 48 సీట్లకు గాను 41 సీట్లు గెలుచుకున్న ఎన్డీయే ఈసారి అందులో సగమైనా గెలుస్తామా అన్న భయం బిజెపి కూటమిలో కనిపిస్తోంది. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, ఉప ముఖ్యమంత్రులు దేవేంద్ర ఫడ్నవీస్, అజిత్ పవార్ ప్రభావం అంతంత మాత్రమే. ప్రచారానికి నాయకత్వం వహించిన ప్రధాని నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్ షాలకు స్పందన అంతగా లభించలేదు. ప్రధాని మహారాష్ట్రలో ఇప్పటివరకు 12 పర్యటనలు చేశారు. మంగళవారం నాటి ఎన్నికల తరువాత మే 13, 20 తేదీల్లో మరో రెండు దశలు మిగిలి ఉన్నాయి. శివసేన, ఎన్‌సిపిలను చీల్చి వాటితో జత కట్టడం, పార్టీ ఫిరాయించిన కాంగ్రెస్ నేతలకు సీట్లు ఇవ్వడం తమకు ఇబ్బందికరమని బిజెపి రాష్ట్ర నేతలు అంటున్నారు. వివిధ కేంద్ర ఏజెన్సీల విచారణలో ఉన్న డజను మందికిపైగా బిజెపి కూటమి అభ్యర్థులుగా ఉన్నారు. ఇంతకాలం అవినీతి పరులుగా అభివర్ణించిన వారికే ఓట్లు అడగాల్సిన పరిస్థితి బిజెపి కార్యకర్తలది. మరోవైపు అజిత్ పవార్ తన భార్య సునేత్ర పోటీ చేస్తున్న బారామతిని వదిలిపెట్టలేదు. ప్రధాని ర్యాలీకి కూడా హాజరుకాలేదు.మరోవైపు శరద్ పవార్ రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తూ ప్రతిపక్ష కూటమిలో ఉత్సాహం నింపుతున్నారు. మరోవైపు బిజెపి అభ్యర్థుల ఎంపికపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. చివరకు ముంబై నార్త్ సెంట్రల్ నియోజకవర్గంలో సిట్టింగ్ ఎంపి పూనమ్ మహాజన్‌కు సీటు నిరాకరించడం సర్వత్రా నిరసనలకు దారితీసింది. జలగావ్‌లో పోటీ చేయాలని భావించిన ఉజ్వల్ నిగమ్ ఇక్కడ పోటీ చేస్తున్నారు.

ఆర్ కృష్ణయ్యపై దాడి దుర్మార్గం

- బీసీటీఏ అధ్యక్షులు కృష్ణుడు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం 40 ఏండ్లుగా కషి చేస్తున్న ఆర్ కష్ణయ్యపై దాడి చేయటం దుర్మార్గమని బీసీటీఏ అధ్యక్షులు కృష్ణుడు విమర్శించారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళంలో కొందరు దుండగులు ఈ దాడికి పాల్పడ్డారని తెలిపారు. దాడికి పాల్పడిన వ్యక్తులను చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

పోలింగ్ కేంద్రంలో బీజేపీ నేత కుమారుడి జులుం

- పైగా సోషల్ మీడియాలో లైవ్‌స్ట్రీమింగ్
- గుజరాత్‌లోని దాహోద్‌లో రీపోలింగ్‌కు ఈసీ ఆదేశం



గాంధీనగర్ : ఈ నెల 7న జరిగిన మూడోదశ లోక్‌సభ ఎన్నికల సందర్భంగా గుజరాత్‌లో ఒక బీజేపీ నాయకుడు కుమారుడు ఏకంగా పోలింగ్ కేంద్రంలోనే జులుంకు పాల్పడ్డాడు. పోలింగ్ కేంద్రంలోని అధికారులను దుర్భాషలాడుతూ కేంద్రాన్ని తన ఆధీనంలోకి తీసుకున్నాడు. తన అనుచరులతో కలిసి బోగస్ ఓటింగ్‌కు పాల్గొన్నాడు. పైగా ఈ దారుణాన్ని సోషల్ మీడియాలో లైవ్ స్ట్రీమింగ్ కూడా చేశాడు. అలాగే అక్కడ ఉన్న ఈవీఎం, ఇతర ఎన్నికల పరికరాలన్నీ కూడా తన తండ్రికి చెందినవే అని చెప్పడం కూడా వీడియోలో స్పష్టంగా కనిపిస్తోంది. దాహోద్‌లోని పోలింగ్ కేంద్రం 220లో ఈ ఘటన జరిగింది. ప్రముఖ బీజేపీ నాయకుడి కుమారుడు, పార్టీ సభ్యుడు విజయ్ భాభోర్ ఈ దారుణానికి పాల్పడ్డాడు. సంత్రంపూర్ అసెంబ్లీ నియోజవర్గంలోని దాహోద్‌లో జరిగిన ఈ ఘటనపై దేశవ్యాప్తం విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో ఈ పోలింగ్ కేంద్రంలో రీపోలింగ్‌కు ఎన్నికల సంఘం ఆదేశించింది. దాహోద్‌లోని పోలింగ్ కేంద్రం 220లో ఈ నెల 7 జరిగిన ఎన్నికల్లో అక్రమాలు జరిగినట్లు నిర్ధారణ కావడంతో ఆ పోలింగ్ చెల్లదని, ఈ నెల 11న రీపోలింగ్ నిర్వహిస్తున్నట్లు ఎన్నికల కమిషన్ అధికారులు గురువారం ప్రకటించారు. అలాగే, సంత్రంపూర్ మమ్లత్దార్ ఐపి పఠాన్ ఇచ్చిన ఫిర్యాదుతో విజయ్ భాభోర్, మగన్ దామోర్‌పై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఇద్దర్నీ అదుపులోకి తీసుకున్నారు. వీరిపై ఐపీసీ సెక్షన్ 128, 121, 122, 131/బి, 171/డి, 135 కింద అభియోగాలు మోపారు.